
'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+40 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 6.00 | సంపుటి: 10 సంచిక: 136

SUNDAY Special | ఆదివారం 6-8-2017



స్నేహానికి ప్రేమతో..
- ఫ్యామిలీలో


లంక పోరాటం
- స్పోర్ట్స్‌లో


SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


# ఉపరాష్ట్రపతిగా తెలుగుతేజం

## 68 శాతం ఓట్లతో వెంకయ్యనాయుడు ఘన విజయం


ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆయన భార్య ఉషా

"చాలా సంతోషంగా ఉంది. నా విజయానికి మద్దతు తెలిపిన ప్రధాని నరేంద్రమోదీకి, ఇతర పార్టీ ముఖ్య నేతలకు ధన్యవాదాలు. ఉప రాష్ట్రపతి కార్యాలయం ద్వారా రాజ్యాంగ పరిరక్షణలో రాష్ట్రపతికి చేదోడువాదోడుగా ఉండటంతోపాటుగా ఎగువసభ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడతాను. - వెంకయ్య నాయుడు

- వివరాలు 6లో

| | |
|---|---|
| మొత్తం ఓట్లు | 785 |
| పోలైన ఓట్లు | 771 |
| చెల్లని ఓట్లు | 11 |
| వెంకయ్యకు పోలైనవి | 516 |
| జీకే గాంధీకి పోలైనవి | 244 |


ప్రసాద్ | హకీమ్

## ప్రసాద్‌కు క్రీడా సాఫల్యం

**హకీమ్‌కు 'ధ్యాన్‌చంద్'**

**నామినేట్ చేసిన కేంద్ర క్రీడా అవార్డుల కమిటీ**

- 1982 నుంచి 'సాయ్' కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రసాద్
- ఆటగాడిగా, కోచ్‌గా, పరిపాలకుడిగా వివిధ దశల్లో సేవలందించిన హకీమ్

- స్పోర్ట్స్‌లో



## మెడ్‌టెక్ పార్కులో అవినీతి చెట్లు

**రూ.1,723 కోట్లు కాజేసేందుకు వ్యూహం**

**అంచనా వ్యయం రూ.709 కోట్ల నుంచి రూ.2,432 కోట్లకు పెంపు**

- కేబినెట్ అనుమతి లేకుండానే వ్యయం పెంపు
- డీఫాల్ట్ కంపెనీగా ముద్రపడిన ల్యాంకో ఇన్‌ఫ్రాకు పనుల అప్పగింత
- మిగతా కంపెనీలను టెండర్లకు రానివ్వని వైనం
- అవినీతిపై ఉన్నతాధికారికి ఐదుగురు డైరెక్టర్ల లేఖ
- లేఖ రాసిన రెండు రోజులకే డైరెక్టర్ల ఉద్యోగాలు ఉష్..
- మీడియాకు సమాచారమిచ్చారని మాజీ వైస్ ప్రెసిడెంట్ అరెస్ట్
- ప్రభుత్వ ముఖ్య నేత, ఆయన తనయుడి కనుసన్నల్లో వ్యవహారం

5లో


మెడ్‌టెక్ పార్కు నిర్మాణంలో అవినీతిని అరికట్టాలంటూ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్యకు డైరెక్టర్లు రాసిన లేఖ

## రాజ్యాంగేతర శక్తిగా సీఎం కార్యాలయం



పారదర్శకత, బాధ్యత లేకుండా పనిచేస్తోంది
ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్

- అంతులేని రాజకీయ అధికార కేంద్రంగా మారిపోయింది
- సంస్కరణలు చేపట్టాలని చంద్రబాబుకు లేఖ

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) రాజ్యాంగేతర శక్తిగా, అంతులేని రాజకీయ అధికార కేంద్రంగా మారిందని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఐవైఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. సీఎంఓ ఏమాత్రం పారదర్శకత, బాధ్యత లేకుండా నడుస్తుండటం వల్ల పరిపాలనపై

మిగతా 2వ పేజీలో ▶

## బాబూ మీకో నమస్కారం!



సలహాదారు పదవికి మెట్రో శ్రీధరన్ రాజీనామా
చంద్రబాబు తీరుతో తీవ్ర మనస్తాపం

- రూ.500 కోట్ల వ్యయం పెరిగినా ఎల్అండ్‌టీ, ఆఫ్కాన్స్‌కే పనులివ్వాలని ఒత్తిడి
- తిరస్కరించినందుకు ఆరు నెలలుగా అపాయింట్‌మెంట్ ఇవ్వని చంద్రబాబు

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబు తీరుతో విసిగిపోయిన మెట్రో రైలు ప్రాజెక్టుల పితామహుడు శ్రీధరన్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేశారు. ఆరు నెలగా అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానించడంతో పాటు

మిగతా 2వ పేజీలో ▶




### సేవ చేయడానికి వచ్చి అనంతలోకాలకు..

**రోడ్డు ప్రమాదంలో నలుగురు స్పెయిన్ దేశస్థుల మృతి**


చిత్తూరు జిల్లాలో ఘటన
మొత్తం ఐదుగురు దుర్మరణం
8 మందికి తీవ్రగాయాలు

- 16లో



### తొలి ఐదేళ్లు సంక్షేమానికి చెక్

వలసదారులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో పిడుగు
వారాంతపు రేడియో ప్రసంగంలో ప్రకటన - 6లో




### నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

రేపటి నుంచి కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వర్షం

- 5లో

ఇదండీ సంగతి



# సాక్షి రౌండప్

వైఎస్ఆర్ జిల్లా
ఆదివారం । ఆగస్టు । 6 । 2017

ఒక అంచనా ప్రకారం, పెద్ద నోట్ల రద్దు తర్వాత డిజిటల్ లావాదేవీలు 2016 డిసెంబర్‌లో 123.46 కోట్ల అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. అనంతరం క్రమంగా 2017 మే నాటికి 111.45 కోట్ల లావాదేవీలకు తగ్గిపోయాయి.





# రాష్ట్రంలో సంబరాలు

- ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికపై ఆనందోత్సాహాలు
- స్వగ్రామం చవటపాళెంలో వేడుకలు

**సాక్షి ప్రతినిధి, నెల్లూరు:** తెలుగుతేజం వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన అభిమానులు, బీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో జరిగిన సంబరాల్లో మంత్రి మాణిక్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఇక వెంకయ్య నాయుడి సొంతజిల్లా నెల్లూరు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. సింహపురికి అత్యంత అరుదైన గౌరవం దక్కిందని పొంగిపోయారు. కుగ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన వెంకయ్యనాయుడు విద్యార్థి నేతగా ఆరంభించి.. అనంతరం రాజకీయరంగ ప్రవేశం చేసి అంచలంచెలుగా దేశస్థాయి నేతగా ఎదిగారు. నాలుగు దశాబ్దాలపాటు రాజకీయాల్లో వెలుగొందారు. నెల్లూరు జిల్లాకు చెందినవారిలో అత్యున్నత పదవి అలంకరించిన మొట్టమొదటి వ్యక్తిగా ఖ్యాతి గడించారు. ఆయన ఎన్నికతో నెల్లూరు నగరంతో పాటు ఆయన స్వగ్రామం వెంకటాచలం మండలం చవటపాళెంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పార్టీ శ్రేణులు, వెంకయ్యనాయుడు సన్నిహితులు, బంధువులు బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. జై ఆంధ్రా ఉద్యమంలో వెంకయ్యనాయుడు కీలకపాత్ర పోషించారు. ఆయన రాజకీయ రంగప్రవేశానికి నెల్లూరు వీఆర్ కళాశాలలో బీజం పడింది. కళాశాల విద్యార్థి సంఘ నేతగా, కళాశాల విభాగం ఏబీవీపీ అధ్యక్షునిగా పనిచేసిన వెంకయ్యనాయుడు అక్కడ్నుంచీ విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీకి వెళ్లారు. అక్కడే రాష్ట్ర రాజకీయాలు, విద్యార్థి సమస్యలపై అనర్గళంగా ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. యూనివర్సిటీలో విద్యాభ్యాసం అనంతరం జనతాపార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. జనతాపార్టీ టికెట్‌పై 1978లో అసెంబ్లీకి పోటీ చేసిన ఆయన విజయం సాధించారు. సామాన్య రైతు కుటుంబానికి చెందినవారు కావడంతో నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ ప్రజలే చందాలిచ్చి మరీ ఆయన్ను గెలిపించుకున్నారు. శాసనసభలో ప్రజాసమస్యలపై నిరంతరం మాట్లాడుతూ అసెంబ్లీ టైగర్‌గా పేరుపొందారు. ఆ తర్వాత 1983లో బీజేపీ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం ఆత్మకూరు స్థానం నుంచి పోటీచేసి స్వల్పఓట్ల తేడాతో ఓడిపోయారు. బీజేపీ తరఫున మూడుసార్లు కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎంపికైన ఆయన.. ఆ తర్వాత రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్నారు. స్వగ్రామం చవటపాళెంలో వెంకయ్యనాయుడు చిన్నత్త లంకేపల్లి మనోహరమ్మ నివాసంలో శనివారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. వెంకయ్యనాయుడు ఎన్నికైనట్టు ప్రకటన వెలువడగానే కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుకు ఆత్మీయ అభినందన సభ పేరుతో నెల్లూరులో సోమవారం పౌరసన్మానం నిర్వహించనున్నారు. వీఆర్ కళాశాలకు చెందిన గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహించే ఆత్మీయ అభినందన సభలో ఆయన పాల్గొంటారు. ఆహ్వాన కమిటీ సభ్యులుగా వ్యాపారవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రత్నం విద్యాసంస్థల అధినేత కేవీ రత్నం, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితోపాటు పలువురు కమిటీ సభ్యులుగా ఉన్నారు.



వెంకయ్యనాయుడు స్వగ్రామం చవటపాళెంలో కేక్ కట్ చేసి ఆనందం పంచుకుంటున్న గ్రామస్తులు



ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు గెలుపొందిన సందర్భంగా విజయవాడ బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలలో పాల్గొన్న మంత్రి మాణిక్యాలరావు



శనివారం ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన ఎం.వెంకయ్యనాయుడును న్యూఢిల్లీలో అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వెలగపల్లి వరప్రసాదరావు

## మన భాషలను పరిరక్షించుకుందాం

### నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ముత్యాలునాయుడు

**గన్నవరం:** కనుమరుగవుతున్న భారతీయ భాషలను పరిరక్షించుకోవాల్సిన సామాజిక బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని రాజమండ్రిలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు పిలుపునిచ్చారు. కృష్ణా జిల్లా గన్నవరంలోని వీఎస్ సెయింట్ జాన్స్ పాఠశాలలో మైసూర్‌కు చెందిన భారతీయ భాషాధ్యయన సంస్థ, వీకేఆర్ కళాశాల, సెయింట్‌జాన్స్ హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న 'అన్య భాషల్లో సాంస్కృతిక పరివర్తన–ప్రాముఖ్యం'పై జాతీయ స్థాయి సదస్సు శనివారం ప్రారంభమైంది. సదస్సును ముత్యాలునాయుడు ప్రారంభించారు. భారతీయ భాషాధ్యయన సంస్థ డైరెక్టర్ ఆచార్య డీజీ రావు మాట్లాడుతూ భాష, సంస్కృతిని కాపాడుకునేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయని తెలిపారు. బెనారస్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు, కల్చరల్ సెంటర్ సీఈవో ఆచార్య ఈమని శివనాగిరెడ్డి, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ గోళ్ల నారాయణరావు, భాషాధ్యయన సంస్థ పీఠాధిపతి డాక్టర్ సీవీ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 48 డివిజన్లలో ఎన్నికలు

- కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలపై ఎన్నికల సంఘం..
- రేపటి నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

**కాకినాడ:** కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియ సోమవారం నుంచి నుంచి యథావిధిగా ప్రారంభంకానుంది. ఈ విషయమై రెండు నెలలుగా నెలకొన్న ప్రతిష్టంభనకు రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం రాత్రి తెరదించింది. కోర్టు నుంచి అభ్యంతరాలు వచ్చిన విలీన పంచాయతీల్లోని 42, 48 డివిజన్లను మినహాయించి మిగిలిన 48 డివిజన్లలో ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలిచ్చింది. దీంతో 50 డివిజన్లకు జరగాల్సిన ఎన్నిక ప్రస్తుతం 48 డివిజన్లకే పరిమితం కానుంది. ఎన్నికల కమిషన్ నుంచి తాజాగా వచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఏడో తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేందుకు కాకినాడ నగరపాలక సంస్థ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.



వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డితో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఇతర నాయకులు

## 'కాకినాడ' వైఎస్సార్‌సీపీదే

### ఎంపీ విజయసాయిరెడ్డి

**సీతమ్మధార (విశాఖ ఉత్తరం):** ఎప్పుడు ఎన్నిక నిర్వహించినా కాకినాడ కార్పొరేషన్ పీఠం వైఎస్సార్‌సీపీ దక్కించుకోవడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం విశాఖకు వచ్చిన ఆయన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తదితరులతో కలసి మీడియాతో మాట్లాడారు. ప్రతి ఐదేళ్లకు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం కుంటిసాకులు చెబుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉన్నప్పటికీ అధికార పార్టీ వెనుకంజ వేస్తోందని ఎద్దేవా చేశారు. చివరకు కోర్టు ఆదేశాలతో కాకినాడ కార్పొరేషన్‌కు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ ఎన్నిక నిర్వహించినా వైఎస్సార్‌సీపీదే విజయమన్నారు.

## రైతుల ఆత్మహత్యలకు బ్యాంకర్లు, వ్యవసాయాధికారులే బాధ్యులు

### వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్

**సాక్షి, విశాఖపట్నం:** రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు బ్యాంకర్లు, వ్యవసాయ శాఖాధికారులే బాధ్యులని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్ అన్నారు. ఏసీ రూముల్లో కూర్చోవడం.. కాకిలెక్కలేయడం తప్ప సాగుదారులను ఏనాడైనా పట్టించుకున్న పాపాన పోయారా? అంటూ మండిపడ్డారు. విశాఖ కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్షలో అధికారులు, బ్యాంకర్లపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగులో ఎవరు ఉంటే వారికే రుణాలు ఇవ్వాలని ప్రతి ఎస్ఎల్‌బీసీ సమావేశంలోనూ ఎన్ని హెచ్చరికలు చేసినా బ్యాంకర్లు మాత్రం తమకు నచ్చినట్టే చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనల ప్రకారం లక్ష వరకు ఎలాంటి ఆస్తులను కుదవ పెట్టుకోకుండానే రుణాలు ఇవ్వొచ్చని, కాని బ్యాంకర్లు అలా చేయడం లేదన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.800 కోట్లు మాత్రమే రుణాలు ఇచ్చారని, అవి కూడా రెన్యూవల్స్ తప్ప కొత్తగా ఏవీ ఇవ్వలేదని చెప్పారు. ఇటీవల తాము సేకరించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 10 లక్షల మంది వ్యవసాయ రుణాలు తీసుకుంటే వారిలో 4.5 లక్షల మంది అధికారులు, ప్రైవేటు వ్యక్తులే ఉన్నారని తెలిపారు. ఇలా రుణాలు తీసుకున్న.. రుణాలిచ్చిన బ్యాంకర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి త్వరలోనే ప్రాసిక్యూట్ చేయబోతున్నట్టు చెప్పారు.

# హైవే.. రన్‌వే..

- యుద్ధ విమానాల ల్యాండింగ్ కోసం 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ స్ట్రిప్స్'
- దేశంలో 12 జాతీయ రహదారుల ఎంపిక
- వాటిలో విజయవాడ–రాజమండ్రి రహదారి కూడా
- వ్యూహాత్మక, అత్యవసరాల కోసం రక్షణ శాఖ నిర్ణయం

**'ఎయిర్ స్ట్రిప్స్'గా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేసిన జాతీయ రహదారులు ఇవే...**

| | |
|---|---|
| 1 | విజయవాడ–రాజమండ్రి (ఏపీ) |
| 2 | చెన్నై–పుదుచ్చేరి (తమిళనాడు) |
| 3 | జంషెడ్‌పూర్–బాలాసోర్–ఛత్రపూర్–దిగా (జార్ఖండ్, ఒడిశా) |
| 4 | కిషాన్‌గంజ్–ఇస్లాంపూర్ (బిహార్) |
| 5 | ఢిల్లీ–మొరాదాబాద్ (యూపీ) |
| 6 | బిజ్‌బెహారా–చినార్‌బాఘ్ (జమ్మూ–కశ్మీర్) |
| 7 | రాంపూర్–కాత్‌గోదామ్ (యూపీ) |
| 8 | లక్నో–వారణాసి (యూపీ) |
| 9 | ద్వారకా–మాలియా (గుజరాత్) |
| 10 | ఖరగ్‌పూర్–కియోంఝూర్ (పశ్చిమ బెంగాల్) |
| 11 | మోహన్‌బారీ–తిన్సూకియా (అసోం) |
| 12 | ఫలోదీ–జైసల్మేర్ (రాజస్థాన్) |

**సాక్షి, అమరావతి బ్యూరో**

**భా**రత వైమానిక దళం తాజాగా ఆమోదించిన ప్రాజెక్టు పూర్తయితే భవిష్యత్తులో విజయవాడ–రాజమండ్రి జాతీయ రహదారి యుద్ధ విమానాలకు రన్‌వే కాబోతోంది. ఈ 160 కి.మీ. జాతీయ రహదారిని 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎయిర్ స్ట్రిప్'గా తీర్చిదిద్దాలని రక్షణ శాఖ నిర్ణయించింది. విజయవాడ–రాజమండ్రి జాతీయ రహదారితోపాటు దేశంలో 12 జాతీయ రహదారులను 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎయిర్ స్ట్రిప్స్'గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. వరదలు, తుపానులు, ఇతర ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వైమానిక దళం అమూల్యమైన సేవలు అందిస్తోంది. అత్యవసరమని భావిస్తే మావోయిస్టు ఆపరేషన్ల కోసం సైనిక బలగాలను వినియోగించాలని కేంద్ర హోంశాఖ ఎప్పటినుంచో భావిస్తోంది. అలాగే, సైనికులను అతి తక్కువ సమయంలో నిర్ణీత ప్రదేశాలకు చేర్చడం సవాల్‌గా మారింది. ఇందుకోసమే దేశంలో జాతీయ రహదారులను 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎయిర్ స్ట్రిప్స్'గా తీర్చిదిద్దాలని వైమానిక దళం సూచించింది. దీనిపై ఓ కమిటీని 2016లో ఏర్పాటుచేశారు. ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం దేశంలో 21 ప్రాంతాల్లో జాతీయ రహదారులను ఎంపిక చేసింది. వాటిలో 12 ప్రాంతాల్లోని జాతీయ రహదారులను మొదటి దశలో అభివృద్ధిపరచాలని నిర్ణయించారు. మన రాష్ట్రంలోని విజయవాడ–రాజమండ్రి జాతీయ రహదారి కూడా వాటిలో ఉంది.

### వ్యూహాత్మక ఎంపిక

'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎయిర్ స్ట్రిప్స్' అంశంలో కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగానే వ్యవహరించింది. ఎంపిక చేసిన 12 జాతీయ రహదారులను పరిశీలిస్తే ఆ విషయం స్పష్టమవుతోంది. వాటిలో అత్యధికం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు సమీపం లోనివే కావడం గమనార్హం. ఎక్కువ ఎయిర్ స్ట్రిప్స్ ఒడిశా, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, బిహార్‌లకు అనుసంధానించేవే. భవిష్యత్తులో మావోయిస్టు ఆపరేషన్ల కోసం సైనిక బలగాలను రంగంలోకి దించేందుకు వీలుగా ఈ ప్రాంతాలను ఎంపిక చేశారని స్పష్టమవుతోంది. 'ఎయిర్ స్ట్రిప్స్'గా ఎంపికలో తూర్పు తీర ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాలకు ఎక్కువ ప్రాధాన్యం కల్పించారు. ఈ ప్రాంతాలే ఏటా వరదలు, తుపానుల ముప్పును ఎదుర్కొంటున్నాయి.

### 'ఎయిర్‌స్ట్రిప్స్'గా తీర్చిదిద్దేది ఇలా..

కేంద్ర రక్షణ శాఖ, కేంద్ర రోడ్లు, జలవనరుల రవాణా శాఖ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడతాయి. దీనికోసం జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)ని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా నియమించారు. 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎయిర్ స్ట్రిప్స్'ను ఎలా తీర్చిదిద్దుతారనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై కేంద్ర రక్షణ శాఖ, ఎన్‌హెచ్‌ఏఐ గోప్యత పాటిస్తున్నాయి.

**పటిష్టంగా...**

- ఎంపిక చేసిన జాతీయ రహదారులను అత్యంత పటిష్టంగా రూపొందిస్తారు. ఆ మేరకు రహదారులను దాదాపుగా పునర్నిర్మిస్తారు.
- యుద్ధ విమానాలు దిగేటప్పుడు రోడ్లు కుంగడం, ఇతరత్రా ప్రమాదాలకు అవకాశం లేకుండా ఆ రహదారులను పటిష్టంగా నిర్మిస్తారు.
- తారుపూత మరింత బాగా వేసి దాదాపు విమానాశ్రయాల్లోని రన్‌వే మాదిరిగా నున్నగా తీర్చిదిద్దుతారు.
- ఆ జాతీయ రహదారుల నిర్వహణ కూడా అత్యున్నత ప్రమాణాలతో ఉంటుంది.
- సాధారణ రోజుల్లో ఆ జాతీయ రహదారులపై ప్రస్తుతం మాదిరిగానే అన్ని వాహనాల రాకపోకలు సాగిస్తాయి. అత్యవసర సమయాల్లో మాత్రం ఆ 'ఎయిర్ స్ట్రిప్' ప్రాంతాన్ని మూసివేస్తారు.
- కేవలం యుద్ధ విమానాలు, చాపర్లు దిగేందుకే అనుమతిస్తారు.
- ఆ సమయంలో సాధారణ వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే రూపొందిస్తారు. ఇందుకోసం బైపాస్ మార్గాలను అభివృద్ధి చేస్తారు.



**మూడు నెలల్లో దశల వారీగా పనులు ప్రారంభం**

'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎయిర్ స్ట్రిప్స్' పనులను త్వరలోనే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. విజయవాడ–రాజమండ్రి జాతీయ రహదారిని 'ఎయిర్ స్ట్రిప్'గా తీర్చిదిద్దే విషయంపై ఇప్పటికే విజయవాడలోని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సమాచారం అందింది. నాలుగు నెలల్లో ఈ పనుల సన్నాహాలు మొదలవుతాయని ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్ దీపక్‌కుమార్ ఇటీవల ఢిల్లీలోని సమీక్షా సమావేశంలో వెల్లడించారని ఓ అధికారి తెలిపారు.

# రాజ్యాంగేతర శక్తిగా సీఎం కార్యాలయం

▶ మొదటి పేజీ తరువాయి

ప్రతికూల ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంఓ బాధ్యతాయుతంగా పనిచేసేలా పరిపాలనా సంస్కరణలు తీసుకురావాలని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. సమాంతర సచివాలయంగా మారిన సీఎంఓ ఎలాంటి ఫైళ్లు నిర్వహించకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు.

**అలాంటి కార్యాలయం ఏపీ సీఎంఓ ఒక్కటే**

''ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓలో) కూడా ప్రధానమంత్రికి సలహాలు ఇచ్చిన, నోట్ రాసిన వారి సంతకాలు ఉంటాయి. గవర్నర్ కార్యాలయంలో సైతం గవర్నర్‌కు సలహా ఇచ్చిన వారి సంతకం ఉంటుంది. ఎలాంటి రికార్డులు, బాధ్యత, జవాబుదారీతనం లేకుండా పనిచేస్తున్న ఏకైక కార్యాలయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం ఒక్కటే. పారదర్శకత, బాధ్యత, జవాబుదారీతనం లేవనడానికి ఇవే నిదర్శనం'' అని ఐవైఆర్ కృష్ణారావు దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి ఆయన రాసిన లేఖలోని ముఖ్యమైన అంశాలు...

''ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంఓ)లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి, అదనపు కార్యదర్శి ఉన్నారు. అందరూ ప్రభుత్వ ఖజానా నుంచి జీతభత్యాలు తీసుకుంటున్నారు. అందువల్ల వారు నిర్వర్తించే విధులన్నీ పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాలి. అయితే, ప్రస్తుతం సీఎంఓ అధికారులు రికార్డులు నిర్వహించకుండా తమకు అనుకూలంగా కొన్ని అనధికారిక నోట్స్ నిర్వహిస్తూ పనులు పూర్తికాగానే వాటిని చించివేస్తున్నారు. దీన్నిబట్టి సీఎంఓ ఎలాంటి మాన్యువల్స్ (రికార్డులు) నిర్వహించడం లేదని, జవాబుదారీతనంతో పనిచేయడం లేదని స్పష్టమవుతోంది.

**ప్రజా ప్రయోజనాలకు విఘాతం**

ఎలాంటి నియంత్రణ లేని ఈ తరహా సీఎంఓ పనితీరు వల్ల ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలుగుతోంది. సచివాలయంలో కార్యదర్శులు, ఇతర అధికారుల్లాగే సీఎంఓ అధికారులు కూడా సర్వీస్ రూల్స్ ప్రకారం రికార్డులు నిర్వహించాలి. సీఎంఓ అధికారులు ఏయే ఫైళ్లు తెప్పించుకున్నారు? ముఖ్యమంత్రికి ఏయే సలహాలు ఇచ్చారు? ఏయే విభాగాలకు ఏమేం రాసి పంపించారు? అనే వివరాలను భద్రపరిచే విధానం ఉంటే ఫైళ్ల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తారు. ఈ జవాబుదారీతనం లేకపోవడం వల్లే సీఎంఓ అధికారులు రాజ్యాంగేతర శక్తులుగా మారి ప్రోటోకాల్‌ను కాలరాస్తున్నారు. ఉన్నతాధికారులను పక్కన పెట్టి కిందిస్థాయి వారి నుంచి నేరుగా తమకు కావాల్సిన రీతిలో ఫైళ్లు తెప్పించుకుంటున్నారు. తమ సంతకాలు లేనందున భవిష్యత్తులో వివాదాల్లో ఇరుక్కోమనే ధైర్యంతో సీఎంఓ అధికారులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు.

**పుటప్ కోసమే అయితే సెక్షన్ ఆఫీసర్లు చాలు**

ముఖ్యమంత్రి పరిశీలన కోసం ఫైల్ పంపండి (పుటప్ ఫైల్) అని రాయడానికే సీఎంఓ అధికారులు ఉన్నట్లయితే ఇందుకు ఐఏఎస్ అధికారులు అవసరం లేదు. ఎలాంటి బాధ్యత, జవాబుదారీతనం లేకుండా కేవలం ఫైల్ పుటప్ అని రాసి విభాగాలకు పంపించడం ద్వారా సీఎంకు సహాయపడటానికే అయితే సెక్షన్ ఆఫీసర్లు సరిపోతారు. సీఎంఓలో తీసుకునే నిర్ణయాలు ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాలి. సీఎంఓ పారదర్శకంగా పనిచేసేలా, ప్రతి రికార్డునూ భద్రపరిచేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకుని సంస్కరణలు అమల్లోకి తీసుకురావాలి. నా లేఖపై తీసుకున్న చర్యలను నాకు తెలియజేయాలి'' అని సీఎంకు రాసిన లేఖలో ఐవైఆర్ కృష్ణారావు పేర్కొన్నారు.

# బాబూ మీకో నమస్కారం!

▶ మొదటి పేజీ తరువాయి

కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడం కోసం ఆయన నేతృత్వం వహిస్తున్న డీఎంఆర్‌సీ (ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్)పై లేనిపోని అభాండాలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గత నెల 12వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన నేరుగా రాజీనామా లేఖ పంపారు. అయినా ఆయన స్పందించలేదు సరికదా వెంటనే విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు స్థానంలో లైట్ మెట్రో రైలు ప్రాజెక్టును జర్మనీ ఆర్థిక సంస్థ కేఎఫ్‌డబ్ల్యుకు ఇవ్వాలని నిర్ణయించారు. దీని వెనుక పెద్ద గూడు పుఠాణీ జరిగినట్లు సమాచారం. మెట్రో రైలు ప్రాజెక్టు పనులను అంచనాల కంటే చాలా ఎక్కువ రేటుకు ఎల్ అండ్ టీ, ఆఫ్కాన్స్ సంస్థలకు ఇవ్వాలని చంద్రబాబు చేసిన సూచనను శ్రీధరన్ తిరస్కరించారు. అప్పటి నుంచి ప్రభుత్వ పెద్దలు ఆయన్ను టార్గెట్ చేసుకుని ఒక వ్యూహం ప్రకారం ఆయనంతట ఆయనే రాజీనామా చేసే పరిస్థితి కల్పించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులోని రూ.1700 కోట్ల విలువైన రెండు కారిడార్ల పనులను నాలుగు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలవాలని డీఎంఆర్‌సీ ప్రతిపాదించింది. అయితే వీటన్నింటినీ ఒకే ప్యాకేజీగా టెండర్ పిలవాలని ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తెచ్చారు. తమ నిబంధనల ప్రకారం రూ.500 కోట్లకు మించిన పనుల్ని రెండు ప్యాకేజీలుగా విభజించాల్సి వుందని, అంతకంటే ఎక్కువ మొత్తానికి ఒకే టెండర్ పిలవడం వల్ల ఆర్థిక స్థోమత లేక ఎక్కువ సంస్థలు పోటీ పడే అవకాశం ఉండదని.. దీనివల్ల ఒకటి, రెండు కంపెనీలే ఎక్కువ మొత్తానికి కోట్ చేసే పరిస్థితి ఉంటుందని ప్రభుత్వానికి డీఎంఆర్‌సీ నివేదించింది. అయినా ప్రభుత్వం వినకుండా కనీసం రెండు ప్యాకేజీలుగానైనా విభజించి టెండర్లు పిలవాలని సూచించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రూ.800 కోట్లతో కారిడార్–1కు, రూ.900 కోట్లతో కారిడార్–2కు టెండర్లు పిలిచింది. ఎల్ అండ్ టీ, ఆఫ్కాన్స్, సింప్లెక్స్ సంస్థలు టెండర్లు దాఖలు చేశాయి.

**ఎల్అండ్‌టీ, ఆఫ్కాన్స్ కుమ్మక్కు**

సింప్లెక్స్ సంస్థ టెండరు దాఖలు చేశాక, తనకు ఆర్థిక స్థోమత సరిపోనందున డిస్క్వాలిఫై అవుతానని లేఖ రాసి పక్కకు తప్పుకుంది. ఈ నేపథ్యంలో కారిడార్–1కి ఎల్ అండ్ టీ 45 శాతం, ఆఫ్కాన్స్ 55 శాతం ఎక్సెస్‌కు, కారిడార్–2కు ఎల్ అండ్ టీ 45 శాతం, ఆఫ్కాన్స్ 35 శాతం ఎక్సెస్‌కు టెండర్ కోట్ చేశాయి. దీనిప్రకారం కారిడార్–1 పనులు ఎల్ అండ్ టీకి, కారిడార్–2 పనులు ఆఫ్కాన్స్‌కు దక్కుతాయి. కారిడార్–2లో 35 శాతం ఎక్సెస్‌కు కోట్ చేసిన ఆఫ్కాన్స్.. కారిడార్–1కి 55 శాతం కోట్ చేయడం వెనుక లాలూచీ ఉందని స్పష్టంగా తెలుస్తోంది. రెండు సంస్థలు రింగైనట్లు గమనించిన డీఎంఆర్‌సీ, దీనివల్ల ప్రాజెక్టుపై రూ.500 కోట్ల అదనపు భారం పడుతుందని సర్కారుకు నివేదించి టెండర్లు రద్దు చేసింది. మళ్లీ ఇలా జరక్కుండా నాలుగు ప్యాకేజీలుగా పనుల్ని విభజించి మళ్లీ టెండర్లు పిలుస్తామని ప్రతిపాదించగా ప్రభుత్వ పెద్దలు స్పందించకుండా తాము చెప్పిన వారికి పనులు ఇవ్వలేదనే ఆగ్రహంతో సంప్రదింపులను సైతం నిలిపివేసింది. పరిస్థితిని వివరించడానికి శ్రీధరన్ ఎన్నిసార్లు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరినా ఇవ్వలేదు. పైగా విజయవాడకు మెట్రో అనవసరమని, అంత ఖర్చుతో మెట్రో లైన్లు వేయడం కంటే ఫ్లైఓవర్లు కడితే సరిపోతుందని స్వయంగా చంద్రబాబు నెల క్రితం జరిగిన మంత్రివర్గ సమావేశంలో స్పష్టం చేశారు. ఆ తర్వాత ఏఎంఆర్‌సీ (అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్).. మెట్రో స్థానంలో ఎలివేటెడ్ కారిడార్ తీసుకొస్తామని ప్రకటించింది. కొద్దిరోజులకు అది సరిపోదని లైట్ మెట్రో రైలు కావాలని జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యు సంస్థతో సంప్రదింపులు జరిపి ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయించింది. ఈ దశలో చివరిగా గత నెల 5వ తేదీన శ్రీధరన్ ముఖ్యమంత్రికి లేఖ రాస్తూ లైట్ మెట్రో రైలు (ఎల్ఆర్‌టీ) విజయవాడకు సరిపోదని, ఇప్పుడున్న స్థితిలో మెట్రోయే సరైనదని పేర్కొన్నారు. అయినా పట్టించుకోని సీఎం ఎల్ఆర్‌టీ కోసం కేఎఫ్‌డబ్ల్యుతో సర్వే చేయిస్తుండడంతో మనస్తాపం చెందిన శ్రీధరన్ గత నెల 12న ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేస్తూ లేఖ పంపారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని లక్నో ప్రాజెక్టు నుంచి కూడా తప్పుకుంటానని లేఖ రాస్తే.. అక్కడి సీఎం యోగి ఆదిత్యనాథ్ దాస్ ఒప్పుకోలేదు.

## ముద్రగడ పాదయాత్రకు మళ్లీ బ్రేక్

### ఇంటివద్దే అడ్డుకున్న పోలీసులు



ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకుంటున్న పోలీసులు

**కిర్లంపూడి:** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం నిర్వహించతలపెట్టిన పాదయాత్రను పోలీసులు మళ్లీ అడ్డుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలోని ఆయన స్వగృహం నుంచి 5వ రోజైన శనివారం కూడా బయటకు రానీయకుండా చేశారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు పాదయాత్రకు అనుమతులులేవని ఓఎస్డీ రవిశంకరరెడ్డి ముద్రగడకు తెలిపారు. దీనిపై ముద్రగడ స్పందిస్తూ.. ''ఎన్ని రోజులు పాదయాత్రను ఆపుతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో మా జాతికి ఇచ్చిన హామీలను గుర్తుచేయడం కోసం పాదయాత్ర చేపడితే అడ్డుకోవడం సరికాదు. తెలంగాణ ఉద్యమం అనుమతి అడిగే చేశారా? నేను ప్రమాదకరమైన మనిషిని అనుకున్నప్పుడు నన్ను జైల్లోకి తీసికెళ్లి పారేయవచ్చు కదా. ఇన్ని వేల మందితో బందోబస్తు ఎందుకు. 24 గంటల్లో పాదయాత్రకైనా అనుమతి ఇవ్వండి లేదా మమ్మల్ని జైల్లోనైనా పెట్టండి'' అని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను ఉల్లంఘించి రహదారులను డీనోటిఫై చేసి చంద్రబాబు బ్రాందీ షాపులు పెట్టొచ్చా? అని ప్రశ్నించారు. 2014లో చంద్రబాబు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఉల్లంఘించి పాదయాత్ర చేసినా కేసు లేదా? అల్పులం కాబట్టి పాదయాత్రను అడ్డుకుని కేసులు నమోదు చేస్తారా అని పోలీసులను నిలదీశారు. అనంతరం చెవిలో పువ్వులు పెట్టుకుని ప్రభుత్వం వైఖరికి నిరసన తెలిపారు. కాగా, ముద్రగడ ఇంటి ముందు కంచాల మోత మారుమోగింది.

కాపుల కోసం గతంలో ఇచ్చిన జీవో నం.30ని హైకోర్టు కొట్టివేసిందని కాపు కులానికి చెందిన మంత్రులు దుష్ప్రచారం చేస్తున్నారని కాపు అడ్వొకేట్ ఫోరం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు ఆ జీవోను ఆమోదింపచేసిందని తెలిపారు. కొట్టివేసిందని అసత్య ప్రచారం చేసిన వారిపై కోర్టు ధిక్కరణ కేసులు పెడతామని హెచ్చరించారు.

# డాక్టర్లు దేవుళ్లేనని నిరూపించింది




వైద్యులను పరోక్షంగా దేవుళ్లు అంటారు. ఈ మాటను నిజం చేశారు అమెరికాలోని ఓ వైద్యురాలు. తన ప్రసవాన్ని ఆపేసుకుని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వేరే మహిళకు పురుడు పోసి తానూ సుఖంగా ప్రసవించి గ్రేట్ అనిపించుకుంది. ఆమె పేరు డాక్టర్ అమందా హెస్. అప్పటికే ఓ బిడ్డకు తల్లి అయిన ఆమె మరో బిడ్డను ప్రసవించబోయే సమయం దగ్గరపడింది. దీంతో ఫ్రాంక్‌ఫోర్ట్ రీజినల్ మెడికల్ సెంటర్‌లో డెలివరీ కోసం చేరింది. అదే సమయంలో తన వద్ద రెండు మూడుసార్లు చెకప్‌కు వచ్చిన మరో గర్భవతి హాలిడే జాన్సన్ కూడా అదే ఆస్పత్రిలో చేరింది. అమందా హెస్‌కు పురుడు పోసేందుకు లేబర్ రూమ్‌కు తరలించారు. ఆ సమయంలో హాలిడే నొప్పులతో బాధపడుతోందని, బిడ్డ మెడకు పేగు చుట్టుకుందని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యులంతా బ్రేకింగ్ కోసం వెళ్లారని అమందాకు తెలిసింది. దాంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ అమందా హెస్ డెలివరీ కోసం ఆమెకు వేసిన ప్రత్యేక డ్రెస్‌తోనే హాలిడే ఉన్న గదిలోకి వెళ్లింది. హాలిడేకు స్వయంగా పురుడు పోసి పండంటి బిడ్డను సురక్షితంగా చేతిలో పెట్టింది. బిడ్డను చేతిలో పెట్టిన అనంతరం లేబర్ రూమ్‌లోకి వెళ్లిన అమందా కూడా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వారిద్దరు క్షేమంగా ఉన్నారు. లేబర్ గది నుంచి వచ్చి తనకు డెలివరీ చేసిన విషయం తెలుసుకుని హాలిడే ఎంతో భావోద్వేగానికి గురైంది. ఆస్పత్రి సిబ్బంది మాత్రమే కాకుండా సోషల్ మీడియాలో కూడా డాక్టర్ అమందాపై ఇప్పుడు ప్రశంసల వర్షం కురుస్తోంది.

# రక్షాబంధన్ కానుకగా మరుగుదొడ్డి



రక్షాబంధన్... ఈ పేరు వినగానే ఎవరికైనా గుర్తుకొచ్చేదేమిటంటే అన్నాచెల్లెళ్లు ఆ రోజు ఒకచోటికి చేరుకుని తమ బంధాన్ని నెమరువేసుకోవడం. ఇంకా చెప్పాలంటే వారికి ఓ పర్వదినం. ఆ రోజున రాఖీ కట్టిన సోదరికి వారి వారి స్తోమతను బట్టి సోదరుడు కానుకలు ఇవ్వడం ఆనవాయితీ. అది వారి బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు దోహదం చేస్తుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. అయితే ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ జిల్లా వాసులు మాత్రం రాఖీ పండుగను విభిన్నంగా జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. రక్షాబంధన్ సమీపిస్తున్న నేపథ్యంలో పారిశుధ్యంపై జిల్లా స్వచ్ఛతా సమితి 'విభిన్న అమేథీ-విభిన్న సోదరుడు' అనే ఓ వినూత్న కార్యక్రమం చేపట్టింది. ఈ పథకం కింద ఇప్పటివరకూ మొత్తం 854 మంది సోదరులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. రక్షాబంధన్ సందర్భంగా వీరంతా తమ సోదరీమణులకు మరుగుదొడ్డిని కానుకగా ఇవ్వనున్నారు. సోదరులు ఇచ్చే డబ్బుతో సోదరీమణుల ఇళ్లల్లో మరుగుదొడ్లు నిర్మించనున్నారు.


సాక్షి
రాష్ట్రీయం
వైఎస్సార్ జిల్లా
ఆదివారం | ఆగస్టు | 6 | 2017
www.sakshi.com
3


కొన్ని గణాంకాల ప్రకారం, ప్రపంచంలో అతి ఎక్కువ సేంద్రియ రైతులున్న దేశం మనదే. 5,85,200 మంది సేంద్రియ సాగు చేస్తున్నారు. తర్వాతి స్థానాల్లో ఇథియోపియా(2,03,602), మెక్సికో (2,00,039), ఉగాండా (1,90,670) ఉన్నాయి.



# వైద్యురాలు అనుమానాస్పద మృతి

- 5 రోజుల క్రితం విజయవాడలో అదృశ్యం
- రైవస్ కాలువలో మృతదేహం లభ్యం
- పోలీసుల అదుపులో మాజీ ఎమ్మెల్యే కుమారుడు



**రామవరప్పాడు (గన్నవరం):** విజయవాడకు చెందిన డాక్టర్ సూర్యకుమారి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గత నెల 31వ తేదీ రాత్రి అదృశ్యమైన ఈమె శనివారం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు సమీపంలోని రైవస్ కాలువలో శవమై తేలింది. ఐదు రోజులుగా పలు కోణాల్లో విచారిస్తున్న మాచవరం పోలీసులు.. నగరంలోని సాంబమూర్తి రోడ్డులో ఆమె బైక్, చెప్పులను ఈనెల 4వ తేదీ రాత్రి కనుక్కున్నారు. బైక్ దొరికిన ప్రాంతానికి సమీపంలో రైవస్ కాలువ ఉండటంతో.. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. కాలువలో సుమారు 15 కిలోమీటర్ల మేర గాలించారు. చివరకు నిడమానూరు వద్ద మృతదేహం లభించింది. జాయింట్ పోలీస్ కమిషనర్ బీవీ రమణకుమార్ పరిశీలించి ఆ మృతదేహం ఆమెదేనని నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. క్రీస్తురాజపురం ఫిల్మ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న మృతురాలి తల్లిదండ్రులు కొర్లపాటి మరియమ్మ, విజయకుమార్ కన్నీరుమున్నీరుగా విలపించారు. వీరికి నలుగురు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. ఒక కుమార్తె హెబ్సిబా.. కర్ణాటకలో ఐఏఎస్ అధికారిగా పని చేస్తున్నారు. సూర్యకుమారి మృతి వెనుక వివాహేతర సంబంధం కారణమన్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే జయరాజు కుమారుడు విద్యాసాగర్‌తో సూర్యకుమారి సన్నిహితంగా ఉండేదని పోలీసుల విచారణలో తేలింది. ఇతనికి వివాహమై సంతానం కూడా ఉన్నారు. సూర్యకుమారి అదృశ్యమైనప్పుడు ఆమె తల్లిదండ్రులు విద్యాసాగర్‌ను అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తొలుత విద్యాసాగర్‌ను 3 రోజుల పాటు విచారించి వదిలేశారు. శనివారం రాత్రి విద్యాసాగర్‌ను పోలీసులు మళ్లీ అదుపులోకి తీసుకున్నారు.

# వెంటాడుతున్న 'ఈ-పాస్' కష్టాలు

- రాష్ట్రవ్యాప్తంగా పనిచేయని ఈ-పాస్ యంత్రాలు
- రేషన్ డీలర్లతో గొడవపడుతున్న కార్డుదారులు

సాక్షి, అమరావతి

సబ్సిడీ బియ్యం కోసం రేషన్ షాపులకు వెళ్లే పేదలకు చుక్కలు కన్పిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఆధునీకీకరణ పుణ్యమాని ఈ-పాస్ యంత్రాలు పనిచేయడంలేదు. ఆగస్టు నెలకు సంబంధించి సబ్సిడీ బియ్యం ఐదు రోజులుగా తెల్లరేషన్ కార్డుదారులకు పంపిణీచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28,660 రేషన్ షాపులుంటే వీటిలో 2011 షాపుల్లో ఈ-పాస్ మిషన్లు పనిచేయడం లేదు. మిగిలిన షాపుల్లో కూడా ఒక లబ్ధిదారుడు సరుకులు తీసుకున్నాక తిరిగి కొన్ని గంటల పాటు ఈ-పాస్ యంత్రాలు పనిచేయడం లేదు. పేదల కోసం గతంలో ఇస్తున్న 14 రకాల సరుకులను ఒక్కొక్కటిగా ప్రభుత్వం రద్దుచేస్తూ వచ్చి ప్రస్తుతం బియ్యం ఒక్కటే పంపిణీచేస్తోంది. దీంతో ఒక్క బియ్యం కోసమే కార్డుదారులు రేషన్ షాపులకు పదులసార్లు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వృద్ధులయితే తిరగలేక నానా అగచాట్లు పడుతున్నారు. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కార్డుదారులకు మాత్రమే కిలో చొప్పున పంచదార ఇస్తున్నారు.



### ప్రభుత్వ నిర్వాకంతోనే..

అనంతపురం, కర్నూలు, కృష్ణా, పశ్చిమగోదావరి తదితర జిల్లాల్లో కార్డుదారులు డీలర్లతో గొడవలకు దిగినట్లు రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందింది. గత నెల సరుకుల పంపిణీ 15వ తేదీ నాటికి ముగిసింది. సాఫ్ట్‌వేర్‌ను ఆధునికీకరించడానికి జూలై 31వ తేదీ వరకూ అవకాశం ఉన్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఆగస్టు నెల సరుకులు పంపిణీ చేయాల్సిన ఒకటో తేదీ నుంచి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసేలా ఉత్తర్వులిచ్చింది. దీంతో సమస్య ఇప్పటి వరకూ పరిష్కారంకాక అటు లబ్ధిదారులు.. ఇటు రేషన్ డీలర్లు ఆందోళన చెందుతున్నారు.

| జిల్లా | మొత్తం రేషన్ షాపులు | ఈ-పాస్ పనిచేయని రేషన్ షాపులు |
|---|---|---|
| కృష్ణా | 2,269 | 20 |
| శ్రీకాకుళం | 1,973 | 121 |
| విశాఖపట్నం | 1,700 | 110 |
| పశ్చిమగోదావరి | 2,167 | 72 |
| తూర్పుగోదావరి | 2,461 | 41 |
| కర్నూలు | 2,424 | 280 |
| గుంటూరు | 2,758 | 193 |
| వైఎస్సార్ కడప | 1,728 | 237 |
| విజయనగరం | 1,348 | 97 |
| ప్రకాశం | 2,125 | 159 |
| చిత్తూరు | 2,852 | 226 |
| అనంతపురం | 2,962 | 117 |
| నెల్లూరు | 1,893 | 338 |

# నిరంతర అధ్యయనంతోనే న్యాయవాదులకు ఉన్నతి

హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జస్టిస్ దుర్గాప్రసాద్. చిత్రంలో జిల్లా న్యాయమూర్తి జ్యోతిర్మయి తదితరులు

**విశాఖ లీగల్:** నిరంతర అధ్యయనమే న్యాయవాదుల ఉన్నతికి సోపానమని ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి యు. దుర్గాప్రసాద్ చెప్పారు. సిరిపురం వుడా చిల్డ్రన్స్ ఏరినాలో శనివారం విశాఖ న్యాయవాదుల సంఘం డీవీ సుబ్బారావు స్మారకార్థం వృత్తిలో నైపుణ్యాల వృద్ధిపై నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు న్యాయవాదుల ప్రతిభకు దర్పణంగా నిలుస్తాయని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వెంకట జ్యోతిర్మయి మాట్లాడుతూ మౌలిక సూత్రాలు, వృత్తిలో క్రమశిక్షణ, కోర్టులో ప్రవర్తించే తీరు సాక్షుల విచారణ, వివరించే తీరుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు, 2వ అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యు.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సింహం... చంద్రబాబు గుంటనక్క

- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి జోగి రమేష్
- చక్రపాణిరెడ్డితో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించాం
- టీడీపీకి దమ్ముంటే 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి



మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి జోగి రమేష్. చిత్రంలో పార్టీ నేతలు

**విజయవాడ:** రాష్ట్రంలో టీడీపీ రాక్షస పాలనపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాలలో సింహంలా కొన్ని వేల మంది మధ్య గర్జిస్తే... గుంటనక్క చంద్రబాబు పెదవి విప్పకుండా చిత్తకార్తె కుక్కలాంటి ఎమ్మెల్యేలు, మంత్రులు, చోటా మోటా నాయకులతో మాట్లాడిస్తున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి జోగి రమేష్ ఎద్దేవా చేశారు. జగన్‌పై అవాకులు, చవాకులు పేల్చితే సహించేది లేదని హెచ్చరించారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణులతో కలిసి ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ విశ్వసనీయతకు, విలువలకు మారుపేరని, అందుకే టీడీపీని వదిలి వచ్చిన ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డితో రాజీనామాతో చేయించి పార్టీలోకి తీసుకున్నారని చెప్పారు. తమ పార్టీకి చెందిన 21 మంది ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనుగోలు చేసిన చంద్రబాబు ఒక్కరితో కూడా రాజీనామా చేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. ''ఈ రోజు చిత్తకార్తె కుక్కలను, మంత్రులు దేవినేని ఉమ, అయ్యన్నపాత్రుడు, మా పార్టీలో గెలిచి మంత్రి అయిన వ్యక్తిని అడుగుతున్నాం.. మీకు విలువలు, విశ్వసనీయత ఉంటే రండి తేల్చుకుందాం. మేము ఎమ్మెల్సీ పదవిని నంద్యాల మీటింగులో మీ ముఖాన కొట్టాం. ఆ సత్తా, ధైర్యం, దమ్ము మీకు ఉందా?'' అని సవాలు విసిరారు.

### చంద్రబాబు రాక్షసుడే...

చంద్రబాబు అనేక రకాలుగా ప్రజలను వంచించిన రాక్షసుడని, ఆ రాక్షసుడిని వధించే క్రమంలో పురాణాలను ఉటంకిస్తూ మాట్లాడిన మాటలను చిలవలు పలవలుగా దుష్ప్రచారం చేస్తున్నారని మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్ చెప్పారు. నంద్యాలలో వైఎస్ జగన్ ప్రసంగంపై టీడీపీ నేతలు చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. పాతేస్తామని, అంతు చూస్తామని టీడీపీ నేతలు అసెంబ్లీలో మాట్లాడిన మాటల సంగతేంటని ప్రశ్నించారు. జగన్ దిష్టిబొమ్మలు తగులబెట్టి ఇప్పటికే ఒకరు విజయవాడలో ఒళ్లు కాల్చుకుని హాస్పిటల్‌లో చేరారని, ఇప్పుడు మాట్లాడుతున్న నేతలకూ అదే శాస్తి జరుగుతుందని చెప్పారు.

# గుంటూరుకు హైకోర్టు న్యాయమూర్తుల రాక



హైకోర్టు న్యాయమూర్తులతో అర్బన్ ఎస్పీ విజయరావు

**పట్నంబజారు (గుంటూరు):** హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.రజిని, జస్టిస్ సురేష్‌కుమార్ కైత్, జస్టిస్ ఎం.సీతారామమూర్తి శనివారం గుంటూరుకు వచ్చారు. జిల్లా కోర్టులో జరుగుతున్న వర్క్‌షాప్‌నకు హాజరయ్యేందుకు వచ్చిన వీరిని అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

# చీప్ పబ్లిసిటీకి రూ. లక్ష జరిమానా

విద్యుత్ కనెక్షన్ వివాదంలో మోదీ, చంద్రబాబు, వైఎస్ జగన్‌లపై ఓ వ్యక్తి ఆరోపణలు

**సాక్షి, హైదరాబాద్:** పబ్లిసిటీ కోసం ప్రయత్నంలో భాగంగా ప్రముఖులపై పిటిషన్ వేసిన వ్యక్తికి రాష్ట్ర వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. విద్యుత్ కనెక్షన్ తొలగింపు వ్యవహారంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులపై ఆరోపణలు చేస్తూ.. వారిని ప్రతివాదులుగా పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేయడంపై కమిషన్ విస్మయం వ్యక్తం చేసింది. గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన పోతూరి తులసీదాస్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా అతనికి రూ.లక్ష జరిమానా విధించింది. చీప్ పబ్లిసిటీ కోసమే పిటిషనర్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారని కమిషన్ మండిపడింది. జరిమానా మొత్తాన్ని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని తులసీదాస్‌ను ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర కమిషన్ చైర్మన్ జస్టిస్ నౌషద్ అలీ ఇటీవల తీర్పు వెలువరించారు. పిటిషన్ వివరాలు.. చిలకలూరిపేటలో తన ఇంటికి విద్యుత్ కనెక్షన్ తొలగించడంపై తులసీదాస్ జిల్లా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించాడు. రూ.18 లక్షల పరిహారం ఇప్పించాలని కూడా కోరాడు. ఇంటికి విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించాలని అధికారులను జిల్లా ఫోరం ఆదేశించింది. అయితే పరిహారాన్ని నిరాకరించింది. దీనిపై తులసీదాస్ రాష్ట్ర ఫోరంలో అప్పీల్ చేశారు. ఇదే సమయంలో తులసీదాస్ అన్న, వదినలు కూడా పిటిషన్ వేశారు. వీటన్నింటినీ కలిపి విచారించాలని జిల్లా ఫోరంను రాష్ట్ర ఫోరం ఆదేశించింది. ఈ సందర్భంగా జిల్లా ఫోరంలో వేసిన పిటిషన్‌లో తులసీదాస్.. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్ తనకు హాని తలపెట్టేందుకు అధికారులకు లంచాలు ఇచ్చారని పేర్కొన్నాడు. జిల్లా ఫోరం తులసీదాస్ పిటిషన్‌ను కొట్టేస్తూ రూ. 20 వేల జరిమానా విధించింది. దీనిపై తులసీదాస్ మళ్లీ రాష్ట్ర కమిషన్‌ను ఆశ్రయించగా అతనికి రూ. లక్ష జరిమానా విధించారు.

# జీసీసీ లాభాల్లో గిరిజనులకు వాటా

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు

**లబ్బీపేట(విజయవాడ తూర్పు)/సాక్షి, అమరావతి:** గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఆర్జిస్తున్న లాభాల్లో గిరిజనులకు వాటా ఇవ్వాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు అధికారులను ఆదేశించారు. జీసీసీ నూతన ఉత్పత్తులైన నన్నారి షర్బత్, త్రిఫల షర్బత్ టెట్రా ప్యాక్‌లను ఆయన శనివారం విజయవాడలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జీసీసీ వార్షిక టర్నోవర్ గతంలో రూ.90 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ.247 కోట్లకు చేరిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.317 కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మూడేళ్లుగా జీసీసీ లాభాల బాటలో నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ ఎండీ రవీంద్రనాథ్, అరకు ఎమ్మెల్యే కె.సర్వేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.పద్మ, విజిలెన్స్ డైరెక్టర్ గిరిజాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రు, ప్రకాశం జిల్లా దేవరపల్లి దళితులకు న్యాయం చేస్తామని మంత్రి నక్కా ఆనందబాబు చెప్పారు. ఆయన శనివారం 'సాక్షి'తో మాట్లాడారు. దేవరపల్లి దళితుల భూముల్లో చెరువు తవ్వారని, ఆ చెరువును పూడ్చివేసి, తిరిగి అదే భూమిని బాధితులకు ఇప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# బియ్యపు గింజపై వీణ



విశాఖ జిల్లా యలమంచిలి మండలం ఏటికొప్పాక కళాకారుడు మరో కళాఖండాన్ని తీర్చిదిద్దారు. జాతీయ అవార్డు గ్రహీత చిన్నయాచారి బియ్యపు గింజపై వీణ రూపాన్ని తయారు చేశారు. ఏటికొప్పాక కళాకారులకు లక్క బొమ్మల తయారీలోనే కాక సూక్ష్మ కళల్లోనూ ప్రావీణ్యం ఉందని నిరూపించారు. బియ్యపు గింజపై 4 మిల్లీ మీటర్ల బ్రహ్మజెముడు ముల్లుతో వీణను తయారు చేసి ఆకట్టుకున్నాడు. ఈ కళాఖండాన్ని తయారు చేసేందుకు 5 రోజుల సమయం పట్టిందని చిన్నయాచారి తెలిపారు.

- యలమంచిలి రూరల్



# ప్రజల్లోకి టీటీవీ దినకరన్

- అమ్మ పార్టీలో కొత్త కోణం
- అన్నాడీఎంకే మరో టీం ఏర్పాటు



**సాక్షి ప్రతినిధి, చెన్నై:** అన్నాడీఎంకే అధినేత్రి జయలలిత కన్నుమూసిన నాటి నుంచి అనేక మలుపులు తిరుగుతున్న పార్టీ రాజకీయాల్లో శనివారం మరో మలుపు చోటుచేసుకుంది. అన్నాడీఎంకే(అమ్మ) పార్టీ ఉప ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్‌ను పార్టీ ప్రధాన కార్యాలయం ప్రవేశంపై సీఎం ఎడపాడి నిషేధం విధించడంతో ప్రత్యామ్నాయ బాటపట్టారు. పార్టీపై తన ముద్రవేసుకుంటూ 60 మంది నిర్వాహకులతో కొత్త బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ బృందంలో వివిధ పదవుల కింద 20 మంది ఎమ్మెల్యేలు, 12 మంది మాజీ మంత్రులకు చోటిచ్చారు. త్వరలో మరో జాబితా విడుదల చేస్తున్నట్లు దినకరన్ శనివారం ప్రకటించారు. దినకరన్ చర్యలతో తమిళనాడు ప్రభుత్వం మండిపడింది. దినకరన్ నియామకాలు చెల్లవని ఎడపాడి వర్గీయులు వ్యాఖ్యానిస్తున్నారు. దినకరన్ టీం జాబితాల్లోని ముగ్గురు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ఎడపాడితోనే ఉంటామని బహిరంగంగా ప్రకటించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయధరణి శనివారం దినకరన్ ఇంటికి వెళ్లి కలుసుకోవడం చర్చనీయాంశమైంది.

# వచ్చే ఎన్నికల్లో కర్నూలు నుంచి పోటీ

టీజీ వెంకటేశ్ కుమారుడు టీజీ భరత్



టీజీబీ యూత్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న భరత్

**కర్నూలు (టౌన్):** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు నుంచి పోటీచేస్తానని టీడీపీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ కుమారుడు టీజీ భరత్ స్పష్టంచేశారు. శనివారం సాయంత్రం ఆయన కర్నూలులో టీజీబీ యూత్, ట్రేడ్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలులో పుట్టి పెరిగి నగరాభివృద్ధికి కృషి చేస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా పోటీలో నిలుస్తానని స్పష్టం చేశారు. కాగా టీజీ భరత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు నంద్యాలలో ఇప్పటికే టీడీపీలో ఆధిపత్య పోరు సాగుతోంది. టీజీబీ వ్యాఖ్యలతో కర్నూలులోనూ సీట్ల లొల్లి మొదలైంది. ఇప్పటికే కర్నూలులో ఎస్వీ మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరారు. దీంతో వచ్చే ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఎస్వీ మోహన్‌రెడ్డికి ఇస్తారా? లేక టీజీ భరత్‌కు ఇస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

సాక్షి
వైఎస్‌ఆర్‌ జిల్లా
ఆదివారం | ఆగస్టు | 6 | 2017



పి.కరుణాకరన్‌ (సీపీఎం)
## రాయని డైరీ
మాధవ్‌ శింగరాజు

రోజూ లేచి లోక్‌సభకు వెళ్లాలంటే కష్టంగా ఉంటోంది. లేవడం, వెళ్లడం.. కష్టం కాదు. సభ లోపల ఉండడం కష్టంగా ఉంటోంది. కారిడార్‌లో నిన్న ఎవరో సడన్‌గా ఆపి అడిగారు – ‘మీరేమిటీ ఇలా ఉన్నారూ?’ అని!

“నేను ఇలా ఉండడం ఏంటి?! నేను ఎలా ఉంటానని మీరు అనుకున్నారు? నేను ఎలా ఉండాలని మీరు అనుకుంటున్నారు?” అని అడిగాను.

“మీరు కరుణాకరనే కదా?” అన్నాడు ఆ వ్యక్తి ఆశ్చర్యపడుతూ. “అవును నేను కరుణాకరన్‌నే” అన్నాను నేనూ ఆశ్చర్యపోతూ.

“ఏం లేదు లెండి. మీరు నాకు తెలిసిన కరుణాకరనేమో అనుకున్నాను” అనుకుంటూ వెళ్లిపోయాడు.

“హలో.. హలో.. మీకు తెలిసిన కరుణాకరన్‌ది కూడా లోక్‌సభేనా? రాజ్యసభకు వెళ్లబోయి ఏదో ఆలోచిస్తూ ఇటు గానీ వచ్చేశారా!” అని వెనక్కు పిలిచి అడిగాను. “అయితే రాజ్యసభలో కూడా ఇంకో కరుణాకరన్‌ ఉన్నారా?” అని మళ్లీ ఎగ్జయిట్‌ అయ్యాడు ఆ వ్యక్తి.

“ఉన్నాడో లేదో నాకూ తెలీదు. ఒకవేళ ఉండి ఉంటే, మీకు తెలిసిన కరుణాకరన్‌ అతడే అయ్యుండొచ్చు కదా..” అన్నాను.

నిరాశగా చూశాడు. “అయితే మీరు కాదన్న మాట” అనుకుంటూ వెళ్లిపోయాడు.



నేను కాకపోవడం ఏమిటో నాకు అర్థం కాలేదు! సభ లోపలికి వెళ్దామంటే భయమేసింది. అక్కడ ఇంకా చాలామంది ఉంటారు.. మెజారిటీ వ్యక్తులు! ధైర్యం చేసి వెళ్లాను.

లోపల సుమిత్రా మహాజన్‌ మా వాళ్లను కోప్పడుతున్నారు. “ఇది కురుక్షేత్రం కాదు.. కర్మక్షేత్రం. వెళ్లి కూర్చోండి” అంటున్నారు. బీజేపీలో ఒక్కరూ భారతీయ భాషల్లో మాట్లాడ్డం లేదు. అంతా భారతంలోని క్యారెక్టర్స్‌లా ఉన్నారు.

ఇంటికి వచ్చాక సి.ఎం.కి ఫోన్‌ చేశాను. “నా వల్ల కావట్లేదు కామ్రేడ్‌.. అది లోక్‌సభలా లేదు. మహాభారత్‌ టీవీ సీరియల్‌లా ఉంది” అన్నాను.

“ఇప్పుడా సీరియల్‌ రావట్లేదు కదా” అన్నారు కామ్రేడ్‌ పినరయి విజయన్‌.

“పాత క్యాసెట్‌లు దొరుకుతాయి కామ్రేడ్‌. అది కాదు సమస్య” అన్నాను.

ఆయన నవ్వారు. లేక నవ్వినట్లు నాకు అనిపించిందో!

“ఫ్లోర్‌ లీడర్‌వి.. నువ్వే అలా అంటే ఎలా కరుణా..” అన్నారు ఆపేక్షగా.

“ఫ్లోర్‌ బయట ఉన్నారు. మీకేం తెలుస్తుంది కామ్రేడ్‌” అన్నాను నేను.

పెద్దగా నవ్వారు పినరయి విజయన్‌.

“ఫ్లోర్‌ బయట ఉన్నవాళ్లనైనా ఈ బీజేపీ వాళ్లు సుఖంగా ఉండనిస్తారని ఎందుకు అనుకుంటున్నావు కరుణాకరన్‌” అన్నారు.

ఆయన కష్టం నాకు అర్థమైంది! అరుణ్‌జైట్లీ అదివారం ఉదయాన్నే కేరళలో ఫ్లైట్‌ దిగుతున్నారు.

# విలువలే గెలవాలి!

త్రికాలమ్


కె. రామచంద్రమూర్తి

నంద్యాల శాసనసభ స్థానం కోసం జరుగుతున్న హోరాహోరీ పోరాటంలో ప్రతిపక్ష నాయకుడు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే నైతిక విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్‌ఆర్‌సీపీలో చేరాలని నిర్ణయించుకున్న శిల్పా చక్రపాణిరెడ్డికి జగన్‌మోహన్‌రెడ్డి అనూహ్యమైన పరీక్ష పెట్టారు. తెలుగుదేశం పార్టీ టికెట్టు పైన గెలుచుకున్న శాసనమండలి స్థానానికి రాజీనామా చేసి వస్తేనే పార్టీలోకి ఆహ్వానిస్తానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి మాదిరి నీతిలేని రాజకీయం చేయలేనని స్పష్టం చేశారు. చేతిలో ఉన్న మండలి స్థానం వదులుకోవడానికి ధైర్యం కావాలి. బాగా ఆలోచించుకున్న తర్వాత మండలి స్థానానికి రాజీనామా చేసి వైఎస్‌ఆర్‌సీపీలో చేరడానికే చక్రపాణిరెడ్డి నిర్ణయించుకున్నారు. గురువారంనాడు నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో తన రాజీనామా లేఖను జగన్‌మోహన్‌రెడ్డికి సమర్పించారు చక్రపాణిరెడ్డి. స్పీకర్‌ ఫార్మాట్‌లో శాసనమండలి అధ్యక్షుడిని ఉద్దేశించి రాసిన రాజీనామా లేఖను అనంతరం మండలి అధ్యక్షుడి కార్యాలయానికి పంపించారు. అరుణాచలప్రదేశ్‌ నుంచి ఆంధ్రప్రదేశ్‌ వరకూ దేశ వ్యాపితంగా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం భ్రష్టుపడుతున్న తీరు చూసినవారికి వైఎస్‌ఆర్‌సీపీ పాటించిన నైతికత ఆనందం కలిగించి తీరుతుంది.

ఈ పార్టీ స్థాపించినప్పటి నుంచీ చట్టసభలలో సభ్యత్వానికి రాజీనామా చేస్తేనే పార్టీలో చేర్చుకోవాలనే నియమాన్ని పట్టింపుతో అమలు చేశారు. కాంగ్రెస్‌ నుంచి వచ్చిన శాసనసభ్యులంతా రాజీనామాలు చేసి ఉపఎన్నికలలో గెలిచారు. ఢిల్లీలో, అమరావతిలో, హైదరాబాద్‌లో అధికారంలో ఉన్న పార్టీలు పాటించని నైతిక విలువలనూ, ప్రదర్శించని రాజ్యాంగ నిబద్ధతనూ యువనాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి పాటించినందుకు అభినందించి తీరాలి. నంద్యాల రణక్షేత్రంలో చక్రపాణిరెడ్డి బాసట చాలా ముఖ్యమైనది. వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి విజయం సాధించాలంటే అతని సోదరుడు చక్రపాణిరెడ్డి సహకారం ప్రధానం. నంద్యాల విజయం వైఎస్‌ఆర్‌సీపీకీ, జగన్‌మోహన్‌రెడ్డికీ చాలా అవసరం. చావోరేవో తేల్చుకోవలసిన సందర్భం. శాసనమండలి స్థానం వదులుకోవడానికి చక్రపాణిరెడ్డి అంగీకరించకపోతే ఆయన వైఎస్‌ఆర్‌సీపీలో చేరే అవకాశం లేదు. నంద్యాలలో విజయావకాశాలు ఆ మేరకు దెబ్బతినేవి. ఇది తెలిసి కూడా సీటు వదులుకోవాలని జగన్‌మోహన్‌రెడ్డి షరతు విధించడం విశేషం. ఒక విధంగా నంద్యాల ఉప ఎన్నికలో విజయం కన్నా నైతికత, రాజ్యాంగ స్ఫూర్తి పాటించడమే తనకు ముఖ్యమని జగన్‌ చాటి చెప్పినట్టు అయింది. దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులలో ఈ అంశం చర్చనీయాంశం కాకపోవచ్చు. పత్రికలూ, వార్తా చానళ్ళూ ప్రాముఖ్యం ఇవ్వకపోవచ్చు. జాతీయ స్థాయిలో చానళ్ళ, పత్రికల దృష్టి వేరే అంశాలపైన ఉండవచ్చు. స్థానిక మీడియా సంగతి సరేసరి. తగినంత ప్రచారం లభించకపోయినప్పటికీ ఇది అన్ని రాజకీయ పార్టీలూ గమనించవలసిన పరిణామం. విలువలు పాటించే విషయంలో అధికార పార్టీకీ, ప్రతిపక్షానికీ ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తిస్తారో లేదో మరి. ఇది కారుమబ్బుల్లో తళుక్కున కనిపించిన కాంతిరేఖ.

### గెలుపే ప్రధానం

చంద్రబాబు ఎన్నికల వ్యూహ రచనలో దిట్ట. మూడు దశాబ్దాలకు పైగా అనేక ఎన్నికలలో పోరాడిన అనుభవం ఆయనది. ముఖ్యమంత్రికి గెలుపే ప్రధానం. ఏ విధంగా గెలిచామన్నది అప్రధానం. లక్ష్యం ముఖ్యం. మార్గం కాదు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ ఉప ఎన్నిక జరిగినా విజయం సాధించేందుకు చంద్రబాబు శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. నైతిక విలువలతో పనిలేదు. రాజకీయ విలువలకు పాతర వేసినా పర్వాలేదు. గెలవాలి. తిమ్మిని బమ్మిని చేసైనా సరే, ఆరు నూరైనా సరే, ఎంత ఖర్చు అయినా సరే విజయం సాధించి తీరాలి. ఉపఎన్నికలో ఒక సీటు గెలిచినా ఓడినా ప్రభుత్వ సుస్థిరతకు భంగం లేదు. చట్టసభలలో స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ఉపఎన్నిక జరుగుతున్న ఒక్క స్థానం గెలుచుకోవడంపైనే తన రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉన్నట్టు సర్వశక్తులూ వొడ్డి పోరాడటం చంద్రబాబు స్వభావం. ప్రత్యర్థులతో పోల్చుకొని ప్రతిరోజూ బేరీజు వేసుకోవడం, ప్రతి పోటీలో తనదే పైచేయి కావాలనుకోవడం, విజయం కోసం అన్ని రకాల నియమాలనూ ఉల్లంఘించి, అడ్డదారులు తొక్కడం ఆయనకు అలవాటు. ఇప్పుడు నంద్యాలలోనూ అదే చూస్తున్నాం. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత చంద్రబాబు ప్రణాళికలో నంద్యాల అత్యధిక ప్రాముఖ్యం సంతరించుకున్నది. వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌ రెడ్డి సమర్థుడూ, స్థానికంగా విశేషమైన ప్రాబల్యం కలిగిన వ్యక్తీ కావడంతో చంద్రబాబు పని మరింత కష్టభూయిష్టమైపోయింది. భూమా నాగిరెడ్డి భార్య శోభ 2014 ఎన్నికల ప్రచారంలో కారు ప్రమాదంలో దుర్మరణం పాలైన కారణంగా సానుభూతి పవనాలు వీచినప్పటికీ టీడీపీ అభ్యర్థి మోహన్‌రెడ్డి కంటే వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి నాగిరెడ్డి (శోభ భర్త)కి స్వల్ప మెజారిటీ (3,604 ఓట్లు) లభించింది. నాగిరెడ్డికి 82,194 (46.97 శాతం) ఓట్లు రాగా, మోహన్‌రెడ్డికి 78,590 ( 44.91శాతం) ఓట్లు వచ్చాయి.

ఎన్నికలైన తర్వాత వైఎస్‌ఆర్‌సీపీకి చెందిన శాసనసభ్యులను తెలుగుదేశంలోకి చేర్చుకోవడానికి ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగం చేశారు. ప్రతిపక్ష సభ్యులను వేధించారు. బెదిరించారు. ప్రలోభపెట్టారు. వారి బలహీనతలు తెలుసుకొని వారితో ఆడుకున్నారు. నాగిరెడ్డిపైన పోలీసులను ప్రయోగించారు.



ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్‌ కేసు పెట్టించారు. రౌడీషీట్‌ తెరిపించారు. పద్నాలుగు రోజులు జైల్లో పెట్టించారు. చతుర్విధ ఉపాయాలు ప్రయోగించి ఆయన చేత తప్పు చేయించారు. పార్టీ ఫిరాయించే వరకూ ఆయనను వేధిస్తూనే ఉన్నారు. ఒక వైపు పోలీసు కేసులతో వేధించడం, మరో వైపు మంత్రి పదవి చూపించి ఊరించడం. ఆ విధంగా నాగిరెడ్డి సహా 21 మంది వైఎస్‌ఆర్‌సీపీ శాసనసభ్యుల చేత పార్టీ ఫిరాయింపజేశారు. వారిలో ఒక్కరంటే ఒక్కరు కూడా శాసనసభ స్థానానికి రాజీనామా చేయలేదు. నాగిరెడ్డి వ్రతం చెడినా ఫలం దక్కలేదు. మంత్రి పదవి అందని ద్రాక్షే అయింది. మానసికంగా కుంగిపోయారు. మండలి ఎన్నికలలో తన అభీష్టానికి భిన్నంగా పని చేయాలని నాగిరెడ్డిపైన ఒత్తిడి పెరిగింది. చంద్రబాబు అమరావతికి పిలిపించుకొని నాగిరెడ్డిని మందలించారు. అపరాధభావంతో, అవమానభారంతో భూమా గుండెపోటు వచ్చి మరణించారు. ఆ క్షణం నుంచీ నంద్యాల స్థానం ఎట్లా నిలబెట్టుకోవాలో చంద్రబాబు ఆలోచిస్తున్నారు.

### నువ్వా-నేనా?

భూమా నాగిరెడ్డి మరణం తర్వాత మంత్రివర్గంలోకి నలుగురు ఫిరాయింపుదారులను చంద్రబాబు తీసుకున్నారు. భూమా కుమార్తె అఖిలప్రియ వారిలో ఒకరు. నంద్యాల స్థానం తమ కుటుంబానికే చెందాలని అఖిలప్రియ కోరుకోవడం సహజం. ఆ స్థానం గెలుచుకునేందుకు టీడీపీ టికెట్టు తనకే దక్కాలని 2014లో స్వల్ప తేడాతో ఎన్నికలలో ఓడిపోయిన శిల్పామోహన్‌రెడ్డి ఆశించడం ధర్మం. ఎవరినీ వదులుకోలేని డోలాయమాన స్థితిలో చంద్రబాబుని చూసిన శిల్పా మోహన్‌రెడ్డి వైఎస్‌ఆర్‌సీపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఆ విధంగా వైఎస్‌ఆర్‌సీపీకీ బలమైన అభ్యర్థి లభించారు. పెరుగుతున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రాబల్యంతో మోహన్‌రెడ్డి సొంత బలం తోడైతే విజయం సాధ్యం. ఎట్లాగైనా నంద్యాల స్థానం నిలబెట్టుకోవాలన్న సంకల్పంతో చంద్రబాబు తనకు తెలిసిన విద్య ప్రదర్శించడం ప్రారంభించారు. మూడేళ్ళలో నంద్యాల ప్రజలకు కనిపించని చంద్రబాబు తరచూ తమ మధ్యకు రావడం, అడగని వరాలు గుప్పించడం, అన్ని వర్గాల ప్రజలతో చనువు ప్రదర్శించడం ప్రజలకు ఆశ్చర్యం కలిగించింది. నంద్యాలలో వైశ్యులు గణనీయంగా ఉన్నారు కనుక వారికి అవసరమైన భవనం కట్టిస్తానని వాగ్దానం చేశారు. అడిగినవారికీ, అడగనివారికీ రకరకాల పథకాలు మంజూరు చేశారు. ఎన్నికల షెడ్యూల్‌ ప్రకటించక ముందే అన్ని వర్గాలకీ అన్ని రకాల వాగ్దానాలు చేశారు.

నంద్యాల పట్టణంలో ముస్లింలు 70 వేల పైచిలుకు ఉంటారు. వారిని ప్రసన్నం చేసుకోవాలంటూ మాజీ మంత్రి ఫారుఖ్‌ని పట్టుకోవాలి. 2014 ఎన్నికల సమయంలో నంద్యాల టిక్కెట్టు ఆశించిన ఫారుఖ్‌కి చంద్రబాబు ఇంటర్వ్యూ దొరకటం కష్టమైంది. అప్పటి నుంచి ముఖ్యమంత్రికీ, పార్టీకీ దూరంగా ఉంటున్న మాజీ మంత్రిని పిలిపించుకొని ఆయనకు శాసనమండలి సభ్యత్వమే కాకుండా శాసనమండలి అధ్యక్ష పదవి కూడా ఇస్తానంటూ వాగ్దానం చేసి ఆయనను రంగంలో దింపారు. చక్రపాణి పదవీ విరమణ అనంతరం మండలి అధ్యక్ష స్థానం ఖాళీగా ఉంది. ఇదే అధ్యక్ష పదవి చక్రపాణిరెడ్డికి చంద్రబాబు ఇవ్వజూపారు. అది మోహన్‌రెడ్డి వైఎస్‌ఆర్‌సీపీలో చేరక మందు ముచ్చట. చక్రపాణిరెడ్డి టీడీపీలో కొనసాగినప్పటికీ అన్నకి వ్యతిరేకంగా ఎంత శక్తిమంతంగా పని చేయగలరనే విషయంపై తెలుగుదేశంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పైగా, నంద్యాలలో గెలవాలంటే చక్రపాణిరెడ్డి మద్దతు కంటే ఫారుఖ్‌ మద్దతు అవసరమని భావించిన చంద్రబాబు ఫారుఖ్‌ని మండలి అధ్యక్ష పదవి చూపించి సుముఖం చేసుకున్నారు. చంద్రబాబు మాట నిలబెట్టుకుంటారన్న విశ్వాసం లేకపోయినప్పటికీ ఫారుఖ్‌ యాంత్రికంగా తెలుగుదేశం అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి తరఫున ముస్లిం సమాజంలో ప్రచారం చేస్తున్నారు. ముస్లింలలో వైఎస్‌ రాజశేఖరరెడ్డి పట్ల ఆరాధనాభావం ఉన్నది. నాలుగు శాతం రిజర్వేషన్లు ఇప్పించింది వైఎస్‌ఆర్‌ అనే విషయం ముస్లింలు తరచుగా ప్రస్తావిస్తూ ఉంటారు. చంద్రబాబు చేస్తున్న హడావుడి చూసి నంద్యాల ప్రజలు నివ్వెరపోతున్నారు. ఆయన ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉంది. అది ఎంతమేరకు ఉన్నదనే విషయంలో అభిప్రాయ భేదాలు ఉండవచ్చు.

సాధారణ పరిస్థితులలో, 174 స్థానాలతో కలిపి నంద్యాల స్థానానికి కూడా ఎన్నిక జరిగి ఉంటే వైఎస్‌ఆర్‌సీపీ విజయం ఖాయం. ఫిరాయించిన ఇతర ఇరవై మంది ఎంఎల్‌ఏలు రాజీనామా చేసి ఉప ఎన్నికలు జరిగి, వాటితో పాటుగా నంద్యాల ఉప ఎన్నిక కూడా జరిగి ఉన్నట్లయితే వైఎస్‌ఆర్‌సీపీకి విజయావకాశాలు స్పష్టంగానే ఉండేవి. కానీ ఒక్క నంద్యాలలోనే ఎన్నికలు జరగడం, ప్రభుత్వ యంత్రాంగాన్నీ, టీడీపీ యంత్రాంగాన్ని పూర్తి స్థాయితో చంద్రబాబు నంద్యాల నియోజకవర్గంలో దింపడంతో పోటీ నువ్వా–నేనా అన్నట్టు సాగుతోంది. ఏ రోజు చూసినా నంద్యాలలో అరడజను మందికి తక్కువ కాకుండా మంత్రులు మకాం వేసి ఉంటున్నారు. శాసనసభ్యులు సరేసరి. డబ్బు విచ్చలవిడిగా ఖర్చు చేయడానికి టీడీపీ ఏర్పాట్లు చేసుకున్నది. వైఎస్‌ఆర్‌సీపీ చేతిలో అధికారం లేదు. నిధులు లేవు. అయినప్పటికీ చక్రపాణిరెడ్డి చేరికతో వైఎస్‌ఆర్‌సీపీ పట్ల సానుకూలత పెరిగింది. తొమ్మిదో తేదీ నుంచి ఎన్నికల ప్రచారం ముగిసే వరకూ నంద్యాలలోనే ఉంటానంటూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సంఘం మాజీ సలహాదారు కేజే రావు ఎలక్షన్‌ వాచ్‌ ఆధ్వర్యంలో నంద్యాలలో పర్యటించబోతున్నారు. ఒక సార్వత్రిక ఎన్నికకు ఉండే ప్రాముఖ్యం నంద్యాల ఉప ఎన్నిక సంతరించుకోవడం విశేషం. నంద్యాల ఎన్నిక రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో వైఎస్‌ఆర్‌సీపీ విజయానికి నాంది పలుకుతుందేమో చూడాలి. ఫలితం ఏ విధంగా ఉన్నప్పటికీ ఇది చారిత్రక ఉపఎన్నిక కాబోతున్నది. రాజకీయ విలువలకూ, నైతికతకూ ప్రజలు ఎంత ప్రాధాన్యం ఇస్తారో ఈ ఎన్నికలో నిర్ధారణ అవుతుంది.

# వందేళ్ల సంక్షోభంలో చేనేత

సందర్భం


చిల్లపల్లి మోహనరావు

గడచిన వందేళ్లలో ఎన్నో ఒడిదుడుకులు, సంక్షోభాలు ఎదురైనా నేతన్నల మనోబలంతో చేనేత పరిశ్రమ మనుగడ సాగిస్తూనే వుంది. ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలు లేకున్నా ఏటా 7 వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం సంపాదిస్తోంది. టెక్స్‌టైల్‌ మిల్లులు, మరమగ్గాల బారి నుంచి రక్షణ కల్పించి చేనేత వస్త్రాలకు మార్కెట్‌ కల్పించితే లక్షలాది మందికి ఉపాధి కలుగుతుంది. మహానేత, నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వారానికి ఒకరోజు ప్రభుత్వ ఉద్యోగులు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపుతో చేనేత అమ్మకాలు పెరిగి అప్పుడు ఎంతో ఊరట కలిగింది.

ప్రస్తుతం చేనేత రంగ సంక్షోభ నివారణకు సమగ్ర మార్పులు అవసరం. చిలపల నూలుపై 5%, పూర్తయిన వస్త్రంపై 10% జీఎస్టీ పన్ను విధింపుతో పరిశ్రమ మనుగడకే చేటు వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది జూన్‌ 15న వైఎస్సార్‌ సీపీ అధినేత వై.ఎస్‌. జగన్మోహన్‌ రెడ్డి ఈ విషయమై కేంద్రానికి లేఖ రాసిన తర్వాత మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి చలనం కలిగింది. జీఎస్టీ కౌన్సిల్లో సభ్యుడైన రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈ విషయమై నోరే విప్ప టం లేదు. 2016 ఆగస్టు 6న అనంతపురంలో మగ్గాల షెడ్‌ వుండే 3 లక్షల ఇళ్ల నిర్మాణం, అదనంగా 25 వేల మందికి పెన్షన్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఇతర హామీల్లానే ఆచరణకు నోచుకోలేదు.

చేనేత వృత్తిలో కార్మికుని సర్వ అవయవాలు ఏకకాలంలో సమన్వయంతో పనిచేస్తూ వుండాలి. ఒక చేనేత కార్మికుడు మగ్గం నేస్తూ మరో నలుగురికి కూడా ఉపాధి కల్పిస్తాడు. కానీ ప్రస్తుతం నేత కార్మికులు తమ శ్రమకు విలువలేక, కుటుంబం జరుగుబాటు కోసం భవన నిర్మాణ కూలీలుగా, బంగారపు పనివాళ్ళుగా, ఇతర రంగాల్లో కూలీలుగా వలస వెళ్తున్నారు. ఒక్క మంగళగిరి నుంచే పదివేల మందికి పైగా చేనేత కుటుంబాల యువత విజయవాడ బంగారపు కొట్లలో పనివాళ్ళుగా వెళుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో చేనేత పనివారల పరిస్థితి మరింత దిగజారిపోయింది.

మహాకవుల కావ్యాల్లో సమున్నత స్థానం పొందిన ఈ చేనేత వస్త్ర పరిశ్రమ వైభవం అంతా ఈస్టిండియా వారి రాకతో అడుగంటిపోయింది. 1905 ఆగస్ట్‌ 7న కోల్‌కత్తాలోని టౌన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో స్వదేశీ ఉద్యమానికి పిలుపు ఇచ్చారు. విదేశీ వస్తువుల బహిష్కరణకు ముందుకు రమ్మని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పిలుపును అందుకుని దేశ ప్రజలు విదేశీ వస్త్రాలను పెద్ద ఎత్తున తగలబెట్టారు. ఎన్‌.జి రంగా ప్రోత్సాహంతో తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడలో 1936లో పుత్సల సత్యనారాయణ అధ్యక్షతన ప్రథమ రాష్ట్ర చేనేత సంఘం మహాసభ జరిగింది. ఇది భారతదేశంలో ఏర్పడిన తొలి చేనేత సంఘం. 1938లో రేపల్లె తాలుకా చెరుకుపల్లి నుంచి చేనేత రక్షణ యాత్రలు ప్రారంభమయ్యాయి. 1938లో గాడిచర్ల హరిసర్వోత్తమరావు అధ్యక్షతన ప్రథమ రాష్ట్ర చేనేత పారిశ్రామిక మహాసభ జరిగింది. ఎన్‌.జి రంగా ప్రగడ కోటయ్య, కొండా లక్ష్మణ బాపుజీ లాంటి చేనేత నాయకుల కృషి వల్ల పరిశ్రమ ఒక రూపాన్ని సంతరించుకుంది. ఆనాడు జాతి యావత్తును ఒక్క తాటి మీద నిలిపి దేశ స్వాతంత్ర్యం సంపాదించటానికి సహాయ పడిన రాట్నం, మగ్గం పరిశ్రమ ఉనికి నేడు ప్రమాదంలో పడిపోయింది. చేనేతకు పవర్‌లూమ్స్, షటిల్‌ మగ్గాలు వంటి వాటితో పోటీ ఎదురు అవుతుండగా నేడు కంప్యూటర్‌ ఎయిర్‌ జెట్‌ మగ్గాలు తయారు చేసిన వస్త్రాల పోటీ వచ్చి పడింది. నేత కార్మికులు తమ శ్రమకు విలువ లేక ఇతర రంగాలకు వలస వెళుతున్నారు.



చేనేతకు పట్టం కట్టేందుకు విస్తృతంగా ప్రజల్లో వ్యాప్తి చేసేందుకు స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. తొలి చేనేత జాతీయ దినోత్సవం 2015లో చెన్నైలో జరిగింది.

గత ఏడాది జనవరి 7న అనంతపురం జిల్లా ధర్మవరంలో జననేత వైఎస్‌ జగన్‌ రైతు భరోసాయాత్ర సందర్భంగా చేనేత కుటుంబాలతో సమావేశం అయ్యారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 18 మంది ఆత్మహత్యలు చేసుకోవటం ఆయన్ని కలచివేసింది. చేనేత మాత్రమే గాక సమాజంలో అన్ని వర్గాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 3న నంద్యాలలో జరిగిన వైఎస్‌ఆర్‌ పార్టీ బహిరంగ సభ భారీ విజయంతో జగన్‌ జైత్రయాత్రకు బీజం పడిందని సహస్ర కుల వృత్తులతోపాటు నేతన్నలు కూడా ఆనందిస్తున్నారు.

***మన డిమాండ్లు:*** నూలు కొరత నివారించేందుకు ప్రతి నూలు మిల్లు 50 శాతం చిలపల నూలు తప్పనిసరిగా ఉత్పత్తి చేయాలి. జౌళిరంగం నుంచి చేనేతను వేరుచేసి చేనేత రంగానికి స్వయం ప్రతిపత్తిగల మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి. చేనేత కులాల అభివృద్ధికి, ఉపాధి కల్పన కోసం రూ.2 వేల కోట్ల మూలధనంతో చేనేత కార్పొరేషన్‌ ఏర్పాటు చేయాలి. రూ.10 వేల కోట్లతో చేనేత బ్యాంకు ఏర్పాటు చేయాలి. చేనేతకు రిజర్వు చేసిన 11 రకాల ఉత్పత్తులను మరమగ్గాలను ఉత్పత్తి చేయకుండా నిషేధించి, గట్టిగా అమలు చేయాలి.

(రేపు అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా)

వ్యాసకర్త వైఎస్సార్‌ సీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు
మొబైల్‌ : 98493 50075

# భవితపట్ల బెంగలేని మన యువత

అవలోకనం

**అతి పెద్ద సంఖ్యలో నేను కలుసుకున్న యువత నుంచి అందిన సమాచారం ఆధారంగా మన దేశంలోని పిల్లలు తిరుగుబాటుతత్వం గలవారు కారని, సంప్రదాయకమైనవారని స్పష్టమైంది. స్థూలంగా చెప్పాలంటే.. మన యువకులలోకంటే యువతులలోనే కొన్ని సంప్రదాయేతర భావనలను పరిగణనలోకి తీసుకునే విశాల దృష్టి ఎక్కువగా ఉంటోంది. నేను మాట్లాడిన వారిలో దళితులు, ఆదివాసుల దుస్థితి పట్ల సానుభూతి దాదాపుగా ఎన్నడూ వ్యక్తం కాలేదు. ఉద్యోగితపై చర్చగానీ, నిరుద్యోగం అతి పెద్ద సమస్యలలో ఒకటనిగానీ వారికి తెలిసివున్నట్టు అనిపించదు.**


ఆకార్‌ పటేల్‌

నా పనిలో భాగంగా ఏళ్ల తరబడి నేను వందలాది మంది శ్రోతలతో మాట్లాడుతుంటాను. అలా నేను అనేక వేల మందితో, బహుశా లక్షల మందితో మాట్లాడి ఉంటాను.

తరచుగా వారు కళాశాల విద్యార్థులైన యువతీయువకులు. మొదట నేను ఏదో ఒక అంశంపై ఓ అరగంటో లేక నలభై నిముషాల పాటో మాట్లాడటం, ఆ తర్వాత శ్రోతలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడం లేదా ప్రశ్నలు వేయడం అనే తీరున సాధారణంగా ఈ సంభాషణ సాగుతుంటుంది.

గత కొన్ని నెలలుగా కొన్ని రాష్ట్రాల్లో పెద్ద పెద్ద బృందాలతో మాట్లాడాక, శ్రోతలలో నాకు కనిపించిన కొన్ని సాధారణాంశాల గురించి తీవ్రంగా యోచిస్తున్నాను.

మొట్టమొదటిది వారి దృక్పథానికి సంబంధించినది. అతి పెద్ద సంఖ్యలో నేను కలుసుకున్నవారి నుంచి అందిన సమాచారం ఆధారంగా మన దేశంలోని పిల్లలు తిరుగుబాటుతత్వం గలవారు కారని, సంప్రదాయకంగా ఉండేవారని నాకు స్పష్టమైంది. ఆధిపత్యం చెలాయించే బాపతువారికి కూడా ఇది వర్తిస్తుంది. అలాంటి వారు తరగతి గదిలో ఉన్నా, రాజకీయాల్లో ఉన్నా, పాత్రికేయులుగా ఉన్నా లేక సెలబ్రిటీలే అయినా ఇదే బాపతు.

ఇక రెండవది, స్థూలంగా చెప్పాలంటే మన యువకులలోకంటే యువ మహిళలలోనే సంప్రదాయేతరమైన కొన్ని భావనలను పరిగణనలోకి తీసుకునే విశాల దృష్టి ఎక్కువగా ఉంటోంది. ఉదాహరణకు, నేను జాతీయవాద భావనను ప్రశ్నించేట్టయితే, మహిళలు తలలు ఊపే అవకాశం ఎక్కువ, నా ప్రసంగం ముగిశాక ఆగ్రహంతో ప్రశ్నలు సంధించే అవకాశం తక్కువ.

ఇక మూడవ విషయం, యువతీయువకులు ఇరువురికీ ఒకే తీరున సామాజిక న్యాయమనే భావన తెలిసి ఉండటం లేదు. ఉదాహరణకు, రిజర్వేషన్లనే తీసుకుందాం. నేను మాట్లాడిన శ్రోతలు దాదాపుగా ఎన్నడూ దళితులు, ఆదివాసుల దుస్థితి పట్ల సానుభూతితో లేరు.

శ్రోతలలో దళితులు, ఆదివాసులు దాదాపుగా ఎవరూ లేరని నిర్ధారణ అయినాక, ఆ వర్గాల వారు అక్కడ లేకపోవడానికి కారణం వ్యవస్థ వారిని అవకాశాలకు దూరం చేయడమేనని తెలిసినా వారి దృష్టి మారదు. రిజర్వేషన్ల వ్యతిరేక



వ్యాఖ్యలు చేయడానికి ముందు దళితులు, ఆదివాసులు వివక్షను ఎదుర్కొంటున్నారని ఆమోదించాలని ఆశిస్తున్నానని నేను తరచుగా నా శ్రోతలకు చెప్పేవాణ్ణి. అయినా అది ఎన్నడూ జరగలేదు. రిజర్వేషన్లపై ‘ప్రతిభ’ విజయం సాధించాలనే ఒకే ఒక్క అంశంపైన మాత్రమే యువత ఆగ్రహంతో ఉంది.

నాలుగు, వారికి ఆందోళన కలిగిస్తున్న ఏకైక అతిపెద్ద సమస్య కశ్మీర్‌ మాత్రమే. ప్రభుత్వం ఉగ్రవాదంగా పిలిచే సమస్య దేశంలోని మూడు ప్రాంతాల్లో ఉన్నదని వారికి చెప్పి చూశాను. గత పదేళ్లుగా ఈ హింస అతి ఎక్కువగా జరుగుతున్నది, 6,080 మంది మరణించిన నక్సలైట్‌ ప్రాంతంలో. ఈ హింసకు సంబంధించి రెండవ స్థానం ఈశాన్య భారతానిది. ఇదే కాలంలో అక్కడ 5,050 మంది మరణించారు.

జమ్మూకశ్మీర్‌ ప్రాంతం మూడో స్థానంలో ఉంది. అక్కడ గత పదేళ్లలో 3,378 మంది చనిపోయారు. అయినా, ఈశాన్యం లేదా నక్సలైట్‌ హింస గురించి ఎన్నడూ ఏ ప్రశ్నా ఎదురు కాలేదు. కానీ కశ్మీర్‌ గురించి, రాళ్లు విసిరేవారి గురించి యువత బాగా ఆందోళన చెందుతోంది. ఈ ఆందోళనతో పాటూ వారికి ఆర్టికల్‌ 370 చరిత్ర గురించి, భారత ప్రభుత్వ ప్రవర్తన గురించి ఏ మాత్రం తెలిసి ఉండకపోవడమూ ఉంది. వారు విద్యార్థులు కావడం వల్ల ఇది ఆశ్చర్యకరం. మన చానళ్లు చూపుతున్న జాతీయత, జాతి వ్యతిరేకత అనే తెలుపు నలుపు వైఖరికే వారు అంటిపెట్టుకున్నారు. ఐదు, పైన పేర్కొన్న నా పరిశీలనలకు కొన్ని మినహాయింపులు కూడా ఉన్నాయి. అవి సాధారణంగా సామాజిక శాస్త్రాలు, కళలు, సాహిత్యం వంటి రంగాలకు చెందినవారి నుంచి వచ్చేవే. కానీ ఇంజనీరింగ్, కామర్స్, సైన్స్‌ విద్యార్థులు చాలా వరకు పైన పేర్కొన్న ప్రామాణిక వైఖరితో ఉండే అవకాశమే ఎక్కువ.

ఆరు, ప్రధాని నరేంద్ర మోదీకి విద్యార్థులలో బాగా ఆదరణ ఉంది. ఆయన మాట్లాడేది బాగా అర్థవంతంగా ఉంటుందని అనుకుంటున్నారు, ఆయనలో కనిపించే గుణాలను వారు మెచ్చుతున్నారు. ఆయన గతం గురించిన లేదా పనితీరు గురించిన అభ్యంతరాలను విద్యార్థులు తేలికగా తోసిపుచ్చేస్తారు. ఏడు, గోవధ, గొడ్డు మాంసాల సమస్యపై కొట్టి చంపేయడాలు వారికి ఇబ్బందిగా అనిపిస్తున్నాయి. కానీ ఆ హింసకు ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు భావించడం లేదు.

ఎనిమిది, వారి భవిత గురించి లేదా భారత ఉపాధి మార్కెట్‌ గురించి అడిగితే తప్ప వారు ఎన్నడూ మాట్లాడటం లేదు. ఉద్యోగిత గురించి జరుగుతున్న చర్చగానీ, నిరుద్యోగం అతి పెద్ద సమస్యలలో ఒకటనిగానీ వారికి తెలిసివున్నట్టు అనిపించదు. లేదంటే, వారు తమ భవితకు సంబంధించిన సమస్యలను ఎలాగోలా పరిష్కరించుకోగలమనే విశ్వాసంతో ఉండి ఉంటారు.

తొమ్మిది, వారు వేసే ప్రశ్నల నాణ్యత ప్రాథమికం, బలహీనం. మీడియా లేదా తమకు విద్య నేర్పేవారు నూరిపోసే దానికి స్వతంత్రంగా సమస్యను పరిశీలించే మంచి విద్యార్థులను మనం తయారు చేయడం లేదు. ఇక చివరిది, ఇంగ్లిషు వాడే వారి భాషాపరిజ్ఞానం అధ్వానం. ఉన్నత విద్యా వ్యవస్థ సరైన నిపుణ, కార్యాలయ ఉద్యోగాలకు తగిన పట్టభద్రులను తయారు చేయడం లేదు. చాలా మంది కాకున్నా పలువురికి ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేయడానికి అవసరమైన ప్రాథమిక సంభాషణా నైపుణ్యాలు సైతం లేవు.

వ్యాసకర్త కాలమిస్టు, రచయిత
ఈ-మెయిల్ : a a


## చైనా రాఖీలకు దూరం

భారతదేశంలో జరుపుకునే ముఖ్యమైన పండుగలలో రాఖీ బంధన్‌ ఒకటి. ఈ పండుగ వచ్చిందంటే చాలు, రాఖీలు గుట్టలు గుట్టలుగా అమ్మకానికి పెడతారు. ఎక్కడో ఒకచోటు వాటిని కొనుగోలు చేసి సోదరుల చేతికి కడతారు భారత మహిళలు. అయితే ఈ ఏడాది భారతదేశంలో తయారైన రాఖీల ధరలు బాగా పెరిగాయి. అయినా, తక్కువ ధరలలో చైనా బజార్లలో దొరికే రాఖీల జోలికి భారతీయులు వెళ్లడం లేదు. అక్కడ కూడా వైవిధ్య భరితమైన రాఖీలు కోకొల్లలు. ఇందుకు కారణమేమిటో తెలుసుకోవడానికి పెద్ద కష్టపడక్కరలేదు. డోక్లామ్‌ దగ్గర రెండు దేశాల సరిహద్దులలో పెరిగిన ఉద్రిక్తతల వార్తలు వెల్లువెత్తుతూ ఉండడంతో ఈ పండుగకి చైనా ఉత్పత్తుల కోసం ఎవరూ ఎగబడడం లేదని రాఖీల వ్యాపారి ఒకరు చెప్పారు. దటీజ్‌ భారత్‌.

## గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం
తిథి శు.చతుర్దశి రా.9.49 వరకు, తదుపరి పౌర్ణమి
నక్షత్రం ఉత్తరాషాఢ రా.2.14 వరకు, తదుపరి శ్రవణం, వర్జ్యం ఉ.8.49 నుంచి 10.32 వరకు
దుర్ముహూర్తం సా.4.46 నుంచి 5.37 వరకు
అమృతఘడియలు రా.7.15 నుంచి 9.00 వరకు.

## నమాజ్‌ వేళలు



| | |
|---|---|
| ఫజర్‌ | 4.40 |
| జొహర్‌ | 12.22 |
| అసర్‌ | 4.49 |
| మగ్రీబ్‌ | 6.47 |
| ఇషా | 8.04 |

సూర్యోదయం :5.43
సూర్యాస్తమయం : 6.29
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు



# రేపటి నుంచి ఓ మోస్తరు వర్షం

- నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఒడిశా, బెంగాల్ పైనే ఎక్కువ ప్రభావం
- కోస్తాంధ్ర, రాయలసీమలో తేలికపాటి, మోస్తరు వర్షాలకు అవకాశం

**సాక్షి, విశాఖపట్నం:** ఆశించిన వర్షాలు కురవక రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం తల్లడిల్లిపోతోంది. అడపాదడపా ఏర్పడుతున్న ఆవర్తనాలు అరకొర వానలకే పరిమితమయ్యాయి. రుతుపవనాల ద్రోణి హిమాలయాల వైపు పయనించినప్పుడు బ్రేక్ మాన్సూన్ (వానలకు విరామం)కు ఆస్కారం ఉంటుంది. ఆ సమయంలో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో గాని, ఆగ్నేయ బంగాళాఖాతంలో గాని అల్పపీడనాలు ఏర్పడుతుంటాయి. అయితే ప్రస్తుతం అందుకు విరుద్ధంగా అవి ఆవర్తనాలకే పరిమితం కావడంతో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలే తప్ప విస్తారంగా కురవడం లేదు. ఈ తరుణంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందన్న విషయం అందరిలోనూ ఆశలు రేకెత్తిస్తోంది. ప్రస్తుతం వాయవ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అది ఆదివారం నాటికల్లా అల్పపీడనంగా మారనుంది. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడితే దాని ప్రభావంతో ఒడిశా, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. అదే పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడితే రాష్ట్రంలో భారీ వానలు పడతాయి. అందువల్ల ఆదివారం వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం వల్ల ఆంధ్రప్రదేశ్‌కంటే ఒడిశా, బెంగాల్ రాష్ట్రాల్లోనే భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఒడిశాకు ఆనుకుని ఉండటం వల్ల సోమవారం నుంచి కోస్తాంధ్రలో మూడు రోజుల పాటు పలుచోట్ల, రాయలసీమలో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం రాత్రి తెలిపింది. రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వానలు కురవాలంటే పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడాలని, అందుకు మరో వారం రోజులు పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పత్రికల వార్తల ఆధారంగా చర్యలు తీసుకోలేం

- నంద్యాలలో వైఎస్ జగన్ వ్యాఖ్యలపై భన్వర్‌లాల్
- మంత్రులు అధికార దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు



**సాక్షి, హైదరాబాద్/కర్నూలు (అగ్రికల్చర్):** నంద్యాలలో ఇటీవల వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుమోటోగా పరిగణించి విచారణ జరపాలని కర్నూలు జిల్లా కలెక్టర్‌కు ఆదేశించామని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్ లాల్ పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల నిఘా వేదిక అనే స్వచ్ఛంద సంస్థ రూపొందించిన పోస్టర్లను శనివారం భన్వర్‌లాల్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా జగన్ మాట్లాడుతూ చంద్రబాబును తుపాకీతో కాల్చిపారేయ్యాలని వ్యాఖ్యానించారన్నట్లుగా పత్రికల్లో వచ్చిన వార్తలను ఆధారంగా పరిగణించి చర్యలు తీసుకోలేమన్నారు. జగన్ వాస్తవంగా ఏం మాట్లాడారన్న దానిని పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులను కోరామన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మంత్రులు నంద్యాలలో పర్యటిస్తున్నారనే అంశాన్ని సైతం సుమోటోగా పరిగణించామని, మంత్రులు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**వైఎస్ జగన్‌కు నోటీసు:** నంద్యాలలో జగన్ ప్రసంగంపై టీడీపీ నేతల ఫిర్యాదుపై నివేదిక ఇవ్వాలని భన్వర్‌లాల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ, నంద్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్‌ను ఆదేశించారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా ఎన్నికల అధికారి జగన్‌కు నోటీసు జారీ చేశారు. నోటీసును రిజిస్టర్ పోస్టు ద్వారా జగన్‌కు, కాపీని నంద్యాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి పంపించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్ తెలిపారు.

# మెడ్‌టెక్ పార్కులో... అవినీతి చెట్లు




మెడ్‌టెక్ పార్కు ముఖద్వారం

**రూ.1,723 కోట్లు కాజేసేందుకు వ్యూహం ● అంచనా వ్యయం రూ.709 కోట్ల నుంచి రూ.2,432 కోట్లకు పెంపు**

**విశాఖపట్నం జిల్లా మెడ్‌టెక్ జోన్ పార్కు నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ పార్కులో అవినీతి మొక్కలు చెట్లుగా మారాయి. ప్రహరీ కూడా పూర్తి కాకముందే వందలాది కోట్లు కాజేసేందుకు మంత్రాంగం పూర్తయింది. కేబినెట్ అనుమతి లేకుండానే రాత్రికి రాత్రి అంచనాలు పెంచేశారు. కోటి కాదు.. రెండు కోట్లు కాదు.. ఏకంగా రూ.1723 కోట్లు జేబులో వేసుకునేందుకు పక్కా వ్యూహం రచించారు. కాదు కూడదన్న డైరెక్టర్లకు శంకరగిరి మాన్యాలు చూపించారు. ఇలాగైతే ఎలా అంటూ వాస్తవాన్ని నివేదించిన వారిని ఉద్యోగాల్లోంచి తొలగించారు. ఎవరేమనుకున్నా ఫరవాలేదనుకుని బ్లాక్ లిస్టులో ఉన్న కంపెనీకి నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. మీడియాకు సమాచారమిచ్చారనే కారణంతో ఓ డైరెక్టర్‌ను ఏకంగా అరెస్టు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో పాలన ఎలా సాగుతోందో.. ప్రభుత్వ పెద్దల లక్ష్యం, దశ, దిశ ఏమిటనేది ఇట్టే అర్థమవుతోంది. ప్రభుత్వ ముఖ్య నేత, ఆయన తనయుడి కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతోందని ప్రభుత్వ వర్గాలు కోడై కూస్తున్నాయి. ఆరోగ్య శాఖ సలహాదారు ముందుండి ఈ తతంగాన్ని నడిపించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్య ఉపకరణాల ఖరీదు చాలా ఎక్కువగా ఉందని, వాటిని ఇక్కడే తయారు చేసి తక్కువ ధరకు పేదలకు అందించాలని విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండలంలో స్టీల్ ప్లాంట్ ఎదురుగా 270 ఎకరాలు మెడ్‌టెక్ జోన్ (ఏఎంటీజెడ్ – ఆంధ్రా మెడికల్ టెక్నాలజీ జోన్)కు కేటాయించారు. గతేడాది ఈ ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ప్రపంచంలోనే తొలి మెడికల్ టెక్నాలజీ పార్కు అని, ఇది భారతదేశానికే తలమానికమని ప్రభుత్వం బాగా ప్రచారం చేసుకుంది. ఈ సంస్థకు ఉత్తరాదికి చెందిన జితేందర్ కుమార్ శర్మ అనే ఓ ప్రైవేటు కన్సల్టెంట్‌ను సీఈఓగా నియమించారు. ఇతను వైద్య ఆరోగ్య శాఖలో ఓ ఉన్నతాధికారి చెల్లెలు భర్తకు సన్నిహితుడని ప్రచారం ఉంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్)ను తయారు చేసే బాధ్యత కేపీఎంజీ అనే ప్రముఖ సంస్థకు అప్పజెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రూ.709 కోట్లు వ్యయం అవుతుందని ఆ సంస్థ నివేదించింది. ఇందులో రూ.500 కోట్లు అభివృద్ధి పనులకు, రూ.200 కోట్లు మౌలిక సదుపాయాలకు, మిగతా రూ.9 కోట్లు ఇతర పనులకు వెచ్చించాలని వివరించింది.

### ఊహకందని రీతిలో అంచనాల పెంపు

విశాఖ స్టీల్ సిటీ ఎదురుగా ఉన్న స్థలాన్ని మెడ్‌టెక్ పార్కుకు కేటాయించారు. అనుకున్న మేరకు నిధులతో ప్రాజెక్టు పూర్తి చేయడం వీలుకానప్పుడు ఐదు లేదా పది శాతం అంచనాలను పెంచుకోవడం మామూలే. అలాంటిది ప్రభుత్వ పెద్దలు మరో రకంగా ఆలోచించారు. అవకాశం ఉంది కదా అని ఏకంగా 350 శాతం అంచనాలను పెంచేశారు. రూ.709 కోట్లు ఉన్న అంచనా వ్యయాన్ని రూ.2,432 కోట్లకు పెంచి.. రూ.1723 కోట్లు జేబులో వేసుకునేందుకు పథక రచన చేశారు. ఇందులో భాగంగా కేటగిరీ 1లో 11 శాతం స్థలంలో ఆర్‌సీసీ కన్‌స్ట్రక్షన్‌కు చదరపు అడుగు అభివృద్ధికి రూ.1200 కేటాయించొచ్చని కేపీఎంజీ చెబితే దానిని ఏకంగా రూ.6,081కు పెంచారు. 27 శాతం స్థలం అభివృద్ధికి చదరపు అడుగుకు రూ.250 కేటాయించాలని చెబితే.. దానిని రూ.1596.6 చేశారు. మూడవ కేటగిరి కింద 62 శాతం స్థలంలో షెడ్ల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.640 చొప్పున ఇవ్వాలని చెబితే.. ఏకంగా రూ.1,579గా మార్చేశారు. ప్రభుత్వ పెద్దల సూచన మేరకు మెడ్‌టెక్ సీఈఓ రాత్రికి రాత్రే ఇలా అంచనాలు పెంచేసి నిబంధనలకు విరుద్ధంగా వారికి లబ్ధి కలిగించడానికి పూనుకున్నారు. దీంతో అంచనా వ్యయం రూ.2,432 కోట్లకు పెరిగింది. కనీసం మంత్రివర్గ అనుమతి కూడా లేకుండా మెడ్‌టెక్‌జోన్ పార్క్ సీఈఓ నేరుగా ప్రభుత్వ ముఖ్య నేతతో మాట్లాడుకుని అంచనాలు పెంచేసినట్టు స్పష్టమవుతోంది.




మెడ్‌టెక్ పార్కు నిర్మాణ పనులను ల్యాంకోకు కట్టబెడుతున్నట్లు జారీ చేసిన ఉత్తర్వులు

### టెండర్ల దశలోనే మాయాజాలం

మెడ్‌టెక్ జోన్ పార్కు టెండర్ల దశలోనే అవినీతికి బీజం పడింది. అభివృద్ధి పనులకు మొత్తం 11 కంపెనీలు వస్తే అందులో 9 కంపెనీలను తొలిదశలోనే ఇంటికి పంపించేశారు. మిగిలిన రెండు కంపెనీలు.. ల్యాంకో ఇన్‌ఫ్రా, ఎన్‌సీసీ. ఈ రెండింటిలో ల్యాంకో ఇన్‌ఫ్రా ఎల్1గా వచ్చింది. ఈ కంపెనీ ఇప్పటికే డీఫాల్ట్ కంపెనీగా బ్లాక్ లిస్టులో ఉంది. ఆర్థిక బిడ్‌ల దశలో బ్యాంకు నుంచి ఇవ్వాల్సిన సాల్వేషన్ సర్టిఫికెట్ కూడా ఈ కంపెనీ ఇవ్వలేదు. ఈ పరిస్థితుల్లో దీనిపై అనర్హత వేటు వేయాల్సింది పోయి, దీనికే పట్టం కట్టారు. డిఫాల్ట్ కంపెనీకి పనులు కట్టబెట్టడంపై ప్రశ్నించాల్సిన ఎన్‌సీసీ కంపెనీ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. ఈ కంపెనీని కూడా మాట్లాడకుండా మేనేజ్ చేసి మెడ్‌టెక్ పనులను ల్యాంకోకు నజరానాగా అప్పజెప్పారు.

### మోసం చేసినందుకే తొలగింపు


**సాక్షి, విశాఖపట్నం :** మెడ్‌టెక్ కంపెనీని మోసం చేసినందుకే వైస్ ప్రెసిడెంట్‌తో పాటు మరికొందరిని మార్చిలోనే విధుల నుంచి తొలగించారని విశాఖ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సాక్షికి ఫోన్‌లో తెలిపారు. మెడ్‌టెక్ సీఈవో పేరిట ఐడీ క్రియేట్ చేసి సుమారు 800 కంపెనీలకు తప్పుడు ఈ మెయిల్స్ చేశారని, కంపెనీ సమాచారాన్ని బయట వ్యక్తులకు చేరవేశారని చెప్పారు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి.. వైస్ ప్రెసిడెంట్ జుడిస్ రాజ్‌ను అరెస్ట్ చేసి విశాఖకు తీసుకొస్తున్నారని తెలిపారు.

### ఫిర్యాదు చేసిన వారిపైనే చర్యలు

మెడ్‌టెక్ జోన్ పార్కులో అక్రమాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్యకు 2017 మార్చి 8వ తేదీన అప్పటి వైస్ ప్రెసిడెంట్‌లు, మేనేజర్లు జుడీష్ రాజు (వైస్ ప్రెసిడెంట్ – ప్లానింగ్), షిబా దత్తా మిస్త్రీ (వైస్ ప్రెసిడెంట్ – ఆపరేషన్స్), డా.నిరంజన్ జోషి (వైస్ ప్రెసిడెంట్ – టెక్నికల్), సోహాన్ దత్తా (సీనియర్ మేనేజర్ – మార్కెటింగ్), గంభీర్ జైన్ (సీనియర్ మేనేజర్ – ఫైనాన్స్), అమృతా దత్తా (మేనేజర్ – టెక్నికల్), నికిన్ జైన్ (మేనేజర్ – మార్కెటింగ్, ఐటీ)లు లేఖ రాశారు. కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేస్తున్నారని లేఖలో వివరించారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సదరు ఉన్నతాధికారి అలా చేయకపోగా ఎవరైతే లేఖ రాశారో వారిని ఉద్యోగం నుంచి తొలగించారు. మెడ్‌టెక్ జోన్ పార్కులో అవినీతి జరుగుతోందని, ఇందులో పనిచేసిన కొంతమంది ఉద్యోగులు ఆగస్ట్ 2వ తేదీన మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో మాజీ వైస్ ప్రెసిడెంట్ జుడీష్‌రాజు ఒకరు. మీడియాకు సమాచారమిచ్చారన్న అక్కసుతో ఇతనిపై విశాఖ జిల్లా పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో మెడ్‌టెక్ జోన్ ఉద్యోగి ఒకరు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న ఆయనను శనివారం అరెస్ట్ చేసి విశాఖపట్నం తీసుకెళ్లారు. మరికొంత మంది ఉద్యోగులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, మెడ్‌టెక్ జోన్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలు ఒక్కొక్కటే బయటకు రావడంతో ఈ నెల 2వ తేదీ రాత్రి సంస్థకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌లో పలు మార్పులు చేశారు. భారీగా పెంచిన అంచనాలను ఒక్కసారిగా తగ్గిస్తూ కొత్త సమాచారాన్ని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు.

సాక్షి
రాష్ట్రీయం
వైఎస్ఆర్ జిల్లా
ఆదివారం | ఆగస్టు | 6 | 2017
www.sakshi.com
5

ఒక అంచనా ప్రకారం, దేశంలో ఏటా కొత్తగా నమోదవుతున్న క్యాన్సర్ కేసుల సంఖ్య 11 లక్షలు. 2020 నాటికి ఇవి 21 లక్షలు కానున్నాయి. ఇందులో ఉదర సంబంధ కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం 34,000 కేసులు ప్రతి ఏటా నమోదవుతుండగా 2020 నాటికి 50,000కు పెరగనున్నాయి.



### 20 వేల ఉద్యోగాలు ఎక్కడ?

విశాఖలో వైద్య ఉపకరణాల తయారీ పరిశ్రమలు వస్తే ప్రత్యక్షంగా 20 వేల ఉద్యోగాలు వస్తాయని, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం భారీగా ప్రచారం నిర్వహించింది. కానీ సంస్థ సీఈవో తెచ్చిన 11 సంస్థల్లో ఇప్పటికే 5 సంస్థలు వెనక్కు వెళ్లిపోయాయి. ఉన్న ఆరు సంస్థలు కూడా చోటా మోటా కంపెనీలని, వీటికి మార్కెట్లో అంతగా పేరులేదని చెబుతున్నారు. ఇప్పటి వరకు ప్రహరీ కూడా పూర్తి కాలేదు.. ఇక ఉద్యోగాలెక్కడ ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మెడ్‌టెక్ జోన్‌కు పరిశ్రమలను ఆకర్షించే పేరుతో సీఈఓ జితేంద్ర కుమార్ శర్మ, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య పలు దేశాలు తిరిగొచ్చారు. పరిశ్రమలు మాత్రం రాలేదు. రెండేళ్లలో జితేంద్ర శర్మ ఆరుసార్లు, పూనం మాలకొండయ్య ఐదుమార్లు విదేశీ పర్యటనలు చేశారు. ఈ పర్యటనలకు ఇప్పటి వరకు రూ.30 లక్షలపైనే ఖర్చు అయినట్లు తెలిసింది.

# రక్తంతో రంగవల్లులు వేసే చరిత్ర బాబుదే

- ధ్వజమెత్తిన వైఎస్సార్‌సీపీ నేత భూమన
- రాక్షస పాలన అంతం కావాలనే జనం మాటను జగన్ అన్నారు
- రాజకీయ విలువలు దిగజార్చే నాయకుడు చంద్రబాబే
- మంచి మీద హంతకులు దాడి చేస్తున్నట్లుగా ఉంది

**నంద్యాల రూరల్ :** రక్తంతో రంగవల్లులు వేసే చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని, రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కావాలన్న జనం మాటనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని వైఎస్సార్‌సీపీ కేంద్ర కమిటీ సభ్యులు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం కర్నూలు జిల్లా నంద్యాలలోని వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నరకాసురుడు అంతమైనందుకు ఆనందంతో దీపావళి రోజు ఎందుకు బాణసంచా కాల్చుతామో వివరించేందుకు జగన్‌మోహన్ రెడ్డి నంద్యాల సభలో అలా మాట్లాడారని తెలిపారు. ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ఆకాంక్షను, ఇబ్బందులను జగన్ తెలియజేశారని, దీన్ని జీర్ణించుకోలేని చంద్రబాబు, ఎల్లో మీడియా అవాస్తవ ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచిన జగన్‌పై అవాకులు, చవాకులు మాట్లాడుతున్న వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



విలేకరులతో మాట్లాడుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు

**హత్యా రాజకీయాలు చేస్తోంది చంద్రబాబే**

రాష్ట్రంలో హత్యా రాజకీయాలు చేస్తోంది చంద్రబాబేనని భూమన ధ్వజమెత్తారు. చంద్రబాబు అంతటి హంతకుడు దేశ చరిత్రలో ఎవరున్నారో చెప్పాలన్నారు. ఆయన పాలనలో అనంతపురం జిల్లాలో దాదాపు 400మందిని పొట్టన పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. జగన్‌మోహన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డిని హత్య చేయించింది చంద్రబాబు కాదా? అని ప్రశ్నించారు. రాజారెడ్డి హంతకులకు ఆశ్రయం కల్పించారని, అధికారంలోకి రాగానే వారికి క్షమాభిక్ష పెట్టారని విమర్శించారు. మూడేళ్ల చంద్రబాబు పాలనలో మొత్తం అధికార దుర్వినియోగం, అవినీతేనని చెప్పారు. మూడేళ్లలో సుమారు రూ.3.50 లక్షల కోట్ల దోపిడీ జరిగినట్లు ప్రపంచానికి తెలుసునన్నారు. చంద్రబాబు వద్ద ఉన్న భూతాలు, దుర్మార్గులు, రౌడీలు, హత్యా రాజకీయాలను ప్రోత్సహించేవారే జగన్ దిష్టిబొమ్మలను దహనం చేశారని విమర్శించారు. కరువు, చంద్రబాబు కవలలు లాంటి వారని, ఆయన పాలన మొత్తం రాష్ట్రంలో తీవ్ర కరువు నెలకొందని గుర్తు చేశారు. బడా పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు చంద్రబాబు సీఈఓగా పని చేస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. తాను వేసిన రోడ్లపై తిరగరాదని చెప్పిన నీచమైన వ్యక్తి ప్రపంచంలోనే చంద్రబాబు ఒక్కరేనన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో భయపెట్టి, లొంగదీసుకొని ఓట్లను దండుకోవాలనుకుంటున్న చంద్రబాబు ప్రయత్నాన్ని జగన్ సైన్యం అడుగడుగునా అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. శిల్పా చక్రపాణిరెడ్డితో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించిన తర్వాతే పార్టీలోకి తీసుకోవడం ద్వారా తమ పార్టీ అధినేత రాజకీయాలకు కొత్త ఒరవడి తెచ్చారని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్నారని కొనియాడారు. అలాంటి నైతిక విలువలున్న, సంస్కారవంతమైన రాజకీయాలు చేయాలని చంద్రబాబుకు హితవు పలికారు. సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోజా ప్రచారంపై కుటిల యత్నాలు

- అడ్డుకునేందుకు టీడీపీ కార్యకర్తల యత్నం
- మహిళా కార్యకర్తలను ఉసిగొల్పిన టీడీపీ నేత
- తాటాకు చప్పుళ్లకు భయపడబోమన్న రోజా



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రోజా

**నంద్యాల అర్బన్:** కర్నూలు జిల్లా నంద్యాలలో ఉపఎన్నిక ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్‌కే రోజాను అడ్డుకునేందుకు అధికార టీడీపీ కార్యకర్తలు విఫలయత్నం చేశారు. ఆమె శనివారం నంద్యాలలోని 16వ వార్డులో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, వార్డు పార్టీ ఇన్‌చార్జి సాంబశివారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. రోజా ప్రచారానికి అనూహ్యమైన ప్రజా స్పందన లభిస్తుండడంతో జీర్ణించుకోలేని టీడీపీ నేతలు ఎలాగైనా అడ్డుకోవాలని కుటిల యత్నం చేశారు. స్థానిక టీడీపీ నేత ఒకరు దాదాపు వంద మంది మహిళలను పోగు చేశారు. వారి సాయంతో రోజా ప్రచారాన్ని అడ్డుకోవాలని నిర్ణయించారు. ఈ విషయం తెలియడంతో రోజా రెవెన్యూ క్వార్టర్స్‌లోని తాతయ్య గుడి వీధిలో నిర్వహించాల్సిన ప్రచారాన్ని ఆపి.. వెనుక వైపు ఉన్న మరో వీధిలో నిర్వహించారు. అక్కడ ఆమెపైకి టీడీపీ మహిళా కార్యకర్తలు దూసుకురావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీడీపీ కార్యకర్తలు అరుపులు, కేకలతో అలజడి సృష్టించేందుకు ప్రయత్నించారు. అయినా రోజా బెదరకుండా ప్రచారాన్ని కొనసాగించారు. ఇంతలో పోలీసులు రంగప్రవేశం చేసి మహిళలను పక్కకు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే రోజాను ఓ ఇంట్లో కొంత సేపు ఉంచారు. అనంతరం ఆమె తిరిగి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ... అధికార పార్టీ తాటాకు చప్పుళ్లకు తాను భయపడబోనని స్పష్టం చేశారు.

### జనాదరణ చూసి ఓర్వలేకే విమర్శలు

**నంద్యాల:** నంద్యాలలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సభకు వచ్చిన అశేష జనాన్ని చూసి ఓర్వలేకనే టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే రోజా విమర్శించారు. కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆమె పత్తికొండ నియోజకవర్గ సమన్వయకర్త కంగాటి శ్రీదేవితో కలిసి విలేకరులతో మాట్లాడారు. తండ్రి చనిపోయి 24గంటలు గడవకముందే మంత్రి పదవి కోసం అసెంబ్లీకి వెళ్లిన అఖిల సంప్రదాయం గురించి మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. శోభా నాగిరెడ్డి రక్తం పంచుకుని పుట్టి ఆమె ఆశయాలకు తూట్లు పొడుస్తూ తండ్రి చావుకు కారణమైన వారికి మద్దతు పలుకుతున్న అఖిల గురించి ఏం మాట్లాడాలని వ్యాఖ్యానించారు. శిల్పా చక్రపాణిరెడ్డితో జగన్ రాజీనామా చేయించినట్లే, వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరిన ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. అమరావతిలో కూర్చొని 140సీట్లు గెలుస్తామని చెప్పడం కాదు పప్పూ.. ఇక్కడికి వచ్చి మాట్లాడు అంటూ లోకేష్‌ను ఎద్దేవా చేశారు.

### సీమకు అన్యాయం చేస్తే గుణపాఠం తప్పదు

**పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి హెచ్చరిక**

**నూనెపల్లె:** రాయలసీమకు అన్యాయం చేస్తున్న పార్టీలకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెబుతారని పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి హెచ్చరించారు. కర్నూలు జిల్లా నంద్యాలలోని సరస్వతీనగర్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డితో కలిసి రఘువీరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమకు బీజేపీ, టీడీపీ మోసం చేస్తున్నాయన్నారు. విభజన చట్టంలోని అంశాలను ప్రస్తావించకుండా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమకు వరప్రదాయిని అయిన గుండ్రేవుల ప్రాజెక్టును అధికార పార్టీ నాయకులు మరిచారన్నారు. సిద్ధేశ్వరం నిర్మాణం పూర్తయితే రాయలసీమకు నీళ్లు వస్తాయని తెలిసినా పట్టించుకోవడం లేదన్నారు. మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కుందూనదిలో నీళ్లు లేకపోయినా నంద్యాల ఉప ఎన్నికలో మాత్రం డబ్బును పారిస్తున్నారని ఎద్దేవా చేశారు.

### నంద్యాల ఉపఎన్నికలో 30 మంది నామినేషన్

**నూనెపల్లె:** కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల స్వీకరణ గడువు శనివారం ముగిసింది. మొత్తం 30 మంది అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్లు దాఖలుచేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నెల 29 నుంచి నామినేషన్ల స్వీకరణ చేపట్టినట్లు తెలిపారు. 30 మంది అభ్యర్థుల్లో 13 మంది ఇండిపెండెంట్లు కాగా, 17 మంది రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉన్నట్లు చెప్పారు. నామినేషన్లను సోమవారం పరిశీలించి, ఉపఎన్నిక బరిలో ఉండే అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తామన్నారు.

### ఉపఎన్నికలో 10,212 మంది కొత్త ఓటర్లు




**నూనెపల్లె:** నంద్యాల ఉప ఎన్నికలో 10,212 మంది కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల అధికారులు ఈ ఏడాది జనవరిలో విడుదలచేసిన ఓటర్ల జాబితాలో 2,09,609 మంది ఉన్నట్లు నిర్ధారించారు. అయితే.. ఆ తర్వాత నూతనంగా ఓటర్ల నమోదుకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ– రిజిస్ట్రేషన్, మ్యాన్యువల్‌గా 15,734 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో బోగస్ ఉన్నాయని ఫిర్యాదురావడంతో ఎన్నికల అధికారులు పరిశీలించారు. చివరకు 10,212 మంది అర్హులుగా నిర్ధారించారు. అలాగే 5,522 దరఖాస్తులు బోగస్‌గా నిర్ధారించి పక్కన పెట్టేశారు. కొత్త ఓటర్లతో కలిపి మొత్తం 2,19,821 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొననున్నారు.



ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి శనివారం నంద్యాలలోని 23వ వార్డులో పర్యటించారు. వార్డులోని సాయిబాబానగర్, దేవనగర్, శ్రమదానం బ్రిడ్జి ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలోనూ ప్రచారం చేశారు.

# ప్రతిపక్షంపై ఎదురుదాడి చేద్దాం!

- ఓటమి భయంతో టీడీపీ నిర్ణయం
- ఎమ్మెల్యే రోజా పర్యటనను అడ్డుకునేందుకు యత్నాలు
- ప్రజాస్వామ్యంలో దాడులు మంచి సంస్కృతి కాదంటున్న జనం

**నంద్యాల నుంచి 'సాక్షి' ప్రతినిధి:** నంద్యాల ఉప ఎన్నికలో అధికార తెలుగుదేశం పార్టీకి ఓటమి భయం పట్టుకుందా? అందుకే ఎదుటివారిపై బురదజల్లే పనిలో నిమగ్నమైందా? ఈ ప్రశ్నలకు రాజకీయ విశ్లేషకులు అవుననే సమాధానమిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవిని తృణప్రాయంగా వదిలేసిన నేత ఒకరు, మాజీ ఎమ్మెల్యే మరొకరు టీడీపీకి రాజీనామా చేయడంతో ఆ పార్టీలో స్థైర్యం సడలుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగాలని పార్టీ పెద్దలు ఆదేశించినట్లు సమాచారం. ప్రచారానికి వచ్చే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను సైతం అడ్డుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా శనివారం నంద్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆర్‌కే రోజాను అడ్డుకునేందుకు ఆళ్లగడ్డ నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు ప్రయత్నించారు. పోలీసులు కలుగజేసుకోవడంతో వారు వెనక్కి తగ్గారు.

**టీడీపీలో మొదలైన గుబులు**

అభివృద్ధి నినాదంతో టీడీపీ నంద్యాల ఉప ఎన్నిక బరిలో నిలిచింది. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ పనులను హడావుడిగా ప్రారంభించారు. ఇక తమ పార్టీకి తిరుగులేదని టీడీపీ పెద్దలు భావించారు. ఇంతలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభ ద్వారా వాస్తవ పరిస్థితులను బహిర్గతం చేశారు. మూడేళ్లుగా నంద్యాల నియోజకవర్గంపై టీడీపీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను కళ్లకు కట్టినట్లు వివరించారు. ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించారు. నంద్యాలలో తమకు తిరుగులేదన్న ధీమాతో ఉన్న అధికార టీడీపీకి జగన్ రాకతో గుబులు మొదలైంది. నంద్యాలలో వైఎస్ జగన్ నిర్వహించిన బహిరంగ సభకు జనం అశేషంగా తరలిరావడం చూసి టీడీపీ నేతల్లో కలవరం రేగుతోంది. ఈ క్రమంలోనే ఎదురుదాడినే అస్త్రంగా మార్చుకున్నట్లు సమాచారం. ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి తెలుగుదేశం పార్టీ రౌడీ మూకలను ఉసిగొల్పుతోందని నంద్యాల ప్రజలు మండిపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షంపై దాడులు చేయడం మంచి సంస్కృతి కాదని అంటున్నారు.

# సాక్షి

జాతీయం /అంతర్జాతీయం


వైఎస్ఆర్ జిల్లా
ఆదివారం I ఆగస్టు I 6 I 2017
www.sakshi.com




అంగారక గ్రహంపై జీవం ఆనవాళ్లను అన్వేషించేందుకు నాసా ప్రయోగించిన క్యూరియాసిటీ రోవర్ విజయవంతంగా ఐదేళ్లు పూర్తి చేసుకుంది.









1. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడికి మిఠాయి తినిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ. చిత్రంలో వెంకయ్య సతీమణి 2. భోపాల్‌లో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ కార్యకర్తలు 3. ఢిల్లీలో కుటుంబ సభ్యులతో వెంకయ్య నాయుడు

# ఉప రాష్ట్రపతిగా తెలుగుతేజం

## 68 శాతం ఓట్లతో వెంకయ్య ఘన విజయం

- వెంకయ్యకు 516 ఓట్లు.. జీకే గాంధీకి 244 ఓట్లు
- రాజ్యసభ ఔన్నత్యాన్ని కాపాడతా: వెంకయ్య
- తెలుగు రాష్ట్రాల నుంచి 100 శాతం పోలింగ్

**సాక్షి ప్రత్యేక ప్రతినిధి, న్యూఢిల్లీ:** అనుకున్నట్లుగానే ఎన్డీయే అభ్యర్థి ముప్పవరపు వెంకయ్యనాయుడు (68) భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికలో 516 ఓట్లతో (68 శాతం) ఘన విజయం సాధించారు. విపక్షాల అభ్యర్థిగా బరిలో దిగిన గోపాలకృష్ణ గాంధీకి 244 ఓట్లు దక్కాయి. 771 ఓట్లు పోలవగా 11 ఓట్లు చెల్లనివిగా తేలాయి. ప్రజాస్వామ్య విలువలు కాపాడటంలో, రాజ్యసభ ఔన్నత్యాన్ని పెంచటంలో చిత్తశుద్ధితో పనిచేస్తానని వెంకయ్య అన్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ, బీజేపీ చీఫ్ అమిత్ షాలు వెంకయ్య ఇంటికెళ్లి అభినందించారు. ఆగస్టు 11న వెంకయ్య ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**వెంకయ్యకు 516/760**

మొత్తం 785 ఓట్లకుగానూ 14 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు. 760 (98.1 శాతం పోలింగ్‌నమోదు)లో వెంకయ్యకు 516, జీకే గాంధీకి 244 ఓట్లు దక్కాయి. విజయానికి 381 ఓట్లు అవసరమవగా.. వెంకయ్య 516 ఓట్లు గెలుచుకున్నారని రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రటరీ జనరల్ షంషేర్ షరీఫ్ వెల్లడించారు. ఫలితాలు వెల్లడయ్యాక వెంకయ్యకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

**అందరికీ ధన్యవాదాలు: వెంకయ్య**

ఉపరాష్ట్రపతి ఎన్నికలో తన విజయానికి సహకరించిన పార్టీలకు వెంకయ్యధన్యవాదాలు తెలిపారు. శనివారం రాత్రి తన నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన మోదీ సహా వివిధ పార్టీల నేతలనుద్దేశించి మాట్లాడారు. 'చాలా సంతోషంగా ఉంది. నా విజయానికి మద్దతు తెలిపిన ప్రధాని మోదీకి, ఇతర పార్టీ ముఖ్య నేతలకు ధన్యవాదాలు. ఉపరాష్ట్రపతి కార్యాలయం ద్వారా రాజ్యాంగ పరిరక్షణలో రాష్ట్రపతికి చేదోడువాదోడుగా ఉండటంతోపాటుగా ఎగువసభ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడతాను' అని వెంకయ్య చెప్పారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఈ స్థాయికి ఎదగడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఉన్న గొప్పతనమన్నారు. దేశ రాజకీయాల్లో వ్యవసాయానికి సరైన గొంతుక లేదన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు.

**ఓటింగ్ సరళి ఇలా..**

శనివారం పార్లమెంటు హౌజ్‌లోని 63వ నెంబరు గదిలో ఉదయం 10 గంటలకు ప్రధాని మోదీ తొలి ఓటు వేశారు. బీజేపీ అగ్రనేతలు అడ్వాణీ, ఎంఎం జోషి, రాజ్‌నాథ్ సింగ్ ఓటింగ్‌లో పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వెంకయ్య కూడా ఓటేశాక.. క్యూలో నిలుచున్న ఎంపీలతో మాట్లాడారు. విపక్ష అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీ చాలాసేపు ఓటింగ్ హాల్లోనే ఉన్నారు. ఓటింగ్ హాల్ బయట కాంగ్రెస్ చీఫ్ సోనియా, ఎంపీలు ఖర్గే, ఆజాద్, అహ్మద్ పటేల్, ఆనంద్ శర్మ, ఎంఏ ఖాన్‌లతో కలిసి సోనియా ఫొటోలు దిగారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకే 90 శాతం పోలింగ్ పూర్తయింది. మాజీ ప్రధాని మన్మోహన్ ఒంటరిగానే వచ్చి ఓటేసి వెళ్లిపోయారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్ కుమార్, సహాయ మంత్రులు ముఖ్తార్ అబ్బాస్ నక్వీ, ఎస్ఎస్ అహ్లువాలియాలు.. కేంద్ర మంత్రులు, ఎన్డీయే సీనియర్ నేతలతోపాటు విపక్షంలోని సీనియర్ నేతలకు స్వాగతం పలికారు.

**చార్టెడ్ విమానంలో వచ్చిన దేవేందర్ గౌడ్**

స్వల్ప అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన కేంద్ర మంత్రులు విజయ్ గోయల్, సన్వర్‌లాల్ జాట్ ఓటింగ్‌కు గైర్హాజరవగా.. టీడీపీ సభ్యుడు టి. దేవేందర్ గౌడ్ హైదరాబాద్ నుంచి చార్టెడ్ విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. తెలుగువాడైన వెంకయ్యను గెలిపించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్క ఎంపీ కూడా ఈ ఎన్నికకు గైర్హాజరుకాకపోవటం గమనార్హం. వెంకయ్య విజయంతో దేశంలోని తొలి మూడు అత్యున్నత పదవుల్లో (రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి) బీజేపీకి చెందినవారుండటం ఇదే తొలిసారి. వెంకయ్య విజయంతో ఆయన సొంతూరు నెల్లూరు జిల్లా చవటపాలెంలో సంబరాలు అంబరాన్నంటాయి.

**క్రాస్ ఓటింగ్**

ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ పలువురు ఎంపీలు వెంకయ్యకు అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. బీజేపీ అంచనా ప్రకారం 495 మంది వెంకయ్యకు మద్దతు తెలుపుతారని ఆశించగా 516 ఓట్లు పోలయ్యాయి. గాంధీకి 244 ఓట్లు దక్కగా.. ఇద్దరి మధ్య ఓట్ల అంతరం 272 ఓట్లు. రాష్ట్రపతి ఎన్నికల్లో మీరాకుమార్‌కు 225 మంది ఎంపీలు మద్దతు తెలిపారు. అయితే ఉపరాష్ట్రపతి ఎన్నికలో మాత్రం విపక్ష అభ్యర్థికి బీజేడీ (28 మంది) జేడీయూ (12మంది) పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ లెక్కప్రకారం గాంధీకి కనీసం 40 ఓట్లు ఎక్కువ రావాలి. కానీ అప్పటితోపోలిస్తే 19 ఓట్లే ఎక్కువ రావటంతో విపక్షాల ఐక్యతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రపతి ఎన్నికతో పోలిస్తే బీజేపీకి కేవలం ఆరుగురు ఎంపీల సంఖ్య మాత్రమే తగ్గింది. కాగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ నమోదవటం ఇదే తొలిసారి.

**వెంకయ్యకు మిఠాయి తినిపించిన మోదీ**


ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఘన విజయం సాధించిన వెంకయ్య నాయుడుకు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా శనివారం రాత్రి ఢిల్లీలోని వెంకయ్య నివాసానికి విచ్చేశారు. వెంకయ్యకు మోదీ మిఠాయి తినిపించి కండువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్, బీజేపీ సీనియర్ నేత అడ్వాణీ, కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి తదితర రాజకీయ నాయకులు, వందలాది మంది అభిమానులు ఆయన ఇంటికి చేరుకుని శుభాకాంక్షలు చెప్పారు.

**గవర్నర్, కేసీఆర్ అభినందనలు**

**సాక్షి, హైదరాబాద్:** నూతన ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుకు తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అభినందనలు తెలిపారు. తెలుగువారైన వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఘన విజయం సాధించిన ఆయన ఉపరాష్ట్రపతి పదవికి మరింత వన్నె తెస్తారని కేసీఆర్ పేర్కొన్నారు.

### ఉప రాష్ట్రపతి ఎన్నిక - 2017

| | |
|---|---|
| ఎలక్టోరల్ కాలేజీ మొత్తం బలం | 790 |
| ప్రస్తుత సభ్యుల సంఖ్య | 785 |
| పోలైన ఓట్లు | 771 |
| పోలింగ్ శాతం | 98.2% |
| చెల్లిన ఓట్లు | 760 |
| చెల్లని ఓట్లు | 11 |




## ప్రముఖుల స్పందనలు



వెంకయ్యను అభినందిస్తున్న రాజ్‌నాథ్‌సింగ్

**మది నిండుగా వెంకయ్య జ్ఞాపకాలు**

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడుకు అభినందనలు. ఆయన పదవీకాలం ఫలవంతంగా, స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరుకుంటున్నాను. దేశానికి ఆయన అంకితభావం, నిబద్ధతతో సేవ చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఆయనతో కలిసి పనిచేసిన కాలంనాటి జ్ఞాపకాలతో నా మది నిండిపోయింది. వెంకయ్యతో అనుబంధాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటాను.

–ప్రధాని నరేంద్ర మోదీ

ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాజ్యసభ చైర్మన్‌గా వ్యవహరించనున్న వెంకయ్యకు శుభాకాంక్షలు. ఈ పదవిలో ఆయనకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా.

–హమీద్ అన్సారీ, ప్రస్తుత ఉపరాష్ట్రపతి

ప్రభుత్వానికి వివేకంతో కూడిన సలహాలు ఇవ్వడంలో జ్ఞానసముద్రం లాంటి పెద్దల సభను నడిపించే ఉపరాష్ట్రపతి స్థానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. రాజ్యసభను మరింత బలోపేతం చేయడంలో వెంకయ్యకు మా మద్దతు ఉంటుంది.

–సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షురాలు

విజయం సాధించిన వెంకయ్యనాయుడుకు అభినందనలు. ఉపరాష్ట్రపతిగా ఆయనకు అంతా మంచే జరగాలని కాంక్షిస్తున్నా. అలాగే నాకు ఓట్లేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు. నేను ఊహించినదానికన్నా ఎక్కువ ఓట్లే వచ్చాయి. భారత్‌లో ఉండే బహుళత్వం, లౌకికత్వం, భావప్రకటనా స్వేచ్ఛలకు నాకు వచ్చిన ఓట్లే రుజువులు.

–గోపాలక్రిష్ణ గాంధీ, విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి

వెంకయ్య నాయుడుకు అభినందనలు. ఆయనకు మా పార్టీ పూర్తి మద్దతు ఇచ్చింది. రాజ్యసభ అధ్యక్షుడి స్థానంలో ఒక తెలుగు వ్యక్తి ఉండటం మనందరికీ గర్వకారణం. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, చట్టసభల్లో స్పీకర్ వంటి అత్యున్నత పదవులకు ఎన్నిక ఎప్పుడూ ఏకగ్రీవం కావాలనేది మా పార్టీ అభిమతం.

–వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు



# పోస్టర్లు అతికించే స్థాయి నుంచి...

**న్యూఢిల్లీ:** నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం.. కమల దళంపై మొక్కవోని విశ్వాసం.. తెలుగు, హిందీ, ఇంగ్లిష్‌లలో చమత్కారాలతో సాగే అనర్గళ సంభాషణ.. వెరసి 68 ఏళ్ల వెంకయ్యనాయుడు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. వెంకయ్య ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా చవటపాలెంలో 1949 జూలై 1న జన్మించారు. తల్లిదండ్రులు రమణమ్మ, రంగయ్య నాయుడు. వెంకయ్య నెల్లూరు, విశాఖపట్నంలలో పాఠశాల, కాలేజీ విద్య పూర్తి చేశారు. బీఏ, ఎల్ఎల్‌బీ పట్టాలు పుచ్చుకున్న ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆరెస్సెస్, జనసంఘ్, ఏబీవీపీల్లో పనిచేశారు. 1972 నాటి జైఆంధ్ర ఉద్యమంలో పాల్గొన్నారు.ఎమర్జెన్సీకాలంలో జైలు జీవితం అనుభవించారు. బీజేపీ కార్యకర్తగా అగ్రనేతలు వాజ్‌పేయి, అడ్వాణీల పోస్టర్లు అతికిస్తూ, ఆటోలో మైకు పట్టుకుని ప్రచారం చేశారు. తర్వాత పార్టీలో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కీలక పదవులు చేపట్టి దక్షిణ భారతంలో కాషాయ దళానికి పెద్ద దిక్కయ్యారు.

**చట్టసభల్లో, ఉన్నత పదవుల్లో..**

వెంకయ్య 1978లో ఉదయగిరి నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 1983లో అదే స్థానం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి రెండోసారి గెలిచారు. 1998, 2004, 2010ల్లో వరుసగా మూడుసార్లు కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆయన 2016లో రాజస్థాన్ నుంచి రాజ్యసభలో అడుగుపెట్టారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి, మోదీ ప్రభుత్వంలో పట్టణాభివృద్ధి, పార్లమెంటరీ వ్యవహారాలు, సమాచారప్రసారాలు తదితర మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. 2002–2004 మధ్య బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన వెంకయ్య 2004 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత ఆ పదవి నుంచి తప్పుకున్నారు. ఒకప్పుడు అడ్వాణీ వర్గంలో ఉన్న ఆయన 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థిగా మోదీవైపు మొగ్గుచూపారు. ఆయన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఉన్నప్పుడే చరిత్రాత్మక రియల్ ఎస్టేట్ బిల్లు ఆమోదం పొందింది. జీఎస్టీ బిల్లులో పురోగతి కనిపించింది. వాజ్‌పేయి హయాంలో ప్రారంభమైన ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజనతోపాటు ఇటీవలి స్మార్ట్ సిటీల పథకం, స్వచ్ఛ భారత్, అందరికీ ఇళ్ల తదితర పథకాలు అమల్లో వెంకయ్య కీలక పాత్ర పోషించారు. 1971లో ఉషను వివాహమాడిన వెంకయ్యకు కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్ ఉన్నారు. 516 ఓట్లు సాధించిన వెంకయ్యనాయుడు 1974 తర్వాత ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన మూడో విజేతగా రికార్డులకెక్కారు. 1992లో జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కేఆర్ నారాయణన్ చెల్లుబాటైన 701 ఓట్లకు గాను 700 ఓట్లు సాధించారు. ప్రత్యర్థి కాకా జోగిందర్ సింగ్ అలియాస్ 'ధర్తీపకడ్'కు ఒక ఓటు వచ్చింది. దేశంలో 300 ఎన్నికల్లో పోటీ చేసిన ఓడిన రికార్డు ధర్తీపకడ్ పేరుతోనే ఉండటం మరో విశేషం.

## 'డోక్లామ్'పై సైనిక చర్యకు చైనా యోచన


**బీజింగ్:** డోక్లామ్ ప్రతిష్టంభనకు దౌత్య మార్గంలో పరిష్కారం కనుగొంటామని భారత్ ప్రతిపాదిస్తుంటే, చైనా ఆలోచనలు మరోలా ఉన్నాయి. ఆ వివాదాస్పద ప్రాంతం నుంచి భారత బలగాలను తరిమికొట్టేందుకు సైనిక చర్యకు దిగాలని చైనా యోచిస్తున్నట్లు ఆ దేశ అధికార మీడియాలో శనివారం కథనం ప్రచురితమైంది. 'డోక్లామ్‌లో మిలిటరీ ప్రతిష్టంభనను చైనా ఎక్కువ కాలం కొనసాగనివ్వదు. భారత దళాలను వెళ్లగొట్టేందుకు రెండు వారాల్లో చిన్నపాటి సైనిక చర్యకు దిగొచ్చు' అని షాంఘై అకాడమీ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లోని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో పరిశోధకుడు హు జియోంగ్‌ను ఉటంకిస్తూ ది గ్లోబల్ టైమ్స్ పేర్కొంది.

## వారం తర్వాత రిసార్ట్ నుంచి బయటికి

**బెంగళూరు:** గుజరాత్‌కు చెందిన 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వారం తర్వాత తొలిసారి రిసార్ట్ నుంచి బాహ్యప్రపంచానికి వచ్చారు. బెంగళూరు సమీపంలోని రిసార్ట్‌లో ఉంటున్న వీరు శనివారం రాజ్‌భవన్‌కు వెళ్లి కర్ణాటక గవర్నర్ వజూభాయ్ వాలాను కలుసుకున్నారు. భేటీ తర్వాత ఎమ్మెల్యేలు విధాన సౌధను సందర్శించారు. ఐటీ విచారణ ఎదుర్కొంటున్న కర్ణాటక మంత్రి డీకే శివకుమార్ అక్కడ వారితో జత కలిశారు. గుజరాత్ నుంచి జరిగే రాజ్యసభ ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ తమను లొంగదీసుకోవడానికి యత్నిస్తోందని ఆరోపించారు. చట్టాన్ని తాను ఉల్లంఘించలేదని శివకుమార్ విలేకర్లతో అన్నారు.

## 'ఉచిత గ్యాస్-ఆధార్'కు గడువు పెంపు

**న్యూఢిల్లీ :** ఆధార్ సంఖ్యలేని పేద మహిళలు ఉచిత ఎల్పీజీ కనెక్షన్ పొందేందుకు కేంద్రం మరో అవకాశం ఇచ్చింది. ఇటువంటి మహిళలు ఆధార్ నమోదు చేయించుకునేందుకు గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.



## 'నీతి' వైస్ చైర్మన్‌గా రాజీవ్

**న్యూఢిల్లీ:** నీతి ఆయోగ్ కొత్త ఉపాధ్యక్షుడిగా ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ రాజీవ్ కుమార్‌ను ప్రభుత్వం శనివారం రాత్రి నియమించింది. ప్రస్తుత ఉపాధ్యక్షుడు అరవింద్ పనగడియా ఈ పదవి నుంచి వైదొలగి, తాను అధ్యాపకుడిగా పనిచేసిన కొలంబియా వర్సిటీకి తిరిగి వెళ్లిపోతానని ఈ నెల 1న ప్రకటించడం తెలిసిందే. ఆగస్టు 31 తర్వాత వర్సిటీ తనకు సెలవు పొడిగించకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పనగడియా ఆగస్టు 31వరకు నీతి వైస్ చైర్మన్‌గా ఉంటారు. కాగా, నీతి ఆయోగ్ సభ్యుడిగా ఎయిమ్స్‌లోని చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ వినోద్ పాల్‌ను ప్రభుత్వం శనివారం నియమించింది. నీతి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న రాజీవ్ ఆర్థిక శాస్త్రంలో ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ, లక్నో వర్సిటీల నుంచి పీహెచ్‌డీ పట్టాలు పుచ్చుకున్నారు. ప్రస్తుతం సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్(సీపీఆర్)లో సీనియర్ ఫెలోగా ఉన్నారు. ఆయన ఇదివరకు భారత వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య(ఫిక్కీ) ప్రధాన కార్యదర్శిగా, ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ రిలేషన్స్ (ఐసీఆర్ఐఈఆర్) డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. 2006–2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ)లో ప్రధాన ఆర్థికవేత్తగానూ పనిచేసిన రాజీవ్ ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, భారత పరిశ్రమల, ఆర్థిక మంత్రిత్వ శాఖల్లో ఉన్నత పదవులు నిర్వహించారు. రియాద్‌లోని కింగ్ అబ్దుల్లా పెట్రోలియం స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్, జకార్తాలోని ఎకనమిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఆసియాన్ అండ్ ఆసియా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తదితర జాతీయ, అంతర్జాతీయ సంస్థల బోర్డులలో ప్రస్తుతం సభ్యుడిగా ఉన్నారు. 'నీతి' సభ్యుడిగా నియమితులైన వినోద్ పాల్ ప్రజారోగ్య రంగంలో ఎంతో కృషి చేశారు.

## ప్రతీ సమస్యకు చర్చలే పరిష్కారం

**సంవాద్ సదస్సులో ప్రధాని మోదీ**




**న్యూఢిల్లీ:** మతపరమైన మూస పద్ధతులు, వివిధ వర్గాలను విభజిస్తున్న దురభిప్రాయాలు.. దేశాలు, సమూహాల మధ్య ఘర్షణలకు బీజాలు పడటానికి కారణమవుతున్నాయని, ఇలాంటి వాటికి చర్చలే పరిష్కార మార్గమని ప్రధాని మోదీ అన్నారు. 'పరస్పర అనుసంధానం, పరస్పర ఆధారితమైన ఈ 21వ శతాబ్దపు ప్రపంచం ప్రస్తుతం ఉగ్రవాదం మొదలుకుని వాతావరణ మార్పుల వరకు అనేక అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీనికి ఆసియాలో అతి ప్రాచీన సంప్రదాయమైన చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కారం లభిస్తుందని నేను నమ్ముతున్నా. ఇలాంటి సమస్యలకు ప్రాచీన భారత సంప్రదాయానికి చెందిన చర్చల ద్వారా పరిష్కారం చూపవచ్చు' అని చెప్పారు. ఘర్షణ నివారణ, పర్యావరణ అవగాహనలపై యాంగాన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కార్యక్రమం 'సంవాద్'కు పంపిన వీడియో సందేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాచీన భారత సంప్రదాయ భావన అయిన 'తర్క శాస్త్రం' ఘర్షణల నివారణకు, అభిప్రాయాల పరస్పర మార్పిడికి చర్చలు, సంప్రదింపులే సరైన మార్గమని స్పష్టంచేసిందన్నారు. చర్చల ద్వారా పరిష్కారాన్ని సాధించడం సహజమైన, ప్రాచీన సంప్రదాయమన్నారు.

## రాహుల్‌పై దాడి బీజేపీ, ఆరెస్సెస్ కుట్రే

**న్యూఢిల్లీ:** ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీపై గుజరాత్‌లో జరిగిన దాడి వెనుక బీజేపీ, ఆరెస్సెస్‌ల హస్తం ఉందని కాంగ్రెస్ ఆరోపించింది. పక్కా ప్రణాళిక ప్రకారమే దాడి జరిగిందని మండి పడింది. 'బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తలు హత్య చేసే ఉద్దేశంతోనే ప్లాన్ ప్రకారమే రాహుల్‌పై దాడి చేశారు' అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత గులాంనబీ ఆజాద్ ఆరోపించారు. గుజరాత్‌లో విజయ్ రూపానీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాహుల్‌కు భద్రత కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలను కలవడాన్ని, వారి సమస్యలు తెలుసుకోవడాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తుందని, తమను ఇలాంటి దాడులు ఆపలేవని స్పష్టం చేశారు. ఇలాంటి దాడి మరోమారు జరిగితే.. దేశ ప్రజలు ఏ మాత్రం సహించబోరని హెచ్చరించారు.

## కుట్లు అల్లికలు చవక

- జౌళి రంగ జాబ్‌వర్క్‌పై జీఎస్టీ 5 శాతం
- ట్రాక్టర్ విడి భాగాలపై 18 శాతం



**న్యూఢిల్లీ:** జౌళి రంగ జాబ్‌వర్క్(కుట్లు, అల్లికలు, నేత పని), ట్రాక్టర్ విడిభాగాలపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)ని తగ్గించారు. రవాణాకు ముందు ఆన్‌లైన్‌లో వస్తువుల ముందస్తు నమోదుకు సంబంధించి ఈ–వే బిల్లు నిబంధనలను సరళీకరించారు. ఆర్థిక మంత్రి జైట్లీ నేతృత్వంలో శనివారం ఇక్కడ జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో ఈమేరకు నిర్ణయించారు. అన్ని జౌళి ఉత్పత్తులకు చెందిన జాబ్‌వర్క్‌పై పన్నును 5 శాతానికి కుదించారు. ఎంబ్రాయిడరీ నుంచి కుట్టుపని వరకు అన్నీ ఈ పన్ను పరిధిలోకి వస్తాయి .వస్త్రాలు, శాలువాలు, తివాచీలకు ఈ రేటునే అనువర్తింపచేస్తారు. వ్యవసాయ పరికరాల ధరలు తగ్గించేందుకు ట్రాక్టర్ విడి భాగాలు కొన్నింటిపై పన్ను రేటును 18 శాతానికి తగ్గించారు. జీఎస్టీ కింద ప్రభుత్వ పని కాంట్రాక్టులకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను ఇస్తూ 12 శాతం పన్ను విధించారు. వస్తువులను అమ్మడానికి ముందు ఆన్‌లైన్‌లో నమోదుచేసుకోవడానికి ఉద్దేశించిన ఈ–వే బిల్లుకు జీఎస్టీ మండలి ఆమోద ముద్ర వేసింది. పన్ను మినహాయింపు పొందిన వస్తువులు ఈ–వే బిల్లుకు ఆవలే ఉంటాయి. ఈ విధానం అక్టోబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చే అవకాశముంది. హౌస్‌కీపింగ్ సేవలందించే సంస్థలు రివర్స్ చార్జ్ మెకానిజం కింద జీఎస్టీ చెల్లించాలి. క్యాబ్ సంస్థలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో అయితే 12 శాతం , అది లేకుండా 5 శాతం పన్ను కట్టాలి.

# వలసదారులపై మరో పిడుగు

- అమెరికాలో తొలి ఐదేళ్లు సంక్షేమానికి ట్రంప్ చెక్
- ట్రంప్‌కు భారత రాఖీలు



ట్రంప్‌కు పంపేందుకు హరియాణాలోని ట్రంప్ గ్రామంలో తయారు చేసిన రాఖీలు

**వాషింగ్టన్:** వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అక్కసు వెళ్లగక్కారు. అమెరికాకు వచ్చే వలసదారులు తొలి ఐదేళ్లు సంక్షేమ పథకాల లబ్ధి పొందలేరని పేర్కొంటూ షాకిచ్చారు. గ్రీన్‌కార్డుల(శాశ్వత నివాస హోదా) జారీని తగ్గించే లక్ష్యంతో ప్రతిభ ఆధారిత వలస విధానానికి(రైజ్ చట్టం) మద్దతు తెలిపిన రెండ్రోజులకే తాజా నిర్ణయాన్ని ట్రంప్ ప్రకటించారు. అమెరికా ప్రజల్ని ఉద్దేశించి వారాంతపు వెబ్, రేడియో ప్రసంగం చేస్తూ.. 'మీరు మా దేశంలోకి వచ్చిన ఐదేళ్ల అనంతరం గానీ సంక్షేమ పథకాల్ని అందుకోలేరు. గతంలో లాగా అమెరికాలో ప్రవేశించగానే ప్రయోజనాల్ని పొందడం ఇక నుంచి కుదరదు' అని పేర్కొన్నారు. అమెరికా కోసం ధైర్యంగా, సాహసోపేతమైన చర్యల్ని తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన చెప్పారు. అమెరికా సరైన మార్గంలో ప్రయాణిస్తోందని, ఈ ఏడాది మే నాటికి దేశంలో నిరుద్యోగ శాతం 16 ఏళ్ల కనిష్టానికి చేరిందని ప్రసంగంలో ట్రంప్ పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా గ్రీన్‌కార్డుల జారీతో సంక్షేమ ప్రయోజనాల దుర్వినియోగం, అడ్డూఅదుపూ లేని వలసల్ని అడ్డుకోవడంతో పాటు, అమెరికన్ ఉద్యోగులకు మేలు జరుగుతుందని ట్రంప్ పేర్కొన్నారు.

**వైట్‌హౌస్‌కు 1001 రాఖీలు**

రాఖీ పౌర్ణమి సందర్భంగా హరియాణాలోని ట్రంప్ గ్రామం (అసలు పేరు మరోరా) నుంచి 1001 రాఖీలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 1800 జనాభా ఉన్న ఈ గ్రామాన్ని సులభ్ ఇంటర్నేషనల్ దత్తత తీసుకుంది. గ్రామంలోని మహిళలు ట్రంప్ ముఖంతో రాఖీలు తయారుచేసి.. రక్షా బంధన్ నాటికి(ఆగస్టు 7) ట్రంప్‌కు చేరేలా అమెరికాకు పంపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోసం కూడా 501 రాఖీలను తయారుచేశారు. తమ గ్రామంలో పర్యటించాలంటూ ఇద్దరు నేతలకు ఆహ్వాన పత్రాలు కూడా పంపారు. ట్రంప్, మోదీలను పెద్దన్నలుగా భావిస్తున్నామని.. వారిద్దరూ తమ గ్రామానికి రావాలని కోరుకుంటున్నట్లు వారు చెప్పారు. రాఖీ పండుగ రోజున ప్రధాని మోదీని కలవాలనేది తమ కోరికని ఆ గ్రామానికి చెందిన వితంతువులు పేర్కొన్నారు. మరోరా గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు సులభ్ ఇంటర్నేషనల్ చేపట్టింది.

## మావో వల్లే 1959 సరిహద్దు వివాదం



**బీజింగ్:** భారత్, చైనాల మధ్య 1959 నాటి సరిహద్దు వివాదంలో నాటి చైనా అధికార కమ్యూనిస్టు పార్టీ అధినేత మావో జెడాంగ్‌పై అప్పటి సోవియెట్ యూనియన్ నాయకుడు నికితా కృశ్చేవ్ తీవ్ర స్థాయిలో మండిపడినట్లు మీడియాలో కథనం ప్రచురితమైంది. టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలైలామా దేశం విడిచి వెళ్లిపోయినందుకు మావోను కృశ్చేవ్ నిందించినట్లు తెలిపింది. దీంతో ఈ వివాదంలో భారత ప్రధాని నెహ్రూ పాత్రపై ఉన్న అనుమానాలు పటాపంచలయ్యాయి. 1959 సెప్టెంబర్ చివరలో మావో, కృశ్చేవ్ మధ్య జరిగిన సమావేశం వివరాలను హాంకాంగ్ కేంద్రంగా పనిచేస్తున్న దక్షిణ చైనా మార్నింగ్ పోస్ట్ తెలిపింది. నాడు టిబెట్‌లో పరిస్థితులకూ మావోనే కారణమని కృశ్చేవ్ ఆయనతో చెప్పినట్లు పోస్ట్ పేర్కొంది.




ఫోటో: శివ మల్లాల

# స్నేహానికి ప్రేమతో...

స్నేహాన్ని సుకుమారంగా పెంచుకుని
ప్రసాదంగా పంచుకున్న
ఇద్దరు స్నేహితుల కథ ఇది.
ఈ ఇద్దర్నీ పట్టుకోవడం అంటే... అటువంటి
స్నేహాన్ని పొందడమంత ఇంపాజిబుల్.
ఇవాళ 'స్నేహితుల దినోత్సవం' అని
సుకుమార్ చెవిలో ఊదాం.
దానికి దేవిశ్రీ వంత పాడారు.
మ్యూజిక్-డైరెక్టర్ కలిస్తే 'జుగల్‌బందీ' అవుతుంది.
అసలు 'మ్యూజిక్ డైరెక్టర్' అనే పద బంధంలోనే
ఇద్దరూ ఉన్నారు.
వీళ్ల స్నేహాన్ని చూసి మీరంతా పాడుకునే పాట
'ఐ వన్నా ఫాలో ఫాలో ఫాలో ఫాలో యూ....'

**● సినిమా ఇండస్ట్రీలో ఆర్థిక అవసరాల కోసం స్నేహం చేసేవాళ్లే ఎక్కువ అంటారు.. మరి మీ ఇద్దరి స్నేహానికి లెక్కలేమైనా?**

**దేవి:** లెక్కలా? ఏమీ లేవండి. గ్లామర్ ఇండస్ట్రీ గురించి చాలావరకు బయట అనుకునేవన్నీ అబద్ధాలే. 'మనం ఇది చేయకపోతే వాళ్లు ఇది చేయరేమో... మనం ఇలా ఉండకపోతే మనతో వాళ్లు బాగుండరేమో' అనే ఇన్‌సెక్యూర్టీ చాలామందికి ఉంటుంది. దాంతో దేనికైనా లెక్కలేసుకుంటారు. అలాంటివాళ్లు ఒక్క గ్లామర్ ఇండస్ట్రీలోనే కాదు... అన్ని చోట్లా ఉంటారు. కాకపోతే ఇండస్ట్రీలో ఏ విషయమైనా భూతద్దంలా కనిపిస్తుంది. కాబట్టి అందరూ గ్లామర్ ఇండస్ట్రీ మీదే పడతారు. మంచి కన్నా చెడునే తొందరగా ప్రొజెక్ట్ చేసి, సంతోషపడిపోతారు. ఇప్పుడు నన్ను తీసుకోండి. నేనెవరి గురించీ చెడుగా మాట్లాడను. ఎందుకంటే దాని వల్ల 'పెద్ద స్థాయి'కి వెళ్లనని తెలుసు కాబట్టి. సుక్కు కూడా నాలాంటి వాడే. మా ఇద్దరి మధ్య స్నేహం కుదరడానికి ఈ లెక్క మాత్రమే కారణం. వేరే లెక్కలు లేవు.

**సుక్కు:** దేవీతో నాకు స్నేహం ఇష్టం. అది అవసరానికైనా.. అనవసరానికైనా (నవ్వుతూ). కారణం ఏదైనా తనతో ఫ్రెండ్‌షిప్ ఉంటుంది కదా. నిజంగా అవసరం కొరకే ఫ్రెండ్‌షిప్ అయితే నేనే నీతో (దేవి) ఫ్రెండ్‌షిప్ చేయాలి. నీకు నాతో ఫ్రెండ్‌షిప్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే నువ్వు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌వి.

**దేవి:** భలే చెప్పావు డార్లింగ్. నువ్వు మాత్రం తక్కువా?

**● సుక్కూగారి ఫోన్‌లో 'దేవి డార్లింగ్' అని మీ ఫోన్ నంబర్ ఫీడ్ చేసి ఉంది.. మరి మీ ఫోన్‌లో?**

**దేవి:** సుక్కూ భాయ్ అని ఉంటుంది. మా ఇద్దరికీ కామన్‌గా ఒక ట్యూన్ ఉంది. 'మిర్చి'లో 'డార్లింగే... ఓసినా డార్లింగే' సాంగ్ ఉంది కదా. నాకు సుక్కు ఎప్పుడు ఫోన్ చేసినా ఆ పాట పాడతాడు. నేను కూడా పాడతాను.

**సుక్కు:** ఎప్పుడు ఫోన్ చేసినా తనూ ఫుల్ లైన్ పాడాలి. నేనూ పాడాల్సిందే. ఆ తర్వాతే మా సంభాషణ మొదలవుతుంది. కామెడీ ఏంటంటే ఏదైనా సీరియస్ మ్యాటర్ మాట్లాడాల్సి వచ్చినప్పుడూ పాడుకున్న తర్వాతే మాట్లాడుకుంటాం. అంటే.. ఆ విషయాన్ని మేం లైట్‌గా తీసుకున్నట్లు కాదు. ఆ పాట పాడటం అంత అలవాటైపోయింది.

**● ఇప్పటివరకూ ఒకరికి మరొకరు చెప్పాలని చెప్పలేకపోయిన విషయాన్ని షేర్ చేసుకుంటారా?**

**సుక్కు:** అలాంటివేవీ లేవండి. ప్రొఫెషనల్, పర్సనల్ ఏదైనా ఇద్దరం షేర్ చేసుకోదగ్గవి ఓపెన్‌గా చెప్పుకుంటాం.

**దేవి:** అవును. అది కరెక్టే. ఏ విషయాన్నయినా నాతో సూటిగా చెప్పగలవాళ్లల్లో సుక్కు ఒకడు. తనంటే నాకు గౌరవం. జిమ్‌కు వెళ్లమంటాడు. నేను కాస్త నిర్లక్ష్యంగా ఉన్నప్పుడు... 'ఏంటీ పొట్ట పెంచేస్తున్నావ్' అని తిడతాడు. నేను ఫీలవ్వను. సుక్కు తిడతాడనే భయంతో పొట్ట తగ్గించేస్తుంటాను.




**సుక్కు:** ఇండియాలోనే దేవి బెస్ట్ ఫెర్ఫార్మర్. స్టేజి మీద పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తుంటాడు. అలా చేయాలంటే ఫిట్‌గా ఉండాలి. అందుకే జాగ్రత్తలు చెబుతా. పైగా తనకు చాలా ఫాలోయింగ్ ఉంది. దేవి చూడ్డానికి బాగుండాలనుకుంటాను. నా దృష్టంతా ఎప్పుడూ తన ఫిజిక్ మీదే ఉంటుంది. అందుకే కొంచెం లావైనట్లు కనిపిస్తే, తిట్టేస్తాను.

**● దేవీగారిని ఆన్-స్క్రీన్ ఎప్పుడు చూపిస్తారు? తను హీరోగా మీరే సినిమా చేయాలనుకున్నారు కదా?**

**సుక్కు:** దేవీని హీరోగా చేయమని నేనే ప్రపోజ్ చేశాను. కానీ, అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది. అంటే, నేను వెంటనే వేరే సినిమా చేయాల్సి వచ్చింది. ఇక్కడ నేను స్వార్థం చూసుకున్నానని చెప్పాలి. దేవీతో సినిమా అనుకున్నప్పుడు, మనీ కోసం ఇంకో సినిమా చేశాను. అప్పుడు కుదరలేదు. ఇప్పటివరకూ కుదరలేదు. కానీ తప్పకుండా తనని హీరోగా పెట్టి ఒక్క సినిమా అయినా తీస్తాను. అలా అని తనను హీరోగా కంటిన్యూ చేయమని నా ఉద్దేశం కాదు. హీరోగా ఎవరైనా చేయగలరు కానీ మ్యూజిక్ అందరూ చేయలేరు కదా.

**● సరే.. మీ ఫ్రెండ్స్ లిస్ట్‌లో దేవీ 'నంబర్' ఎంత?**

**సుక్కు:** నాకు చాలా తక్కువమంది స్నేహితులు. హరిప్రసాద్, రవికుమార్ అనే ఇద్దరు ఫ్రెండ్స్ ఉన్నారు. ఇండస్ట్రీకి సంబంధించి దేవీ ఫస్ట్ ఫ్రెండ్. ఇందులో ఎవరికి ఏ 'నంబర్' ఇచ్చినా ఎవరూ ఫీలవ్వరు. దేవీకే నంబర్‌వన్ ప్లేస్. దేవీ చాలా కేరింగ్‌గా ఉంటాడు. నాకు 'కోస్తా కాఫీ' ఇష్టం. లండన్, దుబాయ్, యూరప్ ఎక్కడికి వెళ్లినా కోస్తా కాఫీ షాప్ ఎక్కడా ఉందా? అని వెతుకుతుంటాం. ఒకసారి దుబాయ్ వెళ్లినప్పుడు ఎయిర్‌పోర్ట్‌లో దేవీకి కోస్తా కాఫీ షాప్ కనిపిస్తే, సెల్ఫీ దిగి 'సుక్కూ... నీ కోస్తా కాఫీ' అంటూ ఆ ఫొటో పంపించాడు. తనకు నేనెప్పుడూ గుర్తు ఉంటాననడానికి ఇదో ఎగ్జాంపుల్. ఆ సెల్ఫీ చూసి, కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

**దేవి:** సుక్కూకి నంబర్ ఇవ్వను. తను నాకు ఫ్రెండ్‌కి మించి. నా మీద సుక్కూకి ఎంత ప్రేమ అంటే... మొన్న నా పుట్టినరోజుకి నేను హైదరాబాద్‌లో లేను. అయినా కేక్ కట్ చేసి, ఆ సెలబ్రేషన్ చూపించడం కోసం నాకు వీడియో కాల్ చేశాడు. గుర్తు పెట్టుకోవడంతో పాటు నేనక్కడ లేకపోయినా సెలబ్రేట్ చేయాలనుకోవడం నాకు ఆనందంగా అనిపించింది. ఎవరైనా నన్ను ఒక్క మాట అంటే తను చాలా ఫీలైపోతాడు. నేను ఫీలవ్వకపోయినా తను ఫీలవుతుంటాడు.

**● ఏమోనండి.. 'కుమారి 21ఎఫ్' అనే చిన్న సినిమాకి మీలాంటి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌ని తీసుకోవడంతో మీ స్నేహాన్ని సుక్కూ వాడుకున్నారని కొందరి ఫీలింగ్?**

**సుక్కు:** అవునండి. దేవీని చాలా దారుణంగా వాడుకున్నాను. కరెక్టే (నవ్వులు).

**దేవి:** అలా ఎవరైనా అనుకుంటే పొరపాటు. సుక్కు 'కుమారి 21 ఎఫ్' సినిమా తీయాలనుకున్నప్పుడే నాకు తెలుసు అది డిఫరెంట్ మూవీ అని. ఒక రోజు 'నువ్వు చాలా బిజీ. మంచి మ్యూజిక్ ఇస్తావ్' అని స్టార్ట్ చేసి, అసలు విషయం చెప్పకుండా ఏదేదో మాట్లాడాడు. 'చెప్పు సుక్కూ' అంటే, మొహమాటపడుతూ మ్యూజిక్ ఇవ్వాలన్నాడు. 'ఓస్... ఇంతేనా' అనిపించింది.



**● సుక్కూగారిప్పుడు తీసిన 'దర్శకుడు' మూవీకి వేరే మ్యూజిక్ డైరెక్టర్‌ని పెట్టుకున్నారు. మిమ్మల్ని అడగడానికి మళ్లీ మొహమాటపడ్డారా?**

**సుక్కు:** 'దర్శకుడు' చిన్న సినిమా. హీరో మా అన్నయ్య కొడుకు. షూటింగ్ స్టార్ట్ చేసినప్పుడు దేవీకి చెప్పలేదు. మ్యూజిక్ డైరెక్టర్‌గా చేయమని అడిగితే కాదనడు. ఇందాక మీరు అన్నట్లు ఫ్రెండ్‌షిప్‌కు ఆర్థిక సంబంధాలు కారణం అయ్యుంటే ఈ సినిమాకు నేను తప్పకుండా దేవీని ఉపయోగించుకుని ఉండేవాణ్ణి.

**దేవి:** డార్లింగ్... చాలా అన్యాయం. నీ అన్న కొడుకు మీద నాకు అభిమానం ఉండదా? నాకు చెప్పకుండా నన్ను మ్యూజిక్ డైరెక్టర్‌గా అనౌన్స్ చేసి ఉండాల్సింది.

**సుక్కు:** డోంట్ వర్రీ డార్లింగ్. ఈ మధ్య నీకు చెప్పకుండా ఓ సినిమా అనౌన్స్ చేశా.

**దేవి:** హ్యాపీ డార్లింగ్ (నవ్వుతూ).

**● 'నాన్న' గురించి మాట్లాడితే మీ ఇద్దరూ ఎమోషన్ అయిపోతారు. మీ ఇద్దరిలో ఉన్న కామన్ పాయింట్స్‌లో 'ఫాదర్ లవింగ్ సన్స్' ఒకటేమో..**

**దేవి:** ఎగ్జాట్లీ. ఏడాదిన్నర గ్యాప్‌లో మా ఇద్దరి ఫాదర్స్ పోయారు. మా నాన్నగారు చనిపోయిన టైమ్‌లో నా పక్కన ఉన్నది సుక్కూనే. నా సొంత బ్రదర్ ఉంటే ఎలా చూసుకునేవాడో అలా నన్ను చూసుకున్నాడు. అలాగే సుక్కూ నాన్నగారు చనిపోయినప్పుడు నేను చాలా బాధపడ్డాను.

**సుక్కు:** దేవీకి తన నాన్నగారు అంటే చాలా ఇష్టం. ఒక మంచి సక్సెస్ వచ్చిందనుకోండి... 'డార్లింగ్.. నాన్నగారు పై నుంచి చూస్తున్నారు' అంటాడు. ఆయన ఆశీర్వాదం ఉండటం వల్లే ఈ సక్సెస్ వచ్చింది అంటుంటాడు. ఇప్పుడు రామ్‌చరణ్‌తో నేను చేస్తున్న 'రంగస్థలం'కు మంచి ట్యూన్ వచ్చింది. ఈ సాంగ్ నాన్నగారు వింటే ఎంత ఆనందపడేవారు అంటుంటాడు. తన క్రియేషన్‌ని వాళ్ల నాన్నగారు చూడలేదని బాధపడుతుంటాడు. ఈ మధ్య తన బర్త్‌డేని సెలబ్రేట్ చేసి, వాటిని వీడియోలో చూపించాను కదా. అప్పుడు దేవి 'చూడు డార్లింగ్.. నాన్న నా వెనకాలే ఉన్నారు. సెలబ్రేషన్స్ చూస్తున్నారు' అని వెనకాల ఉన్న సత్యమూర్తిగారి ఫొటో చూపించాడు. వెంటనే నా కళ్లలో నీళ్లు తిరిగాయి.

**● ఒకరిలో మరికొరికి కనిపించే మైనస్ పాయింట్?**

**దేవి:** 'సుక్కూ.. నువ్వు వచ్చేటప్పుడు ఇది తీసుకురా' అని చెబితే అది తప్పకుండా మర్చిపోయి వస్తాడు. 'ఈ హార్డ్ డిస్క్‌ను మా ఇంట్లో ఇవ్వ'మని చెప్పాననుకోండి.. మా ఇంటికి వెళతాడు.. మాట్లాడతాడు. హార్డ్ డిస్క్ మాత్రం మర్చిపోతాడు. తనలో ఇంకో క్వాలిటీ కూడా ఉంది. అదేంటంటే.. ఫలనా వ్యక్తికి ఏదైనా ఇవ్వమని స్ట్రాంగ్‌గా చెప్తే కచ్చితంగా ఇస్తాడు. అయితే ఫన్ ఏంటంటే తనకు సంబంధించిన మిగతా విషయాలను మర్చిపోతాడు. ఇలా మర్చిపోవడం మినహా సుక్కూలో మైనస్ పాయింట్స్ ఏమీ లేవు.




## పెళ్లి విషయంలో దేవి ప్రామిస్ చేయనంటాడు
- సుకుమార్

**● మీ స్నేహితుడికి పెళ్లి చేయాలనుకోవడంలేదా?**

**సుక్కు:** 'నువ్వు వెంటనే పెళ్లి చేసుకో' అని చాలాసార్లు చెప్పా. భార్యా-పిల్లలు ఉంటే హ్యాపీగా ఉంటుందని నా అనుభవాలు చెబుతుంటాను. 'సుక్కూ.. నువ్వు అది చెయ్యి... ఇది చెయ్యి' అని దేవీ నాతో ఏదైనా చెబితే, 'నువ్వు పెళ్లి చేసుకుంటే చేస్తా' అంటుంటా. ప్రామిస్ చేయమంటాను. ఆ విషయంలో దేవి క్లియర్‌గా ఉంటాడు. 'ప్రామిస్ చేయను. పెళ్లి గురించి అడగొద్దు' అంటాడు.

**దేవి:** తూచ్.. ఈ క్వొశ్చన్ క్యాన్సిల్ చేద్దామండి.

**సాక్షి:** మీరు చెప్పకపోతే ఓకే.. సుక్కూగారిని చెప్పనివ్వండి..

**● దేవి ఎలాంటి అమ్మాయిని పెళ్లి చేసుకుంటే బాగుంటుందనుకుంటున్నారు?**

ఎలాంటి అమ్మాయి అనేది తనే సెలక్ట్ చేసుకోవాలి. కానీ, తన లైఫ్‌లోకి ఏ అమ్మాయి వచ్చినా హ్యాపీగా ఉంటుంది. దేవి సమక్షంలో ఎవరైనా ఆనందంగానే ఉంటారు. తన చుట్టూ ఉన్నవారిని హ్యాపీగా ఉంచుతాడు. ఎవరికీ బోర్ కొట్టనివ్వడు.

**సుక్కు:** దేవీ సమయానికి భోజనం చేయడు. నాకిష్టమైన వాళ్లకు ఫిట్‌గా ఉండమని చెబుతాను. ముందు ఫిట్‌నెస్ తర్వాత మ్యూజిక్ అని తనతో అంటుంటాను. తను మాత్రం ముందు మ్యూజిక్ తర్వాతే ఇంకేదైనా అన్నట్లు ఉంటాడు. ఫిట్‌నెస్ మీద శ్రద్ధ పెట్టడు. నాకది నచ్చదు.

**● మీరు ఒకరికి ఒకరు ఇచ్చుకున్న గిఫ్ట్?**

**దేవి:** సుక్కూతో ఫ్రెండ్‌షిప్ నాకు పెద్ద గిఫ్ట్ అండి. నాకు ఎనీ టైమ్ ఏ హెల్ప్ అయినా అడగడానికి ఎవరైనా ఉన్నారంటే అది సుక్కూనే అని చెప్పవచ్చు.

**సుక్కు:** 'కుమారి 21 ఎఫ్' కోసం బ్యాంకాక్ సాంగ్ చేశాం. అప్పుడు దేవీకి ఐఫోన్ ఇద్దామనుకున్నాను. కానీ, అది చిన్నదైపోతుందేమో అనిపించింది. ఏదైనా పెద్ద గిఫ్ట్ ఇస్తే ఇంత చిన్న విషయానికి అంత ఖర్చు చేయాలా? అని తిడతాడని భయం. ఇప్పటివరకూ ఏమీ ఇవ్వలేకపోయా. ఏమిస్తే బాగుంటుంది? అని ఆలోచిస్తూనే ఉన్నాను.

**● ఫైనల్లీ.. ఫ్రెండ్‌షిప్ హిట్ అవ్వాలంటే ఏం చేయాలి?**

**సుక్కు:** ఒక సాంగ్ హిట్ అవ్వాలి అంటే ఏం చేయాలి? ఒక సినిమా హిట్ అవ్వాలంటే ఏం చేయాలి? అన్న ప్రశ్నలకే సమాధానం లేదు. అలాంటిది ఒక ఫ్రెండ్‌షిఫ్ హిట్ అవ్వాలంటే ఏం చేయాలి? అని అడిగితే చెప్పడం కష్టం. పదీ పదిహేను రోజులు, లేకపోతే ఇంకొన్ని రోజులు గుర్తుండే సాంగ్స్ అలా ఉంటే ఇక లైఫ్‌లాంగ్ ఫ్రెండ్‌షిప్‌ని హిట్ ట్రాక్‌లో తీసుకెళ్లాలంటే ఏం చేయాలి? సింపుల్‌గా చెప్పాలంటే.. నమ్మకం ఉండాలి. ఇగో ఉండకూడదు.

**దేవి:** ఒక సినిమా హిట్టయితే 100 రోజులాడుతుంది. అదే స్నేహం అంటే లైఫ్ లాంగ్ ఆడే సూపర్‌హిట్ సినిమా. ఫ్రెండ్‌షిప్ హిట్టవడానికి రీజన్స్ చెప్పలేను. ఒక్కటి మాత్రం చెబుతాను. 'ఈ ఫ్రెండ్‌షిప్ అనే థియేటర్‌లో నుంచి మనం మాత్రం ఎప్పటికీ బయటికి రాలేం డార్లింగ్' (సుక్కూని ఉద్దేశించి).

**సుక్కు:** థ్యాంక్స్... లవ్ యూ డార్లింగ్...

**దేవి:** లవ్ యు టు డార్లింగ్.

**- డి.జి. భవాని**

**● లైఫ్‌కి ఫ్రెండ్స్ అవసరమా?**


**సుక్కు:** చిన్నప్పుడు ఫ్రెండ్స్‌తో నేను చాలా ఎమోషనల్‌గా ఉండేవాణ్ణి. డిగ్రీ చదువుకునే రోజుల్లో ఎవరైనా ఫ్రెండ్ మాట్లాడకపోతే ఎంతో ఎమోషన్ అవుతాం. వాడు ఏడిస్తే మనం ఏడుస్తాం. అసలిదంతా ఎందుకు జరుగుతోందంటే, కలిసి ఉండటం అనేది ఎక్కడో జెనిటికల్‌గా ఉంది. కలిసి ఉండాలనే మనుషుల తత్త్వం వల్లే ఫ్రెండ్‌షిప్ అనేవి ఉన్నాయి. ఫ్రెండ్‌షిప్‌లో ఓ థ్రిల్ ఉంటుంది. ఇష్టమైన వ్యక్తితో షేరింగ్ అనేది బాగుంటుంది. తప్పకుండా ఫ్రెండ్ అవసరం. 10 కిలోమీటర్ల దూరం నుంచి గోల్ఫ్ బాల్‌ని కొడితే గోల్ పడినప్పుడు సంతోషపడతాం. కానీ, ఆ సంతోషాన్ని చూడడానికి, వినడానికి ఓ ఫ్రెండ్ లేకపోతే ఆ అద్భుతం వృథా. ఒక విషయాన్ని షేర్ చేసుకోవడానికి ఓ ఫ్రెండ్ లేకపోతే... ఆ విషయానికి అర్థం ఏముంటుంది? మంచైనా.. చెడైనా. ఎవరితోనైనా పంచుకుంటేనే బాగుంటుంది.

**దేవి:** లైఫ్‌లో ఫ్రెండ్ కావాలండి. లేకపోతే కొన్ని విషయాలు పంచుకోవడానికి మనుషులు లేక మనసులోనే ఉండిపోతాయ్. పంచుకోవాలనుకున్న విషయాలు చెప్పుకోవడానికి ఓ ఫ్రెండ్ ఉంటే చాలా అదృష్టం అండి. అందుకే ఫ్రెండ్ చాలా అవసరం.



ఆత్మీయం

## వికాస గ్రంథాలు




మన పురాణాలు వ్యక్తిత్వ వికాస సంపద భాండాగారాలు. అధునాతనమైన జీవనసరళిలో వేగం పెరిగిపోతూ విలువలు, ప్రమాణాలు తరిగిపోతున్నాయి. సాంకేతికంగా ఎన్నో విజయాలను సాధించాడు. కాని ప్రశాంతంగా బతకడం మాత్రం దుర్భరం అయిపోతోంది. ఒత్తిడికి, సంఘర్షణకు గురికావలసి వస్తోంది. ఆరోగ్యానికి దూరం కావడం, సాధారణమైన సుఖసంతోషాలకు కూడా నోచుకోలేకపోవడం పరిపాటి అవుతోంది. ఈ నేపథ్యంలో మనిషికి మార్పు చాలా అవసరం. ఆ మార్పు బాహ్యమైనది కాదు – లోపలి మనిషికి. తరతరాలుగా తనలో జీర్ణమైన కొన్ని చాదస్తాలను, మూఢనమ్మకాలను విడిచిపెట్టి, తన ప్రవర్తనలోని లోపాలను చక్కదిద్దుకోవాలి. తద్వారా సమాజానికి పనికొచ్చే విధంగా తనను తాను మలచుకోవాలి. ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకోవడం, అభివృద్ధికరమైన ఆలోచనలకు స్థానం కల్పించడం, ప్రతికూల భావనలను పోగొట్టుకోవడం, సానుకూల దృక్పథాన్ని సాధించడం, ఆత్మన్యూనతాభావాన్ని జయించడం దిశగా కృషి చేయాలి. చిత్రమేమిటంటే, ఇవన్నీ సాధించేందుకు కావలసిన వ్యక్తిత్వ వికాస శిక్షణ మన పురాణాలలోనే ఉంది. భగవద్గీత, రామాయణం, మహాభారతాలను మించిన వ్యక్తిత్వ వికాస గ్రంథాలు ఈ లోకంలో లేనేలేవు. విదేశీ వ్యక్తిత్వ వికాస గ్రంథాలలో కూడా మన రామాయణ భారత భాగవతాలూ, భగవద్గీతల లోని అంశాలనే ఉదహరించడమే అందుకు నిదర్శనం.

గుడ్ ఫుడ్


## ఐడిఏ తగ్గాలంటే...




ఐడిఏ అంటే ఐరన్ డెఫిషియెన్సీ ఎనీమియా. భారతీయ మహిళల్లో ఇది ఎక్కువ. రక్తహీనతకు దారి తీసే కారణాలలో ఐడిఏది ప్రధాన పాత్ర.

- బికాంప్లెక్స్ విటమిన్...బి12 విటమిన్ ఎనీమియా రాకుండా నివారిస్తుంది. ప్రొటీన్లు, కాపర్, అయోడిన్, సల్ఫర్, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఫ్యాట్... తగినంత మోతాదులో తీసుకోవాలి.
- **మెంతిఆకు...** టీనేజ్ అమ్మాయిలు, మెనోపాజ్ దశకు చేరిన మహిళలు తరచుగా మెంతిఆకు లేదా మెంతులు తీసుకుంటే రక్తహీనత రాదు.
- **పాలకూర...** రక్తహీనతను, రక్తనాళాల్లో అడ్డంకులను తొలగిస్తుంది.
- **నువ్వులు...** రోజుకు టీ స్పూన్ నువ్వులు తీసుకుంటే ఐరన్‌లోపం కారణంగా వచ్చిన రక్తహీనత తగ్గుతుంది. నువ్వులను పాలలో నానబెట్టి లేదా బెల్లంతో కలిపి తినవచ్చు. నువ్వులు వేడి చేస్తాయనేది అపోహ మాత్రమే.
- **తేనె...** ఇందులో ఐరన్, కాపర్, మాంగనీస్ ఉంటాయి. తక్షణశక్తినిస్తుంది, ఎప్పుడు నీరసంగా అనిపించినా గ్లాసు నీటిలో రెండు టీ స్పూన్ల తేనె కలిపి తాగవచ్చు. డయాబెటిస్ పేషంట్లు తేనె తీసుకోకూడదు. షుగర్ లెవెల్స్ పెరిగిపోతాయి.

వీటితోపాటు సాధారణంగా ఆహారంలో అరటిపండ్లు, ద్రాక్ష, స్ట్రాబెర్రీ, కిస్‌మిస ఉల్లిపాయలు, క్యారట్, ముల్లంగి, టొమాటోలు బాగా తీసుకోవాలి.












## ధర్మజిజ్ఞాస

గ్రహణ కాలం కేవలం ఖగోళ శాస్త్రజ్ఞులకు, జ్యోతిష్కులకు, వైజ్ఞానికులకు మాత్రమే ముఖ్యమైనది కాదు. యోగులు, సాధకులు కూడ ఈ సమయం కోసం వేచి చూస్తుంటారు. తంత్ర శాస్త్రం ప్రకారం గ్రహణకాలం మంత్రదీక్షను స్వీకరించడానికి అనువైన కాలం. సాధారణ కాలంలో సిద్ధించని మంత్రాలకు గ్రహణకాలంలో చాలా సులువుగా సిద్ధి లభిస్తుంది. మంత్ర తంత్ర సంబంధిత ప్రయోగాలకు క్రియలకు గ్రహణ సమయాన్ని మించిన కాలం లేదు. మామూలుగా చేసే జపతపాలు, దాన ధర్మాలు గ్రహణ సమయంలో చేస్తే లక్షరెట్లు అధికఫలం కలుగుతుందని శాస్త్రోక్తి. గ్రహణ సమయం పర్వకాలమని పురాణాలు, ధర్మశాస్త్రాలలో పలు దృష్టాంతాలు కనిపిస్తాయి. వారణాసిలో చంద్రగ్రహణ మహిమ, కురుక్షేత్రంలో సూర్యగ్రహణ ప్రభావం గురించి చెప్పారు.

**గ్రహణకాలంలో ఇవి చేయాలి:** చంద్ర లేక సూర్యగ్రహణం దర్శన యోగ్యంగా ఉంటే అదంతా పుణ్యకాలమే. మేఘాల వల్ల ఇది స్పష్టంగా కనిపించకపోయినప్పటికీ, పంచాంగం ద్వారా లేదా శాస్త్రాల ద్వారా తెలుసుకుని గ్రహణ స్పర్శ – మోక్ష కాలాలు తెలుసుకుని స్నానం చేయాలి • గ్రహణ స్నానాన్ని కట్టుకున్న వస్త్రాలతోనే చేయాలి • గ్రహణకాలంలో చేసే ఇష్టదేవతారాధన, జపం, దానం అధికఫలప్రదం కాబట్టి వీలయినంతవరకు ఆయా పుణ్యకార్యాలను ఆచరించాలి • గ్రహణం విడువగానే పుణ్యనదులు, సరోవరాలు, కాలువలు, బావులు లేదా కనీసం కుళాయి నీటితో అయినా స్నానం చేయడం వల్ల శారీరక, మానసిక మలినాలు తొలగిపోయి, మంచి భావనలు కలుగుతాయి. సోమవారం (7–8–17) నాడు చంద్రగ్రహణం.

**ఇవి చేయకూడదు:** • గ్రహణాన్ని నేరుగా కంటితో చూడకూడదు • గ్రహణ కాలంలో నిద్రించకూడదు. మైథునం (సంగమం) చేయరాదు • వృద్ధులు, రోగులు, బలహీనులు మినహా మిగిలిన వారెవ్వరూ గ్రహణ సమయంలో ఎటువంటి ఆహారమూ భుజించకూడదు. పాలు, మజ్జిగ, మీగడ, నూనెతో వండిన పదార్థాలు తినవలసి వస్తే ముందుగానే వాటి మీద దర్భలు ఉంచాలి. అప్పుడు అవి పరిశుద్ధమవుతాయి • గర్భిణులు గ్రహణ కాలంలో బయటకు రాకూడదు.

### ఆలయాలను ఎందుకు మూసివేస్తారు?

సూర్యచంద్రులతో భూమికి గల సంబంధాన్ని బట్టే కాలగణన జరుగుతుంది. అటువంటి సూర్య చంద్రులకు గ్రహణం కలిగిందంటే అది దుర్దినమేకదా! సామాన్య భాషలో చెప్పాలంటే లోకానికి వెలుగు, వేడిని ప్రసాదించే సూర్యచంద్రులను క్రూరగ్రహాలైన రాహుకేతువులు మింగడమంటే అది లోకానికంతటికీ కష్టకాలమే కదా! కాబట్టి సమాజమంతటినీ కలిపే కేంద్రమైన దేవాలయాలను గ్రహణ కాలంలో మూసివేసి, గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి న తర్వాతనే పూజాకాదికాలు ప్రారంభిస్తారు.

## ఆచార్య దేవోభవ

# శాస్త్రాన్ని ఆచరించకపోయి…

పండిపోవడం అని ఒక మాట ఉంది. పంట పండిందంటాం. ఆయన జీవితంలో పండిపోయాడండీ అంటారు. పండు విషయంలో పండడం అంటే రంగు మారి లోపల గట్టిగా ఉన్న పదార్థం మెత్తబడి పులుపు, తీపి, వగరు రుచులుగా మారుతూ దానంతట అది తొడిమను వదిలి కింద పడిపోవడం. ఇక పరిణతి చెందిన వ్యక్తి సంగతికొస్తే... సాధన చేయగా చేయగా 'నేను అంటే ఈ శరీరం కాదు, ఆత్మను' అని తెలుసుకుని, దానిని వదిలి పెట్టడానికి సిద్ధం కావడం. 'పం డు



ట' అన్న మాట వెనుక… తాను ఆత్మగా నిల… ర్యంగా ఉండడం కోస… కిందకు దిగొచ్చి శా… చూపిస్తారు. … కోవడా… చాల… ఆ… తె… కు… ఎల… దంత… చేస్తాడు. … లందరిలో… వాళ్ళు తక… గొప్పవాళ్… వాళ్ళు ఎ…

ఒక నిమిషం ఒక విషయం

## ఇలా పుట్టింది

### కర్కోటకుడు



ఎవరైనా అన్యాయంగా అవతలివారిని బాధిస్తుంటే, కొంచెం కూడా జాలి చూపించకుండా ఇబ్బంది పెడుతుంటే వారిని కర్కోటకుడు అంటాం. మహాభారతంలోని అరణ్యపర్వంలో కర్కోటకుడి ప్రస్తావన కనిపిస్తుంది. నిషాధిపతి నలుడు చాలా అందగాడు. అతడు కుండిన పురి రాజకుమార్తె దమయంతిని పెళ్లాడాడు. కలిప్రభావం వల్ల నలుడు జూదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో అడవుల పాలయ్యాడు. మార్గమధ్యంలో ఒకచోట దావాగ్ని రగులుతోంది. ఆ అగ్నిలో చిక్కుకొని ఒక సర్పం 'రక్షించండి' అని ఆర్తనాదాలు చేస్తోంది. నలుడు జాలితో ఆ సర్పాన్ని మంటల నుండి బయట పడేశాడు. అయితే, చేసిన మేలు మరచిన ఆ సర్పం నలుడిని కాటేసింది. ఆ విషప్రభావానికి నలుడు వికృతరూపాన్ని పొందాడు. నిజానికి కర్కోటకుడు నలుడిని కాటువేసింది మంచి చేసేందుకే, అతణ్ణి అజ్ఞాతవాసంలో ఉంచేందుకే. అయినప్పటికీ, చేసిన మేలు మరచి పోయి, కఠినంగా వ్యవహరించేవారిని కర్కోటకుడనే పిలుస్తున్నారు.

## ధారణ

అష్టాదశ పురాణాల పేర్లను చక్కగా గుర్తుపెట్టుకునేందుకు ఒక శ్లోకం ఉంది. ఆ శ్లోకం గుర్తుపెట్టుకుంటే చాలు, అన్ని పేర్లూ గుర్తొచ్చేస్తాయి.

'మ'ద్వయం 'భ'ద్వయం చైవ 'బ్ర' త్రయం 'వ' చతుష్టయం! 'అ''నా''ప''లిం''గ''కూ''స్కా'ని పురాణాని పృథక్ పృథక్

మ ద్వయం– మకారంతో వచ్చే రెండు పురాణాలు. మార్కండేయ పురాణం, మత్స్య పురాణం

భద్వయం– భతో మొదలయే రెండు పురాణాలు– భాగవత, భవిష్యపురాణాలు.

బ్రత్రయం– బ్రతో మూడు పురాణాలు... బ్రహ్మపురాణం, బ్రహ్మాండ పురాణం, బ్రహ్మవైవర్త పురాణాలు.

వ చతుష్టయం– వ కారంతో వచ్చే నాలుగు పురాణాలు...వరాహ, విష్ణు, వామన, వాయు పురాణాలు

అనాపలింగకూస్కాని అంటే ఒక్కొక్క అక్షరానికి ఒక్కో పురాణం.

అ– అగ్నిపురాణం; నా– నారద పురాణం, ప– పద్మపురాణం, లిం– లింగపురాణం, గ– గరుడ పురాణం, కూ– కూర్మపురాణం, స్కా– స్కాంద పురాణం.

## ఉపశమనం

### నిరాశా నిస్పృహలు వేధిస్తున్నాయా?



ఎంత కష్టపడినా ఫలితం దక్కక, అనుకున్న పనులు జరగక, ఇంట్లో అశాంతి, నిరాశా నిస్పృహలతో ఉన్న పరిస్థితులను అధిగమించడానికి కొన్ని పరిహారాలు.. • ప్రతి శుక్రవారం మేడిచెట్టు చుట్టూ ఇరవై ప్రదక్షిణలు చేయాలి. లక్ష్మీదేవిని తామరపూలతో అర్చించాలి. పాయసం వంటి తెల్లని తీపి పదార్థాలను నివేదించాలి • ఇరవై శుక్రవారాలు శివాలయంలో ఆవునేతిని, తెల్లని వస్త్రాలను, పత్తిని, పెరుగును దానం చేయాలి. నానబెట్టిన బొబ్బర్లను ఆవులకు తినిపించాలి. ఆలయం వద్ద ఉండే పేదలకు పొంగలి పెట్టాలి • వాన నీటిని సేకరించి, నీటితో ఉన్న ఆ పాత్రను ఇంట్లో ఈశాన్య దిశగా ఉంచాలి. డబ్బు, ఇతర విలువైన వస్తువులను భద్రపరచుకునే బీరువాను నైరుతి దిశలో ఉంచాలి • స్త్రీలతో దురుసుగా ప్రవర్తించకుండా ఉండాలి. పొరపాటుగానైనా, స్త్రీలను బాధపెడితే మనస్ఫూర్తిగా వారి క్షమాపణలు కోరండి. • ఏదైనా శుక్రవారం రోజున కొత్త తాళం కప్పను కొని, దిండు కింద పెట్టుకుని నిద్రించండి. మర్నాటి ఉదయం ఇంటికి దగ్గర్లోని ఆలయానికి ఆ తాళం కప్పను కానుకగా ఇవ్వండి. • ప్రతి శనివారం సాయంత్రం రావి చెట్టు మొదట ఆవునేతి దీపాన్ని వెలిగించాలి. అనాథ బాలలకు పాలు దానంగా ఇవ్వాలి.

– పి.జగన్నాథదాసు

నిర్వహణ: డి.వి.ఆర్.

## సు…

### ఆతిథ… ఆశీ…

విశ్వాసులకు… హాము ఆతిథ… మారు పేరు. … అతని కొడుకైన … పాటే ఉంచుకొని … చేసిన అద్భుతమైన… ఒకరోజున ముగ్గురు… చ్చారు, తన ఆతిథ్యం… వెళ్లవద్దని వారిని బతిమ… ప్పుడు అత్యంత రుచికర… భార్యయైన శారాతో వండి… పరదేశులు కదా మంచి వాళ్లో… కులే అని ఆయన ఆలోచించవచ… వృద్ధురాలు. ఆమెనెందుకు కష్ట… ఏమొస్తుంది? అని కూడా ఆలో… ప్రత్యేకతగా భావించి అలాంటి వ… వచ్చిన వారు పరదేశులు కాదు, పర… తృప్తిగా భోజనం చేసి సంతోషంగా వెళ్లిపో… బోతున్నారని, ఆ మేరకు దేవుడిచ్చిన వాగ్దానం నె… విస్తూ కొందరు పరదేశులకు అతిథ్యమిచ్చి తమకు తెలి… ఆతిథ్యం విశ్వాసుల ఇంటికి సంబంధించిన విషయం… నికి మారుపేర్లు. కాని అది క్రమంగా కనుమరుగవుతున్న అత్య… ఇంటికి వచ్చిన అతిథి మొహాన ఫ్రిజ్‌లోని ఏ పానీయమో కొట్టి చేత… ప్పుడు అమ్మ ఏ సమయంలో వచ్చిన అతిథి ఎవరైనా వేడిగా భోజనం వ… లైన కారణంగా మేము భిక్షగాళ్లను కసురుకొనడం చూస్తే వెంటనే మమ్మల్ని మ… 'మాఫ్ కీజియే' అనాలని నేర్పించేది. కన్న తల్లిదండ్రులకు, తోబుట్టువులకు కూడా అ… వచ్చే దైవదూతలు, ప్రతినిధులకు ఆతిథ్యం నిరాకరించి పోగొట్టుకుంటున్న ఆశీర్వాదాలెన్నో… అశాంతికి నిలయం!!

# దర్శకులు మూడు రకాలు! – త్రివిక్రమ్


గోపి ఆచంట, తరుణ్‌ఆదర్శ్, నితిన్, మేఘా ఆకాశ్, హను రాఘవపూడి, త్రివిక్రమ్, సుకుమార్, బిఏ రాజు, అనిల్ సుంకర

''దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ డైరెక్టర్లు రెండు రకాలు. ఎడిటింగ్ రూమ్ డైరెక్టర్లు. సెట్ డైరెక్టర్లు అన్నారు. ఆయనకు తెలియని మూడో రకం డైరెక్టర్లు కూడా ఉన్నారు. సినిమా అంతా అయిపోయి రిలీజ్ తర్వాత ఇది ఇలాకన్నా ఇంకోలా చేస్తే బాగుండు అనుకుంటాను. అది నేను. సో .. మూడో రకం డైరెక్టర్లు కూడా ఉన్నారు'' అన్నారు డైరెక్టర్ త్రివిక్రమ్. నితిన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సినిమా 'లై'. వెంకట్ బోయనపల్లి సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది. మణిశర్మ స్వరకర్త. ఈ సినిమా ప్రీ–రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. థియేట్రికల్ ట్రైలర్‌ను సుకుమార్, ఆడియోను త్రివిక్రమ్ లాంచ్ చేశారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ– ''నేను మణిశర్మ ఫ్యాన్‌ని. ఆయన గురించి చెప్పే స్థాయి మనకు లేదు. ట్రైలర్ చ… కున్నాను. రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్… నిర్మాతలు చాలా తక్కువ మంది ఉంటారు'' … డైరెక్టర్లు రెండు రకాలు. ఎడిటింగ్ రూమ్ డైరెక్ట… ర్‌ను. హను సెట్‌లో సీన్‌ను ఊహించగలడు. ర… దూకుడు కలిస్తే 14 రీల్స్. ఇప్పుడు వీరికి తో… పెద్ద హిట్ కావాలి. నితిన్ లుక్ బాగుంది'' … రావడం వెనక చిత్రబృందం కృషి ఎంతో ఉంది… నమ్మాడు'' అన్నారు హను రాఘవపూడి. నితిన్… గారు ఈ ఫంక్షన్‌కి రాలేదు. ఆయన సోల్‌మేట్… నట్టే. నా కెరీర్‌లో ఇది 24వ సినిమా. నెక్స్ట్ 2… నేను చేయబోతున్న ఫస్ట్ సినిమా. అంతకంటే … స్వీట్ హార్ట్. గోపీగారు, రామ్‌గారు, వెంకట్‌గార… సర్స్. హనూకి సినిమా అంటే పిచ్చి, ప్యాషన్. … కార్డింగ్ ఇంటర్నేషనల్ లెవల్‌లో ఉంటుంది'' అ… తూ– ''మూవీ స్టార్ట్ చేసిన రోజునే ఆగస్టు 1… రోజున రిలీజ్ చేస్తున్నాం'' అన్నారు. ఈ వేడుక… థులు పాల్గొన్నారు.

# రంగుల రాట్నంలో...


• అఖిల్

యస్... 'రంగుల రాట్నం'లో అఖిల్ గిరగిర తిరుగుతున్నారట. ఈ తరం పిల్లలకు 'రంగుల రాట్నం' అంటే ఏంటో పెద్దగా తెలియదేమో! 'జెయింట్ వీల్'నే తెలుగులో అలా పిలుస్తారు. జెయింట్ వీల్ ఎక్కితే ఎలా ఉంటుంది? నేలకు దగ్గరగా కాసేపు, గాల్లో కాసేపు తిరుగుతుంటే సంతోషం, వినోదం, ఉత్కంఠ కలుగుతుంటాయి కదా! విక్రమ్ కుమార్ దర్శకత్వంలో అఖిల్ హీరోగా నటిస్తున్న సినిమాలో పైవన్నీ ఉన్నాయట. అందుకే, ఆ సినిమాకు 'రంగుల రాట్నం' అనే టైటిల్ ఖరారు చేశారట. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ 'రంగులరాట్నం' అనే టైటిల్ రిజిస్టర్ చేయించింది. ఆ టైటిల్ అఖిల్ సినిమా కోసమేనని ఫిల్మ్‌నగర్ టాక్.

# తర్వాత నువ్వే


• వైభవి, ఆది

నువ్వు... నువ్వు... నువ్వు... తర్వాత నువ్వే అంటున్నారు ఆదీ సాయికుమార్. ఇంతకీ ఎవర్ని అంటున్నారు? అంటే.. ప్రస్తుతానికి నో ఆన్సర్. దసరాకి స్క్రీన్ మీద చూసుకోవాల్సిందే. ఆదీ సాయికుమార్ హీరోగా ప్రభాకర్. పి దర్శకత్వంలో రూపొందిన సినిమా 'నెక్ట్స్ నువ్వే'. వి4 మూవీస్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. వైభవి, రేష్మి కథానాయికలు. శనివారం ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బన్నీ వాసు మాట్లాడుతూ – ''వి4 బ్యానర్‌లో నిర్మిస్తున్న ఈ మొదటి సినిమా ద్వారా ప్రభాకర్. పి దర్శకునిగా పరిచయమవుతున్నారు. మంచి కంటెంట్‌తో తీసిన ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది. ఆదీ సాయికుమార్ పాత్ర ఆసక్తికరంగా ఉంటుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుతున్నాం. ఈ చిత్రాన్ని దసరాకి ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు. బ్రహ్మాజీ, అవసరాల శ్రీనివాస్, జయప్రకాశ్ రెడ్డి, హిమజ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పళని, ఎడిటింగ్: ఎస్.బి. ఉద్ధవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సత్య గమిడి.

# తాప్సీ… మంచి …


• తాప్సీ

... ఇలా తన గురించి… శవారం తన … సందర్భంగా అ… ర్త్‌డే విషెస్' అం… మునకలవు… మాటల రూ… భిమానులు) … దాలు తెలి… సాధ్యం … దా… టున్నా… నువ్వే… అంద… నను… అ… న… ఉ…

## ...నా వందనీయుడే!



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



అంత సంస్కారం ఉంది.
...బడ గలిగినా పదిమందికి ఆద
...మని కొంతమంది పెద్దలు
...స్త్రాన్ని యథాతథంగా ఆచరించి
... అలా చూపించినవాడు పట్టు
...నికి, అనుకరించడానికి మీకు
...గా తేలికగా దొరుకుతాడు.
...యనలా బతకాలని మనకు
...లుస్తుంది. ఆయన అలా బతు
...తాడు కాబట్టి మనకు మనం
...లా బతకాలో ఆయన చెప్పిన
...తా సత్యమని తెలుసుకునేటట్లు
... ఆయన–ఆచార్యుడు. గురువు
...కి శ్రేష్ఠుడు. అంటే మిగిలిన
...క్కువని కాదు. వాళ్ళు కూడా
...ళ్ళ. 'ఆచార్య' అన్నపదం ఉన్న
...క్కువ అని, లేనివాళ్ళు తక్కు

...వని సిద్ధాంతం చేయడం లేదు.

రామకృష్ణ పరమహంసను ఒకసారి శిష్యులు కలకత్తా వీథులగుండా పల్లకిలో తీసుకెడుతున్నారు. సాయంకాలం వేశ్యలు విటుల కోసం బయటకొచ్చి నిలబడ్డారు. రామకృష్ణులవారు పల్లకిలోంచి తెరతీసి చూస్తే వేశ్యలు కనబడ్డారు. అమాంతం పల్లకిలోంచి దూకి పరుగెత్తికెళ్ళి ఒక వేశ్యను గట్టిగా పట్టుకుని కాళ్ళ దగ్గర తలపెట్టేసి కళ్ళవెంట నీళ్ళు ఉబికి వస్తుండగా ఉద్వేగంతో మాట్లాడుతున్నారు. గబాగబా శిష్యులు వెళ్ళి ఆయనను తీసుకొచ్చి పల్లకీ ఎక్కించి ఆశ్రమానికి తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లిన తరువాత 'అయ్యా! మీకు తగినపనేనా ఇది! ఏమిటండీ ఈ అచేష్ఠితం!' అన్నారు. దానికి ఆయన ''వాళ్ళు వేశ్యలా? నాకు కాళికామాతలా కనబడ్డారే'' అన్నారు. పండిపోవడమంటే అదీ. అటువంటి సద్గురువు రామకృష్ణ పరమహంస. తెల్లవారి లేచి ఆవుపాలతో శివలింగానికి అభిషేకం చేస్తూ చెప్పే మంత్రాల్లో 'నమఃచోరాయచ' అని ఒక మంత్రం చెబుతుంటాం. ఇది యజుర్వేద మంత్రం. దానర్థం 'అయ్యా, దొంగ మీరే. ఓ దొంగ గారూ, మీకు నమస్కారం' అని. శివుడిని దొంగ అని పిలవడమేమిటి !

నా వాచీ పక్కనబెడితే ఎవడో పట్టుకెడుతున్నాడు. దొంగ, దొంగ అని అరిస్తే నేను సామాన్యుణ్ణి. అలా కాదు. ''ఇంతకుముందు నాకు వాచీ ఇచ్చినవాడు ఒకడున్నాడు. ఇప్పుడు నాకన్నా అవసరం ఉన్నవాడెవడో ఉన్నాడు. అది వాడికి ఇవ్వడానికి పట్టుకుపోయాడు. అయితే నాకు చెప్పకుండా పట్టుకుపోయాడు కాబట్టి దొంగగా కనబడ్డాడు. పరమేశ్వరుడు దొంగరూపంలో వచ్చి ఇక్కడ నిలబడి దానిని తీసుకెళ్ళిపోయాడు. ఆయన ఇక్కడ నిల్చున్న భూమికి నమస్కరించి అక్షింతలు వేసి నమస్కరిస్తే... నేను జ్ఞానిని. జ్ఞానమన్న మాటకు అర్థం అదీ. ఆయన జ్ఞాని. ఆయన గురువు. అటువంటి గురువు ఆచార్య అని బిరుదు లేకపోయినా, శాస్త్రాన్ని ఆచరించకపోయినా వందనీయుడే.

...వార్త

## ...్యం ఇచ్చే గృహం ...ర్వాదాలకు మూలం!



... జనకుడైన అబ్రా...
...్యానికి, ఔదార్యానికి
...సోదరుడు చనిపోతే
... లోతును తనతో
... పెంచి పెద్దవాణ్ణి
... ప్రేమ ఆయనది.
... పరదేశులు ఇంటికొ...
... స్వీకరించకుండా
...వాలి మరీ అప్పటిక...
...మైన భోజనాన్ని తన
...చి వారికి పెట్టాడు.
... చెడ్డవాళ్లో నాకెందు...
...చ్చు. అప్పటికే శారా...
...పెట్టడం అనికూడా అనుకోవచ్చు. ముక్కూమొహం తెలియని వాడికి భోజనం పెడితే
...దించవచ్చు. ఇది అవిశ్వాసుల ఆలోచనాతీరు. అలా ఆలోచించలేకపోవడమే అబ్రాహాము
...రికొన్ని సుగుణాల కారణంగా దేవుడాయన్ని విశ్వాసులకు జనకుణ్ణి చేశాడు. ఆ రోజు
...దేశుల్లాగా కనిపించిన దేవదూతలని అబ్రాహాముకి ఆ తర్వాత అర్థమయింది. వారు
...తూ, త్వరలోనే అబ్రాహాము, శారాలు కడు వృద్ధాప్యంలో కూడా ఒక కుమారుని పొంద
...రవేరబోతున్నదని నిశ్చయతనిచ్చి వెళ్లిపోయారు. ఈ విషయాన్నే హెబ్రీ పత్రికలో ప్రస్తా
...లియకుండానే దేవదూతలకు సేవచేశారని శ్లాఘించారు (ఆది 18: 1–15; హెబ్రీ 13:2).
... కాదు, అది వారి హృదయానికి చెందిన విషయం!! ఒకప్పుడు మన గృహాలన్నీ ఆతిథ్యా
...ంత నగరీకరణ చెందిన జీవన శైలి మనదీనాడు. ఎండన పడి ఆకలితో అన్నం తినేవేళ
...సులు దులుపుకునే 'కృత్రిమ ప్రేమ' కు మన ఇళ్లు మారుపేరైతే అదెంత విచారకరం? చిన్న
...ండి వడ్డించడం, ఇక భిక్షగాళ్లకైతే, తప్పకుండా ఏదో ఒకటిచ్చి పంపడం గుర్తుంది. పిల్ల
...దలించి ఏదీ ఇవ్వలేకపోతే సౌమ్యంగా 'సారీ' చెప్పాలని, ఉర్దూ మాట్లాడే ఫకీర్లయితే
...న్నం పెట్టలేని అతి నాగరికతకు దాసోహమైన మన వాళ్ల పరదేశులు, భిక్షగాళ్ల రూపంలో
... లెక్క తెలిస్తే, అవాక్కవుతాం! అందుకే ఆతిథ్యం లేని గృహం తప్పకుండా సమస్యలకు,

**- రెవ. డా.టి.ఎ.ప్రభుకిరణ్**

పర్వదినం

## సర్వరక్షా బంధనం

శ్రావణ పూర్ణిమనాడు సూర్యోదయకాలంలోనే స్నాన విధిని పూర్తి చేయాలి. ఎవరిని రక్షించదలిచామో– అంటే నేటి నుండి ఒక సంవత్సరం పాటు ఎవరికి అండగా ఉండదలిచామో ఆ వ్యక్తి ముంజేతికి మనం కట్టబోయే రక్షిక (రాఖీ)ని దైవం ముందుంచి పూజ చేయాలి. వరుడు కట్టబోయే మంగళ సూత్రానికి ఎలా మాంగల్యబల పూజ చేస్తారో, ఆ పూజాశక్తి దానిలో ప్రవేశించి ఆ సూత్రాన్ని కట్టించుకున్న ఆమెకీ, కట్టిన వ్యక్తికీ ఆపదల్లేకుండా చేస్తుందో అంతటి శక్తి ఉన్నది ఇక్కడ రక్షికకి. కాబట్టి దీనికీ పూజ చెయ్యాలి. అంటే పూజ ద్వారా పూజాశక్తిని దానిలోనికి ప్రవేశింప చెయ్యాలన్నమాట.

సోమవారం రక్షాపూర్ణిమ



అలా పూజాశక్తితో కూడుకున్న ఈ రక్షికని ఒక సంవత్సర కాలంపాటు– మనం ఎవరిని రక్షించడానికి కట్టదలిచామో వారి ముంజేతికి కడుతూ– ఆ రక్షిక మీద అక్షతలని వేసి, రక్షాబంధనాన్ని కట్టాలి. రక్షాబంధనం కట్టించుకున్న వారు వీరికి అన్ని విధాలా అండగా నిలబడాలి. రక్షాబంధనం కట్టడం పూర్తయింది కదా అని వదిలేయకూడదు. మాటకి కట్టుబడి అండగా నిలవాలి.

తమ సోదరులకు దుష్టశక్తుల పీడ లేకుండా, వాహన ప్రమాదాలు, తదితర విపత్తుల బారినుంచి కాపాడాలని, భగవంతుడు ఈ సంవత్సరమంతా రక్షగా నిలవాలని కాంక్షిస్తూ ఎంతో దూరాభారాలకు ఓర్చి పుట్టింటికి వస్తారు ఆడపడచులు. తమ సోదరుల చేతికి రక్షాబంధనం కట్టి, వారికి తీపి తినిపిస్తారు. అప్పుడు 'నీకు అండగా నేనున్నాను' అని అభయమిస్తూ సోదరులు వారి శక్తికొలది పసుపు కుంకుమలు, చీరసారెలతో సత్కరించడం ఇటీవల వెల్లివిరుస్తున్న ఒక సత్సంప్రదాయం. అయితే రక్షాబంధనాలను వెండివి, బంగారువి లేదా విలువైనవి కట్టాలని లేదు. సంప్రదాయ రక్షాబంధనాలకే ప్రాధాన్యత ఇవ్వాలి.

ఈ సంప్రదాయాన్ని ఒక పండుగలా జరుపుకోవడంతో సరిపెట్టకూడదు. దాని అంతస్సూత్రాన్ని అర్థం చేసుకుని, దానిని ఆచరణలో పెట్టాలి. అప్పుడే సామాజిక శ్రేయస్సు పరిఢవిల్లుతుంది.

### మీకు తెలుసా?

- మన దేశంలోనే అత్యంత భారీ నందీశ్వరుని విగ్రహం లేపాక్షిలోని విగ్రహమే. దీని తర్వాత తంజావూరు బృహదీశ్వరాలయంలోని విగ్రహం, ఆ తర్వాత మైసూరులోని చాముండి కొండమీద, నాలుగవది బెంగళూరు దగ్గర్లోనున్న బసవన గుడిలో, ఐదు, ఆరు విగ్రహాలు హళేబేడులోని హోయసలేశ్వరాలయంలోనూ ఉన్నాయి.
- కేరళ రాష్ట్రంలోని పరిశినిక్కడవు అనే గ్రామంలో వెలసిన ముత్తప్పన్ దేవాలయంలో భక్తులకు పూజానంతరం ప్రసాదంగా కల్లు, వేయించిన చేపలు ప్రసాదంగా ఇస్తారు.
- తమిళంలో మారి అంటే వర్షం అని అర్థం. ఉష్ణాన్ని, ఉష్ణపు రోగాలను నివారిస్తుంది గనక మారియమ్మ అని ఈ అమ్మవారికి పేరు వచ్చింది. ఈమెనే తెలుగువారు మారెమ్మ అని పిలుస్తారు.
- ఆంజనేయుని ఎర్రని అక్షతలతో అర్చించడం శుభం.
- గణపతికి మూడు వత్తులతో కొబ్బరినూనెతో, లక్ష్మీదేవికి ఐదువత్తులతో ఆవునేతితో, మిగిలిన దేవతలకు రెండు లేదా నాలుగు వత్తులతో నువ్వుల నూనెతోనూ దీపారాధన చేయడం శీఘ్రఫలప్రదం.

...చూసిన తర్వాత ఈ సినిమా హిట్ అవుతుందను
...్ సుంకర, వెంకట్‌లా సినిమాను ప్రేమించి తీసే
...అన్నారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ– ''
...్టర్, సెట్ డైరెక్టర్. నేను ఎడిటింగ్ రూమ్ డైరెక్ట
...మ్‌గారి ప్రేమ, గోపీగారి నిశ్శబ్దం, అనిల్‌గారి
...డుగా వెంకట్ వచ్చారు. వారి కోసం సినిమా
... అన్నారు. ''ఈ సినిమా అవుట్‌పుట్ బాగా
...ి. ఈ సినిమాను నితిన్ నాకన్నా ఎక్కువగా
...్ మాట్లాడుతూ– ''కల్యాణ్ (పవన్ కల్యాణ్)
...్ త్రివిక్రమ్ వచ్చారు కాబట్టి, ఆయన వచ్చి
...25వ సినిమా కల్యాణ్‌గారి ఫస్ట్ ప్రొడక్షన్‌లో
...క ఫ్యాన్‌గా నాకేం కావాలి. అనిల్‌గారు నా
...ు చాలా ప్యాషనెట్ అండ్ డేరింగ్ ప్రొడ్యూ
...మణిశర్మ మంచి మ్యూజిక్ ఇచ్చారు. రీ–రి
...న్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడు
...1న రిలీజ్ అనుకున్నాం. ఇప్పుడు అదే
...లో చిత్రబృందంతో పాటు పలువురు అతి

## ...ప్సీ... నువ్వేదో ...చేసి ఉంటావ్!

... తానే అంటున్నారు తాప్సీ. మంగ
...పుట్టినరోజు జరుపుకున్నారామె. ఈ
...భిమానుల నుంచి లెక్కలేనన్ని 'బ
...ందుకున్నారు. ఆ ఆనందంలో తల
...తున్నారీ ఢిల్లీ బ్యూటీ. ఎమోషన్‌ని
...పంలో బయటపెట్టారు. ''మీ (అ
... అందర్నీ నేరుగా కలసి, ధన్యవా
...యజేయాలని ఉంది. కానీ, అది
...కాదు. అందుకే సోషల్ మీడియా
...ద్వారా నా ఆనందాన్ని పంచుకుం
...్ను. మీకు ధన్యవాదాలు చెప్పడా
...నికి మాటలు లేవు. 'తాప్సీ..
...్వేదో మంచి పని చేసి ఉంటావ్.
...ుకే ఇంతమంది అభిమానాన్ని
... సంపాదించుకోగలిగావ్' అని
...్ను నేను అభినందించుకుంటు
...న్నాను. నటిగా తడబడుతూ
...డుగులేసినప్పటి నుంచి 'నటి
...'గా నిలదొక్కుకునే వరకూ
...న్ను సపోర్ట్ చేశారు. చేస్తూనే
...న్నారు. ఈ ప్రేమాభిమానా
...లతో ధైర్యంగా ముందుకెళ
...తాను'' అని తాప్సీ
అన్నారు.

''మా నాన్నగారి (బెల్లంకొండ సురేశ్)కి మంచి పేరుంది. నాకు కొంత పేరొచ్చింది. కానీ, నాకంటూ ఓ స్టార్‌డమ్ లేదు. అభిమానులు లేరు. అందువల్ల, నేను అందరికీ నచ్చేటట్టు సినిమా చేయాలి. అది నా తొలి సినిమా కావొచ్చు. నా తదుపరి సినిమా కావొచ్చు. కమర్షియల్ హంగులు, మంచి దర్శకుడు, నటీనటులు, స్పెషల్ సాంగులు ఉన్నప్పుడే ఎక్కువమంది ప్రేక్షకులకు సినిమా చేరువవుతుంది'' అన్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఆయన హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన సిన్మా 'జయ జానకి నాయక'. ఈ నెల 11న ఈ సినిమా విడుదలవుతోన్న సందర్భంగా సాయి శ్రీనివాస్‌తో ఇంటర్వ్యూ...



● సాయిశ్రీనివాస్

## నా ప్లస్ పాయింట్స్ అవే!

**■ జానకి నాయకుడు కొత్తగా కనిపిస్తాడా? బోయపాటి హీరోలా కనిపిస్తాడా?**

కొత్తగా ఉంటూ బోయపాటి హీరోలా కనిపిస్తాడు. ఫస్టాఫ్ ప్రేమకథ, సెకండాఫ్ బోయపాటిగారి స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో కూడిన సినిమా. 'భద్ర'లో చిన్న ప్రేమకథ ఉంది గానీ... బోయపాటిగారు మా సినిమాలో పక్కా ప్రేమకథను చూపించారు. అదంతా కొత్తగా ఉంటుంది. సీతాదేవిని లంక నుంచి రాముడు తీసుకొచ్చినప్పుడు 'జయ జానకి నాయక' అని ప్రజలు జేజేలు పలికారు. మాదీ అటువంటి కథే! జానకి కోసం రాముడులాంటి యువకుడు ఎలా యుద్ధం చేశాడనేది సినిమా.

**■ బోయపాటి దర్శకుడని ఒప్పుకున్నారా? కథ విన్నారా?**


కథ వినలేదు. మనం మంచి సినిమా తీయొచ్చు లేదా పక్కా కమర్షియల్ సినిమా తీయొచ్చు. కానీ, రెండిటితో సినిమా తీయడం కష్టం. బోయపాటిగారు ఎవరూ టచ్ చేయని పాయింట్‌తో అన్ని కమర్షియల్ హంగులతో ఈ సినిమా తీశారు. నా మూడో సినిమాకు ఇంత మంచి కథ వచ్చినందుకు.. ఐయామ్ లక్కీ. నా వయసును దృష్టిలో పెట్టుకుని ఆయన ఈ సినిమా తీశారు. మంచి డైలాగులు చెప్పించారు. ఇంకొకటి... 'నీకు నేనున్నా. మళ్లీ నీతో సినిమా చేస్తా' అన్నారు. ఆయనకు నేనంతగా నచ్చడమనేది నాలో కాన్ఫిడెన్స్ పెంచింది. చెప్పాలంటే... బోయపాటిగారు మాకు ఈ సినిమా ఫ్రీగా చేసిపెట్టారు. అందరూ ఏమైనా అనుకోండి! అదంతా ట్రాష్ (చెత్త). నన్ను నమ్మి చేసి నా ఫ్యామిలీని సపోర్ట్ చేశారు.

**■ యువ హీరోలు ప్రయోగాలు చేస్తుంటే... మీరు యాక్షన్, కమర్షియల్ రూటులోనే వెళ్తున్నట్టున్నారు?**

వీవీ వినాయక్‌గారి దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో హీరోగా పరిచయమయ్యా. అందులో నా యాక్షన్‌కు మంచి పేరొచ్చింది. డ్యాన్స్, యాక్షన్... కమర్షియల్ అంశాల్లో చాలా ఏళ్లు శిక్షణ తీసుకున్నా. అవే నా ప్లస్సులు. వాటిని ఇంకా ప్లస్ చేసుకుంటూ, నా మైనస్‌లను కవర్ చేసుకుంటూ సినిమాలు చేయాలి. నా ప్లస్సులను వదులుకుంటే కష్టం! కథ బాగుంటే ప్రేమకథలు, ప్రయోగాలు కూడా చేస్తా. ఫ్రైడే సిన్మాతో వస్తే మండేకి మర్చిపోతున్నారు. అందుకే, మంచి సినిమాతో రావాలనుకుంటున్నా.

**■ మొదటి రెండు సినిమాల్లో మీలో మీరు గమనించిన మైనస్‌లు ఏంటి?**

సన్నగా ఉన్నా. యాక్షన్ సిన్మా హీరో కొడితే జనాలు నమ్మేలా ఉండాలి. సన్నగా ఉంటే బాగోదు. అందువల్లే ఈ సినిమాకు ముందు 25 కేజీల బరువు పెరిగా. తర్వాత పది కిలోలు తగ్గా. నా ఫిజిక్, డిక్షన్ విషయాల్లో జాగ్రత్త తీసుకున్నా. ఈ సినిమాతో నాకు ఎమోషనల్‌గానూ బాగా చేశాడనే పేరు వస్తుంది.




- రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలు 100
- రోజుకు ఉత్పత్తి అవుతున్న చెత్త 1.4 లక్షల మెట్రిక్ టన్నులు
- లైసెన్సు ఉన్న రీసైక్లింగ్ యూనిట్లు 34
- కేరళలో రోజుకు ఉత్పత్తి అవుతున్న చెత్త 50 వేల మెట్రిక్ టన్నులు
- కేరళలో ఉన్న రీసైక్లింగ్ యూనిట్లు 801

రాష్ట్రంలో చెత్త సమస్య పెనుసవాలుగా మారింది. డంపింగ్ యార్డుల ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల ప్రాణాల మీదికి తెస్తోంది. పలు పట్టణాల్లో డంపింగ్ యార్డులు లేకపోవడంతో చెత్తను రోడ్ల పక్కనే వేయడమో.. లేదా గ్రామీణ ప్రాంతాలకు తరలించడమో చేస్తున్నారు. కొన్ని చోట్ల డంపింగ్‌యార్డులున్నా రోజూ ఉత్పత్తి అవుతున్న వేలాది టన్నుల చెత్త వేసేందుకు అవి సరిపోవడంలేదు. దీంతో కొన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో రోజుల తరబడి చెత్తతీయడంలేదు. ఫలితంగా మురికివాడలు పెరిగిపోతున్నాయి. దోమలు విజృంభించి జనం మలేరియా, డెంగీ, టైఫాయిడ్ తదితర వ్యాధుల బారినపడుతున్నారు. రీసైక్లింగ్ యూనిట్లు, చెత్త నుంచి విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వం విఫలమైంది. దీంతో ఉత్పన్నమవుతున్న సమస్యలపై ఈ వారం ఫోకస్

\- సాక్షి, అమరావతి

# ‘చెత్త’వెతలు

# చిత్తగించండి..

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డుల సంఖ్య **59**

ఇంకా అవసరమైనవి **50**


సాక్షి
వైఎస్ఆర్ జిల్లా
ఆదివారం । ఆగస్టు । 6 । 2017
www.sakshi.com


## FOCUS 10 ఫోకస్

- రాష్ట్రంలో డంపింగ్ యార్డుల కొరత
- పట్టణాల్లో రోజురోజుకూ జఠిలమవుతున్న చెత్త సమస్య
- పెరిగిపోతున్న మురికివాడలు
- రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటులో ప్రభుత్వ అలసత్వం
- ప్రమాదంలో ప్రజారోగ్యం

## మంత్రి ఇంటి పక్కనే..



స్వచ్ఛ భారత్‌లో దేశంలోనే విశాఖ నగరానికి మూడో స్థానం దక్కిందని పాలకులు గొప్పగా చెప్పకుంటున్నారు. అయితే విశాఖలో రామ్‌నగర్ లయన్స్‌క్లబ్ ఎదురుగా ఉన్న సంతోషిమాతా నగర్‌లో సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసం పక్కనే చెత్తాచెదారంతో నిండిపోయి ఉండటం చూసి నగర వాసులు విస్తుపోతున్నారు. ఇదేనా స్వచ్ఛ విశాఖ అని ప్రశ్నిస్తున్నారు.

## విశాఖలో తరగని మేటలు

మహా విశాఖ నగర పాలక సంస్థకు సుమారు 200 ఎకరాల్లో నగర శివారులోని కాపులుప్పాడులో డంపింగ్ యార్డు ఉంది. పారిశుధ్య కార్మికులు ముందుగా వన్‌టౌన్ ప్రాంతంలో ఉన్న నిల్వ కేంద్రానికి చెత్తనంతటినీ తరలిస్తారు. అక్కడి నుంచి డంపింగ్ యార్డుకు తీసుకెళ్తారు. రోజూ జీవీఎంసీ పరిధిలో సుమారు 1000 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తవుతోంది. దశాబ్దాలుగా ఇదే డంపింగ్ యార్డును వినియోగించడం వల్ల చెత్త పేరుకుపోయింది. రీసైక్లింగ్ వ్యవస్థ ఉన్నా పూర్తిస్థాయిలో వినియోగించడంలేదు. కొన్ని సందర్భాల్లో చెత్తవేసేందుకు డంపింగ్‌యార్డులో స్థలం లేకపోవడంతో బిన్లన్నింటినీ వన్‌టౌన్‌లోని నిల్వ కేంద్రంలోనే ఉంచాల్సి వస్తోంది. డంపింగ్‌యార్డులో చెత్త తగలబెట్టి స్థలం ఖాళీ అయ్యాకే నిల్వ కేంద్రం నుంచి చెత్తను అక్కడికి తరలిస్తున్నారు. ఇక్కడ కంపోస్ట్ తయారుచేసే బయోమైనింగ్ సిస్టమ్ అమలుచేయాల్సి ఉన్నా ఇంకా కార్యరూపం దాల్చలేదు.

## రాజమహేంద్రవరంలో క్వారీల్లోనే..



చెత్తతో క్వారీల గోతులు పూడ్చుతున్న దృశ్యం

రాజమహేంద్రవరంలో జనాభా 3.76 లక్షలు. ఇక్కడ రోజూ 225 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. రోడ్లు భవనాలశాఖకు చెందిన ఐదెకరాల స్థలంలో చెత్త నిల్వచేస్తున్నారు. ఆ స్థలం కూడా సరిపోకపోవడంతో గతంలో తవ్విన క్వారీ గోతులను పూడ్చేందుకు చెత్తను తరలిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా వాణిజ్య కేంద్రమైన భీమవరంలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. పట్టణ శివారులో చెత్తను డంప్ చేయడానికి సరిహద్దు గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తుండటంతో చేసేదిలేక మున్సిపల్ సిబ్బంది రాత్రివేళ ట్రాక్టర్లపై చెత్తను తెచ్చి యనమదుర్రు డ్రైన్‌లో వేస్తున్నారు. దీనితో ఆ డ్రైన్ పూడిపోయి వర్షాకాలంలో వరద ముప్పును తెచ్చిపెడుతోంది.

## కాకినాడలో ప్రతిపాదనలకే పరిమితం

తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరంలో 15 ఏళ్ల నుంచి డంపింగ్ యార్డుల సమస్య కొనసాగుతోంది. కాకినాడ జనాభా 3.84 లక్షలు. రోజూ 175 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. నగరానికి సమీపంలో ఎక్కడా స్థలం లభించకపోవడంతో కొంతకాలం గొల్లప్రోలు మండలం చేబ్రోలు వద్దకు చెత్తను తరలించారు. తర్వాత అక్కడి ప్రజలు ట్రాక్టర్ల రాకపోకలను అడ్డుకుంటుండటంతో కాకినాడకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దాపురంలో డంపింగ్‌యార్డు ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు తయారుచేశారు.

## రీసైక్లింగ్ యూనిట్లేవి..?

రాష్ట్రంలో డంపింగ్‌యార్డుల సమస్య, రీసైక్లింగ్ యూనిట్ల స్థాపనకు టీడీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చడంలేదు. చెత్త నుంచి విద్యుత్‌ను తయారుచేసే ప్లాంట్ల స్థాపనకు మున్సిపల్ అధికారులు, ఆ శాఖ మంత్రి పి.నారాయణ ఇతర దేశాల్లోని పరిస్థితులను పరిశీలించివచ్చారు. సింగపూర్‌లోని ఒక కంపెనీ అనుసరిస్తున్న విధానాలను ఇక్కడ అమల్లోకి తెస్తామని ప్రకటించారు. తొలిదశలో రాష్ట్రంలోని పది మున్సిపాల్టీల్లో చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తిచేసే యూనిట్ల స్థాపనకు ప్రతిపాదనలు రూపొందించారు.

## ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉంది

రాష్ట్రంలోని అనేక మున్సిపాల్టీలు, నగరపాలక సంస్థలు చెత్తను సేకరిస్తున్నాయి. తడి, పొడి చెత్తల సేకరణకు ప్రజలకు ఉచితంగా బకెట్లు ఇచ్చాయి. అయితే ఈ చెత్తను వేరుచేసి కేటాయించిన బకెట్లలో ప్రజలు వేయకపోవడంతో రీసైక్లింగ్ యూనిట్ల స్థాపన ముందుకుసాగడం లేదు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంధ సంస్థలు చెత్త సేకరణ పట్ల ప్రజలకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ‘అనంత’ కష్టాలు

అనంతపురం నగరంలోని 50 డివిజన్లలో రోజూ 125 మెట్రిక్ టన్నుల చెత్తను కార్మికులు సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. 12.73 ఎకరాల్లో ఉన్న కంపోస్టుయార్డు నిండిపోవడంతో చెత్తను ఎక్కడ వేయాలో తెలియని పరిస్థితి. 2016లో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం చేపట్టేందుకు ఈఎస్ఎస్ఈఎల్ కంపెనీ నగరపాలక సంస్థతో అగ్రిమెంట్ చేసుకుంది. అనంతపురం నగరపాలక సంస్థ, కళ్యాణదుర్గం, పామిడి, రాయదుర్గం, గుత్తి, గుంతకల్లు ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌కు తరలించేలా ఒప్పందం చేసుకున్నారు. పండమేరు వద్ద 25 ఎకరాల్లో ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకూ దాని పనులు మొదలు కాలేదు. స్థానికుల నుంచి ప్లాంట్ ఏర్పాటుపై పూర్తి వ్యతిరేకత వస్తోంది. చివరకు కంపోస్టు యార్డు ఏర్పాటుకు నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీఎస్ మూర్తి, రెవెన్యూ అధికారులు ఆలమూరు వద్ద ఉన్న 45 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. అంతకుమించి ఒక్క అడుకూ ముందుకు పడలేదు.



అనంతపురంలో నిండిపోయిన డంపింగ్ యార్డు

### భవిష్యత్తులో పెనుముప్పు

చెత్తను జనావాసాలకు దూరంగా తరలించాలి. సరిపోను డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలి. ప్రధానంగా మున్సిపాల్టీల నుంచి వెలువడే చెత్తలో ఎక్కువగా ప్లాస్టిక్ ఉంటోంది. ఇది మట్టిలో కలిసిపోదు. పలు రసాయనాల నుంచి ఇది తయారవుతోంది. సరిగా రీసైక్లింగ్ చేయకపోవడం, చేసినా సరైన రీతిలో చేయకపోవడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడుతోంది. ఫలితంగా శ్వాసకోశ, క్యాన్సర్ తదితర వ్యాధులు వస్తున్నాయి. ఇలా వెలువడే చెత్తను నిర్వీర్యం చేసేందుకు శాస్త్రీయ పద్ధతులు అనుసరించకపోతే మరింత ముప్పు వాటిల్లే ప్రమాదంఉంది.

–డా.శ్రీనివాసన్, రేడియేషన్ ఆంకాలజిస్ట్, నెల్లూరు ప్రభుత్వ వైద్యకళాశాల

### ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తున్నాం

కంపోస్టు యార్డును తరలించడానికి ప్రత్యామ్నాయం చూస్తున్నాం. సుమారు 40 నుంచి 50 ఎకరాల స్థలం సేకరించి యార్డును అక్కడికి తరలిస్తాం. అలాగే వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ త్వరలో వస్తుంది. సేకరించిన చెత్త ద్వారా ఎనర్జీని ఉత్పత్తి చేస్తాం.

– పీవీవీఎస్ మూర్తి, నగరపాలక సంస్థ కమిషనర్, అనంతపురం

## రాజధానికీ తప్పని తిప్పలు

విజయవాడ నగరంలో రోజుకు 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. దీన్ని తరలించేందుకు శాశ్వత డంపింగ్‌యార్డు లేదు. ప్రస్తుతం నున్న సమీపంలోని పాతపాడులో తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటుచేసిన డంపింగ్‌యార్డుకు చెత్తను తరలిస్తున్నారు. కాల్వగట్లు, శివారు ప్రాంతాల్లోనూ తగలబెడుతున్నారు. చెత్త డంపింగ్‌కు స్థలసేకరణ కోసం 2011లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.9 కోట్లు విడుదల చేసింది. రెవెన్యూ ఖజానాలోనే ఇప్పటికీ ఆ నిధులు మూల్గుతున్నాయి. జి.కొండూరు ప్రాంతంలో స్థలాన్ని కొనుగోలు చేద్దామనుకున్నప్పటికీ రెవెన్యూ, నగరపాలక సంస్థల మధ్య సమన్వయలోపం కారణంగా అది కార్యరూపం దాల్చలేదు. విజయవాడ, గుంటూరు నగరపాలక సంస్థలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోని ఏడు మున్సిపాల్టీల్లోని చెత్తను తరలించేందుకు గుంటూరు జిల్లా నాయుడుపేటలో సైంటిఫిక్ డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయనున్నట్లు ఏడాదిన్నర కిందట మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ చేసిన ప్రకటన ఇంకా ప్రతిపాదనల గడప దాటనేలేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే (2001) విజయవాడలో చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తిచేసే రెండు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. తడి, పొడి చెత్తలను సేకరించడంలో అవి విఫలంకావడంతో చెత్త నుంచి విద్యుదుత్పత్తి మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది.



విజయవాడలో మూతబడిన శ్రీరామ్‌ఎనర్జీ ప్లాంట్

## తిరుపతిలో వైఎస్సార్ సీపీ ఉద్యమం

తిరుపతి పట్టణంలో రోజూ ఉత్పత్తి అవుతున్న 180 టన్నుల చెత్తను అక్కడి నగరపాలక సంస్థ సిబ్బంది చంద్రగిరి నియోజకవర్గంలోని రామాపురం గ్రామానికి తరలిస్తున్నారు. దీని వలన గాలి, నీరు కలుషితమై అక్కడి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పదేళ్లుగా కొనసాగుతున్న ఈ సమస్య పరిష్కారానికి చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి గత నెలలో ఐదు రోజులపాటు నిరాహారదీక్ష చేపట్టారు. పోలీసులు అరెస్టుచేసినా, జైల్లో పెట్టినా ఆయన దీక్షను కొనసాగించడంతో ప్రభుత్వం దిగొచ్చి మూడు నెలల్లోపు అక్కడి నుంచి డంపింగ్ యార్డును మారుస్తామని చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నతో పాటు అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.



రామాపురంలోని తిరుపతి నగరపాలక సంస్థ డంపింగ్‌యార్డు

## విజయనగరం వ్యాధులతో విలవిల



విజయనగరంలోని డంపింగ్‌యార్డు

మున్సిపాలిటీ పరిధిలోని చెత్తను తరలించేందుకు చొల్లంగిపేట పంచాయతీలోని కె.ముంగినాపల్లి గ్రామం వద్ద 20 ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డు ఉంది. దీనివల్ల సమీప గ్రామాలైన కె.ముంగినాపల్లి (దళిత వాడ), ముంగినాపల్లి, గుణుపూరుపేట ప్రాంతాల్లోని 2,500 మంది ప్రజలు వింత వ్యాధులతో అల్లాడుతున్నారు. ఒక్క కె.ముంగినాపల్లిలోని 400 మందిపై వ్యాధుల ప్రభావం ఉంది.


## గుంటూరులో విద్యుదుత్పత్తికి అనుమతులు లభించినా..



నందివెలుగు రోడ్డు పక్కన జనావాసాల్లోనే చెత్తకుప్పలు

గుంటూరు జనాభా 6.70 లక్షలు. రోజూ 350 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. నగరంలోని తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి నగరం సమీపంలో నాయుడుపేటలోని డంపింగ్‌యార్డుకు తరలించాల్సి ఉంది. అయితే చెత్త తరలింపులో కార్పొరేషన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నగరంలోని రోడ్లవెంటే చెత్త మేటలు దర్శనమిస్తున్నాయి. చెత్త నుంచి పిల్లేట్ తయారుచేసి విద్యుదుత్పత్తి చేయడానికి నాయుడుపేటలోని డంపింగ్‌యార్డును జిందాల్ కంపెనీకి అప్పగించారు. చెత్తను తగులబెట్టి పిల్లేట్ తయారుచేయడం వల్ల వాయుకాలుష్యం బారినపతామని నాయుడుపేట గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తంచేయడంతో ఆ ప్రాజెక్టుకు అనుమతులు లభించినా పనులు ప్రారంభంకాలేదు.

## రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఏటా వ్యాధుల తీవ్రత ఇలా ఉంది




| పట్టణాలు | మొత్తం జనాభా | మురికివాడల్లోని జనాభా |
|---|---|---|
| విశాఖపట్నం | 18,97,823 | 7,70,971 |
| విజయవాడ | 11,43,232 | 4,51,231 |
| గుంటూరు | 6,70,073 | 2,66,500 |
| నెల్లూరు | 5, 47,621 | 2,04,387 |
| కర్నూలు | 4,57,633 | 1,52,395 |
| కాకినాడ | 3,84,182 | 1,12,038 |
| రాజమహేంద్రవరం | 3,76,333 | 1,43,098 |
| వైఎస్సార్ కడప | 3,44,893 | 1,30,096 |
| తిరుపతి | 2,95,323 | 1,25,425 |
| అనంతపురం | 2,67,161 | 85,406 |
| చిత్తూరు | 1,60,722 | 48,166 |
| ఒంగోలు | 2,08,344 | 1,08,577 |

# సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 6-8-2017

## గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

## వధువు కావలెను



నూర్ బాషా ముస్లీం/(దూదేకుల కుల ముస్లీం) 31/5'7"/ సైంటిస్ట్ (USA) / 28/5'8"/ B.Tech / MS in USA & దేశ విదేశాలలో జాబ్ చేయు SWE, డాక్టర్స్, బ్యాంకింగ్, Govt., C. Govt. వధూవరుల సంబంధాలకై సంప్ర. 9948820402 [HA-693078]

రెడ్డి/ 27/5'10"/M.Tech (IIT)/SWE/ 22 Lakhs PA/ 15 Cr ప్రాపర్టీగల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. (కట్నం ముఖ్యంకాదు) ఫోన్: 9032906177 [HA-16002]

CNB/కాపు/36/30K గల అబ్బాయికి Any జాబ్‌గల 1st/డైవర్సీ/ విడోస్/లేట్ మ్యారేజ్/ 25 నుంచి 35 సం॥ల వయస్సుగల OC/BC అమ్మాయి కావలెను. 9032999262/8328215918 డైరెక్ట్ [HA-16002]

విశ్వబ్రాహ్మణ/కుల పట్టింపులేదు (2వ పెళ్ళి) 58/5'6"/MA(PPM)/ బ్యాంక్ చీఫ్ మేనేజర్ వరుడికి క్వాలిఫైడ్, ఉన్నత భావాలుగల వధువు కావలెను. 8500671845 (వాట్సప్-9676453353) [HA-16002]

వెలమ : 32/5'6", Fair సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్, జీతం 3 lakhs pm వరునకు కన్వర్టడ్ పెంతకోస్తు 25-28 yrs, 5'4", K. వెలమ వధువు కావలెను 97050 66878 [B-389]

రెడ్డి/37/Govt / 60,000 PM / వరునికి మొదటి సంబంధం రెడ్డి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. నో బ్రోకర్స్, డైరెక్ట్ కాంటాక్ట్ : 8106891549. [J-851332]

సుమారు 60 సం॥ కుల పట్టింపు లేని ముస్లింకు ఏబాదరబందీ లేని 58 నుండి 62 సం॥లోపు వయసుగల ఆర్థికంగా స్థిరపడిన విడో/డైవర్సీ వధువు కావలెను. డైరెక్ట్ 89789 10823. [S - 853622]

వైశ్య/42/5'6"/ MA /ప్రైవేట్ జాబ్ / ఒంటరి వరునికి సంప్రదాయమైన 1వ, 2వ వధువు కావలెను. ఇల్లరికం OK. నో బ్రోకర్స్. డైరెక్ట్. 7095379309 [HA-595533]

## K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015 Email: kcreddy43@gmail.com

### వధువు కావలెను

Reddy/ Divorcee/Contractor/B.Tech/38 /5'9"/60 Cr * Cont: K.C.Reddy Mar Bureau, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ Catholic / MBBS/ Res-Doc-USA / 30/5'7"/10 Cr * Cont: K.C.Reddy Mar Bureau, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ Now in Hyd/ B.Tech/ MS/ MBA/H1/ USA/33/5'10"/70 Cr (Prop) / Hyd * Cont: K.C.Reddy Mar Bureau, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ Very Big Business/ B.Tech/ MBA/ 31/6'/V. Smart / 400 Cr Prop* Cont: K.C.Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ Business / B.Tech/ MS /29/5'8"/225 Cr (Prop) * 27/5'8"/200 Cr * 30/5'10"/300 Cr * 26/6'/150 Cr * 28/6'/200 Cr * 29/5'10"/250 Cr* Cont: K.C.Reddy , Ph: 9849321309

Reddy/ MBBS /PG * 28'6'/15 Cr * 29/5'10"/DM/ 50 Cr * 30/5'7"/50 Cr * 30/6'/25 Cr * 27/6'/50 Cr* 28/5'9"/25 Cr *29/5'8"/50 Cr*Cont: K.C.Reddy Hyd. Ph: 9849321309 / 9347807015.

Reddy/ MBBS / Res-Doc-USA * 27/6'/50 Cr * 35/5'6"/50 Cr * 30/6' * 30/ 5'7" * 29/5'7" * 30/5'7" * 26/5'7" *Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015

Reddy/ Australia * B.Tech / MS/ Citizen/ 28/5'9"/30 Cr * PR / 30 /5'8"/ 25 Cr / 6 L / Rents* Cont: K.C.Reddy Ph: 9849321309 / 9347807015

Reddy/ B.Tech / MS/H1/USA * 29/5'7"/ 150K /70 Cr * 27/5'8"/100K/30 Cr * 31/6'/ 150K/ 30 Cr* 28/5'11"/60 Cr* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech / IIT/BITS/H1/USA * 31/ 6'/150K/30 Cr * 27/5'10"/25 Cr * 25/6'/15 Cr*Cont: K.C.Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309

### వరుడు కావలెను

Reddy/ (Christian) / BHMS/ Doc/25 / 5'6"/ 15 Cr (Prop) * B.Tech / 25/5'7"/30 Cr * 23/5'5"/15 Cr* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ Rich * B.Tech/ 27/5'3"/50 Cr * 27/5'5"/40 Cr * 29/5'2 1/2"/100 Cr* 27/5'7"/50 Cr* 23/5'4"/50 Cr/ 26/5'6"/100 Cr * Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech / MS/H1/USA * 25/5'3 1/2"/ 40 Cr * 27/5'5"/25 Cr * 27/5'4"/30 Cr * 26/5'2"/20 Cr* 24/5'5"/10 Cr * 28/5'5"/20 Cr * Cont: K.C.Reddy Ph: 9849321309 / 9347807015.

Reddy/ MBBS/ PG/Rich * 26/5'6"/10 Cr * 27/5'7"/100 Cr * 28/5'5"/50 Cr * 30/5'7"/15 Cr* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ MBBS / Res-Doc-USA * 25/5'4"/ 120 Cr* 25/5'7"/50 Cr* 28/5'5"/10 Cr * 30/ 5'2"/ 10 Cr * 28/5'3" * 27/5'7"/10 Cr* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015

Reddy/ B.Tech / 24/5'4"/10 Cr*27/5'6"/25 Cr * 27/5'5"/ 20 Cr * 24/5'6"/60 Cr * 25/5'7"/8 Cr* 27/5'3"/ 20 Cr * 27/5'3"/10 Cr * Cont: K.C.Reddy Ph: 9849321309

Reddy/ B.Tech/M.Tech/26/5'4"/6 Cr * 25/5'5"/5 Cr *30/5'2"/20 Cr*25/5'6"/15 Cr * 25/5'1"/20 Cr * 26/5'3" * Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/ B.Tech (IIT)/BITS / 25/5'7"/30 Cr *29/5'6" *25/5'9"/*29/5'3"/* 26/5'2" *26/5'5"*26/5'3"* Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015.

Reddy/(Divorcee) / B.Tech/ 27/5'6"/25 Cr * 30/5'6"/4 Cr * 40/5'5"/100 K * 32/5'2"/25 Cr *32/5'2"/1 Cr* 30/5'2 1/2"/10 Cr * 33/5'3"/10 Cr * Cont: K.C.Reddy. Ph: 9849321309 /

Reddy/ MBBS - Needs any Well settled * 22/5'5"/15 Cr * 28/5'5"/50 Cr * 27/5'7"/100 Cr* Cont: K.C.Reddy Mar Bur, Ph: 9849321309 / 9347807015.

[D-035]

★★

రజక (కట్న ప్రసక్తి లేదు) 27/5'10" B.Tech S/W/E, IBM 80,000/- PM అందమైన వెల్‌సెటిల్డ్ వరునికి తగిన వధువు కావలెను. ఫోన్ : 80080 55675 [V- 603745]

కాపు/48 Yrs/5'7"/Govt. Job / 1.70 Lakhs PM /ఫెయిర్‌గల వరునికి తగిన వధువు కావలెను. Direct సంప్ర॥ 9100632686/7799336383 [HA-691053]

Balija/ 30/5'9"/Now Studying PhD./ Management with salary in Spain Seeks Fair / Slim / Beautiful 25 Yrs Professional Balija/ Kau/ Kamm Bride Ph: 8978243441 Brokers Excuse. [HA-693521]




## వరుడు కావలెను



రెడ్డి/డైవర్సీ/ 30Y / 5'4"/Govt. నర్స్/ 10 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 8106499144 [HA-693078]

రెడ్డి/విడో/కులధన ప్రసక్తిలేదు. 40 కోట్ల ఆస్తి. A. 32Y/5'6"/ Qly: PG, వెరీ ఫెయిర్/ నెలకు 15 లక్షల సంపాదన గల అందమైన వధువుకు వరుడు కావలెను. 9515528286 [HA-693078]

రెడ్డి/ 25 / 5'4"/ ఫెయిర్ / డిగ్రీ / రిచ్ ఫ్యామిలీ / 20 కోట్ల ఆస్తి/ 60 ఎకరాల ల్యాండ్/ తండ్రి లేని వధువుకు వరుడు కావలెను. 9573028975 [HA-1868]

కమ్మ/లేట్‌మ్యారేజ్/36 / 5'5"/ ఫెయిర్ /B.Com/ 18 Cr ఆస్తి/Hyd లో 3 సొంత ఇండ్లు/ రెంట్స్ గల వధువుకు తగిన వరుడు కావలెను. 7993700619 [HA-1868]

రెడ్డి/29 /5'5"/ లేట్ మ్యారేజ్/ ట్రావెల్స్ & ఫైనాన్స్ బిజినెస్/ 15 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి వరుడు కావలెను. 9515804057 [HA-1868]

SC మాల/23/5'5"/B.Tech IIT/ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్/AEE/ 35000/- PM అందమైన సాంప్రదాయక కుటుంబపు వధువుకు వరుడు కావలెను. అర్జెంట్. 9666567123 [HA-16002]

రెడ్డి/విడో/35/BSc (BEd) /35000/- PM / 5'4"/Govt భర్తను యాక్సిడెంట్‌లో కోల్పోయిన యువతికి తగిన (కుల చదువు ఆస్తి ప్రసక్తిలేని) వరుడు కావలెను. 9502523516 [HA-16002]

కుల పట్టింపులేదు/(2వ పెళ్ళి) / 40/5'3"/ 10th క్లాస్/ ఓన్ హోటల్/ 50వేలు PM / 3ఎ॥ వ్యవసాయ భూమిగల వధువుకు వరుడు కావలెను. 7989705215 [HA-16002]

క్రిస్టియన్ మాదిగ/ M.Tech/Govt. అగ్రికల్చర్ Jr. Asst. / 40,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9885055185 [HA-16002]

రెడ్డి లేట్ / 36/5'4"/MSc/Govt. / 40,000/- PM / 3 Cr ఆస్తి కల్గిన ఎవరూ లేని వధువుకు (ఇల్లరికం) వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. అర్జెంట్. 7659999238 [HA-16002]

డైరెక్ట్: రెండవ పెళ్ళి 40 సం॥ పిల్లలు లేని వధువుకి 40 సం॥పైన వయోపరిమితిలేదు.Govt job, పెన్షనర్స్ అయి వుండి చెడు అలవాట్లు లేకుండా ఆదర్శబావాలు వున్న వరుడు కావలెను.సంప్ర: 7032935078 [C-815225]

మాల: (క్రిష్టియన్ Baptised), 24Y, 5'3", చామనచాయ, B.Sc నర్సింగ్/ స్థిరాస్తి వున్న వధువుకు బ్యాంక్/ప్రభుత్వ ఉద్యోగి వరుడు కావలెను. ✆ 7989580898. [B-884212]

మాల : B.Tech. (Computers) / 5'2'/ 31Y / V. Fair / 1 కోటి ఆస్థి/ 1 లక్ష జీతంతో జాబ్ చేస్తున్న వధువు కొరకు (అర్జంట్)గా సంప్రదించండి. 9248537764, 8121494810 [M-851878]

ముస్లిం: M.B.B.S., DGO (Gynic) / 5'4'/ 26Y/ V.Fair / 2 Cr. / డాక్టర్‌గా చేస్తున్న వధువు కొరకు (అర్జంట్)గా సంప్రదించండి. 8106501199 [M-851878]

మాల : M.B.A. (Finance) / 5'3 / 30Y / V. Fair/ 1 కోటి ఆస్థి కలిగిన వధువు కొరకు Govt. / Software వరులు (అర్జంట్)గా సంప్రదించండి. 9666113494, 9032094810. [M-851878]

మాదిగ : B.Tech. (IIT), MBA (IIM) / 5'4 / 26 Y/ V. Fair/ 10 Cr./ 70 వేల జీతంతో జాబ్ చేస్తున్న వధువు కొరకు (అర్జంట్)గా సంప్రదించండి. 9248494810. [M-851878]

రెడ్డి డైవర్సీ : కుల, మత, ధన పట్టింపు లేదు 30 కోట్ల ఆస్తి, A:29, H:5.3, Q : Degree, నెలకు 7 లక్షల సంపాదన కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్ : 7286906109 [P- 872907]

★★

కాపు/విడో/30/5'5"/MA,BEd/Govt. టీచర్/ 40,000/- PM / 9 Cr ప్రాపర్టీ/ ఈ మధ్యనే ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు కుల /ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరికం వరుడు కావలెను. అర్జెంట్. 8686236280 [HA-691002]

క్షత్రియ/విడో/5'3"/40/BScBEd/Govt.టీచర్ / 35,000/- PM / గల సాంప్రదాయక వధువుకు మంచి సాంప్రదాయక వరుడు కావలెను. 7095922464 [HA-691002]

హిందూ మాల M.B.B.S, వ : 33, ఎత్తు : 5.5, జీతం : 70,000/- P.M., Fair వధువుకు వరుడు కావలెను. డాక్టరు (లేదా) ఇంజనీర్లు (లేదా) గ్రూప్1 (లేదా) 2 ఆఫీసర్స్ కావలెను. సంప్ర : 99859 56675 [V- 611676]

రెడ్డి మొదటి వివాహం 36Y Govt జాబ్ నెలకు 50,000/- వస్తున్న వధువుకి వైజాగ్, విజయనగరం జిల్లాలో ఉన్న వరుడు కావలెను. సంప్ర : 91001 28260, 98485 24303 [V- 596914]

## వేదికలు



15 రోజులలో అన్ని కులములకు 1వ, 2వ, లేట్ దేశ, విదేశ సంబంధాలకై వ్యక్తిగత శ్రద్ధతో "పెళ్ళి పుస్తకం", వివాహ వేదిక సంప్ర॥ M. శ్రీనివాస్‌రెడ్డి, 9246201550 [HA-693078]

మీ జీవితంలో అందరూ ఉండి, అర్ధాంగి లేని ఒంటరి అని బాధపడుతున్నారా. అయితే మీ జీవిత భాగస్వామి కోసం సం॥ కుల పట్టింపులేని వారు 1వ/2వ/లేట్ విడో/ పెన్షనర్స్ వ॥ 25-60, 8096731243 [HA-693177]

జీవితం అంతా కష్టాలలో నిండి ఉంది భాగస్వామి లేరని బాధపడుతున్నారా? అన్ని కులాల వారు 1వ/2వ/ లేట్/విడో/పెన్షనర్స్/ ఒంటరి సంప్ర॥ వ॥25-60 సంప్ర॥ 8125403343 [HA-693177]

రెండవ పెళ్ళి సంబంధాలు మాత్రమే వయసుతో నిమిత్తం లేకుండా / అన్ని కులాలకు మంచి పేరు, సాంప్రదాయం, పద్ధతి, సంపన్న & ఇల్లరికం సంబంధాలు కలవు. 9966849584 [HA-1868]

ఆర్యవైశ్య, 36 సం॥ అమ్మాయి & 34 సం, 32 సం. అబ్బాయిలు, మిల్క్‌వైట్ కలరు, అందరూ డిగ్రీ పూర్తిచేసిన వీరికి (ఆస్తి సు. 500C) లక్షణమైన వధూవరులు కావలెను. 95502 04378 (O.C. ఓన్లీ) [B-884021]

100% ఉచిత వివాహ సమాచార వెబ్‌సైట్ jeelakarrabellam.com నందు ఫ్రీగా రిజిస్టర్ చేసుకొని మీకు నచ్చిన Profiles ఫోన్ నెంబర్లు ఉచితంగా చూసుకోండి సంప్ర॥ 98497 44707 [G-618244]

కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో/రిజిస్ట్రేషన్ ఫీజు 1000/- మాత్రమే. 1వ, 2వ, లేటు, డైవర్స్, విడో, విడోవర్స్, పెన్షనర్స్ అన్ని కులాల వారికి సంబంధాలు త్వరగా కుదర్చబడును. (స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) 9705782042 [H-618722]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS/IPS/ MBBS/MD/MCA/Abroad & Govt Job Holders సంప్ర॥ శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182. [H-595638]

Visit//www.amityalliances.com / Most popular marriage bureau for Telugu speaking educated people worldwide. Register FREE. [V- 5785]

★★

Kalyani Matrimony కాపు, కమ్మ, రెడ్డి, గౌడ వారి ఉన్నతమైన, సాంప్రదాయబద్ధమైన వివాహ సంబంధముల కొరకు సంప్ర. Hyd- 8500747535/విజయవాడ - 9533133969 [HA-595589]

విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక బ్రహ్మముడి గుంటూరు మా దగ్గర వున్న ఎక్కువ బయోడేటాల వలన మీకు పెళ్ళి కుదర్చడం సులభమవుతుంది. 0863-2261898, 94911 25725 [G-609976]





## సాక్షి ఫొటోగ్రాఫర్‌కు జాతీయ స్థాయి బహుమతి

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్, ఢిల్లీ (ఐఐపీసీ) నిర్వహించిన జాతీయస్థాయి డిజిటల్ ఫొటోగ్రఫీ పోటీలో విజయవాడ సాక్షి ఫొటోగ్రాఫర్ వి.రూబెన్ బెసాలియల్‌కు ఫొటో జర్నలిజం విభాగంలో తృతీయ బహుమతి వచ్చింది. దేశవ్యాప్తంగా 585 ఫొటోలను పోటీలో పెట్టగా.. పీపుల్ లీడర్ టైటిల్‌తో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రానికి గాను రూబెన్‌కు బహుమతి లభించింది. మొదటి రెండు బహుమతులు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఫొటోగ్రాఫర్లకు లభించాయి.

# పవిత్ర ఆలయమా? ప్రయోగ కేంద్రమా?

- శ్రీవారి ఆలయంలో వివాదాస్పద నిచ్చెనలు అవసరమా?
- వెల్లువెత్తుతున్న విమర్శలు.. పట్టించుకోని టీటీడీ
- ఆగమ పండితులను సంప్రదించకుండా నిర్మించబోమని చెబుతూనే వేగంగా పనులు

**సాక్షి, తిరుమల:** కోట్లాది మంది భక్తుల మనోభావాలకు కేంద్రమైన తిరుమలేశుని ఆలయం ప్రయోగాలకు కేంద్రమవుతోంది. ఒక్కో ప్రభుత్వం, ఒక్కో అధికారి ఆలయ పాలనా పగ్గాలు చేపట్టిన సందర్భాల్లో ఏదో ఒక వివాదాస్పద ప్రయోగానికి తెర లేస్తోంది. నాటి ప్రయోగాలన్నీ వికటించినవే. అయినా తాజాగా ఆలయంలో 30 అడుగుల ఎత్తులో ఇనుప నిచ్చెనల నిర్మాణం పెద్ద దుమారం రేపుతోంది. తిరుమల ఆలయానికి రెండు వేల సంవత్సరాల చారిత్రక నేపథ్యం ఉంది. ఆరవ శతాబ్దం నుండి ఆలయ కైంకర్యాలు, పాలనకు సంబంధించి ఆధారాలు టీటీడీ వద్ద ఉన్నాయి. ఎందరెందరో మహారాజులు, రాజులు, ఆర్కాటు, బ్రిటీషు దొరలు, మహంతులు, ఆధ్యాత్మిక, ధార్మిక మహనీయులు పర్యవేక్షకులు, ధర్మకర్తలుగా ఉంటూ తరతరాలుగా ఆలయాన్ని పరిరక్షించారు. నాటి నుంచి నేటి వరకు శ్రీవారి నిత్య, వార, పక్ష, మాస, త్రైమాస, అర్ధ సంవత్సర, వార్షిక, కైంకర్యాలన్నీ వైఖానస ఆగమోక్తంగా సాగుతున్నాయి. 1933లో టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన నాటి రోజుల్లో వందల సంఖ్యలో వచ్చే భక్తులు, 1945 మొదటి ఘాట్‌రోడ్డు నిర్మాణం తర్వాత కొంత పెరిగారు. 1973లో రెండో ఘాట్‌రోడ్డు ఏర్పడి ప్రయాణ మార్గాలు పెరగటంతో రోజూ 5 నుండి 10 వేల వరకు రావటం పెరిగింది. ఈ సంఖ్య 1990 తర్వాత రోజూ 20వేలు , 2000 సంవత్సరం తర్వాత 40వేలు, 2010 నాటికి 60వేలు, తాజాగా లక్ష వరకు భక్తుల సంఖ్య పెరిగింది.



పరకామణి చిల్లర నాణేలు తరలించేందుకు గతంలో ఆలయ ప్రాకారంపై నిర్మించి.. ఆ తర్వాత తొలగించిన లిఫ్ట్

### తాజా ఇనుప నిచ్చెన ప్రయోగంతో విమర్శల వెల్లువ

12వ శతాబ్దంలో నిర్మించిన 30 అడుగుల ఎత్తులోని వెండివాకిలి ప్రాకారానికి తూర్పు, పడమర దిశలో ఇనుప నిచ్చెనలు నిర్మించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని యోగ నృశింహస్వామి సన్నిధి వద్దకు వచ్చి 30 అడుగుల ఎత్తు ఎక్కి, తిరిగి మరో 30 అడుగుల కిందకు దిగాల్సి ఉంటుంది. ఈ నిచ్చెన అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వాడతామని టీటీడీ చెబుతోంది. అయితే, ఈ నిర్ణయాన్ని ముందుగా ఆగమ పండితులతోనూ, ప్రభుత్వంతోనూ చర్చించకుండానే, ప్రయోగాలు చేసేందుకు రాత్రికి రాత్రే గుట్టుచప్పుడు కాకుండా నిర్మించటం గమనార్హం.

### టన్నుల బరువు నిచ్చెనతో ప్రాకారంపై భారం

ఒక్కో నిచ్చెన సుమారు 20 టన్నుల బరువు కలిగిన ఇనుప రాడ్లతో నిర్మించారు. ఈ బరువు ఆలయం నేల భాగం నుండి ప్రాకారంపై పడుతుంది. సుమారు 1200 సంవత్సరాల ముందు నిర్మించిన ఈ ప్రాకారానికి ఇలా టన్నుల బరువు కలిగిన నిచ్చెనలు ఏర్పాటు చేయటం వల్ల ప్రాకారం తరుగుదలతో సహజత్వం కోల్పోయే ప్రమాదం ఉంది.

### వికటించిన వివాదాస్పద మార్పులు

- పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రెండో ఘాట్‌రోడ్డులో రోప్‌వే నిర్మించాలని ప్రతిపాదించారు. స్వామివారి కంటే ఎత్తులో ప్రయాణించాల్సి ఉండటంతో టెండర్ దశకు వచ్చిన ఆ ప్రాజెక్టు అర్ధంతరంగా ఆగింది.
- ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. దీనిపై మూడునాలుగేళ్ల జాతీయ స్థాయిలో చర్చ జరిగి ఆగింది.
- వెండివాకిలి వద్ద తోపులాటలు నివారించేందుకు వెండివాకిలి గోపురానికి ఉత్తర, దక్షిణ దిశలో నేత్రద్వారాలు నిర్మించాలని చర్చ రేగింది. ఇదే తరహాలోనే ఆలయ సన్నిధిలోని రాములవారి మేడ నుండి వైకుంఠం ప్రవేశ ద్వారం వద్ద మరో నేత్రద్వారం ఏర్పాటు చేయాలని చర్చించారు. అది కూడా ఆచరణకు నోచుకోలేదు.
- పెరుగుతున్న భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయంలోని మూలమూర్తిని దర్శించలేని భక్తులు ఆనంద నిలయంపై కొలువైన విమాన వేంకటేశ్వరుడిని చూపించారు. తీవ్ర విమర్శల నేపథ్యంలో ప్రయోగాత్మక దశలోనే ఆ విమాన వేంకటేశ్వరుని దర్శనం ఆగింది.
- శ్రీవారి దర్శన సందర్భంగా ఘంటామండపం (గరుడ విగ్రహం నుండి జయవిజయులు వరకు)లో భక్తులను నెట్టకుండా కదిలే తివాచీ (ఎస్కలేటర్) నిర్మించాలని ప్రతిపాదించారు. తిరుపతిలోని శ్రీవారి నమూనా ఆలయంలోనూ కదిలే తివాచీ పరిశీలించారు. విమర్శలతో టీటీడీ వెనక్కు తగ్గింది.
- ఆనంద నిలయం అనంత స్వర్ణమయం ప్రాజెక్టుతో ఆనందనిలయం ప్రాకారాన్ని స్వర్ణ కవచాలతో అలంకరించాలని గతంలో టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించింది. ఇందుకోసం సుమారు రూ.100 కోట్లకుపైగా విరాళాలు, సుమారు 150 కిలోల బంగారం టీటీడీ భక్తుల నుండి సేకరించింది. దీనిపై కొందరు సభ్యులు, భక్తులు, పురావస్తుశాఖ అభ్యంతరం చెప్పటం, కోర్టు వివాదాలతో ఆ ప్రాజెక్టు మూసివేయాల్సి వచ్చింది.
- ఆలయ హుండీలో భక్తులు సమర్పించిన చిల్లర కానుకల్ని వెలుపల తరించేందుకు పరకామణి నుండి ప్రత్యేకంగా ఇనుప లిఫ్ట్ నిర్మించారు. కొన్నాళ్లపాటు వినియోగించి, విమర్శలతో ఆ లిఫ్ట్‌ను తొలగించారు.

## మమ్మల్ని వెలివేసిన వారిపై చర్యలేవీ?

డీజీపీని ఆశ్రయించిన తురువోలు దళితులు

**సాక్షి, అమరావతి:** తమను సాంఘిక బహిష్కరణ చేయడంతో పాటు ఒకరిపై హత్యాయత్నం చేసిన వారిపై స్థానిక పోలీసులు చర్యలు తీసుకోలేదంటూ విశాఖపట్నం జిల్లా చీడికాడ మండలం తురువోలు గ్రామ దళితులు డీజీపీ నండూరి సాంబశివరావుకు ఫిర్యాదు చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి నేతృత్వంలో తురువోలు గ్రామ దళితులు కలిగొట్ల చినపైడియ్య, రాజు, వెంకట్ తదితరులు డీజీపీని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం కలిశారు. గ్రామంలో అగ్రవర్ణాల వారు తమను సాంఘికంగా వెలివేశారని, దీనిపై 2015 సెప్టెంబర్ 23న కేసు కూడా నమోదైందని తెలిపారు. ఈ నేపథ్యంలో చినపైడయ్యపై హత్యాయత్నం చేయడంతో 2016 ఆగస్టు 31న కేసు నమోదైందని వివరించారు. ఈ రెండు కేసులను నమోదు చేసిన స్థానిక పోలీసులు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేశారు.

## హైదరాబాద్‌లో 'అగ్రి ఉడాన్' రోడ్‌షో

**సాక్షి, హైదరాబాద్:** భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), జాతీయ వ్యవసాయ పరిశోధన, నిర్వహణ సంస్థ (నార్మ్) సంయుక్తంగా చేపట్టిన అగ్రి ఉడాన్ రోడ్‌షోను వచ్చే నెలలో హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆహార, వ్యవసాయ వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే షో ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం ఢిల్లీలో ఈ నెల 4న ప్రారంభమైంది. ఆరో రోడ్‌షోను సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తారు.

## 'ఉపాధి' పథకం అమల్లో మార్పులు

- పనుల నిర్వహణకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ
- ఆ మేరకు పథకంలో చేపట్టే ప్రతి పని ఫైలు గ్రామపంచాయతీలో ఉంచాలి

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో 'ఉపాధి హామీ' పథకం అమలులో మార్పులు చోటు చేసుకోనున్నాయి. కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పనుల నిర్వహణపై కొత్త మార్గదర్శకాల్ని గ్రామీణాభివృద్ధిశాఖ తాజాగా జారీ చేసింది. ఆ ప్రకారం ఉపాధి హామీ పథకంలో చేపట్టే ప్రతి పనికి సంబంధించిన వివరాలను ఒక ఫైలు రూపంలో సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. ఈ బాధ్యత అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ల(ఏపీఓ)దే. పని మొదలు పెట్టడానికి ముందుగా.. ఆ పని చేపట్టడానికి గ్రామసభలో జరిగిన ఆమోదపత్రం నుంచి పని పూర్తయ్యేవరకూ దానికి సంబంధించిన పత్రాల్ని పనులవారీగా విడివిడిగా పొందుపరిచాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఉపాధి పథకంలో చేపట్టే పనుల వివరాల్ని ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామపంచాయతీకి అప్పజెప్పకపోవడంపై కేంద్రం అభ్యంతరం తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బి.రామాంజనేయులు కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. తాజా మార్గదర్శకాలను అనుసరించి.. ఉపాధి పథకంలో ఏ కూలీకి ఎన్నిరోజుల పనికి ఎంత మొత్తం కూలి చెల్లించారన్న రశీదుల్ని సంబంధిత కూలీ జాబ్‌కార్డులో తప్పనిసరిగా అంటించాల్సి ఉంది. ఇందుకు పూర్తి బాధ్యత గ్రామంలోని ఫీల్డు అసిస్టెంట్‌దే.

## 330 పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి

వాటిలో 270 టీచింగ్, 60 నాన్ టీచింగ్ పోస్టులు

**సాక్షి, అమరావతి:** ఆర్థికశాఖకు గిరిజన సంక్షేమశాఖ పంపించిన 330 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు సంబంధించి ఆర్థిక అనుమతి లభించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గిరిజన సంక్షేమశాఖ నిర్వహించే 50 హాస్టళ్లు, 50 రెసిడెన్సియల్ స్కూళ్లలో ఈ పోస్టులు భర్తీచేస్తారు. మంజూరైన పోస్టుల్లో 30 ప్రిన్సిపాళ్లు, 180 టీజీటీలు, 30 ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్ల పోస్టులు, నాన్ టీచింగ్ స్టాఫ్ కింద ఎంపీహెచ్‌ఏ (ఎఫ్/ఎం) 30, జూనియర్ అసిస్టెంట్స్ 30 పోస్టులున్నాయి. అంటే 270 టీచింగ్, 60 నాన్‌టీచింగ్ కలిపి 330 పోస్టులకు ఆర్థికశాఖ అనుమతిచ్చింది. వీటితో పాటు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ పోస్టులు మరో 50 మంజూరుచేసింది. విశాఖపట్నం, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లోని ప్లెయిన్ ఏరియాల్లో ఈ పోస్టులు భర్తీచేస్తారు.

## 23న సినీ నటి ప్రియమణి పెళ్లి



**తమిళ సినిమా(చెన్నై):** తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం వంటి దక్షిణాది భాషలన్నింటిలోనూ హీరోయిన్‌గా నటించి మంచి పేరు తెచ్చుకున్న ప్రియమణి పెళ్లి తేదీ ఖరారైంది. ఈ నెల 23న ప్రియుడితో మూడుముళ్లకు ఆమె సిద్ధమవుతున్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త ముస్తఫారాజ్‌తో కొన్నేళ్లుగా ప్రేమాయణం సాగిస్తున్న ప్రియమణి.. ప్రియుడినే పరిణయమాడటానికి రెడీ అయ్యారు. వీరికి వివాహ నిశ్చితార్థం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో ప్రేమ జంట పెళ్లి పీటలెక్కడానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 23వ తేదీన ముస్తఫారాజ్, ప్రియమణిలు నిరాడంబరంగా రిజిస్టర్ మ్యారేజీ చేసుకోనున్నారు. 24న బెంగళూరులో వివాహ రిసెప్షన్‌కు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. దీనికి దక్షిణాదికి చెందిన సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు సమాచారం.

## ఇనుప నిచ్చెన ఆగమశాస్త్రానికి విరుద్ధం కాదు

- టీటీడీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులు

**విజయవాడ /సాక్షి, తిరుమల:** శ్రీవారి ఆలయంలో కొత్తగా ఏర్పాటు చేసే ఇనుప నిచ్చెన ఆగమశాస్త్ర విరుద్ధమనే వాదన సరికాదని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులు చెప్పారు. శనివారం ఆయన విజయవాడలోని ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఇనుప నిచ్చెన కేవలం ఎమర్జెన్సీ ఎగ్జిట్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆగమశాస్త్ర పండితులతో తాను చర్చించి ఇనుప నిచ్చెన ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు సలహా ఇచ్చానని చెప్పారు. యోగ నరసింహస్వామి ఆలయం వైపు నుంచి ఇనుప నిచ్చెన ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. దీన్ని అత్యవసర సమయాల్లో మాత్రమే వినియోగిస్తారన్నారు. కాగా, ఆగమ సలహాదారులను సంప్రదించిన తర్వాతే శ్రీవారి ఆలయంలో అత్యవసరంగా ఇనుప మెట్లు నిర్మించామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ శనివారం మీడియాకు వివరణ ఇచ్చారు. ఎక్కువ మంది భక్తుల సౌకర్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు.

## బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఆఫర్లు

**హైదరాబాద్:** రాఖీ పండుగ సందర్భంగా ప్రిపెయిడ్ వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. న్యూ స్పెషల్ టారిఫ్ వోచర్ (ఎస్టీవీ) కాంబో వోచర్ ఆఫర్‌తో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కు అన్ లిమిటెడ్ కాల్స్, ఇతర సర్వీసులకు 74 నిమిషాల ఉచిత కాల్స్‌తో పాటు 1 జీబీ డేటా, ఐదు రోజుల వ్యాలిడిటీని అందిస్తుంది. ఈ ఆఫర్ ఈ నెల 15 వరకు ఉంటుంది. దీంతో పాటు 90 రోజుల కాంబో వోచర్స్‌తో వినియోగదారులకు బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత చేరువ చేయనుంది. ఎస్టీవీ -రూ.188తో రూ. 189 టాక్‌టైమ్, 1 జీబీ డేటా, 14 రోజుల వ్యాలిడిటీ, సెట్ టాప్ బాక్స్ (ఎస్టీబీ) -రూ. 289తో రూ. 289 టాక్‌టైమ్, 1జీబీ డేటా, 28 రోజుల వ్యాలిడిటీ, ఎస్టీబీ -రూ. 389తో టాక్‌టైమ్ రూ.389, 1 జీబీ డేటా, 30 రోజుల వ్యాలిడిటీని అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 1503, 18001801503లో సంప్రదించాలన్నారు.

విద్య నేటి విద్యలో..
● ఏపీపీఎస్సీ పంచాయతీ కార్యదర్శి మోడల్ పేపర్
● ఏపీపీఎస్సీ పంచాయతీ కార్యదర్శి మోడల్ పేపర్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

## పరీక్ష తేదీలు

- యూపీఎస్సీ కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామ్-2017: ఆగస్టు 13
- ఏపీపీఎస్సీ పంచాయతీ సెక్రటరీ మెయిన్ ఎగ్జామ్: ఆగస్టు 6, 7
- ఎస్సెస్సీ జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ అండ్ హిందీ ప్రధ్యాపక్ ఎగ్జామ్-2017 (పేపర్-1): ఆగస్టు 6
- కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో ఏజీఎం, ఏఎం నియామక పరీక్ష: ఆగస్టు 11



# భారత్-ఇజ్రాయెల్ సంబంధాలు

**భారతదేశం 1950, సెప్టెంబర్ 17న ఇజ్రాయెల్‌ను అధికారికంగా గుర్తించింది. ముంబైలో ఇజ్రాయెల్ కాన్సులేట్ ఏర్పాటుకు 1953లో అనుమతిచ్చింది. అయితే పాలస్తీనాకు మద్దతు పలికిన నెహ్రూ ప్రభుత్వం ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను మెరుగుపరచుకోలేదు. 1990వ దశకం ప్రారంభం నుంచి రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం మెరుగైంది. కాగా నరేంద్రమోదీ ప్రధాని పదవిని చేపట్టిన అనంతరం రెండు దేశాల మధ్య స్నేహ బంధాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి.**

- 2006లో కేంద్ర మంత్రులుగా ఉన్న శరద్ పవార్, కపిల్ సిబాల్, కమల్‌నాథ్ ఇజ్రాయెల్‌ను సందర్శించారు. 2006, అక్టోబర్‌లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ సైతం ఇజ్రాయెల్‌లో పర్యటించారు. 2012లో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.ఎం.కృష్ణ ఇజ్రాయెల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను పెంపొందించాలని అభిలషించారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమైన తర్వాత రెండు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం పెరిగింది. ఇది ప్రారంభంలో డైమండ్స్‌కు మాత్రమే పరిమితం కాగా, ప్రస్తుతం ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, ఐటీ రంగాలకు విస్తరించింది. 2017, జూలైలో భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా అంతరిక్షం, వ్యవసాయం, నీటి సంరక్షణ వంటి కీలక రంగాల్లో సహకారానికి రెండు దేశాలు మధ్య ఏడు ఒప్పందాలు కుదిరాయి. ఈ పరిణామాల దృష్ట్యా భవిష్యత్తులో ఇజ్రాయెల్ భారత ఆర్థిక ఆధునికీకరణలో కీలక భాగస్వామిగా నిలిచే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.

### వాణిజ్యం

- ఇజ్రాయెల్ మిలటరీ పరికరాలకు భారత్ అతిపెద్ద కొనుగోలుదారు కాగా, భారతదేశానికి రష్యా తర్వాత రెండో అతిపెద్ద రక్షణ పరికరాల సరఫరాదారుగా ఇజ్రాయెల్ నిలిచింది. 1999 - 2009 మధ్యకాలంలో భారత్, ఇజ్రాయెల్ మధ్య 9 బిలియన్ డాలర్ల విలువైన 'మిలటరీ' వాణిజ్యం జరిగింది. రెండు దేశాల మధ్య మిలటరీ, వ్యూహాత్మక సంబంధాల అభివృద్ధి.. తీవ్రవాద గ్రూపులకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, సంయుక్త మిలటరీ శిక్షణకు బాటలు వేసింది. 2014లో ఇజ్రాయెల్‌కు సంబంధించి భారతదేశం పదో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచింది. భారత్, ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1992లో 200 మిలియన్ డాలర్లు కాగా, 2014 నాటికి 4.52 బిలియన్ డాలర్లకు పెరిగింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభించాలని 2007లో ఇజ్రాయెల్ ప్రతిపాదించగా.. 2010లో అప్పటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ అంగీకరించారు. ఇందులో భాగంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, నీటి యాజమాన్యం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం వంటి అంశాల్లో వాణిజ్య ఒప్పంద చర్చలు విజయవంతమైతే రెండు దేశాల మధ్య వాణిజ్యం 5 బిలియన్ డాలర్ల నుంచి 10 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేశారు. 2015లో వస్తువులకు సంబంధించి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతోపాటు పెట్టుబడి, సేవల వాణిజ్యానికి సంబంధించిన ప్రత్యేక ఒప్పందాల కోసం ఇరు దేశాలు చర్చించాయి.
- భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు జెమ్స్, విలువైన మెటల్స్, నాణేలు, ఆర్గానిక్ రసాయనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మెడికల్, సాంకేతిక పరికరాలు, ప్లాస్టిక్ వాహనాలు, యంత్రాలు, టెక్స్‌టైల్స్ ఎగుమతి అవుతున్నాయి. ఇజ్రాయెల్ నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇనుము/ఉక్కు ఉత్పత్తులు, ఎరువులు, యంత్రాలు, ఆర్గానిక్ రసాయనాలు, ఇనార్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్‌ను భారత్ దిగుమతి చేసుకుంటుంది. 2016-17లో భారతదేశానికి ఇజ్రాయెల్ 38వ పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచింది 2016-17లో ఈ రెండు దేశాల మధ్య జరిగిన వాణిజ్య విలువ 5.02 బిలియన్ డాలర్లు. 2012-13తో పోల్చితే వాణిజ్య విలువలో పెరుగుదల 18 శాతంగా నమోదైంది. 2016-17లో భారత్‌కు ఇజ్రాయెల్‌తో జరిగిన వాణిజ్యానికి సంబంధించి వాణిజ్య శేషంలో మిగులు 1.10 బిలియన్ డాలరు. 2016-17లో భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు ప్రధానంగా ఖనిజ ఇంధనాలు, చమురు ఎగుమతి అయ్యాయి. మొత్తం భారత ఎగుమతుల విలువలో ఖనిజ ఇంధనాలు, చమురు విలువ 2016-17లో 1.01 బిలియన్ డాలర్లుగా ఉంది. 2016-17లో ఇజ్రాయెల్ నుంచి భారత్ దిగుమతుల్లో నేచురల్/కల్చర్డ్ పెరల్స్, విలువైన రాళ్లు ప్రధానంగా నిలిచాయి. ద్వైపాక్షిక వాణిజ్యంలో డైమండ్స్ వాణిజ్యం 54 శాతంగా నమోదైంది. భారత్ నుంచి 40 మంది డైమండ్ డీలర్లు Ramat Ganలోని ఇజ్రాయెల్ డైమండ్ ఎక్స్ఛేంజ్‌లో కార్యాలయాలను ప్రారంభించారు.




వీరిలో కొంతమంది గత 30-40 ఏళ్లుగా ఇజ్రాయెల్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

### పెట్టుబడులు

- ప్రత్యక్ష పెట్టుబడులతోపాటు ఇజ్రాయెల్‌కు చెందిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అమెరికా, యూరప్, సింగపూర్ నుంచి భారత్‌లోకి ప్రవేశించాయి. భారత్‌లోని శక్తి, పునరుత్పాదక శక్తి, టెలికం, రియల్ ఎస్టేట్, వాటర్ టెక్నాలజీ రంగాల్లో ఇజ్రాయెల్ కంపెనీల పెట్టుబడులు పెరిగాయి. ఆయా కంపెనీలు భారత్‌లో ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటుచేయడంతోపాటు పరిశోధన -అభివృద్ధి(ఆర్ అండ్ డీ) కేంద్రాలను సైతం ఏర్పాటు చేశాయి. 2016-17 నాటికి భారత్‌లోని ఇజ్రాయెల్ కంపెనీల సంఖ్య 300కు పెరిగింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌లోనూ భారత్ పెట్టుబడులు పెరిగాయి.
- జైన్ ఇరిగేషన్ ఇజ్రాయెల్ డ్రిప్ ఇరిగేషన్‌ను కొనుగోలు చేసింది. సన్‌ఫార్మా, త్రివేణి ఇంజనీరింగ్‌లు తారా ఫార్మాస్యూటికల్స్‌లో వాటాలు దక్కించుకున్నాయి. 2005లో టీసీఎస్ ఇజ్రాయెల్‌లో కార్యకలాపాలు ప్రారంభించింది. 2007లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టెల్ అవివ్‌లో తన శాఖను ప్రారంభించింది. గత రెండేళ్లుగా ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా వంటి భారత ఐటీ కంపెనీలు ఇజ్రాయెల్‌లో పెట్టుబడులు పెట్టాయి.

### రక్షణ రంగం

- పలు కీలక కారణాల వల్ల భారత్, ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలుగా అవతరించాయి. ఆసియాలో తమ స్వశక్తిపై నిలబడగలిగే దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇజ్రాయెల్ మొగ్గుచూపింది.

భారత్ తన సాయుధ బలగాలను ఆధునీకరించడం ద్వారా తనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించే ప్రయత్నాలను ప్రారంభించింది. ఫలితంగా భారత్-ఇజ్రాయెల్ మధ్య రక్షణ రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పడింది. మిలటరీ టెక్నాలజీ బదిలీ, జిహాద్ పేరుతో జరిగే తీవ్రవాదానికి వ్యతిరేకంగా సమాచార మార్పిడి వంటి అంశాల్లో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం భారత్‌కు అవసరం. 2000 దశకంలో ఇజ్రాయెల్ నుంచి రక్షణ పరికరాల కొనుగోలుపై భారత్ 10 బిలియన్ డాలర్లకు పైగా వ్యయం చేసింది. గత 25 ఏళ్ల కాలంలో జెరుసలేం, న్యూఢిల్లీల మధ్య దౌత్య సంబంధాలు మెరుగవడంతో ఇజ్రాయెల్ మిలటరీ హార్డ్‌వేర్‌కు సంబంధించి భారత్ అతిపెద్ద కొనుగోలుదారుగా అవతరించింది.

- స్పేస్ ఆపరేషన్‌కు సంబంధించి 2002 నవంబర్‌లో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. తీవ్రవాదంపై పోరుకు అవసరమైన శిక్షణలో భాగంగా ఇజ్రాయెల్.. భారత మిలటరీ ఎయిర్ క్రాఫ్ట్‌కు రాడార్, సర్వైలెన్స్ సిస్టమ్‌తో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలను విక్రయించింది. 2011 నవంబర్‌లో భారత కోబ్రా కమాండో యూనిట్ ఇజ్రాయెల్ నుంచి 1000 యూనిట్ల X-95 అసాల్ట్ రైఫిల్స్‌ను కొనుగోలు చేసింది. అదే సంవత్సరంలో భారత్ నాలుగు అడ్వాన్స్‌డ్ ఇజ్రాయెలీ ఫాల్కన్ Airborne early Warning And Control (AWAC) సిస్టమ్స్ కొనుగోలుకు ఆర్డరిచ్చింది. ఇండియా, ఇజ్రాయెల్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఇండియన్-ఇజ్రాయెలీ బరాక్ ఎయిర్ అండ్ నేవల్ డిఫెన్స్‌ను 2014, నవంబర్ 10 ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ విజయవంతంగా పరీక్షించింది. భారత ప్రభుత్వం 2015లో 321 లాంచర్లు; 8,356 మిస్సైల్స్‌ను ఇజ్రాయెల్ మిలటరీ నుంచి కొనుగోలు చేసింది. మన దేశానికి చెందిన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ సహకారంతో అభివృద్ధి చేసిన బరాక్-8ను భారత్ 2016, జూన్ 30న విజయవంతంగా పరీక్షించింది. బరాక్-8ను నౌకాదళంతోపాటు భూభాగం నుంచి ప్రయోగించేలా రూపొందించారు. ఒడిశా లోని చాందీపూర్‌లోని ప్రయోగ పరీక్ష వేదిక నుంచి 2016, సెప్టెంబర్ 20న రెండోసారి బరాక్- 8 మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించారు. 2016, మార్చి 30న భారత్‌కు చెందిన రిలయన్స్ డిఫెన్స్, ఇజ్రాయెలీ సంస్థ రాఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య 10 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు భారత మిలటరీకి అవసరమైన ఎయిర్- టు-ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, మిస్సైల్ డిఫెన్స్ వ్యవస్థలను సంయుక్తంగా ఉత్పత్తి చేయనున్నాయి. దీంతో మధ్యప్రదేశ్‌లోని 3000 మంది భారతీయులకు ఉపాధి లభిస్తుందని అంచనా.

2017 ఫిబ్రవరిలో ఇండియన్ నేవీ.. ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ అండర్ వాటర్ హార్బర్ డిఫెన్స్ అండ్ సర్వైలెన్స్ సిస్టమ్‌ను ప్రారంభించింది. తద్వారా ముంబై నేవల్ హార్బర్‌లో నీటిపైన, నీటి కింద ఉండే ఇండియన్ నేవీ వాహనాల నిర్వహణ, భద్రత మెరుగుపడుతుంది. 2017, మే 11న ఇజ్రాయెల్ రూపొందించిన సర్ఫేస్-టు-ఎయిర్.. పైథాన్, డెర్బీ మిసైల్ సిస్టమ్‌ను ఇండియన్ మిలటరీ విజయవంతంగా పరీక్షించింది.

## భారత్-ఇజ్రాయెల్ మధ్య కుదిరిన ఒప్పందాలు

ఇజ్రాయెల్ అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్, భారత ప్రధాని నరేంద్రమోదీలు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను పెంపొందించేందుకు గల అవకాశాలపై ఇటీవల చర్చించారు. భారత ప్రధాని.. ఇజ్రాయెల్ పర్యటనలో రెండు దేశాల మధ్య ఏడు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఇందులో అంతరిక్షం, వ్యవసాయం, శాస్త్ర పరిశోధన రంగాలకు సంబంధించిన ఒప్పందాలు ఉన్నాయి. అవి..



1. ఇండియా-ఇజ్రాయెల్ ఇండస్ట్రియల్ రీసెర్చ్, డెవలప్‌మెంట్, టెక్నికల్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఇండియా), నేషనల్ టెక్నికల్ ఇన్నోవేషన్ అథారిటీ (ఇజ్రాయెల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ నిధికి వెచ్చించే రూ.260 కోట్లను రెండు దేశాలు సమానంగా భరిస్తాయి.
2. జల సంరక్షణ ఒప్పందంలో భాగంగా అతి తక్కువ నీటి వినియోగంతో మంచి ఫలితాలు సాధిస్తున్న ఇజ్రాయెల్.. జల సంరక్షణకు సంబంధించి భారత్‌కు సహకారం అందిస్తుంది.
3. యూపీ జల్ నిగమ్ (ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం), ఇజ్రాయెల్‌లోని నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎనర్జీ, నీటి వనరుల మంత్రిత్వ శాఖ భారత్‌లో నీటి ప్రయోజన సంస్కరణలకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి.
4. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచేందుకు 2018 నుంచి 2020 వరకు ఇజ్రాయెల్ భారతదేశానికి సహకారం అందిస్తుంది.
5. అటామిక్ క్లాక్స్ రూపకల్పనలో పరస్పర సహకారానికి ఒక ఒప్పందం కుదిరింది.
6. జీఈవో-ఎల్ఈవో ఆప్టికల్ లింకు విషయంలో సహకరించుకునేందుకు ఇస్రో-ఇజ్రాయెల్ స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరింది.
7. సూక్ష్మ ఉపగ్రహాలకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్ అభివృద్ధిలో సహకరించుకునే విషయంలో ఇస్రో-ఇజ్రాయెల్ స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరింది.

- ఇజ్రాయెల్ మొత్తం జనాభా 2017లో 87,20,040 కాగా ప్రపంచంలో జనాభా పరంగా 98వ స్థానాన్ని, విస్తీర్ణం పరంగా 149వ స్థానాన్ని పొందింది. స్థూల దేశీయోత్పత్తి (కొనుగోలు శక్తి సామ్యం)లో ప్రపంచంలో 54వ స్థానాన్ని తలసరి ఆదాయం (కొనుగోలు శక్తి సామ్యం)లో 34వ స్థానాన్ని పొందింది. 2015లో రుణ-జీడీపీ నిష్పత్తి 64.08 శాతం కాగా తలసరి రుణం 22,905 డాలర్లుగా నమోదైంది.



డా॥ తమ్మా కోటిరెడ్డి
ప్రొఫెసర్, ఐబీఎస్, హైదరాబాద్

# ఉపరాష్ట్రపతి అధికారాలు, విధులు..




### ఉపరాష్ట్రపతి

- ప్రస్తుత ఉపరాష్ట్రపతి హమిద్ అన్సారీ పదవీ కాలం ఈ నెల 10తో ముగియనుంది. అన్సారీ రెండుసార్లు (2007-12, 2012-17) ఉపరాష్ట్రపతిగా వ్యవహరించారు. నూతన ఉపరాష్ట్రపతిగా అధికార పక్షం అభ్యర్థి, తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడు ఎన్నికయ్యారు.
- రాజ్యాంగంలోని ఐదో భాగంలో 63వ ప్రకరణ నుంచి 71వ ప్రకరణ వరకు తొమ్మిది ప్రకరణల్లో భారత ఉపరాష్ట్రపతి గురించి వివరించారు.
- ఉపరాష్ట్రపతి దేశంలో రెండో సర్వోన్నత స్థానాన్ని కలిగి ఉంటారు. అంటే అధికార ప్రాధాన్యత క్రమంలో రాష్ట్రపతి తర్వాతి స్థానం ఉపరాష్ట్రపతిదే. భారత ఉపరాష్ట్రపతి పదవి అమెరికా ఉపాధ్యక్ష పదవిని పోలి ఉంటుంది.
- మన దేశంలో ఉపరాష్ట్రపతి పదవిని ఏర్పాటుచేయాలని హెచ్.వి.కామత్ రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించారు. మన రాజ్యాంగ రచయితలు.. ఉపరాష్ట్రపతి పదవి, అధికారాలకు సంబంధించిన విధివిధానాలను అమెరికా నుంచి స్వీకరించారు.
- **ఎన్నిక విధానం:** ఉపరాష్ట్రపతిని పరోక్షంగా ఎన్నుకుంటారు. ఎన్నికల గణంలో పార్లమెంటు ఉభయ సభల సభ్యులందరూ (ఎన్నికైన, నామినేటెడ్) ఉంటారు. ఈ ఎన్నిక నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఏక ఓటు బదిలీ సూత్రాన్ని అనుసరించి రహస్య బ్యాలెట్ విధానంలో జరుగుతుంది. దీన్ని భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది.
- ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా రొటేషన్ పద్ధతిలో ఒకసారి లోక్‌సభ సెక్రటరీ జనరల్, మరోసారి రాజ్యసభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు. నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికను ఉపరాష్ట్రపతి పదవీకాల పరిమితి ముగియక ముందే నిర్వహించాలి.
- గమనిక: 11వ రాజ్యాంగ సవరణ చట్టం (1961) అమల్లోకి రాకముందు ఉపరాష్ట్రపతి ఎన్నికలను పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో నిర్వహించేవారు.

### అర్హతలు

- భారతీయ పౌరుడై ఉండాలి.
- 35 ఏళ్లు నిండి ఉండాలి.
- రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు అవసరమైన అర్హతలుండాలి.
- కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ ఉద్యోగాల్లో లాభదాయక పదవుల్లో ఉండరాదు.
- గమనిక: రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్; కేంద్ర లేదా రాష్ట్ర మంత్రి.. లాభదాయక పదవులు కావు. అందువల్ల ఈ పదవుల్లో ఉన్నవారు ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేయొచ్చు. కానీ, ఆ వ్యక్తి విజయం సాధిస్తే పూర్వ పదవులు రద్దవుతాయి.
- ఎన్నికల గణంలోని 20 మంది సభ్యులు ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేసే వ్యక్తి నామినేషన్‌ను ప్రతిపాదించాలి. మరో 20 మంది అభ్యర్థి పేరును బలపరచాలి. పోటీ చేసే ప్రతి వ్యక్తి/అభ్యర్థి రూ.15,000 రిజర్వ్ బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలి.
- **ప్రమాణ స్వీకారం:** రాష్ట్రపతి/ఆయన నియమించిన మరో వ్యక్తి ఉపరాష్ట్రపతిగా ఎంపికైన అభ్యర్థితో పదవీ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఈ మేరకు రాజ్యాంగంలోని మూడో షెడ్యూల్‌ను అనుసరిస్తారు.
- 'రాజ్యాంగం పట్ల నిజమైన శ్రద్ధ, నిష్టతో కర్తవ్యాలను నిర్వహిస్తాను' అని ఉపరాష్ట్రపతి ప్రమాణం చేస్తారు.
- **పదవీ కాలం:** ఉపరాష్ట్రపతి.. బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఐదేళ్ల పాటు పదవిలో ఉంటారు.
- గమనిక: పదవీ కాలం పూర్తయినప్పటికీ నూతన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టే వరకు కొనసాగవచ్చు (67 సి ప్రకరణ ప్రకారం).

**తొలగింపు:** ఉపరాష్ట్రపతి తాను స్వయంగా సంతకం చేసిన రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి పంపి పదవి నుంచి వైదొలగవచ్చు.

- కనీసం 14 రోజుల ముందు నోటీసు ఇచ్చి ఒక తీర్మానాన్ని తొలుత రాజ్యసభలో ప్రవేశపెట్టాలి. అక్కడ ఆమోదం పొందిన తర్వాత లోక్‌సభ కూడా అంగీకరిస్తే ఉపరాష్ట్రపతిని రాష్ట్రపతి తొలగించవచ్చు.
- గమనిక: ఉపరాష్ట్రపతి తొలగింపు తీర్మానాన్ని ఆమోదించడానికి ఎలాంటి కాలపరిమితి లేదు. ఒకవేళ ఆ తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించకుంటే అది వీగిపోతుంది.
- తనను తొలగించే తీర్మానాన్ని రాజ్యసభ పరిశీలిస్తున్నప్పుడు ఉపరాష్ట్రపతి రాజ్యసభకు అధ్యక్షత వహించరాదు(92 (1) ప్రకరణ).
- ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా విధులు నిర్వహిస్తున్నప్పుడు అతణ్ని పదవి నుంచి తొలగించకూడదు.
- గతంలో ఏ ఉపరాష్ట్రపతినీ తొలగించలేదు.
- **జీతభత్యాలు:** రాజ్యాంగంలో ఉపరాష్ట్రపతి జీతభత్యాల గురించి ఎలాంటి ప్రస్తావనా లేదు. కానీ, ఇతను రాజ్యసభ చైర్మన్ హోదాలో వేతనం పొందుతారు. దీన్ని పార్లమెంటు చట్టం నిర్ణయిస్తుంది. 2008 వరకు ఉపరాష్ట్రపతి వేతనం రూ.40,000గా ఉండేది. ప్రస్తుతం రూ.1,25,000. దీంతోపాటు ఉచిత నివాసం, ప్రయాణ సౌకర్యాలు, వాహనం ఉంటాయి. ఉపరాష్ట్రపతి వేతనాన్ని భారత సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.
- గమనిక: ఉపరాష్ట్రపతి వేతనం లోక్‌సభ స్పీకర్ వేతనానికి సమానంగా ఉంటుంది. ఎందుకంటే ఉపరాష్ట్రపతి రాజ్యసభకు ఎక్స్‌అఫిషియో చైర్మన్‌గా వ్యవహరిస్తారు.
- ఇతను పదవిలో ఉండగా నష్టం కలిగేలా జీతభత్యాలు తగ్గించరాదు.
- ఉపరాష్ట్రపతికి పెన్షన్ సదుపాయం ఉంటుంది.
- ఉపరాష్ట్రపతి.. రాష్ట్రపతి విధులు నిర్వహించే సమయంలో ఇతనికి రాజ్యసభ ఎక్స్‌అఫిషియో చైర్మన్ హోదాలో వేతనం అందదు. రాష్ట్రపతి వేతనమే వస్తుంది.

### అధికారాలు, విధులు

1. రాజ్యసభకు ఎక్స్‌అఫిషియో చైర్మన్‌గా వ్యవహరించడం (89-1 ప్రకరణ). ఈ సమయంలో ఉప రాష్ట్రపతి ఆర్థిక బిల్లు విషయంలో తప్ప మిగిలిన సందర్భాల్లో లోక్‌సభ స్పీకర్ మాదిరిగా అధికారాలు కలిగి ఉంటాడు. ఈ సమయంలోనే ఈ పదవి అమెరికా ఉపాధ్యక్షుని పదవిని పోలి ఉంటుంది. ఎందుకంటే అతను కూడా ఎగువ సభ (సెనెట్)కు చైర్మన్‌గా వ్యవహరిస్తాడు.
   - గమనిక: రాజ్యసభ జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఉపరాష్ట్రపతి పేరిటే జరుగుతాయి.
   - ఉపరాష్ట్రపతి రాజ్యసభ సభ్యుడు కానందున బిల్లులపై ఓటు వేసే హక్కు ఉండదు.
   - అయితే ఏదైనా ఒక బిల్లు విషయంలో సమాన ఓట్లు వస్తే మాత్రం ఉపరాష్ట్రపతి నిర్ణయాత్మక (కాస్టింగ్) ఓటును వినియోగించవచ్చు.
2. **తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించడం:** రాజీనామా, మరణం, తొలగింపు, అనారోగ్యం తదితర కారణాల వల్ల రాష్ట్రపతి పదవి ఖాళీ అయితే ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా గరిష్టంగా ఆరు నెలలు వ్యవహరిస్తారు. ఈ లోపే కొత్త రాష్ట్రపతిని ఎన్నుకోవాలి.

- **ఉదాహరణలు:**

1. 1961లో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అనారోగ్యానికి గురికావడంతో నాటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా విధులు నిర్వహించారు.
2. 1969లో రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ పదవిలో ఉండగానే మరణించడంతో నాటి ఉపరాష్ట్రపతి వీవీ గిరి రాష్ట్రపతి విధులు నిర్వహించారు.
3. నీలం సంజీవరెడ్డి చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లడంతో హిదయతుల్లా రాష్ట్రపతిగా విధులు నిర్వహించారు.

- అలాగే రాజ్యాంగంలో పేర్కొనని కొన్ని విధులను ఆయా ప్రభుత్వాల ఇష్టానుసారం ఉపరాష్ట్రపతి నిర్వహిస్తారు.
- గమనిక: ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా విధులు నిర్వహించేటప్పుడు రాజ్యసభ సమావేశాలను డిప్యూటీ చైర్మన్ నిర్వహిస్తారు.
- అమెరికా ఉపాధ్యక్షుని మాదిరిగా మన ఉపరాష్ట్రపతి ఎగువ సభకు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కానీ, అమెరికాలో అధ్యక్ష పదవి ఖాళీ అయితే మిగిలిన కాలం ఆ దేశ ఉపాధ్యక్షుడు వాస్తవ అధ్యక్షునిగా కొనసాగుతాడు. కానీ మన దేశంలో ఉపరాష్ట్రపతి తాత్కాలికంగా మాత్రమే రాష్ట్రపతి విధులు నిర్వహిస్తారు.

### ముఖ్య ప్రకరణలు

- 63: భారత్‌కు ఒక ఉపరాష్ట్రపతి ఉంటారు.
- 64: ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్‌గా ఉండటం.
- 65: రాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంటే ఉపరాష్ట్రపతి.. రాష్ట్రపతి విధులు నిర్వహించడం.
- 66: ఉపరాష్ట్రపతి ఎన్నిక.
- 67: ఉపరాష్ట్రపతి పదవీ కాలం.
- 68: ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయితే ఆ పదవికి ఎన్నికైన అభ్యర్థి ఎంత కాలం పదవిలో కొనసాగాలి? - వాటి వివరాలు.
- 69: ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం.
- 70: ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్రపతి అధికార విధులు నిర్వహించడం.
- 71: ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన అంశాలు.

**ముఖ్యాంశాలు:**

- ప్రస్తుత ఉపరాష్ట్రపతి హమిద్ అన్సారీ 2007లో నజ్మాహెప్తుల్లాపై, 2012లో జస్వంత్‌సింగ్‌పై విజయం సాధించారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా చేసి ఉపరాష్ట్రపతి అయినవారు.. శంకర్‌దయాళ్ శర్మ, కృష్ణకాంత్.



పి.వెంకటనారాయణ
లెక్చరర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిపురం, ఖమ్మం.

## కాంపిటీటివ్ కౌన్సెలింగ్

**సివిల్స్ మెయిన్స్ జనరల్ స్టడీస్ పేపర్‌లోని సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలకు ఎలా సిద్ధమవాలి?**

*- ఎస్.అరుణ్, కాకినాడ.*

జీఎస్ పేపర్-3లో సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, జీవవైవిధ్యం, విపత్తు నిర్వహణ, మేధో సంపత్తి హక్కులు, భద్రత వంటి అంశాలున్నాయి. సిలబస్‌లోని అంశాలను క్షుణ్నంగా అర్థం చేసుకోవడంతో పాటు వాటి పరిధిని తెలుసుకోవాలి. గత ప్రశ్నపత్రాలను నిశితంగా పరిశీలించాలి.

- సమకాలీన, కాన్సెప్టుల ఆధారిత ప్రశ్నలు వస్తున్నాయి. అంతరిక్ష రంగానికి సంబంధించి పీఎస్ఎల్‌వీ ప్రాధాన్యత, మంగళ్‌యాన్, హబుల్ స్పేస్ టెలిస్కోప్, రొసెట్ట వంటి అంశాలపై దృష్టిసారించాలి.
- బయోటెక్నాలజీలో జన్యు ఎడిటింగ్, జన్యు థెరపీ, మూలకణాల పరిశోధన, చికిత్స, ఆర్గానిక్ ఫార్మింగ్, బయోరెమిడియేషన్, జన్యుమార్పిడి మొక్కలు, జంతువులు వంటి అంశాలు ముఖ్యమైనవి.
- రోబోటిక్స్‌లో మెడికల్ రోబోటిక్స్, రోబో



టిక్ సర్జరీ, రోబోటిక్స్ ఇంజనీరింగ్; నానో టెక్నాలజీలో భారత్ సాధించిన అభివృద్ధి, నానో మిషన్, క్వాంటం డాట్స్ అంశాలపై అవగాహన అవసరం.
- శీతోష్ణస్థితి మార్పు అంశంలో ఓషన్ అసిడిఫికేషన్, ఐఎన్‌డీసీ (Intended Nationally Determined Contributions), జీవ వైవిధ్యంలో బయోడైవర్సిటీ హాట్‌స్పాట్స్, వాటి పరిరక్షణ పద్ధతులు, టైగర్ సెన్సస్ విధానాల గురించి తెలుసుకోవాలి.
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డిజిటల్ ఇండియా ప్రయోజనాలు, ఈ-గవర్నెన్స్, భారత్‌లో ఈ-కామర్స్ అభివృద్ధి, పర్యావరణ నిర్వహణలో ఐటీ, బిగ్ డేటా ప్రాధాన్యం వంటి అంశాలు ముఖ్యమైనవి. సైబర్ ముప్పులు, భారత్ సైబర్ సెక్యూరిటీ విధానం అంశాలను కూడా అధ్యయనం చేయాలి.




# ఎథికల్ హ్యాకింగ్

కెరీర్ గైడెన్స్

**లేటెస్ట్ టెక్నాలజీ.. లైఫ్ స్టైల్‌నే కాదు వార్ స్టైల్‌నూ మార్చేసింది. యుద్ధం చేయాలంటే బాంబులేసి రక్తపాతం సృష్టించాలన్నది ఒకప్పటి మాట. కానీ ఇప్పుడు ఒక్క క్లిక్‌తో అగ్రరాజ్యాలను సైతం కూల్చేయొచ్చు. ఇందుకు అవసరమైన టూల్ హ్యాకింగ్..! ఈ పేరు వినిపిస్తే చాలు సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలు సైతం గజగజ వణికిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ప్రమాదాలను పసిగడుతూ వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడం కోసం పుట్టుకొచ్చిన సాంకేతిక పరిజ్ఞానమే ఎథికల్ హ్యాకింగ్...**

### ఎథికల్ హ్యాకింగ్..

ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్న నేటి తరుణంలో ప్రపంచ దేశాలను వణికిస్తున్న మహమ్మారి 'హ్యాకింగ్'. ఫోన్‌కాల్స్, ఈ–మెయిల్, ఎస్ఎంఎస్ వంటి నిత్యం వినియోగించే సాంకేతికతలోనూ అనేక మోసాలు చోటుచేసుకుంటున్నాయి. మనకు తెలియకుండానే మన కంప్యూటర్‌లోని సమాచారాన్ని అక్రమంగా తస్కరిస్తున్నారు. ఇలా చేయడాన్నే హ్యాకింగ్ అంటారు. ఇక ఎథికల్ హ్యాకింగ్ అంటే.. యజమాని అనుమతితో కంప్యూటర్‌లోకి ప్రవేశించి డేటాను నాశనం చేయడం. కంప్యూటర్ డేటా ఎంత సురక్షితంగా ఉంది? దానిలో ఎలాంటి లోపాలున్నాయి? వాటిని ఎలా సరిచేయాలి? అనే విషయాలను గుర్తుచేయడానికి ఎథికల్ హ్యాకర్లను నియమిస్తారు. అయితే వీళ్లు కంప్యూటర్‌లో ఉన్న కీలక సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి.

### అర్హతలు

ఇంటర్ అర్హతతో ఎథికల్ హ్యాకింగ్ సర్టిఫికెట్, డిప్లొమా, డిప్లొమా ఇన్ నెట్‌వర్క్ సెక్యూరిటీ కోర్సుల్లో చేరవచ్చు.

### నైపుణ్యాలు

- Basic Computer Knowledge
- Programming Languages (Java, C, C++, Perl, Python, Ruby)
- Web Applications (.Net, PHP, Vital)
- Opersting Systems (Windows, Linux)
- Network Devices (Switches, Routers, Firewalls)
- Basic Knowledge in IP Protocols (SMTP, ICMP, HTTP)
- Good Communication Skills

### జాబ్‌రోల్స్

- ప్రైవేటు సెక్టార్
- ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అనలిస్ట్
- ఎథికల్ హ్యాకర్
- సెక్యూరిటీ అనలిస్ట్
- సెక్యూరిటీ కన్సల్టెంట్
- ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజర్

### గవర్నమెంట్ సెక్టార్

- నెట్‌వర్క్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేటర్
- చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్
- అప్లికేషన్ సెక్యూరిటీ టెస్టర్
- చీఫ్ అప్లికేషన్ సెక్యూరిటీ ఆఫీసర్

### ఉద్యోగ వేదికలు

- ప్రభుత్వ రంగం
- ప్రైవేటు రంగం
- డిఫెన్స్ ఆర్గనైజేషన్స్
- ఐటీ సంస్థలు
- లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆర్గనైజేషన్స్
- బీపీఓలు
- ఫోరెన్సిక్ ఆర్గనైజేషన్స్
- బ్యాంకులు
- డిటెక్టివ్ కంపెనీస్
- ఫైనాన్స్ సంస్థలు
- ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్

### వేతనాలు



సరైన అర్హతలు, నైపుణ్యాలున్న ఎథికల్ హ్యాకర్స్‌కు ప్రారంభ వేతనం ఏడాదికి రూ.3 లక్షలు ఇవ్వడానికి సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. అనుభవం, పని తీరును ఆధారంగా ఏడాదికి రూ.30 లక్షలు ఆర్జిస్తున్న వారు కూడా ఉన్నారు.

### కొన్ని విద్యాసంస్థలు

**ఇండియన్ స్కూల్ ఆఫ్ ఎథికల్ హ్యాకింగ్**
- www.isoeh.com

**అరిజోనా ఇన్ఫోటెక్**
- www.arizonainfotech.com

**ఇన్‌స్పైర్ సైబర్ సెక్యూరిటీ**
- http://www.cybersecurityindia.in

**ప్రిస్టిన్ ఇన్ఫో సొల్యూషన్స్**
- http://www.pristineinfo.com

**ఇన్ఫీ సెక్**
- www.infysec.com

# మిలీనియల్స్.. కెరీర్ సవాళ్లు



**కార్పొరేట్ కొలువుల్లో యువత సతమతం**
**హెచ్‌బీఆర్ ఎసెండ్ సర్వేలో వెల్లడి**

జాబ్ స్కిల్స్

**ప్రతిష్టాత్మక హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో నడిచే హెచ్‌బీఆర్ ఎసెండ్.. ప్రముఖ ఆన్‌లైన్ లెర్నింగ్ సాధనంగా సుపరిచితం. జూలై 15న యూత్ స్కిల్ డే సందర్భంగా భారత్‌లో నేటితరం యువత(మిలీనియల్స్) కార్పొరేట్ ప్రపంచంలో కొలువులు-విధి నిర్వహణ పరంగా ఎదుర్కొంటున్న సవాళ్లపై సర్వే నిర్వహించింది. ఎన్నో కలలతో కార్పొరేట్ ప్రపంచంలో కాలు పెట్టిన యువత.. ఇటు నైపుణ్యాల పరంగా.. అటు ఆఫీస్ పరిస్థితుల్లో సవాళ్లు ఎదుర్కొంటూ తీవ్రమైన ఒత్తిడికి గురవుతోందని ఈ సర్వే వెల్లడించింది. ప్రధానంగా పని ఒత్తిడి, ఆఫీస్ పాలిటిక్స్‌లో ఇమడలేక.. కొనసాగలేక సతమతమవుతోందని తేలింది. ఈ నేపథ్యంలో పని ప్రదేశంలో మిలీనియల్స్‌కు ఎదురవుతున్న సవాళ్ల గురించి హెచ్‌బీఆర్ అసెండ్ సర్వేపై విశ్లేషణ..**

### పని ఒత్తిడి



హెచ్‌బీఆర్ అసెండ్ సర్వే ప్రకారం– నేటితరం యువత కార్పొరేట్ రంగంలో ఎదుర్కొంటున్న సవాళ్లలో ప్రధానమైంది.. పని ఒత్తిడి. ముఖ్యంగా 25 ఏళ్ల నుంచి 34 ఏళ్ల మధ్య వయసున్న వారికి ఈ సమస్య అధికంగా ఉంటోంది. పని ఒత్తిడి అధికమవడం వల్ల తమ నైపుణ్యాలను సమర్థంగా ప్రదర్శించే అవకాశం లభించడంలేదని యువత అభిప్రాయపడుతోంది. నాణేనికి మరోవైపు చూస్తే.. నేటి పోటీ ప్రపంచంలో 24×7 వర్క్ కల్చర్ సర్వసాధారణం. కాబట్టి ఒత్తిడికి గురవ్వాల్సిన అవసరం లేదనే వాదన సైతం వినిపిస్తోంది.

### స్ట్రెస్ మేనేజ్‌మెంట్:

పని ఒత్తిడి ఎదుర్కొంటున్న యువతకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్ (ఒత్తిడి నిర్వహణ) నైపుణ్యాలు చాలా అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. ఒడిదుడుకులు, అనిశ్చితి, సందిగ్ధత, క్లిష్టతతో కూడుకున్న కార్పొరేట్ ప్రపంచంలో రాణించాలంటే.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్ట్రెస్ మేనేజ్‌మెంట్ దిశగా కృషి చేయాల్సిన ఆవశ్యకత నెలకొంది.. అప్పుడే ఎలాంటి మార్పులనైనా, సందిగ్ధ పరిస్థితులనైనా సానుకూలంగా, సమర్థంగా ఎదుర్కొని విధి నిర్వహణలో దీటు రాణించే అవకాశం ఉంటుంది.

### సాఫ్ట్‌స్కిల్స్



మిలీనియల్స్‌కు కార్పొరేట్ ప్రపంచంలో మరో ప్రధాన సమస్య.. సాఫ్ట్‌స్కిల్స్. యువత విధుల నిర్వహణ పరంగా టెక్నికల్ స్కిల్స్‌ను అన్వయించడంలో ముందుంటోంది. కాని సహానుభూతి(ఎంపతీ) వంటి సాఫ్ట్‌స్కిల్స్ కోణంలో.. వాస్తవ పరిస్థితులకు, నైపుణ్యాల ప్రదర్శనకు మధ్య ఎంతో వ్యత్యాసం నెలకొంటోంది. మరోవైపు 13 శాతం మంది మాత్రమే ఎమోషనల్ ఇంటెలిజెన్స్(ఈక్యూ)ను కలిగి ఉంటున్నట్లు సర్వే అంచనా. క్లిష్టమైన పని వాతావరణాన్ని దీటుగా ఎదుర్కొని నిలబడటంలో ఈక్యూ దోహదపడుతుంది. అలాంటి కీలకమైన ఈక్యూ లోపించడంతో కెరీర్ పురోగతి కుంటుపడుతోంది. సహచర సిబ్బంది, ఇతర వ్యక్తులతో సంబంధాలు, మెప్పించి ఒప్పించేందుకు అవసరమైన స్కిల్స్ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ద్వారా లభిస్తాయని.. అవి లేకుండా కెరీర్ డెవలప్‌మెంట్ కోరుకోవడం కష్టమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### అనలిటికల్ థింకింగ్:

యువతకు విధి నిర్వహణ పరంగా మరో ముఖ్య సవాలు.. విశ్లేషణాత్మక దృక్పథం లోపిస్తుండటం. సబ్జెక్ట్ నాలెడ్జ్, కోర్ నైపుణ్యాలు ఉన్నప్పటికీ.. వాటిని విధుల పరంగా అన్వయించే అనలిటికల్ థింకింగ్‌లో మాత్రం మిలీనియల్స్ వెనుకంజలో ఉన్నట్లు సర్వే పేర్కొంది. హెచ్‌బీఆర్–అసెండ్ సర్వే ప్రకారం– 8.5 శాతం మంది మాత్రమే సమర్థమంతమైన అనలిటికల్ థింకింగ్ నైపుణ్యాలు కలిగి ఉన్నట్లు పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం ఏ రంగంలోనైనా క్లిష్టమైన పని వాతావరణం కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితిలో సంక్లిష్టమైన సమస్యలు ఎదురైనప్పుడు అనలిటికల్ థింకింగ్ ఉంటేనే సదరు సమస్యను శాస్త్రీయ పద్ధతుల్లో సులువుగా పరిష్కరించే సామర్థ్యం అలవడుతుంది. కానీ ఈ అనలిటికల్ థింకింగ్ విషయంలోనే యువత వెనుకంజలో ఉందని సర్వే పేర్కొంది.

### ఓర్పు అవసరం

నేటి పోటీ వాతావరణంలో యువతలో సహన శీలత లోపిస్తుండటం మరో ప్రధాన సమస్యగా సర్వే పేర్కొంది. కార్పొరేట్ ప్రపంచంలో సహనంతోనే సక్సెస్ లభిస్తుందనే ఆలోచన మిలీనియల్స్‌లో కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమైంది. కాబట్టి యువత అవలర్చుకోవాల్సిన మరో ముఖ్య లక్షణం.. ఓర్పు. విభిన్న నేపథ్యాలున్న వ్యక్తులతో ఇమిడిపోవడం వంటి విషయాల్లో ఓర్పు, సహనం కీలక లక్షణంగా మారుతోంది. కానీ యువత ఈ విషయాన్ని చాలా తేలిగ్గా తీసుకుంటోంది. దీనికి, కెరీర్ పురోగతికి ఎలాంటి సంబంధం లేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. కానీ కార్పొరేట్ వర్గాలు మాత్రం.. తమ కార్యకలాపాల నిర్వహణ పరంగా సిబ్బందిలో కోరుకుంటున్న పీపుల్ స్కిల్స్‌లో ఓర్పు, సహనం కూడా ప్రధానంగా నిలుస్తున్నాయి.

### ఆఫీస్ పాలిటిక్స్

నేటితరం యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో ముఖ్యమైనది.. ఆఫీస్‌పాలిటిక్స్. సర్వే ప్రకారం– ఆఫీస్ పాలిటిక్స్ పరంగా మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. 43.24శాతం మంది మహిళలు తాము ఆఫీస్ పాలిటిక్స్ బారిన పడుతున్నట్లు పేర్కొనడం గమనార్హం. ఇటు స్కిల్స్ లేమి, ఆఫీస్ పాలిటిక్స్‌తో యువత సతమతమవుతుంటే.. కంపెనీలు మాత్రం ఉద్యోగుల నుంచి మంచి పనితీరు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. వాస్తవానికి కంపెనీల ఉద్యోగుల్లో అధికశాతం మంది మిలీనియల్స్ ఉండటంతో.. ఈ యువ ఉద్యోగుల పనితీరు కంపెనీల భవిష్యత్‌పై విశేష ప్రభావం చూపుతోంది. దాంతో సంస్థలు వీరి పనితీరు, చేస్తున్న పొరపాట్లపై నిశితంగా దృష్టిపెడుతున్నాయి.

### 'స్కిల్స్ అండ్ ఛాలెంజెస్ ఫేస్డ్ బై మిలీనియల్స్ టు డే సర్వే' ముఖ్యాంశాలు

| | | | |
|---|---|---|---|
| 18-34 సర్వేకు ఎంచుకున్నవారి వయసు పరిధి | 1700 మొత్తం సర్వే చేసినవారి సంఖ్య | 18-24 ఏళ్లు 25-34 సర్వే కోసం వర్గీకరించిన వయసులు | 4.5% ఒప్పించే నైపుణ్యాలున్న వారు |
| 40.33% పని ఒత్తిడి అధికంగా ఉందని చెప్పినవారు | 39.17 కార్యాలయ రాజకీయాలను సవాలుగా చెప్పినవారు | 25-34 ఈ మధ్య వయసువారు పని ఒత్తిడి మరీ ఎక్కువగా ఉందని భావిస్తున్నారు; 13% ఎమోషనల్ ఇంటిలిజెన్స్ కలిగినవారు | 8.5% అనలిటికల్ థింకింగ్ కలిగినవారు |

### విధి నిర్వహణలో యువత సవాళ్లు.. ప్రాధాన్యతా క్రమంలో..



- పని ఒత్తిడి
- ఆఫీస్ పాలిటిక్స్
- ఎక్కువ సంఖ్యలో ఇంటర్నల్ మీటింగ్స్
- అస్పష్టమైన లేదా తరచుగా మారుతున్న జాబ్ రోల్స్
- ఆంక్షలతో కూడిన పని సంస్కృతి
- టీమ్‌తో ఇమడటంలో సమస్య
- అసంపూర్ణమైన శిక్షణ కార్యకలాపాలు

### కార్పొరేట్ జాబ్ కేక్ వాక్ అనుకోవద్దు

కార్పొరేట్ కొలువు లభించడం ఒక ఎత్తయితే.. ఆ ఉద్యోగంలో మనుగడ సాగించడం అత్యంత క్లిష్టమైన అంశం. కార్పొరేట్ కెరీర్లో ఎన్నో సవాళ్లు, సమస్యలు ఎదురవుతాయి. నేటి యువత కార్పొరేట్ కొలువు అనగానే వారికి లభించే సౌకర్యాల గురించే ఆలోచిస్తోంది. కొలువు లభిస్తే కెరీర్ అంతా కేక్ వాక్ అనే భావనలో ఉంటున్నారు. ఇది సరికాదు. ఎప్పటికప్పుడు వ్యక్తిగత, వృత్తిగత నైపుణ్యాలు పెంపొందించుకుంటూ ముందుకు సాగితేనే సుస్థిర కెరీర్ సాధ్యమవుతుంది. –సి.వి.రామ్‌మోహన్, జీఎం, విప్రో టెక్నాలజీస్

# నేపథ్యం.. పరిజ్ఞానం

## టీఎస్‌పీఎస్సీ గ్రూప్1 ఇంటర్వ్యూల్లో ప్రశ్నలు వీటిపైనే..



ఇంటర్వ్యూ ట్రెండ్స్

**తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) 2011 నోటిఫికేషన్ గ్రూప్-1 ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. జూలై 24న ప్రారంభమైన ఈ ఇంటర్వ్యూలు ఆగస్టు 10వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇప్పటికే ముఖాముఖి పూర్తి చేసుకున్న అభ్యర్థులు తాము ఎదుర్కొన్న కొన్ని ప్రశ్నలను 'సాక్షి'తో పంచుకున్నారు. ఇంటర్వ్యూలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి పరిణామాలపై ఎక్కువగా ప్రశ్నలు సంధిస్తున్నారు. మరీ ముఖ్యంగా అభ్యర్థి ప్రొఫైల్ ఆధారంగా బోర్డు సభ్యులు ప్రశ్నలు అడుగుతున్నారు. ఉదాహరణకు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తోన్న వారిని విద్యారంగానికి సంబంధించిన ప్రశ్నలు అడిగారు. ఇప్పటివరకు సాగిన ఇంటర్వ్యూల ప్రశ్నల సరళిని గమనిస్తే.. అభ్యర్థి నేపథ్యం, చేస్తున్న ఉద్యోగం, తెలంగాణ ప్రభుత్వ పథకాలు, కరెంట్ అఫైర్స్‌తో పాటు అంతర్జాతీయ అంశాలను సైతం అడిగినట్లు అర్థమవుతోంది. ఒక్కో అభ్యర్థికి కనిష్టంగా 15 నిమిషాలు, గరిష్టంగా 30 నిమిషాల వరకు ఇంటర్వ్యూ జరుగుతోంది. గ్రూప్స్ అభ్యర్థుల కోసం టీఎస్‌పీఎస్సీ గ్రూప్ 1 ఇంటర్వ్యూ ప్రశ్నల సరళి..**

■ టీచర్‌గా పనిచేస్తున్న అభ్యర్థికి..మీరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడానికి ఎలాంటి చర్యలు చేపడతారు? ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఎలాంటి ప్రణాళిక అమలు చేస్తారు? ప్రభుత్వ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్నవారిని వారి పిల్లలను ఏ స్కూల్లో చేర్పించారనే విషయాన్ని కూడా అడిగారు.

■ ఉపాధ్యాయుడిగా పనిచేస్తోన్న మరో అభ్యర్థిని విద్యారంగంపై ఎక్కువగా ప్రశ్నించారు. కొఠారి కమిషన్, విద్యాహక్కు చట్టం, విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రావాల్సిన అవసరం ఉంది. సమూల మార్పులకు సూచనలు? తెలంగాణ ప్రభుత్వం చెబుతోన్న కేజీ టు పీజీ ఉచిత విద్య గురించి ప్రశ్నించారు. కేజీ టు పీజీ అమలు ఎలా? కేజీ టు పీజీ ఉచిత విద్య అంటే ఏమిటి అనే ప్రశ్నలు అడిగారు.

■ లేబర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నవారిని కార్మిక చట్టాలపై.. పోలీసు శాఖలో పనిచేస్తున్నవారిని శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు..? లాఠీచార్జీ ఎప్పుడు చేస్తారు? 144 సెక్షన్ ఎప్పుడు విధిస్తారు? అని అడిగారు.

■ ఇంటర్వ్యూలో ఎక్కువగా దృష్టిసారిస్తున్న మరో అంశం.. భూ సేకరణ చట్టం. ఈ చట్టం విధివిధానాలు, దానికి సంబంధించిన సవరణల గురించి ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం – భూ సేకరణ ప్రాధాన్యత, రాష్ట్రంలో భూ సేకరణకు సంబంధించి ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలు, భూ సేకరణను వ్యతిరేకిస్తూ వార్తల్లో నిలిచిన కొన్ని సంఘటనలు, వాటిపై అభ్యర్థి అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు బోర్డు సభ్యులు ప్రయత్నించారు. ఒక వేళ మీరు ఆర్డీఓగా విధుల్లో ఉంటే భూ సేకరణను వ్యతిరేకిస్తోన్న ప్రజలను ఎలా మెప్పిస్తారు? అని అడిగారు.

■ మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ప్రభుత్వ పథకాల ప్రాముఖ్యం, వాటి ఉద్దేశం, ఆయా పథకాలకు ఎంత నిధులు అవసరం? వాటిని ప్రభుత్వం ఎలా సమకూర్చుకుంటోంది..? ఏయే సంస్థల నుంచి కావాల్సిన నిధులు తెచ్చుకుంటోంది..? ఆయా పథకాల అంచనా బడ్జెట్లు ఎంతెంత? మీకు బాగా నచ్చిన, నచ్చని రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఏమిటి? అందుకు కారణాలు ఏమిటి.? అని తెలుసుకునే ప్రయత్నం చేశారు.

■ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కృష్ణ–గోదావరి నదీ జల వివాదాలపై అభ్యర్థి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నలు అడిగారు. మరీ ముఖ్యంగా కృష్ణా నదిపైనే ఎక్కువ వివాదాలు రావడానికి కారణాలు ఏంటి అని అడిగారు?

■ మత్తు మందులపై ప్రశ్నలు ఎదురయ్యాయి. డ్రగ్స్ వినియోగం మన దగ్గర ఇప్పుడే కొత్తగా ఉందా? ఒకవేళ ముందు నుంచే ఉంటే ఇన్ని రోజులు లేనిది ఇప్పుడే ఎందుకు ప్రధానాంశంగా మారింది? ప్రపంచంలో ఏయే దేశాల్లో డ్రగ్స్ వినియోగం ఎక్కువగా ఉంది? డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే పరిణామాలు? ఫార్మసీ నేపథ్యం ఉన్న అభ్యర్థులను డ్రగ్స్‌కు సంబంధించిన పదజాలం, వాటి అబ్రివేషన్స్‌పైన ప్రశ్నలు అడిగారు.

■ జిల్లాల సమాచారంపై సభ్యులు ప్రశ్నలు సంధించారు. జిల్లాల్లో పర్యాటక ప్రాంతాలు, ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, జిల్లా విశిష్టతపై అభ్యర్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు.

■ భారత్–చైనా సరిహద్దు ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపైన ప్రశ్నించారు. చికెన్ నెక్, ట్రై జంక్షన్, డోక్లా పీఠభూమి వివాదాలపై ప్రశ్నలు అడిగినట్లు అభ్యర్థులు తెలిపారు.

■ జమ్ముకశ్మీర్‌లో ఈ మధ్య హింస బాగా పెరిగిపోతుంది. అక్కడ ప్రశాంత పరిస్థితులు నెలకొనాలంటే.. ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది? వంటి ప్రశ్నలు అడిగారు.

■ దేశంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం ఎక్కడ జరుగుతోంది? ఆ ఉద్యమం రావడానికి గల కారణాలు? అక్కడి భౌగోళిక, రాజకీయ పరిస్థితులు ఏమిటి? ఆ ప్రత్యేక ఉద్యమంపై మీ అభిప్రాయం ఏమిటి? అని ప్రశ్నించారు.

■ ఇంటర్వ్యూ మొత్తం అభ్యర్థుల ప్రొఫైల్ ఆధారంగా, సమకాలీన అంశాల మేళవింపుగా, ప్రభుత్వ పథకాలపై అవగాహనను పరిశీలించే విధంగా ఉంటున్నట్లు అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు. అభ్యర్థులు చెప్పే సమాధానాల ఆధారంగా ఎక్కువగా ఉప ప్రశ్నలు ఉంటున్నాయి. ఇంటర్వ్యూకు ఎంపికైనవారిలో చాలామంది ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లుగా తెలుస్తోంది. వీరు విధుల్లో భాగంగా చేసే పనులకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతున్నారు.

# బులెటిన్ బోర్డ్

### సీఈఈఆర్‌ఐలో 20 'సైంటిస్ట్' పోస్టులు



- **పోస్టుల పేరు-ఖాళీలు:** సైంటిస్ట్–16; సీనియర్ సైంటిస్ట్–2; ప్రిన్సిపల్ సైంటిస్ట్–2.
- **వేతనం:** సైంటిస్ట్ పోస్టులకు రూ.77,178; సీనియర్ సైంటిస్ట్‌కు–రూ.89,832; ప్రిన్సిపల్ సైంటిస్ట్‌కు–రూ.1,35,090.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులను అనుసరించి బీఈ/బీటెక్ + ఎంబీఏ/ ఎంఈ/ఎంటెక్/ఎంబీఏ/ఎంఎస్సీ. దీంతోపాటు నిబంధనల మేర ఉద్యోగానుభవం, సంబంధిత విభాగాల్లోని ప్రత్యేకాంశాలపై నైపుణ్యం.
- **వయోపరిమితి:** 2017 సెప్టెంబర్ 11 నాటికి సైంటిస్ట్ పోస్టులకు 32 ఏళ్లు, సీనియర్ సైంటిస్ట్–37 ఏళ్లు, ప్రిన్సిపల్ సైంటిస్ట్‌కు 45 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనలు అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఎగ్జామినేషన్/ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు ఫీజు:** రూ.100; ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ/మహిళ/సీఎస్ఐఆర్ ఉద్యోగులు/విదేశీ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు కాపీలు పంపాల్సిన చిరునామా:** కంట్రోలర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, సీఎస్ఐఆర్–సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పిలానీ–333031, రాజస్థాన్.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** సెప్టెంబర్ 11, 2017.
- **వెబ్‌సైట్:** www.ceeri.res.in

### జేఎన్‌టీబీజీఆర్‌ఐలో 46 పోస్టులు



- **ఖాళీలు:** జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(జేపీఎఫ్): బోటనీ–21; బయోటెక్నాలజీ/బయో ఇన్ఫర్మేటిక్స్–2, కెమిస్ట్రీ/బయోకెమిస్ట్రీ/అనలిటికల్ కెమిస్ట్రీ–4, మైక్రోబయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయోలజీ –2, జువాలజీ/వైల్డ్ లైఫ్ బయాలజీ–1; ప్రాజెక్ట్ అసిస్టెంట్ (పీఏ): బోటనీ/అగ్రికల్చర్/హార్టికల్చర్–13; కంప్యూటర్ అసిస్టెంట్(బోటనీ) –2; సిస్టం అడ్మినిస్ట్రేటర్–1.
- **విద్యార్హత:** జేపీఎఫ్‌కి ఫస్ట్ క్లాస్ పీజీ. పీఏకి ఫస్ట్ క్లాస్ బీఎస్సీ. కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ)కి ఫస్ట్ క్లాస్ బీఎస్సీతోపాటు పీజీడీసీఏ/డీసీఏ. సిస్టం అడ్మినిస్ట్రేటర్‌కి ఫస్ట్ క్లాస్ బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్). అన్ని పోస్టులకూ ఉద్యోగానుభవం ఉండాలి.
- **స్టైపెండ్:** జేపీఎఫ్‌కి రూ.22,000; పీఏ, కంప్యూటర్ అసిస్టెంట్‌కి రూ.19,000; సిస్టం అడ్మినిస్ట్రేటర్‌కి రూ.25,000.
- **వయసు:** 2017 జనవరి 1 నాటికి 36 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత నమూనాలో దరఖాస్తు పూర్తిచేసి; విద్యార్హత తదితర ధ్రువీకరణ పత్రాల నకళ్లను జతచేసి ఇంటర్వ్యూ రోజు ఇవ్వాలి.
- **ఇంటర్వ్యూ తేదీలు:** ఆగస్టు 22, 23, 24.
- **వెబ్‌సైట్:** www.jntbgri.res.in

# పల్లెకు వైద్యం... ఎంతటి దైన్యం

- గ్రామీణ ప్రాంతాల్లో వైద్యానికి వెళ్లేందుకు వైద్యులు ససేమిరా
- పీజీ పూర్తిచేసి పట్టణాల్లో స్థిరపడేందుకే మొగ్గు
- ప్రభుత్వ సర్వీసులోకి వద్దామన్నా నియామకాల్లేని పరిస్థితి
- వైద్యులతోపాటు నర్సులు, పారా మెడికల్ సిబ్బంది భర్తీ లేదు



సాక్షి, అమరావతి

పల్లెలకు వెళ్లి వైద్యం చేయడానికి వైద్యులు ముందుకు రావడంలేదు. పీజీ కోర్సు పూర్తిచేసి పట్టణాలు, నగరాలకు వెళ్లిపోవడాన్ని ఎక్కువమంది డాక్టర్లు భావిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం చేసే దిక్కు కరువైంది. ఉన్న కొద్ది మంది వైద్యులు కూడా రెండు మూడు గంటలు పనిచేసి మధ్యాహ్నానికి నివాస ప్రాంతాలకు వెళ్లిపోతుండడంతో పల్లెలు అనారోగ్యంతో మూలుగుతున్నాయి. కాస్తంత పెద్ద జబ్బు చేస్తే గ్రామాల్లో పేద రోగులు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో పల్లెల్లో జ్వరాలు తీవ్రమయ్యాయి. దీంతో అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు లేకపోవడంతో రోగులు విధిలేని పరిస్థితుల్లో ఆర్‌ఎంపీలను ఆశ్రయిస్తున్నారు.

**నియామకాలు లేకపోవడంతో భారీగా ఖాళీలు**

ఓ పక్క వైద్యుల తీరు ఇలా ఉంటే.. మరోవైపు నియామకాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. విభజన అనంతరం రాష్ట్రంలో 1050 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. జాతీయ ఆరోగ్య మిషన్ సహకారంతో ఆ తర్వాత మరో వంద పీహెచ్‌సీల వరకు పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1150 పీహెచ్‌సీలు ఉండగా అందులో 430కి పైగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు లేరు. వీటిలో సేవలు చూసే పరిస్థితి కూడా లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి లేదా బోధనాసుపత్రులకు వెళ్లాలంటే కనిష్ఠంగా 40 కిలోమీటర్లు పైగా వెళ్లాల్సి ఉంటోంది. దీంతో రోగులు అంత దూరం వెళ్లలేక బాధను దిగమింగుకుంటున్నారు. తాజాగా.. 138 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఎంబీబీఎస్ వైద్యులు పీజీ పూర్తిచేసి జిల్లా, ఏరియా ఆస్పత్రులకు వెళ్లారు. ఇప్పుడు ఆ పోస్టులు కూడా ఖాళీ అయ్యాయి.

**మూడు పోస్టులకు 500 మంది దరఖాస్తులు**

ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగ పరిస్థితి ఎలా ఉందో ఈ ఒక్క ఉదాహరణ చెబుతుంది... విజయవాడలోని వైద్యవిద్యా సంచాలకుల (డీఎంఈ) కార్యాలయంలో మూడు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తే 500 పైచిలుకు దరఖాస్తులొచ్చాయి. ఇంతమంది రావడంతో నియామకాలే నిలిపివేశారు. పైగా దరఖాస్తుదారుల్లో మెజారిటీ ఎంటెక్, ఎంసీఏ, బీటెక్, బీఎస్సీ అభ్యర్థులుండటం ఆశ్చర్యపరిచింది.

రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్‌సీల్లో ఖాళీలు ఇలా...

| కేడర్ | మంజూరైన పోస్టులు | రెగ్యులర్ పోస్టులు | కాంట్రాక్టు పోస్టులు | ఖాళీలు మొత్తం |
|---|---|---|---|---|
| సివిల్ అసిస్టెంట్లు | 2207 | 1559 | 214 | 434 |
| స్టాఫ్ నర్సులు | 4935 | 3725 | -- | 1210 |
| ఎంపీహెచ్‌ఏ (మేల్) | 4973 | 789 | 2503 | 1681 |
| ఎంపీహెచ్‌ఏ (ఫీమేల్) | 6701 | 4683 | 346 | 1672 |
| ల్యాబ్ టెక్నీషియన్లు | 1011 | 548 | 210 | 253 |
| ఫార్మసిస్టులు | 1145 | 688 | 216 | 241 |

**నర్సులూ లేరు**

వైద్యసేవల పరిస్థితి మరింత దిగజారడానికి నర్సుల కొరత కూడా ఓ ప్రధాన కారణం. కనీసం కాంట్రాక్టు పద్ధతిలో కూడా నియమించుకునే పరిస్థితిలేదు. నర్సులతోపాటు ఫార్మసిస్టులు లేరు, ల్యాబ్ టెక్నీషియన్లు లేరు, ఎంపీహెచ్‌ఏలు లేరు.. ఇలా ప్రతి విభాగంలోనూ సిబ్బంది కొరత స్పష్టంగా కనిపిస్తోంది. గత మూడేళ్లుగా రాష్ట్రంలో పారా మెడికల్, నర్సింగ్ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థుల సంఖ్య లక్షలకు చేరింది. ఇంతమంది అభ్యర్థులు అందుబాటులో ఉన్నప్పటికీ ఈ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. కాంట్రాక్టు పద్ధతిలోనైనా భర్తీ చేస్తారేమోనని వీరంతా నిరీక్షిస్తున్నారు.

**1150** రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

**430** వైద్యులు లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

## వైఎస్ జగన్‌కు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ధన్యవాదాలు



రామకృష్ణ

సాక్షి ప్రతినిధి, చెన్నై: అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని నంద్యాల బహిరంగ సభలో ప్రకటించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు అనేకసార్లు విజ్ఞప్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైశ్యుల్లో బీదవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలే ఆదుకోవాలనే తమ ఆక్రందనకు అందరికంటే ముందుగా స్పందించిన జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలని అన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన శ్రీవారి పవిత్రోత్సవాలు



స్నపన తిరుమంజనంలో ఉత్సవమూర్తులు

సాక్షి, తిరుమల: తిరుమల ఆలయంలో శనివారం శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాలు పూర్ణాహుతితో వేడుకగా ముగిశాయి. మూడో రోజు కూడా శ్రీదేవి, భూదేవి సమేతుడైన మలయప్పస్వామికి అభిషేకం (స్నపన తిరుమంజనం), నైవేద్య, హారతులు సమర్పించారు. ఉత్సవమూర్తులను సాయంత్రం ఆలయ వీధుల్లో ఊరేగించారు. రాత్రి 9 గంటలకు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి, స్వామివారి పవిత్రోత్సవాలను ఘనంగా ముగించారు.

**రేపు శ్రీవారి ఆలయం మూత..**

చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం సాయంత్రం 4.30 నుంచి 8వ తేదీ వేకువజాము 2 గంటల వరకు తిరుమల ఆలయం మూసివేయనున్నారు. అనంతరం శుద్ధి, పుణ్యాహవచనం, ఇతర వైదిక కార్యక్రమాల తర్వాత రోజువారి పూజలు, సేవలు నిర్వహిస్తారు. ఉదయం 7 గంటల నుంచి సర్వదర్శనం భక్తులను అనుమతిస్తారు. గ్రహణ సమయంలో తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ నిత్యాన్న ప్రసాద సముదాయాన్ని కూడా మూసివేయనున్నారు.

## సోమిరెడ్డి,లోకేశ్‌లపై పోలీసులకు ఫిర్యాదు



మంత్రులపై ఫిర్యాదు చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్ తదితరులు

చీపురుపల్లి: సీఎం చంద్రబాబుపై కుట్రకు ప్రేరేపించేలా మంత్రులు సోమిరెడ్డి, లోకేశ్ మాట్లాడుతున్నారని వైఎస్సార్ సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం చీపురుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ వ్యాఖ్యలను మంత్రులు సోమిరెడ్డి, లోకేశ్ వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వారి మాటలు చూస్తుంటే చంద్రబాబుపై కుట్రకు ప్రేరేపిస్తున్నట్లుగా ఉందన్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, నాయకులు ఇప్పిలి అనంతం, అధికార్ల శ్రీనుబాబు, చందక గురునాయుడు, కంది పాపినాయుడు, ఇప్పిలి తిరుమల, ఐ.సతీష్, రేవల్ల సత్తిబాబు తదితరలు ఉన్నారు.

## రేపు బెజవాడలో జాతీయ చేనేత దినోత్సవం

విజయవాడ: విజయవాడలో ఈ నెల 7న జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేసినట్లు చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ కమిషనర్ ఐ.శ్రీనివాస శ్రీనరేష్ చెప్పారు. శనివారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. యువతను చేనేత వస్త్రాల వైపు ఆకర్షితులను చేసేందుకు ప్రధాని నరేంద్రమోదీ మూడేళ్ల క్రితం ఆగస్టు 7న చేనేత దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 7 గంటలకు విజయవాడలోని స్వరాజ్యమైదానం నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు హ్యాండ్‌లూం వాక్ ఏర్పాటు చేశామన్నారు. ఈ వాక్‌లో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చేనేత వృత్తులలో ఉన్న వారు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరవనున్నారని తెలిపారు.

## 7 నుంచి మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

సాక్షి, అమరావతి: ఈ నెల 7వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్టు మున్సిపల్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. విజయవాడ ధర్నా చౌక్‌లో 7వ తేదీ నుంచి 22 వరకు ఈ దీక్షలు చేపడతామని పేర్కొంది. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత, సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు సమాన పనికి సమాన వేతనం, పర్మినెంట్ వారికి హెల్త్‌కార్డులు తదితర డిమాండ్లతో దీక్షలు చేపడుతున్నట్టు జేఏసీ పేర్కొంది.

## 19 నుంచి హజ్ యాత్ర

సాక్షి, అమరావతి: హజ్ యాత్రికులు ఈ నెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి సౌదీ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాల్లో బయలుదేరాల్సి ఉంటుందని రాష్ట్ర హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండీ లియాఖత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 5 విమానాల్లో 2,716 మంది హజ్ యాత్రికులు జెద్దా వెళ్తారన్నారు. మరో 58 మంది పేర్లు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నప్పటికీ వాళ్లు కూడా వెళ్లడానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు.

## అంగట్లో నకిలీ సర్టిఫికెట్లు

**వివిధ డిగ్రీల సర్టిఫికెట్లు అంగట్లో ఆటవస్తువుల్లా దొరుకున్నాయి. అక్రమార్కులు దర్జాగా డబ్బులు వెదజల్లి సర్టిఫికెట్లను కొనుక్కుంటున్నారు. అసలుకు ఏమాత్రం తీసిపోని విధంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) పేరుతో ఉన్న నకిలీ సర్టిఫికెట్లు పలుమార్లు వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. దీంతో ఏఎన్‌యూ ప్రతిష్ట మసగబారుతోంది.**

ఏఎన్‌యూ (గుంటూరు): ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) అధికారికంగా తయారుచేయిస్తున్న సర్టిఫికెట్లకు దీటుగా నకిలీ సర్టిఫికెట్ల తయారీ గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోంది. పెద్దగా చదువుకోని వారికి, ఉద్యోగాల్లో ఉండి పదోన్నతులు పొందాలనుకునే వారికి సులభంగా ఏఎన్‌యూ పేరుతో ఉన్న మార్కుల జాబితాలు, ప్రొవిజినల్ సర్టిఫికెట్లు దొరుకుతున్నాయి. ఆర్ట్స్ కోర్సులకైతే ఒక రేటు, సైన్స్, బీటెక్ కోర్సులకైతే మరో రేటు, రీసెర్చ్ కోర్సులకై తే ఇంకో రేటు కట్టిమరీ విక్రయిస్తున్నట్లు సమాచారం. బీటెక్ సర్టిఫికెట్‌కు తాను రెండు లక్షల రూపాయలు చెల్లించానని కొద్ది రోజుల కిందట ఏఎన్‌యూ పేరుతో నకిలీ బీటెక్ సర్టిఫికెట్ పొందిన విద్యార్థి ప్రాథమిక విచారణలో వెల్లడించినట్లు జరుగుతున్న ప్రచారమే దీనికి నిదర్శనం.

**ఐదేళ్లుగా అదే వరస**

ఏఎన్‌యూ పేరుతో నకిలీ సర్టిఫికెట్ల వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. గత ఐదేళ్లలో వెలుగులోకి వచ్చిన పలు నకిలీ సర్టిఫికెట్లే దీనికి నిదర్శనం. నకిలీ ప్రొవిజనల్ జారీఅయిన ఘటన 2014లో కలకలం సృష్టించింది. పి.భాగ్యలక్ష్మి అనే విద్యార్థినికి సంబంధించిన బీఏ కోర్సు ప్రొవిజనల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఏలూరు పోలీసులు అప్పట్లో ఏఎన్‌యూకి వచ్చి విచారించారు. అది నకిలీదని ఏఎన్‌యూ అధికారులు నిర్ధారించారు. ఆ సర్టిఫికెట్ 2011 జూన్ ఆరో తేదీన జారీచేసినట్లు ఉంది. దానిపై ఏసీఈ (అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్) సంతకం వద్ద వాసా మాణిక్యాలరావు పేరుతో సంతకం చేసి ఉంది. కానీ ఆ సమయంలో ఏసీఈగా మాణిక్యాలరావు బాధ్యతలు నిర్వర్తించకపోవడం, ఏఎన్‌యూ జారీచేసే ప్రొవిజనల్ సర్టిఫికెట్ కంటే ఆ విద్యార్థినికి సంబంధించిన సర్టిఫికెట్ పరిమాణం చిన్నదిగా ఉండటం గమనార్హం.



ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని పరీక్షా భవన్

**పీహెచ్‌డీ చేయకుండానే..**

అదే ఏడాది ఏఎన్‌యూ పేరుతో పీహెచ్‌డీ సర్టిఫికెట్ బయటకు రావటం చర్చనీయాంశంగా మారింది. ఓ ప్రైవేటు సంస్థలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీధర్ అనే వ్యక్తి ఆ సంస్థకు సమర్పించిన సర్టిఫికెట్లు సరైనవో కావో నిర్ధారించాలని యూనివర్సిటీని జెన్యూనిటీ అడగ్గా అవి నకిలీవని యూనివర్సిటీ రీసెర్చ్ సెల్ అధికారులు అప్పట్లో తేల్చారు. ఏఎన్‌యూ నుంచి 2012లో మ్యాథమెటిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా పొందానని అతను సమర్పించగా అతను ఏఎన్‌యూ పరిధిలో ఎక్కడా పీహెచ్‌డీ చేయలేదని, అతని వివరాలు తమ రికార్డుల్లో లేవని ఏఎన్‌యూ అధికారులు స్పష్టంచేశారు. పీహెచ్‌డీతోపాటు అతను సమర్పించిన ఏఎన్‌యూ పేరుతో ఉన్న ఎంఫిల్ అడ్మిషన్ కార్డు కూడా నకిలీదని అప్పట్లో అధికారులు తెలిపారు. వీటితో పాటు ఏఎన్‌యూ పేరుతో బీటెక్ తదితర కోర్సులకు సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లు అప్పట్లో వెలుగులోకి రాగా వాటిపై విజయవాడ నగరంలో పోలీసుకేసు కూడా నమోదైంది. ఏఎన్‌యూ ఉద్యోగులు, బయటి బ్రోకర్లు, ఏఎన్‌యూకి సర్టిఫికెట్లు ముద్రించే సంస్థకు చెందిన కొందరు ఉద్యోగులను అప్పట్లో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు కూడా. ఇవన్నీ వెలుగులోకి వచ్చిన నకిలీ సర్టిఫికెట్ల ఘటనలే. అయితే వెలుగులోకి రాని సర్టిఫికెట్లు చాలా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. జెన్యూనిటీ కోసం ఏఎన్‌యూకి వస్తున్న సర్టిఫికెట్లలో కుప్పలుతెప్పలుగా నకిలీ సర్టిఫికెట్లు వస్తున్నట్లు సమాచారం. సంబంధిత అధికారులు గుట్టుచప్పుడు కాకుండా అవి నకిలీవని తేల్చి సమాధానమిచ్చి పంపుతున్నారు.

**స్పందించని యూనివర్సిటీ**

ఏఎన్‌యూ పేరుతో నకిలీ సర్టిఫికెట్లు వస్తున్నాయని గుర్తించినా ఏఎన్‌యూ స్పందించకపోవడంపై విమర్శలొస్తున్నాయి. వరుస నకిలీ సర్టిఫికెట్లతో యూనివర్సిటీ ప్రతిష్ట మసకబారుతుండగా వాటిని అరికట్టేందుకు ఏఎన్‌యూ అధికారులు చర్యలు తీసుకోకపోవటం విచారకరం. 2014లో వెలుగులోకి వచ్చిన నకిలీ పీహెచ్‌డీ సర్టిఫికెట్ వ్యవహారంపై అప్పటి ఉన్నతాధికారులు స్పందిస్తూ నకిలీదని నిర్ధారించటమే తమ పని అని, వాటిపై ఉద్యోగాలిచ్చిన సంస్థలే చర్యలు తీసుకోవాలనటం విశేషం. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్నిసార్లు పోలీసు కేసులు పెడుతున్నా.. ఆ తర్వాత నకిలీ రాకెట్‌ను అరికట్టేందుకు యూనివర్సిటీ పోలీస్‌శాఖ చర్యలు చేపట్టడం లేదనే విమర్శలూ ఉన్నాయి. ఈ నకిలీల వెనుక ఏఎన్‌యూకి సంబంధించిన వారెవరైనా ఉన్నారా, బయటి వ్యక్తులే దీనిని నడిపిస్తున్నారా.. అనేది నిగ్గుతేల్చి చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

## ఆందోళనలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

- జూలై 31తో ముగిసిన కాంట్రాక్టు కాలపరిమితి..
- ఇప్పటికీ రాని కొనసాగింపు ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పనిచేస్తున్న 35 వేల మందికి పైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కాలపరిమితి ముగిసింది. 2016 నవంబర్‌లో పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వగా, 2017 జూలై 31తో వారికిచ్చిన కాంట్రాక్టు కాలం ముగిసింది. అయినప్పటికీ ఇంతవరకూ రాష్ట్ర సర్కారు వారికి కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వలేదు. వాస్తవానికి గడువు ముగిసేనాటికి 2, 3 రోజుల ముందే కొనసాగింపు ఉత్తర్వులివ్వాల్సి ఉంది. 2014కు ముందు కాంట్రాక్టు ఉద్యోగులకు ఏడాదికొకసారి.. అంటే 12 నెలలపాటు పని చేసేందుకు ఉత్తర్వులిచ్చేవారు. టీడీపీ అధికారంలోకొచ్చాక గతంలో ఏడాది కాలపరిమితిని 6 మాసాలకు, రెండు దఫాలు 3 మాసాలకు కూడా తగ్గిస్తూ ఉత్తర్వులిచ్చిన సందర్భాలున్నాయి. దానిపై కాంట్రాక్టు ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం మళ్లీ ఏడాదిపాటు కాలపరిమితి ఉత్తర్వులిచ్చింది. తాజా పరిణామాల నేపథ్యంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్నే 30 ఏళ్లకు మించి సర్వీసు లేకుండా చేయడం, 50 ఏళ్ల వయసు నిండితే బలవంతంగా ఉద్యోగం నుంచి పంపించడం వంటి చర్యలకు సర్కారు సిద్ధమవడంతో తమ ఉద్యోగాలు ఏమవుతాయోనని భయపడుతున్నారు.

**పెంచిన వేతనాలు ఇప్పటికీ రాలేదు:** ఇదిలా ఉంటే.. కాంట్రాక్టు ఉద్యోగులకు పెంచిన వేతనాలు ఇప్పటికీ రాకపోవడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులకు 2017 ఏప్రిల్ 1 నుంచి 50 శాతం వేతనాలు పెంచుతున్నట్టు రాష్ట్ర సర్కారు ప్రకటించింది. జీవో జారీచేసి 2 మాసాలు గడిచినా ఏ ఒక్క ఉద్యోగికీ పెంచిన వేతనం రాలేదు. వీరి వేతన పెంపు ఫైలు పలుశాఖల మధ్య చక్కర్లు కొడుతున్నట్టు చెబుతున్నారు. దీంతో కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పెంచిన వేతనాలు తక్షణమే ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## వెటర్నరీ వర్సిటీలో కాంట్రాక్ట్ సిబ్బంది వెతలు

- అర్హులైన వారిని క్రమబద్ధీకరించాలని హైకోర్టు ఆదేశించినా పట్టించుకోని వైనం
- లంచాలు గుంజడానికే జాప్యం చేస్తున్నారని సిబ్బంది మండిపాటు

సాక్షి, అమరావతి: హైకోర్టు ఆదేశించినా వెటర్నరీ వర్సిటీలోని కాంట్రాక్ట్ సిబ్బంది వెతలు తీరడం లేదు. అర్హులైన వారిని పర్మినెంట్ చేసి వేతన సవరణ సంఘం సిఫార్సులను అమలు చేయాలని చెప్పినా వర్సిటీలోని కొందరు కీలక వ్యక్తులు మోకాలడ్డుతున్నారు. ఫలితంగా దాదాపు 90 మంది కాంట్రాక్ట్ సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వస్తోంది. 1993 నవంబర్‌లో వీరిని కాంట్రాక్ట్ పద్ధతిపై శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ నియమించుకుంది. వీరిలో ఎక్కువ మంది ఎలాంటి అంతరాయం లేకుండా వర్సిటీకి సేవలందిస్తున్నారు. ఈనేపథ్యంలో తమకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ సిబ్బంది మూడేళ్ల కిందట హైకోర్టులో కేసు వేశారు. దీనిపై కోర్టు ఇటీవల తీర్పునిస్తూ 2006 నాటికి పదేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉంటే వారందర్నీ క్రమబద్ధీకరించాలని, ఆ తర్వాత వచ్చిన వేతన సవరణ సంఘాల సిఫార్సుల ప్రకారం టీఏలు, డీఏలు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చింది.

**లంచాల కోసం బేరసారాలు:** కోర్టు ఉత్తర్వులు అమలు చేయకుండా వర్సిటీ ఉన్నతాధికారులు కొర్రీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని టైమ్ స్కేల్ ఉద్యోగుల కేంద్ర సంఘం ఆరోపించింది. కోర్టు ఉత్తర్వులను 3 నెలల్లోగా అమలు చేయాల్సి ఉంది. దీనికి వైస్ ఛాన్సలర్ సుముఖంగా ఉన్నా కొందరు అధికారుల సూచన మేరకు ఈ వ్యవహారం తిరిగి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వద్దకు చేరింది. వాస్తవానికి ప్రతివాదుల్లో ప్రభుత్వం కూడా ఒకటి. అయినప్పటికీ మళ్లీ ప్రభుత్వ పరిశీలన కోసం పంపడాన్ని ఉద్యోగులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. వర్సిటీలోని కొందరు ఉన్నతాధికారులు తమ నుంచి లంచాలు గుంజడానికే జాప్యం చేస్తున్నారని, కొందరు వ్యక్తులు ఇప్పటికే తమతో బేరసారాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## తమిళనాట ఉద్యోగుల పోరు



చెన్నైలో సచివాలయం ముట్టడికి తరలివచ్చిన టీచర్లు, ఉద్యోగులు

సాక్షి, చెన్నై: డిమాండ్ల సాధన లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు శనివారం తమిళనాడు సచివాలయం ముట్టడికి యత్నించారు. అయితే ఆందోళనకారుల్ని పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టుచేశారు. తమిళనాడులో అన్ని విభాగాల్లోని ఉద్యోగ, కార్మిక సంఘాలన్నీ ఇటీవల ఏకం అయ్యాయి. ఎనిమిదో వేతన కమిషన్ అమలు, పాత పెన్షన్ విధానం తదితర డిమాండ్లను ఎత్తి చూపుతూ ఆందోళనబాట పట్టారు. శనివారం చలో సచివాలయం నినాదంతో రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ఉద్యోగ, ఉపాధ్యాయులు చెన్నై వైపుగా తరలివచ్చారు. రైళ్లు, బస్సుల్లో వచ్చిన వారిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు వలయాన్ని ఛేదించి వేలాది మంది సచివాలయానికి కూతవేటు దూరంలోని చేపాక్కం అతిథి గృహాల వద్ద బైఠాయించి, తమ డిమాండ్లను పరిష్కారించాలని నినదించారు. నెల రోజుల పాటుగా ప్రభుత్వానికి గడువు ఇస్తూ, అప్పటిలోపు పరిష్కరించని పక్షంలో సమ్మె సైరన్ మోగించాల్సి ఉంటుందని ఈసందర్భంగా సంఘాల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## 'ఫాతిమా' కేసులో సుప్రీంకోర్టుకు ప్రభుత్వం

**మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి**



సాక్షి, న్యూఢిల్లీ: కడప ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థుల అడ్మిషన్ల విషయంలో సుప్రీం కోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన ఏపీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున వేసే పిటిషన్‌లో విద్యార్థులను కూడా ఒక పార్టీగా చేర్చుతామన్నారు. విద్యార్థుల న్యాయవాదికి అయ్యే ఖర్చును కాలేజీ యాజమాన్యం భరిస్తుందని తెలిపారు. ఫాతిమా కాలేజీకి అనుమతిచ్చే విషయంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సానుకూలంగా ఉందని, సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలు ఎలా ఉన్నా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎంసీఐ హామీ ఇచ్చినట్టు కామినేని తెలిపారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకుంటామని కాలేజీ యాజమాన్యం ప్రకటించింది. కాగా, అడ్మిషన్లు కోల్పోయిన తమను ఇతర కాలేజీల్లో రీలొకేట్ చేయాల్సిందేనని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. సగం మందికి ఇతర కాలేజీల్లో, మిగతా సగం మందికి అదే కాలేజీలో అడ్మిషన్లు ఇస్తామంటే ఒప్పుకునే ప్రసక్తేలేదని వారు స్పష్టం చేశారు. తమపై తప్పుడు కేసులు బనాయించిన ఫాతిమా కాలేజీ యాజమాన్యంపై తమకు నమ్మకం లేదన్నారు.

## రహదారి భద్రతకు ఏటా రూ.16.36 కోట్లివ్వాలి

- రాష్ట్ర, జిల్లా స్థాయిలో అదనపు సిబ్బంది అవసరం
- ప్రభుత్వానికి రవాణా శాఖ కమిషనర్ ప్రతిపాదనలు

సాక్షి, అమరావతి: రహదారి భద్రతకు పూర్తి స్థాయి సిబ్బంది ఉంటేనే రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల్ని తగ్గించేందుకు వీలుంటుందని రవాణా శాఖ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రహదారి భద్రతకు ఏటా రూ.16.36 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించింది. అలాగే రవాణాశాఖలో అదనపు పోస్టులతోపాటు అవసరమైన నిధులు, మౌలిక వసతులు కేటాయించాలని కోరింది. ఈ మేరకు సమగ్ర ప్రతిపాదనలు రూపొందించిన రవాణా కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం వాటిని ప్రభుత్వానికి నివేదించారు. రవాణా శాఖకు అదనంగా సిబ్బంది, నిధులను కేటాయిస్తే 2020 నాటికి రోడ్డు ప్రమాద మరణాల్ని 15 శాతానికి తగ్గిస్తామని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రోడ్‌సేఫ్టీ లీడ్ ఏజెన్సీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఎన్‌ఫోర్సుమెంట్ యూనిట్లు ఏర్పాటు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని ప్రతిపాదించారు. రాష్ట్ర స్థాయి రోడ్ సేఫ్టీ లీడ్ ఏజెన్సీ కింద 18 పోస్టులు, జిల్లా స్థాయిలో 21 పోస్టులు మంజూరు చేయాలని నివేదించారు. రోడ్ సేఫ్టీ నిధికి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నామని రెండేళ్లక్రితం ప్రకటించి ఇప్పటివరకు పైసా విదల్చని రాష్ట్రప్రభుత్వం అదనపు పోస్టుల మంజూరులో ఎలా వ్యవహరిస్తుందో వేచి చూడాలి.

**రవాణా కమిషనర్ ప్రతిపాదనలివే...**

రాష్ట్ర స్థాయిలో రోడ్డు భద్రతకు ప్రత్యేకంగా 18 పోస్టులు, జిల్లా స్థాయిలో 21 పోస్టులను కేటాయించాలి. రాష్ట్ర స్థాయిలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్, ప్రాంతీయ రవాణా అధికారి స్థాయిలో ఓ అసిస్టెంట్ సెక్రటరీ, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్-2 పోస్టులు, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్-2, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆర్‌అండ్‌బీ), హోంగార్డులు-5, డేటా ఎంట్రీ ఆపరేటర్లు-2, పరిపాలనాధికారి స్థాయిలో ఓ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మొత్తం 18 పోస్టులు మంజూరు చేయాలి. జిల్లా స్థాయిలో ప్రాంతీయ రవాణా అధికారి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్-2, హోంగార్డులు-10, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు-2, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మేనేజర్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు మొత్తం 21 మంది సిబ్బందిని కేటాయించాలి.



## క్వార్టర్ ఫైనల్లో పోరాడి ఓడిన యూకీ

సిటీ ఓపెన్ ఏటీపీ-500 టోర్నమెంట్‌లో భారత టెన్నిస్ స్టార్ యూకీ బాంబ్రీ పోరాటం ముగిసింది. వాషింగ్టన్‌లో శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీ 4-6, 6-4, 3-6తో 45వ ర్యాంకర్ అండర్సన్ (దక్షిణాఫ్రికా) చేతిలో ఓడిపోయాడు. యూకీకి 44,595 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 28 లక్షల 38 వేలు)తోపాటు 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. మరోవైపు ఇదే టోర్నీ మహిళల డబుల్స్ సెమీఫైనల్లో సానియా మీర్జా (భారత్)-మోనికా (రొమేనియా) ద్వయం 6-1, 5-7, 8-10తో బుచార్డ్ (కెనడా)-స్లోన్ స్టీఫెన్స్ (అమెరికా) జోడీ చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో రోహన్ బోపన్న (భారత్)-డొనాల్డ్ యంగ్ (అమెరికా) జోడీ 5-7, 4-6తో మైక్ బ్రయాన్-బాబ్ బ్రయాన్ (అమెరికా) జంట చేతిలో పరాజయం పాలైంది.

# ప్రసాద్‌కు జీవన సాఫల్యం... హకీమ్‌కు ‘ధ్యాన్‌చంద్’

## నామినేట్ చేసిన కేంద్ర క్రీడా అవార్డుల కమిటీ



**న్యూఢిల్లీ:** భారత ఫుట్‌బాల్ దిగ్గజాలలో ఒకరిగా పేరు తెచ్చుకున్న హైదరాబాదీ సయ్యద్ షాహిద్ హకీమ్‌కు ప్రతిష్టాత్మక ‘ధ్యాన్‌చంద్’ పురస్కారం లభించనుంది. పుల్లెల గోపీచంద్ నేతృత్వంలోని కమిటీ ఆయన పేరును ఈ అవార్డుకు నామినేట్ చేసింది. ఆటగాడిగా, కోచ్‌గా, పరిపాలకుడిగా వివిధ దశల్లో హకీమ్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కనుంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు కు చెందిన సీనియర్ బ్యాడ్మింటన్ కోచ్ గంగుల వెంకట ప్రసాద్ కూడా జీవితకాల సాఫల్య పురస్కారం (కోచింగ్) అందుకోనున్నారు. అవార్డుల కమిటీ మొత్తం ముగ్గురి పేర్లను ‘ద్రోణాచార్య’ అవార్డుకు, ఐదుగురి పేర్లను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ (కోచింగ్) అవార్డుకు, మరో ముగ్గురి పేర్లను ధ్యాన్‌చంద్ అవార్డుకు సిఫారసు చేసింది. కేంద్ర క్రీడా శాఖ అధికారిక ఆమోద ముద్ర వేసిన తర్వాత ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వీటిని అందజేస్తారు.

**పారా కోచ్‌కు కూడా...**

దశాబ్ద కాలం పాటు భారత అథ్లెటిక్స్ కోచ్‌గా పని చేసిన రామకృష్ణన్ గాంధీ (మరణానంతరం)కి ద్రోణాచార్య అవార్డు దక్కనుంది. నడకలో ఇటీవల విశేషంగా రాణించిన గుర్మీత్ సింగ్, బల్జీందర్ సింగ్, దీపమాలా దేవిలాంటి అథ్లెట్లు ఆయన శిక్షణలో ఆరితేరిన వారే. రామకృష్ణన్ ఏడాది క్రితం చనిపోయారు. పారా అథ్లెట్, రియో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన తంగవేలు మరియప్పన్ కోచ్ సత్యనారాయణ (కర్ణాటక), కబడ్డీ కోచ్ హీరానంద్ కటారియా కూడా ‘ద్రోణాచార్య’కు నామినేట్ అయ్యారు. ధ్యాన్‌చంద్ అవార్డు భూపేందర్ సింగ్ (అథ్లెటిక్స్), సుమరై టెటె (హాకీ)లకు దక్కనుంది. జీవిత కాల సాఫల్య పురస్కారం సిఫారసు జాబితాలో బ్రిజ్‌భూషణ్ మొహంతి (బాక్సింగ్), పీఏ రాఫెల్ (హాకీ), సంజయ్ చక్రవర్తి (షూటింగ్), రోషన్ లాల్ (రెజ్లింగ్) ఉన్నారు.

బ్యాడ్మింటన్ వర్గాల్లో గంగూలీ ప్రసాద్‌గా చిరపరిచితుడైన జీవీఎస్‌వీ ప్రసాద్ 1982 నుంచి ‘సాయ్’ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన శిక్షణలో అనేక మంది షట్లర్లు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 2001లో పుల్లెల గోపీచంద్ ఆల్ ఇంగ్లండ్ టోర్నీ గెలిచిన సమయంలో అతనికి కోచ్‌గా ఉన్న ప్రసాద్... ఇప్పుడు గోపీచంద్ కమిటీ ద్వారానే అవార్డుకు అర్హత సాధించడం విశేషం. రెండేళ్ల పాటు ప్రసాద్, భారత హాకీ జట్టుకు ఫిజికల్ ట్రైనర్‌గా కూడా పని చేశారు. ప్రస్తుతం బెంగళూరులోని ‘సాయ్’ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గత వారం యూఎస్ ఓపెన్ టోర్నీకి భారత జట్టుతో పాటు వెళ్లారు.



భారత ఫుట్‌బాల్ అందించిన అత్యుత్తమ ఆటగాళ్లలో హకీమ్ ఒకరు. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో ఆయన భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. ప్రఖ్యాత కోచ్ ఎస్ఏ రహీమ్ కుమారుడైన హకీమ్... ఆటగాడిగా కెరీర్ ముగిసిన అనంతరం జాతీయ జట్టు కోచ్‌గా కూడా అనేక మందిని తీర్చిదిద్దారు. ‘ఫిఫా’ ఇంటర్నేషనల్ రిఫరీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ డీన్, ‘సాయ్’ రీజినల్ స్పోర్ట్స్ డైరెక్టర్‌గా వివిధ హోదాల్లో పని చేసిన 78 ఏళ్ల హకీమ్ భారత వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం అండర్-17 ప్రపంచ కప్ కోసం ‘సాయ్’ చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

# లంక పోరాటం

- ఫాలోఆన్ రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 209/2
- కుశాల్ మెండిస్ శతకం
- సెంచరీకి చేరువలో కరుణరత్నే
- తొలి ఇన్నింగ్స్‌లో లంక 183 ఆలౌట్
- అశ్విన్‌కు ఐదు వికెట్లు

ఊహించినట్టుగానే భారత బౌలర్లు తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంకను చుట్టేశారు. అశ్విన్ ధాటికి ఆ జట్టు కేవలం 183 పరుగులకే కుప్పకూలింది. అయితే 439 పరుగులు వెనకబడిన దశలో ఫాలోఆన్‌కు దిగాక లంక ఆటతీరులో మార్పు కనిపించింది. టెస్టు సిరీస్‌లో తొలిసారిగా ఆతిథ్య జట్టు పోరాడుతోంది. కుశాల్ మెండిస్, కరుణరత్నే భారత బౌలర్లపై ఎదురుదాడి చేసి క్రీజులో నిలిచారు. దీంతో తొలి సెషన్‌లో ఎనిమిది వికెట్లు తీయగలిగిన భారత్.. ఆ తర్వాత రెండు సెషన్లలో కేవలం రెండు వికెట్లను మాత్రమే పడగొట్టింది. మెండిస్, కరుణరత్నే మధ్య రెండో వికెట్‌కు ఏకంగా 191 పరుగులు జత చేరాయి. అయితే ఇంకా 230 పరుగులు వెనకబడి ఉన్న శ్రీలంక నాలుగోరోజు భారత బౌలర్ల ముందు ఏమేరకు నిలుస్తుందో వేచి చూడాలి.



అశ్విన్

కరుణరత్నే

మెండిస్ సెంచరీ అభివాదం

**కొలంబో:** తొలి టెస్టులో నాలుగు రోజుల్లోనే ఓటమిని అంగీకరించిన శ్రీలంక రెండో టెస్టులో మాత్రం అనూహ్య పోరాటాన్ని ప్రదర్శిస్తోంది. ఫాలోఆన్ ఆడుతున్న లంకను కుశాల్ మెండిస్ (135 బంతుల్లో 110; 17 ఫోర్లు), ఓపెనర్ కరుణరత్నే (200 బంతుల్లో 92 బ్యాటింగ్; 12 ఫోర్లు) వీరోచిత ఆటతీరుతో ఆదుకున్నారు. ఫలితంగా మూడో రోజు శనివారం ఆట ముగిసేసమయానికి ఆతిథ్య జట్టు 60 ఓవర్లలో 2 వికెట్లకు 209 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో కరుణరత్నేతో పాటు పుష్పకుమార (2 బ్యాటింగ్) ఉన్నాడు. అయితే ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవడానికి లంక ఇంకా 230 పరుగులు వెనకబడి ఉంది. అంతకుముందు స్పిన్నర్ ఆర్.అశ్విన్ (5/69) మాయాజాలానికి శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 49.4 ఓవర్లలో 183 పరుగులకే కుప్పకూలింది. డిక్‌వెల్లా (48 బంతుల్లో 51; 7 ఫోర్లు, 1 సిక్స్) మినహా ఎవరూ రాణించలేదు. దీంతో భారత్‌కు 439 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. జడేజా, షమీలకు రెండేసి వికెట్లుదక్కాయి.

### స్కోరు వివరాలు

**భారత్ తొలి ఇన్నింగ్స్:** 622/9 డిక్లేర్డ్

**శ్రీలంక తొలి ఇన్నింగ్స్:** కరుణరత్నే (సి) రహానే (బి) అశ్విన్ 25; తరంగ (సి) రాహుల్ (బి) అశ్విన్ 0; కుశాల్ మెండిస్ (సి) కోహ్లి (బి) ఉమేశ్ 24; చండిమాల్ (సి) పాండ్యా (బి) జడేజా 10; మాథ్యూస్ (సి) పుజారా (బి) అశ్విన్ 26; డిక్‌వెల్లా (బి) షమీ 51; డి సిల్వ (బి) జడేజా 0; పెరీరా (బి) అశ్విన్ 25; హెరాత్ (బి) షమీ 2; పుష్పకుమార నాటౌట్ 15; ఫెర్నాండో (బి) అశ్విన్ 0; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (49.4 ఓవర్లలో ఆలౌట్) 183.**

**వికెట్ల పతనం:** 1-0, 2-33, 3-60, 4-64, 5-117, 6-122, 7-150, 8-152, 9-171, 10-183.

**బౌలింగ్:** షమీ 6-1-13-2; అశ్విన్ 16.4-3-69-5; జడేజా 22-6-84-2; ఉమేశ్ 5-1-12-1.

**శ్రీలంక రెండో ఇన్నింగ్స్:** కరుణరత్నే బ్యాటింగ్ 92; తరంగ (బి) ఉమేశ్ 2; కుశాల్ మెండిస్ (సి) సాహా (బి) పాండ్యా 110; పుష్పకుమార బ్యాటింగ్ 2; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (60 ఓవర్లలో రెండు వికెట్లకు) 209.**

**వికెట్ల పతనం:** 1-7, 2-198.

**బౌలింగ్:** ఉమేశ్ 9-2-29-1; అశ్విన్ 24-6-79-0; షమీ 6-2-13-0; జడేజా 16-2-76-0; పాండ్యా 5-0-12-1.

### సెషన్-1 వికెట్లు టపటపా

**మూ**డో రోజు బరిలోకి దిగిన లంకను స్పిన్నర్లు అశ్విన్, జడేజా ఆటాడుకున్నారు. తమ వైవిధ్యమైన బంతులతో కుదురుకోనీయకుండా దెబ్బతీశారు. ఓవర్‌నైట్ స్కోరుకు మరో 14 పరుగులు జోడించగానే లంక రెండు వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత డిక్‌వెల్లా, మాథ్యూస్ (26) జోడి కొద్దిసేపు పోరాడింది. అయితే అశ్విన్... మాథ్యూస్‌ను అవుట్ చేయడంతో ఐదో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వేగంగా ఆడిన డిక్‌వెల్లా 44 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 42వ ఓవర్‌లో షమీ అతడిని బౌల్డ్ చేయడంతో లంక పోరాటం ముగిసినట్టయ్యింది. అశ్విన్‌కు తోడు జడేజా కూడా విరుచుకు పడటంతో వారి ఇన్నింగ్స్ స్వల్ప స్కోరుకే ముగిసింది.

**ఓవర్లు: 20.3, పరుగులు: 133, వికెట్లు: 8**

### సెషన్-2 మెండిస్, కరుణరత్నే జోరు

**లం**చ్ విరామం అనంతరం కెప్టెన్ కోహ్లి లంకను ఫాలోఆన్‌కు ఆహ్వానించాడు. అయితే మూడో ఓవర్‌లోనే ఉమేశ్ యాదవ్.. తరంగ (2)వికెట్ తీసి షాక్ ఇచ్చాడు. ఈ దశలో మెండిస్, కరుణరత్నే మాత్రం భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించారు. ముఖ్యంగా మెండిస్ వన్డే తరహాలో దూకుడును ప్రదర్శిస్తూ స్వీప్‌షాట్లతో చెలరేగాడు. ఎనిమిదో ఓవర్‌లో మెండిస్ క్యాచ్‌ను ధావన్ అందుకోలేకపోయాడు. ఇక జడేజా వేసిన ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో మెండిస్ ఐదు బంతుల్లో నాలుగు ఫోర్లు బాది ఒత్తిడి పెంచాడు. దీంతో 53 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తయ్యింది. అటు కరుణరత్నే 83 బంతుల్లో ఈ ఫీట్ అందుకున్నాడు. ఓవర్‌కు నాలుగు పరుగుల చొప్పున రాబట్టిన ఈ జోడి మరో వికెట్ పడకుండా టీ విరామానికి వెళ్లింది.

**ఓవర్లు: 29, పరుగులు: 118, వికెట్లు: 1**

### సెషన్-3 మెండిస్ శతకం

**టీ** బ్రేక్ అనంతరం కూడా భారత బౌలర్లు చెమటోడ్చాల్సి వచ్చింది. ఎలాంటి పొరపాట్లకు తావీయకుండా జాగ్రత్తగా ఆడుతూ మెండిస్, కరుణరత్నే జోడి ముందుకు సాగింది. అయితే పరుగుల వేగం తగ్గింది. 120 బంతుల్లో మెండిస్ సెంచరీ సాధించాడు. ఈ దశలో పాండ్యాను బరిలోకి దించిన కోహ్లి వ్యూహం ఫలితాన్నిచ్చింది. ప్రమాదకరంగా మారిన ఈ జోడిని అతను 55వ ఓవర్‌లో విడదీశాడు. వికెట్ కీపర్ సాహా పట్టిన క్యాచ్‌తో మెండిస్ సూపర్ ఇన్నింగ్స్ ముగిసింది. అలాగే రెండో వికెట్‌కు 191 పరుగుల భారీ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. మరో ఐదు ఓవర్ల అనంతరం లంక మూడో రోజు ఆటను ముగించింది.

**ఓవర్లు: 31, పరుగులు: 91, వికెట్లు: 1**

**2** భారత్ తరఫున టెస్టుల్లో అత్యంత వేగంగా 150 వికెట్లు తీసిన రెండో బౌలర్.. తొలి లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా జడేజా గుర్తింపు.

## అంకుర్ ‘పసిడి’ గురి

**న్యూఢిల్లీ:** ఆసియా షాట్‌గన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ అంకుర్ మిట్టల్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కజకిస్తాన్‌లోని అస్తానాలో జరుగుతున్న ఈ టోర్నీలో శనివారం జరిగిన పురుషుల డబుల్ ట్రాప్ ఈవెంట్‌లో అంకుర్ వ్యక్తిగత విభాగంతోపాటు, టీమ్ విభాగంలోనూ భారత్‌కు పసిడి పతకాన్ని అందించాడు.



ఆరుగురు పాల్గొన్న వ్యక్తిగత విభాగం ఫైనల్లో అంకుర్ 71 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. ఖాలిద్ అల్కాబి (యూఏఈ-70 పాయింట్లు) రజతం, సైఫ్ అల్‌షమ్సీ (యూఏఈ-53 పాయింట్లు) కాంస్యం సాధించారు. అంకుర్, సంగ్రామ్ దహియా, మొహమ్మద్ అసబ్‌లతో కూడిన భారత బృందానికి స్వర్ణం దక్కింది. ఈ ఏడాది మెక్సికో, న్యూఢిల్లీలలో జరిగిన ప్రపంచకప్‌లలో అంకుర్ స్వర్ణ, రజత పతకాలు గెలిచాడు.

## కార్ల్‌సన్‌తో ఆనంద్ గేమ్ ‘డ్రా’

**సెయింట్ లూయిస్ (అమెరికా):** సింక్విఫీల్డ్ కప్ గ్రాండ్ చెస్ టూర్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ వరుసగా మూడో ‘డ్రా’ నమోదు చేశాడు. ప్రస్తుత ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే)తో శనివారం జరిగిన మూడో రౌండ్ గేమ్‌ను ఆనంద్ 66 ఎత్తుల్లో ‘డ్రా’ చేసుకున్నాడు. పది మంది గ్రాండ్‌మాస్టర్లు రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో తలపడుతున్న ఈ టోర్నీలో... మూడో రౌండ్ తర్వాత ఆనంద్ 1.5 పాయింట్లతో మరో నలుగురితో కలిసి సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాడు.

# బోల్ట్... తడబడి ఫైనల్‌కు

## 100 మీటర్ల సెమీస్‌లో జమైకా స్టార్‌కు రెండో స్థానం

### ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్

**లండన్:** తన అంతర్జాతీయ కెరీర్‌ను ఘనంగా ముగించాలనే లక్ష్యంతో లండన్‌కు వచ్చిన ఉసేన్ బోల్ట్ ఆ దిశగా ఆఖరి అడుగు వేశాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భాగంగా పురుషుల 100 మీటర్ల విభాగంలో ఈ జమైకా చిరుత ఫైనల్లోకి దూసుకెళ్లాడు. శనివారం రాత్రి జరిగిన మూడో సెమీఫైనల్లో బోల్ట్ 9.98 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్థానంలో నిలిచి ఫైనల్లోకి ప్రవేశించాడు. ఈ రేసులో బోల్ట్‌ను వెనక్కి నెట్టి క్రిస్టియన్ కోల్‌మన్ (అమెరికా-9.97 సెకన్లు) అగ్రస్థానాన్ని సంపాదించడం విశేషం. తొలి సెమీఫైనల్ ద్వారా అకాని సింబిని (దక్షిణాఫ్రికా-10.05 సెకన్లు), జస్టిన్ గాట్లిన్ (అమెరికా-10.09 సెకన్లు)... రెండో సెమీఫైనల్ ద్వారా యోహాన్ బ్లేక్ (జమైకా-10.04 సెకన్లు), రెసి ప్రెస్కోడ్ (బ్రిటన్-10.05 సెకన్లు) ఫైనల్‌కు అర్హత పొందారు. ఈ ఆరుగురు కాకుండా అత్యుత్తమ సమయాలను నమోదు చేసిన మరో ఇద్దరు జిమ్మీ వికాట్ (ఫ్రాన్స్-10.09 సెకన్లు), బింగ్టియాన్ సు (చైనా-10.10 సెకన్లు) కూడా ఫైనల్ బెర్త్‌లు పొందారు.



**హీట్స్‌లోనే ద్యుతీ చంద్, అనస్ అవుట్**

మరోవైపు ఈ మెగా ఈవెంట్‌లో భారత క్రీడాకారులకు నిరాశ ఎదురైంది. మహిళల 100 మీటర్ల విభాగంలో ద్యుతీ చంద్... పురుషుల 400 మీటర్ల విభాగంలో అనస్ హీట్స్‌లోనే వెనుదిరిగారు.



### ఔరా... ఫరా!

సొంతగడ్డపై బ్రిటిష్ అథ్లెటిక్స్ దిగ్గజం మొహమ్మద్ ఫరా మరోసారి మెరిశాడు. పురుషుల 10 వేల మీటర్ల ఫైనల్ రేసులో 34 ఏళ్ల ఫరా 26 నిమిషాల 49.51 సెకన్లలో గమ్యానికి చేరి విజేతగా నిలిచాడు. ప్రపంచ చాంపియన్‌షిప్ చరిత్రలో 10 వేల మీటర్ల విభాగంలో ఫరాకిది వరుసగా మూడో స్వర్ణం కావడం విశేషం. కిప్‌రుయ్ చెప్‌టెగి (ఉగాండా; 26ని:49.94 సెకన్లు) రజతం, పాల్ తనుయ్ (కెన్యా; 26ని:50.60 సెకన్లు) కాంస్యం సాధించారు.

# విజేందర్ జైత్రయాత్ర

## డబ్ల్యూబీవో ‘డబుల్’ టైటిల్ సొంతం ● చైనా బాక్సర్ జుల్పికర్‌పై 3-0తో విజయం

**ముంబై:** భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్... రింగ్‌లో తనకు ఎదురే లేదని మరోసారి నిరూపించుకున్నాడు. శనివారం చైనా ప్రత్యర్థి జుల్పికర్ మైమైతియాలితో జరిగిన బౌట్‌లో విజేందర్ 3-0తో నెగ్గాడు. దీంతో డబ్ల్యూబీవో ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్‌తో పాటు ప్రత్యర్థికి చెందిన ఓరియంటల్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్‌ను కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. 31 ఏళ్ల విజేందర్‌కు ఇది వరుసగా తొమ్మిదో విజయం కావడం విశేషం. పది రౌండ్ల పాటు జరిగిన ఈ బౌట్‌లో చివరకు ముగ్గురు జడ్జిలు విజేందర్‌కు అనుకూలంగా 96-93, 95-94, 95-94 స్కోరును ప్రకటించారు. దీంతో భారత బాక్సర్ ఏకగ్రీవంగా విజేతగా నిలిచినట్లయ్యింది. అయితే ఇంతకుముందులా ఈ బౌట్ విజేందర్‌కు అంత సులువుగా జరగలేదు. చైనా బాక్సర్ నుంచి తీవ్ర పోటీయే ఎదుర్కొన్నాడు. తొలి రౌండ్‌లో ఇద్దరూ పూర్తి డిఫెన్సివ్ ఆటను ప్రదర్శించగా తొలి పంచ్ మాత్రం విజేందర్‌దే అయ్యింది. ఇక రెండో రౌండ్‌లో ఇద్దరూ వ్యూహాత్మకంగానే కదిలారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా పంచ్ విసిరినందుకు చైనా బాక్సర్‌ను రిఫరీ హెచ్చరించారు. ఒక పంచ్ విజేందర్ కంటికింద తాకడంతో కాస్త వాచినట్టయింది. నాలుగో రౌండ్‌లో జుల్పికర్ దూకుడును కనబరిచాడు. అయితే అతడి వేగవంతమైన పంచ్‌లను విజేందర్ సులువుగానే తప్పించుకోగలిగాడు. ఐదో రౌండ్ వరకు కూడా నువ్వా నేనా అనే రీతిలోనే బౌట్ సాగినా ఆ తర్వాత విజేందర్ కాస్త పైచేయి సాధించాడు.



**అఖిల్, జితేందర్ టెక్నికల్ నాకౌట్ విజయాలు**

అఖిల్ కుమార్ తన ప్రొఫెషనల్ కెరీర్‌ను నాకౌట్ విజయంతో ఆరంభించాడు. జూనియర్ వెల్టర్ వెయిట్ కేటగిరీలో టై గిల్‌క్రిస్ట్ (ఆసీస్)ను ఓడించాడు. అలాగే జితేందర్ కూడా లైట్‌వెయిట్ కేటగిరీలో థానెట్ లిఖిట్కామ్‌పోమ్‌పై గెలిచాడు.

## యు ముంబా గెలుపు

**నాగపూర్:** ప్రొ కబడ్డీ లీగ్‌లో యు ముంబాకు మరో విజయం దక్కింది. శనివారం ఇక్కడ జరిగిన జోన్ ‘ఎ’ మ్యాచ్‌లో యు ముంబా 36-22 పాయింట్ల తేడాతో దబంగ్ ఢిల్లీని చిత్తు చేసింది. ముంబా ఆటగాళ్లలో అనూప్ కుమార్, షబీర్ బాపు చెరో 7 పాయింట్లతో చెలరేగారు. ఢిల్లీ తరఫున కెప్టెన్ మిరాజ్ షేక్ 7 పాయింట్లు స్కోర్ చేయగా, నీలేశ్ షిండే 5 పాయింట్లు సాధించాడు. మరో మ్యాచ్‌లో యూపీ యోధ 32-27 స్కోరుతో బెంగళూరు బుల్స్‌పై గెలుపొందింది. యూపీ తరఫున నితిన్ తోమర్ 9 పాయింట్లతో దూకుడు కనబర్చగా, రిషాంక్ 5 పాయింట్లు సాధించాడు. బుల్స్ ఆటగాళ్లలో కెప్టెన్ రోహిత్ కుమార్ ఒక్కడే 11 పాయింట్లతో ఎదురు దాడి చేసినా... జట్టును గెలిపించడంలో విఫలమయ్యాడు. **ఆదివారం జరిగే బెంగాల్ వారియర్స్‌తో యూపీ యోధ, బెంగళూరు బుల్స్‌తో పట్నా పైరేట్స్ తలపడతాయి. ఈ పోటీలను స్టార్ స్పోర్ట్స్-2 ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.**

## దక్షిణాఫ్రికా 220/9

**మాంచెస్టర్:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ తమ వైఫల్యాన్ని కొనసాగించారు. మ్యాచ్ రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. బవుమా (46)దే అత్యధిక స్కోరు. సొంత మైదానంలో జేమ్స్ అండర్సన్ (4/33) చెలరేగగా... బ్రాడ్, అలీ చెరో 2 వికెట్లు తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా మరో 142 పరుగులు వెనుకబడి ఉంది. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 260/6తో ఆట కొనసాగించిన ఇంగ్లండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 362 పరుగులకు ఆలౌటైంది. బెయిర్‌స్టో (99) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబడాకు 4 వికెట్లు దక్కాయి.


ప్రపంచ సేంద్రియ సాగు విస్తీర్ణంలో భారత్ మూడో స్థానంలో ఉంది. 2015 వరకు ఇక్కడ 11,36,685 ఎకరాల్లో సేంద్రియ సాగు జరుగుతోంది. మొదటి స్థానంలో ఆస్ట్రేలియా (1,07,49,084), రెండో స్థానంలో అమెరికా (11,73,281) ఉన్నాయి.



## ఈ బామ్మ ఆయుష్షు గట్టిదే..!



ఆయుష్షు గట్టిగా ఉంటే ఎంత పెద్ద ప్రమాదం నుంచైనా బయటపడి బతుకుతారు. ఇక్కడ మనం చెప్పుకోబోతున్న బామ్మ ఆయుష్షు కూడా గట్టిదే. ఎందుకంటే ప్రమాదవశాత్తు నదిలో పడిపోయిన ఈ బామ్మ ఏకంగా 80 కిలోమీటర్లపాటు కొట్టుకుపోయి, 13 గంటల తర్వాత సురక్షితంగా బయటపడింది. పశ్చిమబెంగాల్‌ను ప్రస్తుతం వరదలు ముంచెత్తుతున్నాయి. మహోగ్రంగా ప్రవహిస్తున్న దామోదర్ నది బుర్ద్వన్ జిల్లాను అతలాకుతలం చేస్తోంది. కాళీబజార్‌కు పెద్దగా వరద ముప్పు లేకపోయినా.. ఆ ప్రాంతంలో నివసిస్తున్న 62 ఏళ్ల తపతి చౌదరీ, సమీపంలోనే ఉన్న నదీ ప్రవాహాన్ని చూసేందుకు వెళ్లింది. ప్రవాహాన్ని చూస్తూ ప్రమాదవశాత్తు నదిలో పడిపోయింది. దీంతో అంతా ఆమెమీద ఆశలు వదులుకున్నారు. అలా కొట్టుకుపోయిన తపతి 13 గంటలపాటు మృత్యువుతో పోరాడింది. 80 కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత ప్రవాహం కాస్త నెమ్మదించడంతో తనను రక్షించాలంటూ ఆమె పెట్టిన కేకలు విన్న జాలర్లు ఆమెను రక్షించారు. కాసేపు సపర్యలు చేసిన తర్వాత కోలుకున్న తపతిని ప్రశ్నించడంతో.. తాను మర్కుందా ఘాట్‌కు సమీప నివాసినని, ప్రమాదవశాత్తు నదిలో పడ్డానని చెప్పడంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఆ ప్రాంతం ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరం ఉందని చెప్పడంతో ఈసారి ఆశ్చర్యపోవడం తపతి చౌదరీ వంతైంది. ఎందుకంటే తాను అంతదూరం కొట్టుకొచ్చిన విషయం బామ్మ కూడా గుర్తించలేకపోయింది.




## ఇంటి కొనుగోలుకు ఒకేసారి నగదు చెల్లిస్తే 'నో' జీఎస్టీ

**సాక్షి, అమరావతి:** జూలై 1 తర్వాత నిర్మాణం పూర్తయి వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలకు ఒకేసారి నగదు చెల్లించి కొనుగోలు చేస్తే జీఎస్టీ వర్తించదు. విడతల వారీగా నగదు చెల్లించి కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ సమయంలో భవనం విలువపై 12 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. అపార్టుమెంట్లు, ఇళ్లు, ఇతర భవనాలకు ఇది వర్తిస్తుంది. ఉదాహరణకు విజయవాడలో ప్రసాదరావు అనే వ్యక్తి రూ.50 లక్షలకు ఇల్లు కొంటానని నిర్మాణ సంస్థతో ఒప్పందం చేసుకుని కొంత సొమ్ము అడ్వాన్సుగా ఇచ్చి.. ఆ తర్వాత మిగిలిన మొత్తం చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే రూ.50 లక్షలపై 12 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. అదే వ్యక్తి నిర్మాణం పూర్తయిన భవనానికి ఒకేసారి నగదు చెల్లించి కొనుగోలు చేస్తే మాత్రం జీఎస్టీ చెల్లించాల్సిన పనిలేదు. అలాగే ఈ ఏడాది జూన్ 30లోగా నిర్మాణ పనులు పూర్తయిన భవనాలకు మాత్రం.. రిజిస్ట్రేషన్ సమయంలో 1.25 శాతం విలువ ఆధారిత పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ శ్యామలరావు ఓ అంతర్గత సర్క్యులర్ జారీ చేశారు.

## అసభ్య అమాత్యుడు!

- మహిళా అధికారికి వేధింపులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర హోం శాఖకు లేఖ రాసిన అధికారిణి

**సాక్షి, అమరావతి:** అసెంబ్లీలో అస్తమానం నోరుపారేసుకునే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి మహిళా ఉన్నతాధికారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సదరు మంత్రి అసందర్భంగా ఆ అధికారిణికి ఫోన్లు చేయడం, వెకిలి మాటలు మాట్లాడటం లాంటి విషయాలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రభుత్వాధినేతకు అనుకూలంగా అసెంబ్లీలో నోరుపారేసుకునే ఆ మంత్రికి అధినేత ఆశీస్సులు పుష్కలంగా ఉండటంతో ఫిర్యాదును పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్తరాంధ్రలో ఇసుక మాఫియా, మద్యం మాఫియాల నుంచి కోట్లాది రూపాయలను ప్రతినెలా క్రమం తప్పకుండా వసూలు చేసుకునే ఆ మంత్రి.. తన శాఖకే చెందిన ముఖ్య అధికారిణి పట్ల అసభ్యంగా ప్రవర్తించడాన్ని అధికార వర్గాలు తీవ్రస్థాయిలో తప్పుపడుతున్నాయి. ఆ అధికారిణి కేంద్ర స్థాయిలో ఫిర్యాదు చేయడం, ఆ విషయం రాష్ట్రానికి చెందిన ఉన్నతవర్గాలకు తెలియడంతో మంత్రి వ్యవహారాలు చర్చనీయాంశం అవుతున్నాయి. మంత్రి అసభ్య ప్రవర్తనపై ఆ అధికారిణి నెల కిందట రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తన ఫిర్యాదుపై రాష్ట్ర స్థాయిలో స్పందన లేకపోవడంతోనే కేంద్ర హోం శాఖకు లేఖ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అంతేగాక డిప్యుటేషన్‌పై రాష్ట్రాన్ని వీడే ఆలోచనలో అధికారిణి ఉన్నారని సమాచారం. కాగా, కీలక శాఖను చూస్తున్న ఆ మంత్రి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తారనే ఆరోపణలు గతంలోనూ ఉన్నాయి. మంత్రి సొంత జిల్లాలో ఓ మహిళా అధికారిణి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, జిల్లా అధికారిణి బాహాటంగానే ఫిర్యాదులు చేయడాన్ని ఉద్యోగవర్గాలు గుర్తుచేస్తున్నాయి.

## స్వాతంత్య్ర దినోత్సవ వేడుకపై సీఎస్ సమీక్ష

### 10లోగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశం

**సాక్షి ప్రతినిధి, తిరుపతి:** రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలోని తారకరామ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలపై సీఎస్ దినేశ్‌కుమార్ శనివారం తిరుపతిలో సమీక్ష నిర్వహించారు. పద్మావతి గెస్ట్‌హౌస్‌లో జిల్లా అధికారులతో సమావేశమైన ఆయన ఈనెల 10లోగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని.. పోలీసులు, విద్యార్థుల పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ప్రభుత్వ శాఖలకు చెందిన 14 శకటాలు ప్రదర్శనలో పాల్గొంటాయని, భద్రతపరంగా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని ఆదేశించారు.

## సేవ చేయడానికి వచ్చి అనంతలోకాలకు..

రోడ్డు ప్రమాదంలో నలుగురు స్పెయిన్ దేశస్థుల మృతి • చిత్తూరు జిల్లాలో ఘటన



కంటెయినర్ లారీ ఢీకొని నుజ్జునుజ్జయిన టెంపో ట్రావెలర్



గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**మదనపల్లె/అనంతపురం సప్తగిరి సర్కిల్:** చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో నలుగురు స్పెయిన్ దేశస్థులు ప్రాణాలు కోల్పోయారు. మదనపల్లె–పుంగనూరు రహదారిపై యాతాలవంక వద్ద శనివారం ఉదయం కంటైనర్ లారీ, టెంపో ట్రావెలర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్పెయిన్‌కు చెందిన విసెంత్ పెరెజ్ మోరెనో(50), మరియా నియవేస్ లోపేజ్ నవర్రో(62), హోసెఫా మోరాన్ మోలినియో(65), ఫ్రాన్సిస్కో పెడ్రొసా గిహోన్(31)తోపాటు అనంతపురం జిల్లాకు చెందిన టెంపో ట్రావెలర్ డ్రైవర్ సాదిక్ వలీ మృతి చెందారు. మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను '108' వాహనాల్లో మదనపల్లె ప్రభుత్వాసుత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఏషియన్ కొలంబియా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన స్పెయిన్ వాసుల మృతదేహాలను బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్‌లో ఉంచి.. అక్కడి నుంచి స్పెయిన్‌కు తరలించనున్నారు.

### రోడ్డుపై మలుపే ప్రాణాలు తీసింది

అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) ప్రధాన కార్యాలయంలో సేవా కార్యక్రమాలను పరిశీలించేందుకు విసెంత్ పెరెజ్ మోరెనో నేతృత్వంలో 13 మంది సభ్యులతో కూడిన బృందం ఈ నెల 1న అనంతకు చేరుకుంది. 2న బుక్కరాయసముద్రం, ఆత్మకూరు, పి.యాలేరులో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 3న పత్తికొండ, గుంతకల్లు పట్టణాల్లో పర్యటించారు. 4న బత్తలపల్లి, గొట్లూరులో పర్యటించారు. పర్యటన ముగించుకుని పాండిచ్చేరి.. అక్కడి నుంచి తిరువన్నమలైకి చేరుకుని ఆ తర్వాత స్పెయిన్‌కు వెళ్లాల్సి ఉంది. అనంత నుంచి శనివారం తెల్లవారుజామున ప్రైవేట్ టెంపో ట్రావెలర్ వాహనంలో పాండిచ్చేరికి పయనమయ్యారు. మదనపల్లె–పుంగనూరు రహదారిపై యాతాలవంక వద్ద గ్రీన్‌వ్యాలీ స్కూల్ సమీపంలో ఎదురుగా వచ్చిన కంటైనర్ వాహనం టెంపో ట్రావెలర్‌ను ఢీకొట్టింది. ఇక్కడ రహదారి మలుపుగా ఉండడంతో వాహనం కనిపించకపోవడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులను మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు.

## రక్షాబంధనంపై గ్రహణ ప్రభావం ఉండదు

శృంగేరీ పీఠం ఆస్థాన పౌరాణికులు బాచంపల్లి

**సాక్షి, హైదరాబాద్:** చంద్రగ్రహణ ప్రభావంతో రాఖీ పౌర్ణమి జరుపుకోవాలా వద్దా అన్న సందేహం నెలకొన్న నేపథ్యంలో శృంగేరీ శారదాపీఠం ఆస్థాన పౌరాణికులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి స్పష్టతనిచ్చారు. రక్షాబంధనంపై గ్రహణ సంక్రాంతి దోషం లేనందున సోమవారం ఉదయం 11.08 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, తిరిగి మధ్యాహ్నం 1.38 నుంచి సాయంత్రం 4.10 వరకు రాఖీలు కట్టుకోవచ్చని స్పష్టం చేశారు. అయితే యజ్ఞోపవీతాన్ని మార్చుకునేవారు మాత్రం ఆరోజు కొత్త జంధ్యాన్ని ధరించకూడదని తెలిపారు. ఆ రోజుకు బదులు సెప్టెంబరు 6న భాద్రపద శుద్ధ పౌర్ణమి రోజున యజ్ఞోపవీతాన్ని మార్చుకోవాలని ఆయన సూచించారు.

## వంశధార పూర్తికి సహకరించండి

### శ్రీకాకుళం జిల్లా ప్రజలకు సీఎం చంద్రబాబు వినతి

**సాక్షి, అమరావతి:** శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి దోహదపడే వంశధార ప్రాజెక్టు రెండో దశ పనుల పూర్తికి స్థానిక ప్రజానీకం సహకరించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందాలంటే వంశధార ప్రాజెక్టు అత్యంత కీలకమని శనివారం ఆ జిల్లాకు చెందిన ముఖ్యులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు రెండోదశ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.

## తమిళ బిగ్ బాస్‌లో దుమారం

### నటి ఓవియా ఆత్మహత్యాయత్నం?

**తమిళ సినిమా(చెన్నై):** రియాలిటీ షో బిగ్ బాస్ తమిళ వెర్షన్‌లో మరో దుమారం రేగింది. ఇందులోని పాత్రధారి ఓవియా ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లుగా వచ్చిన వార్తలు వివాదానికి దారితీశాయి. కమల్ హాసన్ వ్యాఖ్యాతగా తమిళంలో బిగ్‌బాస్ రియాలిటీ షో సాగుతోంది. నాలుగైదు రోజులుగా ఓవియా ప్రవర్తన చర్చకు దారితీసింది. మానసికంగా మూడు రోజుల పాటు నిద్రలేమితో ఆమె బాధపడుతున్నట్టుగా శుక్రవారం వరకు ప్రసారాలు అయ్యాయి. ఆ షో నుంచి బయటపడేందుకు ఆత్మహత్యాయత్నానికి సిద్ధం అంటూ ఓవియా హెచ్చరికలు చేశారు. తదుపరి రోజు ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు, ఓ వాహనంలో ఆమెను ఆస్పత్రికి తరలిస్తున్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో, తమిళ పత్రికల్లో ఫొటోలు హల్‌చల్ చేయడం పెద్ద దుమారం రేగింది.

## భారత్ క్యూఆర్, భీమ్ యాప్‌లతో విద్యుత్ బిల్లుల చెల్లింపులు

### రెండు యాప్‌లతో ఈపీడీసీఎల్ అనుసంధానం



**సాక్షి, విశాఖపట్నం:** భారత్ క్యూఆర్, భీమ్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే సౌకర్యాన్ని ఏపీ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్) అందుబాటులోకి తెచ్చింది. ఈ రెండు యాప్‌లను ఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానం చేసింది. భారత్ క్యూఆర్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు భారత్ క్యూఆర్ పేమెంటు విధానం ఉన్న బ్యాంకు యాప్‌లో రిజిస్టరు చేయించుకోవలసి ఉంటుంది. ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్ www.apeasternmpower.com ద్వారా బాకీ మొత్తాన్ని పొంది బిల్ డెస్క్ పేమెంట్ గేట్‌వే ద్వారా పేమెంట్ చానెళ్ల లిస్టులో భారత్ క్యూఆర్‌ను సెలక్ట్ చేయాలి. డైనమిక్ క్యూఆర్ జనరేట్ అయ్యాక భారత్ క్యూఆర్‌ను బ్యాంక్ మొబైల్ యాప్‌తో స్కాన్ చేయాలి. బ్యాంక్ మొబైల్ యాప్‌లో నిర్ధారణ అని వచ్చాక పేమెంట్ రశీదును ఏపీఈపీడీసీఎల్ నుంచి పొందవచ్చు. భీమ్ యాప్‌లో యూజర్లు బ్యాంకు ఖాతా నంబరును రిజిస్టర్ చేసుకోవాలి. ఈపీడీసీఎల్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ పేమెంట్‌లో ఉన్న భీమ్ యూపీఐ ఆప్షన్‌ని సెలెక్ట్ చేసి సర్వీస్ కనెక్షన్ నంబరును నమోదు చేయాలి. అనంతరం మొబైల్ నంబరు, వర్చువల్ పేమెంట్ అడ్రస్‌ను నమోదు చేయాలి. భీమ్ యాప్‌లో కన్‌ఫర్మ్ రిక్వెస్ట్‌ను ఆమోదించిన అనంతరం ఈపీడీసీఎల్ వెబ్‌సైట్ నుంచి రశీదును పొందవచ్చని ఈపీడీసీఎల్ సీఎండీ ఎం.ఎం.నాయక్ తెలిపారు.

## అధికార బలంతో చట్టాలు ఉల్లంఘించవద్దు

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు 'వాటర్‌మ్యాన్' రాజేంద్రసింగ్ విజ్ఞప్తి
- రాజధాని ప్రాంతంలో వరద, విపత్తులు వస్తే ప్రాణనష్టం తప్పదు



సమావేశంలో కృష్ణానది మ్యాప్‌ను మీడియాకు చూపిస్తున్న వాటర్ మ్యాన్ డాక్టర్ రాజేంద్రసింగ్

**సాక్షి, అమరావతి బ్యూరో:** ''ఇసుక నేలపైనా నదీ తీరంలోనూ చేపట్టే నిర్మాణాలేవీ నిలబడవు. వరదలు, విపత్తులు వస్తే ఆ నిర్మాణాలన్నీ మునుగుతాయి. ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంటుంది. అందుకే సీఎం చంద్రబాబు క్షేమం కోరే కృష్ణానది కరకట్టపై ఉంటున్న నివాసాన్ని ఖాళీ చేయమన్నాం. సీఎం రాష్ట్ర ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. కానీ, అధికార బలంతో చట్టాలను ఉల్లంఘించి నిషేధిత ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టి చరిత్రకెక్కరాదు. మూడు పంటలు పండే వ్యవసాయ భూముల్లో రాజధాని నిర్మాణం చేపట్టకండి. ఏటా పలు పంటలు పండే భూములను కాంక్రీట్ జంగిల్‌గా మార్చొద్దు'' అని సీఎం చంద్రబాబుకు కృష్ణా నది పరిరక్షణ కమిటీ బృంద సభ్యులు విజ్ఞప్తి చేశారు. తమ పర్యటనలో భాగంగా నాల్గోరోజు శనివారం వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్రసింగ్ నేతృత్వంలో చేపట్టిన కృష్ణానది పరిరక్షణ యాత్ర ఉద్దండరాయునిపాలెం, లింగాయపాలెం గ్రామాల్లో కొనసాగింది. ఏక్తా పరిషత్ చైర్మన్ పీవీ రాజగోపాల్, నేచురల్ సిటీస్ రూపకర్త ప్రొఫెసర్ విక్రమ్ సోనీ, పర్యావరణ నిపుణులు బొలిశెట్టి సత్య, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రాష్ట్రీయ స్వాభిమాన్ ఆందోళన్ అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్, రైతు, రైతుకూలీ హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ అనుమోలు గాంధీ తదితరులు అక్కడి లంక భూములను పరిశీలించారు. అనంతరం లింగాయపాలెంలోని అనుమోలు గాంధీ నివాసంలో విలేకరులతో మాట్లాడారు.

### వ్యవసాయంపైనే రైతుల మొగ్గు

రాజధాని నిర్మాణంపై ఎన్‌జీటీ తీర్పు తక్షణమే వెలువరించాలని సీఎం చంద్రబాబుని కోరానని రాజేంద్రసింగ్ తెలిపారు. రాజధాని ప్రాంత రైతులందరూ వ్యవసాయం చేయడానికే మొగ్గు చూపుతున్నారని, భూములతో రియల్ వ్యాపారం చేయాలని భావించడం లేదని తెలిపారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాజధాని ప్రాంత రైతులు చేస్తున్న పోరాటానికి తన మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఏక్తా పరిషత్ చైర్మన్ పీవీ రాజగోపాల్ మాట్లాడుతూ.. 2013 భూసేకరణ చట్టం ప్రకారం 70 శాతం మంది రైతుల ఆమోదం ఉంటే భూములు తీసుకునే హక్కు సర్కారుకు ఉంటుందన్నారు. కానీ ఆ చట్టాన్ని సీఎం ఉల్లంఘించడం శోచనీయమన్నారు. బసవరాజ్ పాటిల్ మాట్లాడుతూ.. జల సంరక్షకుడిగా దేశంలో పేరున్న రాజేంద్రసింగ్‌పై జరిగిన దాడి దేశానికి జరిగిన దాడిగా భావిస్తున్నామని, సీఎం చంద్రబాబు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అధికార ఎమ్మెల్యేనే ప్రశ్నిస్తావా..

### ఏసీపీపై టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ వీరంగం



ఏసీపీని హెచ్చరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

**ద్వారకానగర్ (విశాఖ ఉత్తరం):** అధికార పార్టీ ఎమ్మెల్యేనే అడ్డుకుంటావా అంటూ టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్ పోలీస్ ఉన్నతాధికారిపై వీరంగం వేశారు. ఆందోళనకు అనుమతి లేదన్న ఏసీపీని ఉద్దేశించి.. ఏం చేయాలో మాకు తెలుసంటూ తీవ్రస్థాయిలో బెదిరించారు. సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి ఆధ్వర్యంలో టీడీపీ నేతలు శనివారం జీవీఎంసీ వద్ద ఆందోళనకు దిగారు. అనంతరం శవయాత్ర చేసేందుకు ప్రయత్నించగా.. అనుమతి లేదని ఏసీపీ రామచంద్రరావు అభ్యంతరం తెలిపారు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యేనే అడ్డుకుంటావా అంటూ వాసుపల్లి వీరంగం సృష్టించారు. ఏసీపీ మాటలను లెక్కచేయకుండా దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. దీంతో కేసు నమోదు చేయాల్సి వస్తుందని ఏసీపీ అనడంతో వాసుపల్లి మరింత రెచ్చిపోయారు. 'ఇలాంటివి గతంలో చాలా చూశాం. ఏం చేయాలో మాకు తెలుసు..' అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. అయినప్పటికీ దిష్టిబొమ్మను దహనం చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు.

# ఇంతకీ మన పల్లెలెన్ని?

## దేశంలో గ్రామాల లెక్కపై గందరగోళం • ఒక్కో సంఖ్య చెబుతున్న ఒక్కో శాఖ

మనదేశంలో మొత్తం గ్రామాలెన్ని..? మనకు చాలాసార్లు ఇలాంటి సందేహం వస్తుంటుంది. దీనికి సమాధానం కోసం ప్రభుత్వ విభాగాలను అడిగితే స్పష్టమైన జవాబు మాత్రం రాదు. ఎందుకంటే దేశంలో ఎన్ని గ్రామాలున్నాయనే దానిపై ప్రభుత్వ శాఖలకే స్పష్టత లేదు. అందువల్లే ఒక శాఖ 6 లక్షల గ్రామాలు ఉన్నాయని చెపితే.. మరో విభాగం 10 లక్షల గ్రామాలు ఉన్నాయని చెపుతుంది. విభాగాలవారీగా గ్రామం అనే పదానికి నిర్వచనాలు భిన్నంగా ఉన్నాయి. దీనికి అనుగుణంగా గ్రామాల సంఖ్య మారిపోతోంది. మొత్తం గ్రామాల సంఖ్య ఎంత అనే దానిపై స్పష్టత లేకపోవడంతో గ్రామాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో గందరగోళం తలెత్తుతోంది.

–సాక్షి, హైదరాబాద్

### ఎందుకీ తేడాలు..

వాస్తవంగా చెప్పాలంటే.. ప్రస్తుతం దేశంలో మొత్తం గ్రామాలు ఎన్ననే దానిపై అధికృత అంచనా లేదు. ప్రణాళికాపరంగా, నిధుల అందజేసే విషయంలో కచ్చితమైన గ్రామాల సంఖ్య తెలుసుకోవడం చాలా కీలకం. ఆర్థిక, పరిపాలనకు సంబంధించి ప్రాథమిక విభాగంగా గ్రామం ఉంటుంది. ప్రభుత్వ రెవెన్యూ విభాగం.. గ్రామాలను నిర్వచించి.. గుర్తిస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ఈ కొత్త గ్రామాలను గుర్తిస్తుంది. అయితే ఈ గ్రామాల పేర్లు రెవెన్యూ శాఖ జాబితాలో ఆటోమాటిక్‌గా చేరవు. ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగే జనాభాలెక్కల గణన ప్రారంభమైన తర్వాత మాత్రమే అన్ని శాఖల వినియోగానికి అనుగుణంగా రెవెన్యూ గ్రామాన్ని చేర్చుతారు. అందువల్ల ఎప్పటికప్పుడు పెరుగుతున్న గ్రామాలు ఒకే డేటాబేస్‌లో నమోదుకావు.



### ఒక్కో శాఖదీ ఒక్కో లెక్క..

దేశంలో పరిపాలనా సరిహద్దుల గురించిన సమాచారానికి అధీకృత మూలం జనాభాలెక్కలే. 2011 జనాభాలెక్కల ప్రకారం దేశంలో ఉన్న మొత్తం గ్రామాల సంఖ్య 6,49,481. ఇందులో 5,93,615 గ్రామాల్లో ప్రజలు నివసిస్తుండగా.. మరో 50 వేల గ్రామాల్లో జనావాసాలే లేవు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వంద రోజుల పని కల్పించే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి సేకరించిన గ్రామాలు, కుగ్రామాల సంఖ్య 10 లక్షలకుపైగానే ఉంది. ఇక తాగునీటి, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ అధీనంలో ఉండే ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఐఎంఐఎస్) డాటాబేస్‌లో ఈ సంఖ్య 6,08,662గా ఉంది. ఇదే శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే స్వచ్ఛ భారత్ అభియాన్(గ్రామీణ)లో గ్రామాల సంఖ్యను 6,05,805గా పేర్కొనడం గమనార్హం.




### లెక్కల్లో లేని గ్రామాలూ ఉన్నాయ్..


**50,000 జనావాసమే లేని గ్రామాలు**

జనాభాలెక్కల్లో రెవెన్యూ గ్రామాలుగానే కాక.. జనావాసాలు ఉన్న.. జనావాసాలు లేని గ్రామాలుగా విభజిస్తుంది. సెన్సెస్ ప్రకారం సుమారు 50 వేల గ్రామాల్లో జనావాసమే లేదు. అలాగే మారుమూల ప్రాంతాల్లో అటవీ గ్రామాలు కూడా ఉంటాయి. జనాభాలెక్కల పరిధిలోకి రాని ఇలాంటి గ్రామాలను సర్వే చేయని గ్రామాలు అంటారు. ఇలాంటి కారణాల వల్ల ప్రభుత్వ విభాగాలు జనాభా లెక్కల్లోని గ్రామాలను సాధారణంగా పరిగణనలోకి తీసుకోవు.




Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.










సాక్షి ఫ్యామిలీ
సన్నిధి
వైఎస్ఆర్ జిల్లా
ఆదివారం
6-8-2017

## ధర్మజిజ్ఞాస

గ్రహణ కాలం కేవలం ఖగోళ శాస్త్రజ్ఞులకు, జ్యోతిష్కులకు, వైజ్ఞానికులకు మాత్రమే ముఖ్యమైనది కాదు. యోగులు, సాధకులు కూడ ఈ సమయం కోసం వేచి చూస్తుంటారు. తంత్ర శాస్త్రం ప్రకారం గ్రహణకాలం మంత్రదీక్షను స్వీకరించడానికి అనువైన కాలం. సాధారణ కాలంలో సిద్ధించని మంత్రాలకు గ్రహణకాలంలో చాలా సులువుగా సిద్ధి లభిస్తుంది. మంత్ర తంత్ర సంబంధిత ప్రయోగాలకు క్రియలకు గ్రహణ సమయాన్ని మించిన కాలం లేదు. మామూలుగా చేసే జపతపాలు, దాన ధర్మాలు గ్రహణ సమయంలో చేస్తే లక్షరెట్లు అధికఫలం కలుగుతుందని శాస్త్రోక్తి. గ్రహణ సమయం పర్వకాలమని పురాణాలు, ధర్మశాస్త్రాలలో పలు దృష్టాంతాలు కనిపిస్తాయి. వారణాసిలో చంద్రగ్రహణ మహిమ, కురుక్షేత్రంలో సూర్యగ్రహణ ప్రభావం గురించి చెప్పారు.

**గ్రహణకాలంలో ఇవి చేయాలి:** చంద్ర లేక సూర్యగ్రహణం దర్శన యోగ్యంగా ఉంటే అదంతా పుణ్యకాలమే. మేఘాల వల్ల ఇది స్పష్టంగా కనిపించకపోయినప్పటికీ, పంచాంగం ద్వారా లేదా శాస్త్రాల ద్వారా తెలుసుకుని గ్రహణ స్పర్శ – మోక్ష కాలాలు తెలుసుకుని స్నానం చేయాలి ● గ్రహణ స్నానాన్ని కట్టుకున్న వస్త్రాలతోనే చేయాలి ● గ్రహణకాలంలో చేసే ఇష్టదేవతారాధన, జపం, దానం అధికఫలప్రదం కాబట్టి వీలయినంతవరకు ఆయా పుణ్యకార్యాలను ఆచరించాలి ● గ్రహణం విడువగానే పుణ్యనదులు, సరోవరాలు, కాలువలు, బావులు లేదా కనీసం కుళాయి నీటితో అయినా స్నానం చేయడం వల్ల శారీరక, మానసిక మలినాలు తొలగిపోయి, మంచి భావనలు కలుగుతాయి. సోమవారం (7-8-17) నాడు చంద్రగ్రహణం.

**ఇవి చేయకూడదు:** ● గ్రహణాన్ని నేరుగా కంటితో చూడకూడదు ● గ్రహణ కాలంలో నిద్రించకూడదు. మైథునం (సంగమం) చేయరాదు ● వృద్ధులు, రోగులు, బలహీనులు మినహా మిగిలిన వారెవ్వరూ గ్రహణ సమయంలో ఎటువంటి ఆహారమూ భుజించకూడదు. పాలు, మజ్జిగ, మీగడ, నూనెతో వండిన పదార్థాలు తినవలసి వస్తే ముందుగానే వాటి మీద దర్భలు ఉంచాలి. అప్పుడు అవి పరిశుద్ధమవుతాయి ● గర్భిణులు గ్రహణ కాలంలో బయటకు రాకూడదు.

**ఆలయాలను ఎందుకు మూసివేస్తారు?**

సూర్యచంద్రులతో భూమికి గల సంబంధాన్ని బట్టే కాలగణన జరుగుతుంది. అటువంటి సూర్య చంద్రులకు గ్రహణం కలిగిందంటే అది దుర్దినమేకదా! సామాన్య భాషలో చెప్పాలంటే లోకానికి వెలుగు, వేడిని ప్రసాదించే సూర్యచంద్రులను క్రూరగ్రహాలైన రాహుకేతువులు మింగడమంటే అది లోకానికంతటికీ కష్టకాలమే కదా! కాబట్టి సమాజమంతటినీ కలిపే కేంద్రమైన దేవాలయాలను గ్రహణ కాలంలో మూసివేసి, గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి న తర్వాతనే పూజాకాదికాలు ప్రారంభిస్తారు.

## ఆచార్య దేవోభవ

# శాస్త్రాన్ని ఆచరించకపోయినా వందనీయుడే!



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

పండిపోవడం అని ఒక మాట ఉంది. పంట పండిందంటాం. ఆయన జీవితంలో పండిపోయాడండీ అంటారు. పండు విషయంలో పండడం అంటే రంగు మారి లోపల గట్టిగా ఉన్న పదార్థం మెత్తబడి పులుపు, తీపి, వగరు రుచులుగా మారుతూ దానంతట అది తొడిమను వదిలి కింద పడిపోవడం. ఇక పరిణతి చెందిన వ్యక్తి సంగతికొస్తే... సాధన చేయగా చేయగా 'నేను అంటే ఈ శరీరం కాదు, ఆత్మను' అని తెలుసుకుని, దానిని వదిలి పెట్టడానికి సిద్ధం కావడం.

'ఎచ'

డు



ట' అన్న మాట వెనుక అంత సంస్కారం ఉంది.

తాను ఆత్మగా నిలబడ గలిగినా పదిమందికి ఆదర్శంగా ఉండడం కోసమని కొంతమంది పెద్దలు కిందకు దిగొచ్చి శాస్త్రాన్ని యథాతథంగా ఆచరించి చూపిస్తారు. అలా చూపించినవాడు పట్టుకోవడానికి, అనుకరించడానికి మీకు చాలా తేలికగా దొరుకుతాడు. ఆయనలా బతకాలని మనకు తెలుస్తుంది. ఆయన అలా బతుకుతాడు కాబట్టి మనకు మనం ఎలా బతకాలో ఆయన చెప్పినదంతా సత్యమని తెలుసుకునేటట్లు చేస్తాడు. ఆయన–ఆచార్యుడు. గురువు లందరిలోకి శ్రేష్ఠుడు. అంటే మిగిలిన వాళ్ళు తక్కువని కాదు. వాళ్ళు కూడా గొప్పవాళ్ళే. 'ఆచార్య' అన్నపదం ఉన్న వాళ్ళు ఎక్కువ అని, లేనివాళ్ళు తక్కువని సిద్ధాంతం చేయడం లేదు.

**ఒక నిమిషం ఒక విషయం**

రామకృష్ణ పరమహంసను ఒకసారి శిష్యులు కలకత్తా వీధులగుండా పల్లకిలో తీసుకెడుతున్నారు. సాయంకాలం వేశ్యలు విటుల కోసం బయటకొచ్చి నిలబడ్డారు. రామకృష్ణులవారు పల్లకిలోంచి తెరతీసి చూస్తే వేశ్యలు కనబడ్డారు. అమాంతం పల్లకిలోంచి దూకి పరుగెత్తికెళ్ళి ఒక వేశ్యను గట్టిగా పట్టుకుని కాళ్ళ దగ్గర తలపెట్టేసి కళ్ళవెంట నీళ్ళు ఉబికి వస్తుండగా ఉద్వేగంతో మాట్లాడుతున్నారు. గబాగబా శిష్యులు వెళ్ళి ఆయనను తీసుకొచ్చి పల్లకీ ఎక్కించి ఆశ్రమానికి తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లిన తరువాత 'అయ్యా! మీకు తగినపనేనా ఇది! ఏమిటండీ ఈ అచేష్టితం!' అన్నారు. దానికి ఆయన ''వాళ్ళు వేశ్యలా? నాకు కాళీ కామాతలా కనబడ్డారే'' అన్నారు. పండిపోవడమంటే అదీ. అటువంటి సద్గురువు రామకృష్ణ పరమహంస. తెల్లవారి లేచి ఆవుపాలతో శివలింగానికి అభిషేకం చేస్తూ చెప్పే మంత్రాల్లో 'నమఃచోరాయచ' అని ఒక మంత్రం చెబుతుంటాం. ఇది యజుర్వేద మంత్రం. దానర్థం 'అయ్యా, దొంగ మీరే. ఓ దొంగ గారూ, మీకు నమస్కారం' అని. శివుడిని దొంగ అని పిలవడమేమిటి !

నా వాచీ పక్కనబెడితే ఎవడో పట్టుకెడుతున్నాడు. దొంగ, దొంగ అని అరిస్తే నేను సామాన్యుణ్ణి. అలా కాదు. ''ఇంతకుముందు నాకు వాచీ ఇచ్చిన వాడు ఒకడున్నాడు. ఇప్పుడు నాకన్నా అవసరం ఉన్న వాడెవడో ఉన్నాడు. అది వాడికి ఇవ్వడానికి పట్టుకుపోయాడు. అయితే నాకు చెప్పకుండా పట్టుకుపోయాడు కాబట్టి దొంగగా కనబడ్డాడు. పరమేశ్వరుడు దొంగరూపంలో వచ్చి ఇక్కడ నిలబడి దానిని తీసుకెళ్ళిపోయాడు. ఆయన ఇక్కడ నిల్చున్న భూమికి నమస్కరించి అక్షింతలు వేసి నమస్కరిస్తే... నేను జ్ఞానిని. జ్ఞానమన్న మాటకు అర్థం అదీ. ఆయన జ్ఞాని. ఆయన గురువు. అటువంటి గురువు ఆచార్య అని బిరుదు లేకపోయినా, శాస్త్రాన్ని ఆచరించకపోయినా వందనీయుడే.

## పర్వదినం

# సర్వరక్షా బంధనం

శ్రావణ పూర్ణిమనాడు సూర్యోదయకాలంలోనే స్నాన విధిని పూర్తి చేయాలి. ఎవరిని రక్షించదలిచామో– అంటే నేటి నుండి ఒక సంవత్సరం పాటు ఎవరికి అండగా ఉండదలిచామో ఆ వ్యక్తి ముంజేతికి మనం కట్టబోయే రక్షిక (రాఖీ)ని దైవం ముందుంచి పూజ చేయాలి. వరుడు కట్టబోయే మంగళ సూత్రానికి ఎలా మాంగల్యబల పూజ చేస్తారో, ఆ పూజాశక్తి దానిలో ప్రవేశించి ఆ సూత్రాన్ని కట్టించుకున్న ఆమెకీ, కట్టిన వ్యక్తికీ ఆపదలల్లేకుండా చేస్తుందో అంతటి శక్తి ఉన్నది ఇక్కడ రక్షికకి. కాబట్టి దీనికీ పూజ చెయ్యాలి. అంటే పూజ ద్వారా పూజాశక్తిని దానిలోనికి ప్రవేశింప చెయ్యాలన్నమాట.

**సోమవారం రక్షాపూర్ణిమ**



అలా పూజాశక్తితో కూడుకున్న ఈ రక్షికని ఒక సంవత్సర కాలంపాటు– మనం ఎవరిని రక్షించడానికి కట్టదలిచామో వారి ముంజేతికి కడుతూ– ఆ రక్షిక మీద అక్షతలని వేసి, రక్షాబంధనాన్ని కట్టాలి. రక్షా బంధనం కట్టించుకున్న వారు వీరికి అన్ని విధాలా అండగా నిలబడాలి. రక్షాబంధనం కట్టడం పూర్తయింది కదా అని వదిలేయకూడదు. మాటకి కట్టుబడి అండగా నిలవాలి.

తమ సోదరులకు దుష్టశక్తుల పీడ లేకుండా, వాహన ప్రమాదాలు, తదితర విపత్తుల బారినుంచి కాపాడాలని, భగవంతుడు ఈ సంవత్సరమంతా రక్షగా నిలవాలని కాంక్షిస్తూ ఎంతో దూరాభారాలకు ఓర్చి పుట్టింటికి వస్తారు ఆడపడుచులు. తమ సోదరుల చేతికి రక్షాబంధనం కట్టి, వారికి తీపి తినిపిస్తారు. అప్పుడు 'నీకు అండగా నేనున్నాను' అని అభయమిస్తూ సోదరులు వారి శక్తికొలది పసుపు కుంకుమలు, చీరసారెలతో సత్కరించడం ఇటీవల వెల్లివిరుస్తున్న ఒక సత్సంప్రదాయం. అయితే రక్షాబంధనాలను వెండివి, బంగారువి లేదా విలువైనవి కట్టాలని లేదు. సంప్రదాయ రక్షాబంధనాలకే ప్రాధాన్యత ఇవ్వాలి.

ఈ సంప్రదాయాన్ని ఒక పండుగలా జరుపుకోవడంతో సరిపెట్టకూడదు. దాని అంతస్సూత్రాన్ని అర్థం చేసుకుని, దానిని ఆచరణలో పెట్టాలి. అప్పుడే సామాజిక శ్రేయస్సు పరిఢవిల్లుతుంది.

## ఇలా పుట్టింది

# కర్కోటకుడు



ఎవరైనా అన్యాయంగా అవతలివారిని బాధిస్తుంటే, కొంచెం కూడా జాలి చూపించకుండా ఇబ్బంది పెడుతుంటే వారిని కర్కోటకుడు అంటాం. మహాభారతంలోని అరణ్యపర్వంలో కర్కోటకుడి ప్రస్తావన కనిపిస్తుంది. నిషాధిపతి నలుడు చాలా అందగాడు. అతడు కుండిన పురి రాజకుమార్తె దమయంతిని పెళ్లాడాడు. కలిప్రభావం వల్ల నలుడు జూదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో అడవుల పాలయ్యాడు. మార్గమధ్యంలో ఒకచోట దావాగ్ని రగులుతోంది. ఆ అగ్నిలో చిక్కుకొని ఒక సర్పం 'రక్షించండి' అని ఆర్తనాదాలు చేస్తోంది. నలుడు జాలితో ఆ సర్పాన్ని మంటల నుండి బయట పడేశాడు. అయితే, చేసిన మేలు మరచిన ఆ సర్పం నలుడిని కాటేసింది. ఆ విషప్రభావానికి నలుడు వికృతరూపాన్ని పొందాడు. నిజానికి కర్కోటకుడు నలుడిని కాటువేసింది మంచి చేసేందుకే, అతణ్ణి అజ్ఞాతవాసంలో ఉంచేందుకే. అయినప్పటికీ, చేసిన మేలు మరచి పోయి, కఠినంగా వ్యవహరించేవారిని కర్కోటకుడనే పిలుస్తున్నారు.

## ధారణ

అష్టాదశ పురాణాల పేర్లను చక్కగా గుర్తు పెట్టుకునేందుకు ఒక శ్లోకం ఉంది. ఆ శ్లోకం గుర్తుపెట్టుకుంటే చాలు, అన్ని పేర్లూ గుర్తొచ్చేస్తాయి.

'మ'ద్వయం 'భ'ద్వయం చైవ 'బ్ర' త్రయం 'వ' చతుష్టయం! 'అ''నా''ప''లిం''గ''కూ''స్కా'ని పురాణాని పృథక్ పృథక్

మ ద్వయం– మకారంతో వచ్చే రెండు పురాణాలు. మార్కండేయ పురాణం, మత్స్య పురాణం

భద్వయం– భతో మొదలయే రెండు పురాణాలు– భాగవత, భవిష్యపురాణాలు.

బ్రత్రయం– బ్రతో మూడు పురాణాలు... బ్రహ్మపురాణం, బ్రహ్మండ పురాణం, బ్రహ్మవైవర్త పురాణాలు.

వ చతుష్టయం– వ కారంతో వచ్చే నాలుగు పురాణాలు...వరాహ, విష్ణు, వామన, వాయు పురాణాలు

అనాపలింగకూస్కాని అంటే ఒక్కొక్క అక్షరానికి ఒక్కో పురాణం.

అ– అగ్నిపురాణం; నా– నారద పురాణం, ప– పద్మపురాణం, లిం– లింగపురాణం, గ– గరుడ పురాణం, కూ– కూర్మపురాణం, స్కా– స్కాంద పురాణం.

## ఉపశమనం

# నిండు నిస్పృహలు వేధిస్తున్నాయా?



ఎంత కష్టపడినా ఫలితం దక్కక, అనుకున్న పనులు జరగక, ఇంట్లో అశాంతి, నిరాశా నిస్పృహలతో ఉన్న పరిస్థితులను అధిగమించడానికి కొన్ని పరిహారాలు.. ● ప్రతి శుక్రవారం మేడిచెట్టు చుట్టూ ఇరవై ప్రదక్షిణలు చేయాలి. లక్ష్మీదేవిని తామరపూలతో అర్చించాలి. పాయసం వంటి తెల్లని తీపి పదార్థాలను నివేదించాలి ● ఇరవై శుక్రవారాలు శివాలయంలో ఆవునేతిని, తెల్లని వస్త్రాలను, పత్తిని, పెరుగును దానం చేయాలి. నానబెట్టిన బొబ్బర్లను ఆవులకు తినిపించాలి. ఆలయం వద్ద ఉండే పేదలకు పొంగలి పెట్టాలి ● వాన నీటిని సేకరించి, నీటితో ఉన్న ఆ పాత్రను ఇంట్లో ఈశాన్య దిశగా ఉంచాలి. డబ్బు, ఇతర విలువైన వస్తువులను భద్రపరచుకునే బీరువాను నైరుతి దిశలో ఉంచాలి ● స్త్రీలతో దురుసుగా ప్రవర్తించకుండా ఉండాలి. పొరపాటుగానైనా, స్త్రీలను బాధపెడితే మనస్ఫూర్తిగా వారి క్షమాపణలు కోరండి. ● ఏదైనా శుక్రవారం రోజున కొత్త తాళం కప్పను కొని, దిండు కింద పెట్టుకుని నిద్రించండి. మర్నాటి ఉదయం ఇంటికి దగ్గర్లోని ఆలయానికి ఆ తాళం కప్పను కానుకగా ఇవ్వండి. ● ప్రతి శనివారం సాయంత్రం రావి చెట్టు మొదట ఆవునేతి దీపాన్ని వెలిగించాలి. అనాథ బాలలకు పాలు దానంగా ఇవ్వాలి.

– పి.జగన్నాథదాసు

నిర్వహణ: డి.వి.ఆర్.

## సువార్త

# ఆతిథ్యం ఇచ్చే గృహం ఆశీర్వాదాలకు మూలం!



విశ్వాసులకు జనకుడైన అబ్రాహాము ఆతిథ్యానికి, ఔదార్యానికి మారు పేరు. సోదరుడు చనిపోతే అతని కొడుకైన లోతును తనతో పాటే ఉంచుకొని పెంచి పెద్దవాణ్ణి చేసిన అద్భుతమైన ప్రేమ ఆయనది. ఒకరోజున ముగ్గురు పరదేశులు ఇంటికొచ్చారు, తన ఆతిథ్యం స్వీకరించకుండా వెళ్లవద్దని వారిని బతిమాలి మరీ అప్పటికప్పుడు అత్యంత రుచికరమైన భోజనాన్ని తన భార్యయైన శారాతో వండించి వారికి పెట్టాడు. పరదేశులు కదా మంచి వాళ్లో చెడ్డవాళ్లో నాకెందుకులే అని ఆయన ఆలోచించవచ్చు. అప్పటికే శారా వృద్ధురాలు. ఆమెనెందుకు కష్టపెట్టడం అనికూడా అనుకోవచ్చు. ముక్కూమొహం తెలియని వాడికి భోజనం పెడితే ఏమొస్తుంది? అని కూడా ఆలోచించవచ్చు. ఇది అవిశ్వాసుల ఆలోచనాతీరు. అలా ఆలోచించలేకపోవడమే అబ్రాహాము ప్రత్యేకతగా భావించి అలాంటి మరికొన్ని సుగుణాల కారణంగా దేవుడాయన్ని విశ్వాసులకు జనకుణ్ణి చేశాడు. ఆ రోజు వచ్చిన వారు పరదేశులు కాదు, పరదేశుల్లాగా కనిపించిన దేవదూతలని అబ్రాహాముకి ఆ తర్వాత అర్థమయింది. వారు తృప్తిగా భోజనం చేసి సంతోషంగా వెళ్లిపోతూ, త్వరలోనే అబ్రాహాము, శారాలు కడు వృద్ధాప్యంలో కూడా ఒక కుమారుని పొందబోతున్నారని, ఆ మేరకు దేవుడిచ్చిన వాగ్దానం నెరవేరబోతున్నదని నిశ్చయతనిచ్చి వెళ్లిపోయారు. ఈ విషయాన్నే హెబ్రీ పత్రికలో ప్రస్తావిస్తూ కొందరు పరదేశులకు అతిథ్యమిచ్చి తమకు తెలియకుండానే దేవదూతలకు సేవచేశారని శ్లాఘించారు (ఆది 18: 1-15; హెబ్రీ 13:2). ఆతిథ్యం విశ్వాసుల ఇంటికి సంబంధించిన విషయం కాదు, అది వారి హృదయానికి చెందిన విషయం!! ఒకప్పుడు మన గృహాలన్నీ ఆతిథ్యానికి మారుపేర్లు. కాని అది క్రమంగా కనుమరుగవుతున్న అత్యంత నగరీకరణ చెందిన జీవన శైలి మనదీనాడు. ఎండన పడి ఆకలితో అన్నం తినేవేళ ఇంటికి వచ్చిన అతిథి మొహాన ఫ్రిజ్‌లోని ఏ పానీయమో కొట్టి చేతులు దులుపుకునే 'కృత్రిమ ప్రేమ' కు మన ఇళ్లు మారుపేరైతే అదెంత విచారకరం? చిన్నప్పుడు అమ్మ ఏ సమయంలో వచ్చిన అతిథి ఎవరైనా వేడిగా భోజనం వండి వడ్డించడం, ఇక భిక్షగాళ్లకైతే, తప్పకుండా ఏదో ఒకటిచ్చి పంపడం గుర్తుంది. పిల్లలైన కారణంగా మేము భిక్షగాళ్లను కసురుకొనడం చూస్తే వెంటనే మమ్మల్ని మందలించి ఏదీ ఇవ్వలేకపోతే సౌమ్యంగా 'సారీ' చెప్పాలని, ఉర్దూ మాట్లాడే ఫకీర్లయితే 'మాఫ్ కీజియే' అనాలని నేర్పించేది. కన్న తల్లిదండ్రులకు, తోబుట్టువులకు కూడా అన్నం పెట్టలేని అతి నాగరికతకు దాసోహమైన మన వాళ్లు పరదేశులు, భిక్షగాళ్ల రూపంలో వచ్చే దైవదూతలు, ప్రతినిధులకు ఆతిథ్యం నిరాకరించి పోగొట్టుకుంటున్న ఆశీర్వాదాలెన్నో లెక్క తెలిస్తే, అవాక్కవుతాం! అందుకే ఆతిథ్యం లేని గృహం తప్పకుండా సమస్యలకు, అశాంతికి నిలయం!!

– రెవ. డా.టి.ఎ.ప్రభుకిరణ్

## మీకు తెలుసా?

- మన దేశంలోనే అత్యంత భారీ నందీశ్వరుని విగ్రహం లేపాక్షిలోని విగ్రహమే. దీని తర్వాత తంజావూరు బృహదీశ్వరాలయంలోని విగ్రహం, ఆ తర్వాత మైసూరులోని చాముండి కొండమీద, నాలుగవది బెంగళూరు దగ్గర్లోనున్న బసవన గుడిలో, ఐదు, ఆరు విగ్రహాలు హళేబేడులోని హొయసలేశ్వరాలయంలోనూ ఉన్నాయి.
- కేరళ రాష్ట్రంలోని పరిశినిక్కడవు అనే గ్రామంలో వెలసిన ముత్తప్పన్ దేవాలయంలో భక్తులకు పూజానంతరం ప్రసాదంగా కల్లు, వేయించిన చేపలు ప్రసాదంగా ఇస్తారు.
- తమిళంలో మారి అంటే వర్షం అని అర్థం. ఉష్ణాన్ని, ఉష్ణపు రోగాలను నివారిస్తుంది గనక మారియమ్మ అని ఈ అమ్మవారికి పేరు వచ్చింది. ఈమెనే తెలుగు వారు మారెమ్మ అని పిలుస్తారు.
- ఆంజనేయుని ఎర్రని అక్షతలతో అర్చించడం శుభం.
- గణపతికి మూడు వత్తులతో కొబ్బరినూనెతో, లక్ష్మీదేవికి ఐదువత్తులతో ఆవునేతితో, మిగిలిన దేవతలకు రెండు లేదా నాలుగు వత్తులతో నువ్వుల నూనెతోనూ దీపారాధన చేయడం శీఘ్రఫలప్రదం.

# దర్శకులు మూడు రకాలు! – త్రివిక్రమ్



గోపి ఆచంట, తరుణ్ఆదర్శ్, నితిన్, మేఘా ఆకాశ్, హను రాఘవపూడి, త్రివిక్రమ్, సుకుమార్, బిఏ రాజు, అనిల్ సుంకర

''దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ డైరెక్టర్లు రెండు రకాలు. ఎడిటింగ్ రూమ్ డైరెక్టర్లు. సెట్ డైరెక్టర్లు అన్నారు. ఆయనకు తెలియని మూడో రకం డైరెక్టర్లు కూడా ఉన్నారు. సినిమా అంతా అయిపోయి రిలీజ్ తర్వాత ఇది ఇలాకన్నా ఇంకోలా చేస్తే బాగుండు అనుకుంటాను. అది నేను. సో .. మూడో రకం డైరెక్టర్లు కూడా ఉన్నారు'' అన్నారు డైరెక్టర్ త్రివిక్రమ్. నితిన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సినిమా 'లై'. వెంకట్ బోయనపల్లి సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది. మణిశర్మ స్వరకర్త. ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. థియేట్రికల్ ట్రైలర్‌ను సుకుమార్, ఆడియోను త్రివిక్రమ్ లాంచ్ చేశారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ– ''నేను మణిశర్మ ఫ్యాన్‌ని. ఆయన గురించి చెప్పే స్థాయి మనకు లేదు. ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమా హిట్ అవుతుందనుకున్నాను. రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర, వెంకట్‌లా సినిమాను ప్రేమించి తీసే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉంటారు'' అన్నారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ– ''డైరెక్టర్లు రెండు రకాలు. ఎడిటింగ్ రూమ్ డైరెక్టర్, సెట్ డైరెక్టర్. నేను ఎడిటింగ్ రూమ్ డైరెక్టర్‌ను. హను సెట్‌లో సీన్‌ను ఊహించగలడు. రామ్‌గారి ప్రేమ, గోపీగారి నిశ్శబ్దం, అనిల్‌గారి దూకుడు కలిస్తే 14 రీల్స్. ఇప్పుడు వీరికి తోడుగా వెంకట్ వచ్చారు. వారి కోసం సినిమా పెద్ద హిట్ కావాలి. నితిన్ లుక్ బాగుంది'' అన్నారు. ''ఈ సినిమా అవుట్‌పుట్ బాగా రావడం వెనక చిత్రబృందం కృషి ఎంతో ఉంది. ఈ సినిమాను నితిన్ నాకన్నా ఎక్కువగా నమ్మాడు'' అన్నారు హను రాఘవపూడి. నితిన్ మాట్లాడుతూ– ''కల్యాణ్ (పవన్ కల్యాణ్) గారు ఈ ఫంక్షన్‌కి రాలేదు. ఆయన సోల్‌మేట్ త్రివిక్రమ్ వచ్చారు కాబట్టి, ఆయన వచ్చినట్టే. నా కెరీర్‌లో ఇది 24వ సినిమా. నెక్స్ట్ 25వ సినిమా కల్యాణ్‌గారి ఫస్ట్ ప్రొడక్షన్‌లో నేను చేయబోతున్న ఫస్ట్ సినిమా. అంతకంటే ఒక ఫ్యాన్‌గా నాకేం కావాలి. అనిల్‌గారు నా స్వీట్ హార్ట్. గోపీగారు, రామ్‌గారు, వెంకట్‌గారు చాలా ప్యాషనేట్ అండ్ డేరింగ్ ప్రొడ్యూసర్స్. హనూకి సినిమా అంటే పిచ్చి, ప్యాషన్. మణిశర్మ మంచి మ్యూజిక్ ఇచ్చారు. రీ-రికార్డింగ్ ఇంటర్నేషనల్ లెవల్‌లో ఉంటుంది'' అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ– ''మూవీ స్టార్ట్ చేసిన రోజునే ఆగస్టు 11న రిలీజ్ అనుకున్నాం. ఇప్పుడు అదే రోజున రిలీజ్ చేస్తున్నాం'' అన్నారు. ఈ వేడుకలో చిత్రబృందంతో పాటు పలువురు అతిథులు పాల్గొన్నారు.

# రంగుల రాట్నంలో...



● అఖిల్

యస్... 'రంగుల రాట్నం'లో అఖిల్ గిరగిర తిరుగుతున్నారట. ఈ తరం పిల్లలకు 'రంగుల రాట్నం' అంటే ఏంటో పెద్దగా తెలియదేమో! 'జెయింట్ వీల్'నే తెలుగులో అలా పిలుస్తారు. జెయింట్ వీల్ ఎక్కితే ఎలా ఉంటుంది? నేలకు దగ్గరగా కాసేపు, గాల్లో కాసేపు తిరుగుతుంటే సంతోషం, వినోదం, ఉత్కంఠ కలుగుతుంటాయి కదా! విక్రమ్ కుమార్ దర్శకత్వంలో అఖిల్ హీరోగా నటిస్తున్న సినిమాలో పైవన్నీ ఉన్నాయట. అందుకే, ఆ సినిమాకు 'రంగుల రాట్నం' అనే టైటిల్ ఖరారు చేశారట. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ 'రంగులరాట్నం' అనే టైటిల్ రిజిస్టర్ చేయించింది. ఆ టైటిల్ అఖిల్ సినిమా కోసమేనని ఫిల్మ్‌నగర్ టాక్.

# తర్వాత నువ్వే



● వైభవి, ఆది

నువ్వు... నువ్వు... నువ్వు... తర్వాత నువ్వే అంటున్నారు ఆదీ సాయికుమార్. ఇంతకీ ఎవర్ని అంటున్నారు? అంటే.. ప్రస్తుతానికి నో ఆన్సర్. దసరాకి స్క్రీన్ మీద చూసుకోవాల్సిందే. ఆదీ సాయికుమార్ హీరోగా ప్రభాకర్. పి దర్శకత్వంలో రూపొందిన సినిమా 'నెక్స్ట్ నువ్వే'. వి4 మూవీస్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. వైభవి, రేష్మి కథానాయికలు. శనివారం ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బన్నీ వాసు మాట్లాడుతూ – ''వి4 బ్యానర్‌లో నిర్మిస్తున్న ఈ మొదటి సినిమా ద్వారా ప్రభాకర్. పి దర్శకునిగా పరిచయమవుతున్నారు. మంచి కంటెంట్‌తో తీసిన ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది. ఆదీ సాయికుమార్ పాత్ర ఆసక్తికరంగా ఉంటుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుతున్నాం. ఈ చిత్రాన్ని దసరాకి ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు. బ్రహ్మాజీ, అవసరాల శ్రీనివాస్, జయప్రకాశ్ రెడ్డి, హిమజ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పళని, ఎడిటింగ్: ఎస్.బి. ఉద్ధవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సత్య గమిడి.

# తాప్సీ... నువ్వేదో మంచి చేసి ఉంటావ్!



● తాప్సీ

... ఇలా తన గురించి తానే అంటున్నారు తాప్సీ. మంగళవారం తన పుట్టినరోజు జరుపుకున్నారామె. ఈ సందర్భంగా అభిమానుల నుంచి లెక్కలేనన్ని 'బర్త్‌డే విషెస్' అందుకున్నారు. ఆ ఆనందంలో తలమునకలవుతున్నారీ ఢిల్లీ బ్యూటీ. ఎమోషన్‌ని మాటల రూపంలో బయటపెట్టారు. ''మీ (అభిమానులు) అందర్నీ నేరుగా కలసి, ధన్యవాదాలు తెలియజేయాలని ఉంది. కానీ, అది సాధ్యం కాదు. అందుకే సోషల్ మీడియా ద్వారా నా ఆనందాన్ని పంచుకుంటున్నా. మీకు ధన్యవాదాలు చెప్పడానికి మాటలు లేవు. 'తాప్సీ.. నువ్వేదో మంచి పని చేసి ఉంటావ్. అందుకే ఇంతమంది అభిమానాన్ని సంపాదించుకోగలిగావ్' అని నన్ను నేను అభినందించుకుంటున్నాను. నటిగా తడబడుతూ అడుగులేసినప్పటి నుంచి 'నటి'గా నిలదొక్కుకునే వరకూ నన్ను సపోర్ట్ చేశారు. చేస్తూనే ఉన్నారు. ఈ ప్రేమాభిమానాలతో ధైర్యంగా ముందుకెళతాను'' అని తాప్సీ అన్నారు.

# నా ప్లస్ పాయింట్స్ అవే!



● సాయిశ్రీనివాస్

''మా నాన్నగారి (బెల్లంకొండ సురేశ్)కి మంచి పేరుంది. నాకు కొంత పేరొచ్చింది. కానీ, నాకంటూ ఓ స్టార్‌డమ్ లేదు. అభిమానులు లేరు. అందువల్ల, నేను అందరికీ నచ్చేటట్టు సినిమా చేయాలి. అది నా తొలి సినిమా కావొచ్చు. నా తదుపరి సినిమా కావొచ్చు. కమర్షియల్ హంగులు, మంచి దర్శకుడు, నటీనటులు, స్పెషల్ సాంగులు ఉన్నప్పుడే ఎక్కువమంది ప్రేక్షకులకు సినిమా చేరువవుతుంది'' అన్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఆయన హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన సిన్మా 'జయ జానకి నాయక'. ఈ నెల 11న ఈ సినిమా విడుదలవుతోన్న సందర్భంగా సాయి శ్రీనివాస్‌తో ఇంటర్వ్యూ...

■ **జానకి నాయకుడు కొత్తగా కనిపిస్తాడా? బోయపాటి హీరోలా కనిపిస్తాడా?**

కొత్తగా ఉంటూ బోయపాటి హీరోలా కనిపిస్తాడు. ఫస్టాఫ్ ప్రేమకథ, సెకండాఫ్ బోయపాటిగారి స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో కూడిన సినిమా. 'భద్ర'లో చిన్న ప్రేమకథ ఉంది గానీ... బోయపాటిగారు మా సినిమాలో పక్కా ప్రేమకథను చూపించారు. అదంతా కొత్తగా ఉంటుంది. సీతాదేవిని లంక నుంచి రాముడు తీసుకొచ్చినప్పుడు 'జయ జానకి నాయక' అని ప్రజలు జేజేలు పలికారు. మాదీ అటువంటి కథే! జానకి కోసం రాముడులాంటి యువకుడు ఎలా యుద్ధం చేశాడనేది సినిమా.

■ **బోయపాటి దర్శకుడని ఒప్పుకున్నారా? కథ విన్నారా?**

కథ వినలేదు. మనం మంచి సినిమా తీయొచ్చు లేదా పక్కా కమర్షియల్ సినిమా తీయొచ్చు. కానీ, రెండిటితో సినిమా తీయడం కష్టం. బోయపాటిగారు ఎవరూ టచ్ చేయని పాయింట్‌తో అన్ని కమర్షియల్ హంగులతో ఈ సినిమా తీశారు. నా మూడో సినిమాకు ఇంత మంచి కథ వచ్చినందుకు.. ఐయామ్ లక్కీ. నా వయసును దృష్టిలో పెట్టుకుని ఆయన ఈ సినిమా తీశారు. మంచి డైలాగులు చెప్పించారు. ఇంకొకటి... 'నీకు నేనున్నా. మళ్లీ నీతో సినిమా చేస్తా' అన్నారు. ఆయనకు నేనంతగా నచ్చడమనేది నాలో కాన్ఫిడెన్స్ పెంచింది. చెప్పాలంటే... బోయపాటిగారు మాకు ఈ సినిమా ఫ్రీగా చేసిపెట్టారు. అందరూ ఏమైనా అనుకోండి! అదంతా ట్రాష్ (చెత్త). నన్ను నమ్మి చేసి నా ఫ్యామిలీని సపోర్ట్ చేశారు.

■ **యువ హీరోలు ప్రయోగాలు చేస్తుంటే... మీరు యాక్షన్, కమర్షియల్ రూటులోనే వెళ్తున్నట్టున్నారు?**

వీవీ వినాయక్‌గారి దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో హీరోగా పరిచయమయ్యా. అందులో నా యాక్షన్‌కు మంచి పేరొచ్చింది. డ్యాన్స్, యాక్షన్... కమర్షియల్ అంశాల్లో చాలా ఏళ్లు శిక్షణ తీసుకున్నా. అవే నా ప్లస్సులు. వాటిని ఇంకా ప్లస్ చేసుకుంటూ, నా మైనస్‌లను కవర్ చేసుకుంటూ సినిమాలు చేయాలి. నా ప్లస్సులను వదులుకుంటే కష్టం! కథ బాగుంటే ప్రేమకథలు, ప్రయోగాలు కూడా చేస్తా. ఫ్రైడే సిన్మాతో వస్తే మండేకి మర్చిపోతున్నారు. అందుకే, మంచి సినిమాతో రావాలనుకుంటున్నా.

■ **మొదటి రెండు సినిమాల్లో మీలో మీరు గమనించిన మైనస్‌లు ఏంటి?**

సన్నగా ఉన్నా. యాక్షన్ సిన్మా హీరో కొడితే జనాలు నమ్మేలా ఉండాలి. సన్నగా ఉంటే బాగోదు. అందువల్లే ఈ సినిమాకు ముందు 25 కేజీల బరువు పెరిగా. తర్వాత పది కిలోలు తగ్గా. నా ఫిజిక్, డిక్షన్ విషయాల్లో జాగ్రత్త తీసుకున్నా. ఈ సినిమాతో నాకు ఎమోషనల్‌గానూ బాగా చేశాడనే పేరు వస్తుంది.

